ఉచ్చాటితో భవేచ్ఛత్రుః సప్తరాత్రాన్న సంశయః ॥

మంత్రః.

ఓం నమో భగవతే ఉడ్డామరేశ్వరాయ ఉచ్చాటయ ఉచ్చాటయ విద్వేషయ విద్వేషయ హనహన ఠః ఠః॥ ఉక్తయోగద్వయేఽయం మంత్రః॥

తా. బ్రహ్మదండివేరు యనెడు గ్రంథిద్రవ్యము జటామాంసి శ్మశానభస్మము, ఇవి సమభాగములు జేర్చినూరి తా బేటిమట్టియున్న గలిపి ఒక ఆకుయందుంచి ఒక ఆకుకప్పి శత్రువునింట పాతిపెట్టగా నేడుదినములతో శత్రువు పలాయితుడై పోవును. దీనిపై యోగమునకును దీనికిని యిదేమంత్రము.

శ్లో॥ రవౌ గృధ్రాలయోద్గ్రాహ్యః పునః కాకాలయో రవౌ ।
చితాకాష్ఠం రవౌ పశ్చాత్ సర్షపంతు రవౌ దహేత్ ।
గ్రామాద్బహిశ్చ తద్భస్మ స్థాపయేన్నిక్షిపేద్రిపోః ।
మూర్ధ్న్యుచ్చాటితో గచ్ఛేద్గోమయస్నానతస్సుఖీ ॥

తా. ఒక ఆదివారమువాడు గద్దపెట్టినగూడు పుల్లలుతుక్కుసహితము దెచ్చి తర్వాతి ఆదివారమునాడు కాకిగూడును అట్లనే దెచ్చి ఆతరువాత ఆదివారమునాడు శ్మశానములోని కట్టెలు సంపాదించి నాల్గవ ఆదివారమునాడు ఆవాలతో గూడా ఇవన్నియు గ్రామమునకు వెలుపట దహింపజేసి ఆభస్మమును దెచ్చి నిల్వయుంచుకొని శత్రునిశిరస్సుమీద చల్లగా నుచ్చాటనమగును. ఆశత్రువున కీసంగతి తెలిసినపక్షమునకు వెంటనే గోమయోదకముతో స్నానముచేయగా సుఖించును.

శ్లో॥ కృకలాసం నిహన్త్యాదౌ స్నాపయేత్పూజయేత్పునః। శ్వేతవస్త్రేణ
సంవేష్ట్య కించిత్కుర్యాచ్ఛరోదనం। తతః కాకాలయం గ్రాహ్యం
చండాలానాం గృహాంతికే। శ్మశానవహ్నినా చైవ దహనీయాం చ
తుష్పథే। ఉచ్చాటనం భవేత్తస్య స్త్రీపుత్రపశుబాంధవైః। తద్భ
స్మ వస్త్రసంబద్ధం క్షిపేద్యస్య గృహోపరి ॥

తా. తొండనుపట్టిదెచ్చి దానినిచంపి స్నానముచేయించి పూజించి తెల్లబట్టదానికి చుట్టి కొంచెము రోదనముచేసి తర్వాత చండాలవాటిక సమీపమునగాగాని చండాలవాటికలోగాని యున్న యొక చెట్టుమీద కాకిగూడును దెచ్చి శ్మశానాగ్నితో నాలుగు త్రోవలు కలిసెడు చోట ఆతొండయును కాకిగూడునుదహించి ఆభస్మమును తీసికొని బట్ట



లో మూటగట్టియుంచుకొని శత్రునియింటిమీద చల్లగా వానికి పుత్రమిత్రకళత్రాదులతో నుచ్చాటనము గలుగును.

శ్లో॥ నింబాత్కాకాలయం దగ్ధ్వా బ్రహ్మదండీచ భస్మతత్ ।
మ్లేచ్ఛచాండాలవిప్రాణాం త్రయాణాం చితిభస్మ చ ।
భూమధూచ్ఛిష్టసంయుక్తం గుటికాం కారయేద్దృఢాం ।
శత్రోశ్శిరసి నద్యాంచ క్షిపేదుచ్చాటయేద్రిపుం॥

మంత్రః.

ఓం నమో భగవతే ఉడ్డామరేశ్వరాయ దంష్ట్రాకరాళాయ కపిలరూపాయ అముకం సపుత్ర పశుబాంధవం హనహన దహదహ మథమథ శీఘ్రముచ్చాటయ హుం ఫట్ ఠః ఠః ॥ ఉక్తయోగత్రయాణామయం మంత్రః ॥

తా. వేపచెట్టుమీది కాకిగూడును దెచ్చి బ్రహ్మదండి వేరును దెచ్చి ఈరెంటిని భస్మముచేసి మ్లేచ్ఛుడు చండాలుడు బ్రాహ్మణుడు ఈజాతిలో పురుషుడు చనిపోయినచోటి శ్మశానములలోని భస్మలుతెచ్చి పుట్టతేనెసంబంధమైన మైనమును దెచ్చి దానిలోని భస్మను గుటికగాజేసి ఆగుటికను శత్రునిశిరస్సునందైనా నసరే శత్రునిపేరుజెప్పి మంత్రించుచు నదియందైనాసరే పడవేయుగా శత్రుని కుచ్చాటనము గలుగును. ఈపైమూడు యోగములకు నిదేమంత్రమును.

శ్లో॥ చతుర్దిక్షు వృత్తికాగ్రాహ్యా గ్రామస్యనగరస్య చ । వృషభస్య మ
లైస్సార్ధం పంచపుత్తళికాః క్రమాత్ । తాం గ్రామస్య చతుర్దిక్షు
ఏకైకం నిఖనేత్పునః । పంచమీం గ్రామమధ్యేతు కుండే వా నిఖనే
ద్భువి । హూం నేదస్తసహస్రంతు తత్రైవ కనకానలే । తద్భస్మ ముష్టి
మాదాయ తస్మిన్గ్రామే వినిక్షిపేత్ । సప్తాభిమంత్రితం కృత్వా
గ్రామస్యోచ్చాటనం భవేత్ ॥

మంత్రః.

ఓం నమో భగవతే మహాకాలాయ దహదహ భంజయ భంజయ మోహయ మోహయ స్మరనిగ్రహ ఠః ఠః హుం ఫట్ ॥

తా. ఏగ్రామమునైనా పట్టణమునైనా ఉచ్చాటనముచేయ దలచినవాడు ఆ గ్రామముయొక్క లేక పట్టణముయొక్క నాలుగుదిక్కులను పొలిమేరలందుగల మన్నును

తా. మణిశిల, హారతికర్పూరము (పచ్చకర్పూరము) ఇవి అరటిదుంప రసముతో మర్దించి తిలకము పెట్టుకొనగా లోకమోహనమైనతంత్ర మిదేయగును.

శ్లో॥ శ్వేతార్కమూలం సింధూరం పేషయేత్కదళీరసే।
అనేనైవతుతంత్రేణ తిలకంలోకమోహనం॥

తా. తెల్లజిల్లేడు వేరున్ను గంగసిందూరమును అరటిదుంపరసముతో నూరి తిలకము పెట్టుకుంటే లోకము వీనినిచూచి భ్రమపడి ప్రేమించును.

శ్లో॥ భృంగరాజమపామార్గ లజ్జాలూసహదేవికా।
ఏభిస్తుతిలకంకృత్వా త్రైలోక్యంమోహయేన్నరః॥

తా. గుంటకలగర, ఉత్తరేణు, ముణుగుదామర, సహదేవి, వీనిఆకుల రసముతో తిలకము పెట్టుకొనిన మూడులోకములను మోహింపజేయును.

శ్లో॥ శ్వేతగుంజారసపేష్యం బ్రహ్మదంతీచమూలకం।
లేపమాత్రేశరీరాణాం మోహనంసర్వతోజగత్॥

తా. తెల్లగురిగింజ రసముతో గంటుభారంగి అరగదీసి శరీరమునకు బూయగా లోకమోహనమగును.

శ్లో॥ శ్వేతార్కమూలమాదాయ శ్వేతచందనసంయుతం।
అనేనతిలకంకృత్వా త్రైలోక్యంమోహయేన్నరః॥

తా. తెల్ల జిల్లేడు వేరును చందనములో నరుగదీసి తిలకము పెట్టుకొనగా సర్వజనములను మోహితులంజేయవచ్చును.

శ్లో॥ బిల్వపత్రంగృహీత్వాతు ఛాయాశుష్కంతుకారయేత్।
కపిలాపయసార్ధేన వటీంకృత్వాతుగోళకం।
ఏభిస్తుతిలకంకృత్వా మోహనంసర్వతోజగత్॥

తా. మారేడుపత్రి దెచ్చి నీడనెండించుచు నల్లగోవుపాలతో కణికచేసి తిలకము పెట్టుకొనగా సర్వజనులు వానినిజూచి మోహితులగుదురు.

శ్లో॥ విజయాపత్రమాదాయ శ్వేతసర్షపసంయుతం।
అనేనలేపనాదేవ మోహయేత్సర్వతోజగత్॥

తా. తెల్ల ఆవాలున్ను, తక్కలిచెట్టుఆకున్ను నూరి శరీరమునకుబూసికొనిన మాత్రమున సర్వజగత్తులు మోహము నొందును.



శ్లో॥ గృహీత్వాతులసీపత్రం ఛాయాశుష్కంతుకారయేత్।
అశ్వగంధాసమాయుక్తం విజయాబీజసంయుతం।
కపిలాదుగ్ధసార్ధేన వటీరత్రిప్రమాణతః।
భక్షితాత్ప్రాతరుత్థాయ మోహయేత్సర్వతోజగత్॥

తా. తులసిదళములను గ్రహించి నీడను యెండించి పెన్నేరు వేరుతో గలిపి తక్కలి గింజలుగూర్చి కలిపి గోవుపాలతో మాత్రలుచేసి ప్రమాణముతో రాత్రిళ్లు సేవించవలెను. ఉదయమున లేవగా వానింజూచిన సర్వజనులు మోహితులగుదురు.

శ్లో॥ పంచాంగదాడిమంపిష్ట్వా శ్వేతగుంజాసమన్వితం।
ఏభిస్తుతిలకంకృత్వా మోహయేత్సర్వతోజగత్॥

తా. దానిమ్మచెట్టుయొక్క వేరు చెక్క, ఆకు, కాయ, పువ్వు, వీనిని తెల్లగురిగింజ వేరుతో గలిపి నూరి వీనితో తిలకము పెట్టుకొని జగత్తును మోహింపంజేయగలడు.

శ్లో॥ కటుతుంబీబీజతైల వర్తిజ్వాలాసుకజ్జలం।
గృహీత్వాచాంజయేన్నేత్రం మోహనంభవతిధ్రువం॥

తా. చేదుసొరకాయలోని గింజలవలన తైలముదీసి దూదివత్తిమంచి ఆతైలముతో దీపమును వెలిగించి ఆదీపముకొనవలన కాటుకనుపట్టి దానినిదీసి నేత్రములకు అంజనము చేయగా మోహకరమగును. ఇది నిశ్చయము.

శ్లో॥ (కామరత్నే) కన్యావరేసురతిసంగమనేనరాణా మాలోకనేనర
పతేః క్రయవిక్రయాదౌ। ప్రజ్ఞావిధానసకలకర్మణికౌతుకేవా ధూ
పైర్మదనసుహృద్భిర్వినియోజనీయః। శృంగీవచానలదసర్జరసంసమాం
సం కృత్వాత్రుటింమలయజంచషడేకమిశ్రం। యాధూపయేన్నిజ
గృహంవసనంశరీరం తస్యాస్తుదాసఇవమోహముపైతిలోకః॥

తా. కన్యను వరించుటయందు రతిసంగమమునందు రాజదర్శనమందును క్రయవిక్రయములయందును ప్రజ్ఞావిధియందు సమస్త కౌతుకములందును ధూపముల చేతను మదముల చేతను హితులయినవారు వీని, యోజింపవలయును. నఖమనెడి గ్రంధిద్రవ్యము, వస, పట్టిపేడు, మద్దిచెక్క, మంచిగంధము, సాంబ్రాణి, ఇవి సమముగా మిశ్రముచేసి యేస్త్రీ తనగృహమును వస్త్రములు శరీరమును ధూపమువేసుకొనునో యాస్త్రీకి లోకమంతయు దాసునివలె మోహపడి లోబడును.

తా. ఏదుష్టుని మోహింపజేయ దలచునో వాని పేరును ఎఱ్ఱనిరసముతో భుజపత్రమందు వ్రాసి తేనెలోనుంచినట్టయిన యాదుష్టుడు మోహమునొందును. గోరోజనముతో నెవ్వని నామమును భుజపత్రమందు వ్రాసి పుష్పాదుల చేత షడంగపూజ చేసి తేనెలోనుంచునో నాదుష్టులు మోహపడి దుష్టత్వము మానుదురు.

అథ శత్రుమోహనం.

శ్లో॥ దుశ్చిక్యోద్భవచూర్ణేన ధూపో మోహాయ తేన్నృణాం। కపిరోమహిం
గుదార్వీ శ్వరచర్మాణిచూర్ణయేత్ । తచ్చూర్ణంమంత్రసంజప్తం
నామకర్మ విదర్భితం। త్రిసహస్రంపునస్తేన స్నిగ్ధయో రంతరాత్మ
నోః। ధూపైరతీవ విద్విష్టౌ స్నిగ్ధావపిభవిష్యతః॥

తా. మహిసాక్షిచూర్ణమును ధూపము వేయగా మనుజులను మోహింపజేయును. పెద్దమూలగోవెల, ఇంగువ, మ్రానిపసుపు, ఈశ్వరి, వీని చర్మములను చూర్ణించి శత్రుని నామకర్మలను జెప్పుచు 3000 పర్యాయములు మంత్రించి ధూపము వేయుగా నంతరాత్మలు మృదువులై మంచి స్నేహితులగుదురు.

శ్లో॥ తాళపత్రేలిఖేన్మంత్రం నామకర్మ విదర్భితం। కృతప్రాణప్రతిష్ఠాం
తంప్రజప్తంత్రిసహస్రకం। విషాలిప్తంన్వ్యధాకృత్వా నిఖనేత్సిం
ధుతీరయోః। స్నిగ్ధయోరాశువిద్వేషః స్యాదుమేశానయోరపి॥

తా. శత్రువునియొక్క నామకర్మలతోటి శత్రువశీకరణమంత్రమును శత్రువుని నామమును కర్మను (తన) గర్భితముగాజేసి తాళపత్రమువిూద వ్రాసి ప్రాణప్రతిష్ఠజేసి 3000 జపించి అతివసనరగదీసి దానిగంధమును నీయాకుకుపట్టించి నడిమికి రెండుగాజీల్చి ఒకనదియొక్క యీవలావలితీరములందు ఎదురుగాబాతి పెట్టవలయును. అదివరకు మిత్రులుగానున్నవారికి ద్వేషముగలుగును. అట్టివారు పార్వతీపరమేశ్వరులైనను వారిపేరుతో నీక్రియ జర్గించినచో వారికిని ద్వేషముగల్గును.

శ్లో॥ గరళంధుత్తూరపంచాగం మహిషీశోణితంకణా ।
శిలాయాంకురుతే మోహం ధూపో గుగ్గులుసంయుతం ॥

తా. పాముగరళము, ఉమ్మెత్తసమూలము, (దీని యుందాకులు పువ్వులు కాయలు పిందెలు నుండవలయును) కలిపి నల్లబఱ్ఱె రక్తములో నూరి పిప్పళ్ళుసహా కలిపి చూర్ణము చేసి యెండించి గుగ్గిలముకలిపి ధూపము వేసిన పక్షమున శిలయైనను మోహమునొందును. ఇక మనుజులనన నెంత.



శ్లో॥ హాలిసీవిషధుత్తూరం శిఖిపిష్టాభిరన్వితం।
తథాధూపఃసమంభాగం యోషిత్యేవవినిశ్చితం॥

తా. కడపవేరు, అతివస, ఉమ్మెత్తవేరు, వీనిని సమభాగములు నెమలిరెట్టతో నూరి యెండించి స్త్రీకి ధూపము వేయగా నా స్త్రీ నిశ్చయముగా మోహమునొందును.

శ్లో॥ ఛుఛుందరిసప్తముండం వృశ్చికస్యతుకంటకం।
హరితాళసమంధూపో మోహయేత్సకలంనృణాం।
అవిఃపీతశిఖాచైవ శ్వేతాచగిరికర్ణికా।
గోరోచనాసమాయోగే తిలకంశత్రుమోహనం॥

తా. ఎలికచెవిచెట్టు, ఏడాకులగటిదుంప, బోడసరము, లేకచిత్తి, తేలుయొక్క
కొండి, వీటిని అర్ధశముతో సమానముగా కలిపి ధూపము వేయగా సకలజనులును మోహిం
తురు. అవి యను పదార్థమున్ను, కుంకుమపువ్వు, దింతెన, తెల్లగురివింద, వీని వేళ్లున్ను,
గోరోజనమును సమముగా గలిపి తిలకము పెట్టుకొనగా శత్రువులు మోహింతురు.

శ్లో॥ తాళకోన్మత్తబీజాని పానేశత్రోశ్చదాపయేత్ ।
తత్క్షణాన్మోహమాప్నోతి చోన్మత్తోజాయతేనరః।
సమాక్షికైశ్శితాంభోజై సుస్థఃపానాద్భవేన్నరః॥

తా. తాళకము, ఉమ్మెత్తగింజలు, వీని చూర్ణమును శత్రువుయొక్క పానద్రవ్య
మందు యిచ్చి పానము చేయించవలయును. పానము చేసిన తక్షణమే మోహమును పొందు
ను. ఈ స్వాదముగలవాడైనా యగుచున్నాడు. తేనెయును తెల్లదామరదుంప చూర్ణ
మును కలిపి పానము చేయగా యున్మాదము వదలి స్వస్థతగలవాడగును.

శ్లో॥ (సిద్ధనాగార్జునకక్షపుటే) మహిషీకృష్ణసర్పస్య రక్తేచూర్ణంతు
భావయేత్ ।కృష్ణధుత్తూరపంచాంగం తద్ధూపో మోహకృన్నృణాం॥

తా. నల్లతాచు రక్తములో మయిసాక్షి చూర్ణమును భావనచేసి నల్లయుమ్మెత్త సమూలమును నూరి కల్పి ధూపము వేయగా మనుజులకు మైమరపు గలుగును.

శ్లో॥ గుడంకరంజబీజంచ ఘుణచూర్ణేనసంయుతం।
సమంపానేథవాధూపే మోహంప్రకురుతేన్నృణాం॥

తా. గానుగగింజ, బెల్లము, అతివసలోని పురుగులు, లేక వజ్రతుండపురుగులు, వీనిని చూర్ణము చేసి పానమునం దిప్పించినా లేక ధూపము వేసినా జనులకు మరుపు పుట్టించుచున్నది.

నీళ్ళలో సంచరించు నీటిపాముయొక్క గాని కొవ్వునుబూసి రాత్రివేళ దానిని వెలిగించగా. చూచిన జనమందరు మత్తులై పడిపోదురు.

శ్లో॥ మదనోదుంబరశ్చించా ప్రియంగుశ్శామలీఫలం ।
వదరీచ ఫలాన్యేషాం ప్రతిస ప్తసమాహరేత్ ।
పుష్యార్కేనరమూత్రేణ కుమార్యుత్థరసేనచ ।
సంపేష్యగుటికాకార్యా తిలకోమోహకారకః ॥

మంత్రః.

ఓం జం జంభాయైనమః । ఠుం స్తంభాయైనమః । ఓం సమ్మోహాయైనమః । ఓంహ్యాంశోషాయైనమః । ఓంమహాభైరవాయనమః । ఓం శ్రీభైరవానన్ద ఆజ్ఞాపయ శ్రీవీరభద్రఆజ్ఞాపయ ॥ ఏవం స్తంభాదిమంత్రైర్మోహన ప్రయోగా అష్టోత్తరశతమభిమంత్ర్య ప్రయోజ్యాః ॥

తా. మంగపండ్లు, మేడిపండ్లు, చింతపండుగుల్లలు, ప్రేంకణపుపండ్లు, శామలీఫలములు, రేగుపండ్లు, ఇవి దినుసుకు 7 వంతునదెచ్చి పుష్యమీనక్షత్రపు ఆదివారము రోజున నరమూత్రము చేతను కలబందరసము చేతను బాగుగానూరి గుటికచేసి తిలకము పెట్టుకొనగా చూచినవారికి మోహము గలిగించును.

శ్లో॥ ప్రత్యానయనకం వక్ష్యే యేనమోహోవినశ్యతి।
శతపుష్పంఘృతంక్షీరం శ్వేతార్కంచపిబేత్సుధీః।
గోసర్పిస్సురధూపేన మోహాత్సుస్థో భవిష్యతి॥

తా. ఈపైనచెప్పిన మోహముకరములన్నిటికిని విరుగుడు చెప్పుచున్నాను. సదాప వేళ్ళు, నెయ్యి, పాలు, తెల్లజిల్లేడు, వీనిచూర్ణమును పాలతో పానము చేయవలెను. ఆవునెయ్యి కల్పి దేవదారుచెక్కచూర్ణము ధూపము వేయగా మోహము పోయి స్వస్థుడగును.

ఇతి శ్రీ ఇన్ద్రజాలవిద్యాసంగ్రహే
ప్రథమభాగే మోహనాధికారః సమాప్తః.
ప్రథమభాగః సమాప్తః.

శ్లో॥ హస్తిసీమహిషీ క్షురమలం గ్రాహ్యం ప్రయత్నతః।
మయూరస్యఫలైస్సార్ధం ధూపోహ్యత్యంతమోహకృత్ ॥

తా. నాగకేసరములు, మయిసాక్షి, మంగలకత్తికంటిన మలము, మయూరశిఖి, ఇవి ఒకపలము దెచ్చి చూర్ణించి ధూపము వేయుగా మిగుల మోహనమును గలిగించును.

శ్లో॥ వృశ్చికోద్భవచూర్ణేన ధూపో మోహకరో నృణాం ॥

తా. తేలుకొండికాయల చూర్ణమును ధూపము వేసినను మోహింపచేయును.

శ్లో॥ గరళం ధూర్తపంచాంగం మహిషీశోణితం కణా।
నిశాయాం కురుతే మోహం ధూపో గుగ్గులుసంయుతః ॥

తా. గరళము, ఉమ్మెత్తసమూలము, బర్రెనెత్తురు, పిప్పళ్ళు, వీనిని చూర్ణించి గుగ్గిలముకల్పి రాత్రివేళ ధూపము వెయ్యగా మోహముగలుగును.

శ్లో॥ కుక్కుటాండకఫలాని ఫలినీ తాళకం వచా।
కనకాగ్నియుతో ధూపః స్వస్థస్యావేశకారకః ॥

తా. కోడిగుడ్లమీది పైపొరలున్ను, ప్రేంకణము, తాళకము, వస, ఉమ్మెత్త పంచాంగము, చిత్రమూలము, ఇవి చూర్ణించి ధూపము వేయుగా స్వస్థుడైయున్నవానికావేశమును గలిగించును.

శ్లో॥ తృణాంతరజలౌకాయా విష్ఠా వా జగరోద్భవా।
తచ్చూర్ణైర్ధూపితో రాత్రౌ ముహ్యంతి ప్రాణినో ధ్రువం ॥

తా. గడ్డిలోనుంటియున్న జలగ, కొండచిలువ రెట్ట, వీటిని చూర్ణించి రాత్రియందు ధూపము వేయుగా వచ్చుటి జనులందరు మూర్ఛపొందినట్లు తెలియకయుందురు.

శ్లో॥ హాలినీవిషదుత్తూరశిఖివిష్ఠాభిరన్వితః।
సమభాగాస్తథా ధూపో మోహాయత్యేవ నిశ్చితం ॥

తా. నేలతాడి లేక చెన్నచెర్లగడ్డ, నాభి, ఉమ్మెత్తవేరు, నెమలిరెట్ట, వీనిని సమభాగములుగ జూర్ణించి ధూపము వేయుగా మోహమును గలిగించును.

శ్లో॥ విశాలాగ్నిశిలాచూర్ణం లాంగలీశిఖరీజటా।
మహిషాక్షంచతుల్యంస్యాద్ధూపో మోహాయతేనరం ॥



తా. అటకమామిడివేళ్ళు, చిత్రమూలపువేళ్ళు, మణిశిల, చెన్నచెర్లగడ్డ, కరాకటకశృంగి, జటామాంసి, మహిసాక్షి, వీనిని సమభాగములు గూర్చి ధూపము వేయుగా నరుడు మోహితుడగును.

శ్లో॥ తాలకోన్మత్తబీజాని పానాన్మోహాయతేనరం।
సమంక్షీరసితాంకోలైస్స్వస్థః పానాద్భవేన్నరః ॥

తా. తాలకము, ఉమ్మెత్తగింజలచూర్ణము గలిపి పానముజేయుగా మోహముగలుగును. ఊడుగగింజలచూర్ణము పంచదార పాలు గలిపి పానము చేయుగా మైకమువదలి స్వస్థుండగును.

జంతుధూపాః.

శ్లో॥ ఛుఛుందరీసర్పముండం వృశ్చికస్యతుకంటకం।
హరితాళంసమంధూపో మోహావేశకరో నృణాం ॥

తా. చుంచు, పాముతలకాయ, తేలుకొండె, అర్దళము, వీని సమాంశములుగా నూరి చూర్ణమును ధూపము వేయుగా నరులకు మోహావేశకరమై యుండును.

శ్లో॥ ఘుణచూర్ణంవిషంబింబం మోహినీఅంకులంకణా। విశాలా స్వర్ణ
బీజాని సర్షపామాదనంఫలం। రక్తాశ్వమారచూర్ణంతు సమభా
గంతుభావయేత్। ఆదిత్యఫలతూలంచ తంతువర్తింవిధాయచ।
కుసుంభతంతుభిర్గాఢం మాయాబీజేనవేష్టితం। నస్తథాకనకద్రా
వైర్భావయేచ్ఛోషయేత్పునః। డుండుభోజలసర్పోవా వసాంత
స్యసమాహరేత్। వసాలిప్తం పూర్వవర్తిం ప్రజ్వాల్య ధారయే
ద్గృహే। యేపశ్యంతిగృహేబాహ్యే ముహ్యంతేసిపతంతిచ ॥

తా. వజ్రదండపుపురుగులను చంపి చూర్ణించి ఆచూర్ణమున్ను, నాభి, దొండవేరు, గంజాయివేరు, లేక కుక్కపాలవేరు, ఊడుగవేరు, పిప్పళ్లు, అటుకమామిడివేళ్ళు, ఉమ్మెత్తగింజలు, ఆవాలు, మంగకాయలు, ఎఱ్ఱగన్నేరువేళ్ళు, ఇవన్నియు సమభాగములు గూర్చి జిల్లేడుకాయలలోని దూది దారములుగా చేసి వత్తిచేసి కుసుంభతంతువులతో గూడా గట్టిగాకట్టి మాయా (హ్రీం) బీజముతో చుట్టి 7 పర్యాయములు ఉమ్మెత్తఆకులరసములో భావనచేసి 7 సార్లు ఎండించి ఆవత్తికి రెండుతలలకుండే అనెడు పాముయొక్క గాని

శ్లో॥ భృంగరాజః కేశరాజో లజ్జాచసహదేవికా।
ఏభిస్తుతిలకంకృత్వా త్రైలోక్యంమోహయేన్నరః॥

తా. గుంటగలగర, కురువేరు, నిద్రకర్ణిక, సహదేవి, వీనివేళ్లు నూరి తిలకము పెట్టుకొనగా మూడులోకములు మోహించును.

శ్లో॥ త్రిదళంకుసుమంయస్య తందుత్తూరంకృతాంజలిః।
భృంగరాజసహాజ్యేతి తిలకంమోహయేజ్జగత్॥

తా. మూడుపువ్వులయొక్క పువ్వుగాగల నల్లయుమ్మెత్త చెట్టునకు మ్రొక్కి ప్రదక్షిణ నమస్కారములు చేసి నల్లగుంటగలగర వేరును ఆచెట్టువేరును గలిపి నేతితోనూరి తిలకము పెట్టుకొన్నచో జగత్తును మోహింపజేయవచ్చును.

శ్లో॥ తాళకంకులటీంచైవ భృంగపక్షసమంసమం।
కృష్ణోన్మత్తస్యకుసుమం వటుకాంకారయేద్బుధః।
తేనైవతిలకంకృత్వా త్రైలోక్యంమోహయేన్నరః॥

తా. తాళకము, మణిశిల, సీలిమందు, ఇవి సమభాగములుగ నల్ల ఉమ్మెత్తపువ్వుల రసముతో నూరి కణికలుగజేసి దానితో తిలకము పెట్టుకొనగా మూడులోకములును మోహించును.

అథ మోహనమంత్రోద్ధారః.

శ్లో॥ అగ్రేసప్తస్వరాగ్రాహ్యా అంతేహ్రూంకారసంయుతా।
ఓంకారశిరసంకృత్వా హ్రూంమంతే ఫట్చవిన్యసేత్॥

మంత్రః.

ఓం అం ఆం ఇం ఈం ఉం ఊం ఋం హ్రూం ఫట్॥
అనేనైవతుమంత్రేణ కృత్వాతాః మూలభావనం।
సాధ్యస్యముఖనిక్షిప్తే మోహమాయాంతితత్క్షణాత్॥
ఓం భీం తాం భోం మోహయ మోహయ॥

వారత్రయం జాపనాత్ మోహమాప్నోతి మానవః। గోరోచనయా అనామికారక్తేన యస్య నామాభిలిఖ్య ఘృతమధ్యేస్థాపయేత్। తం మోహయతి॥



తా. ముందుగా అకారము మొదలు ఋకారమువరకు బిందువులతో నేడు స్వరములను బలికి మొదట ఓంకారము చివరకు హ్రూంకారము ఫట్కారమును జేర్చగానిది యొకపదియక్షరముల మంత్రమగును. ఈమంత్రముచేతను మూలమును ధ్యానింపవలయును, మూలికల నభిమంత్రింపవలయును. లేదా తాంబూలము నభిమంత్రించి సాధ్యునిచేతనోట బెట్టించవలయును. అంతమాత్రముననే మోహితుడగును. మరియొక్క మంత్రము. పైనుదహరించిన రెండవ మంత్రమును మూడుపర్యాయములు జపించి గోరోచనముతో ననామికారక్తముతో సాధ్యునినామమును లిఖించి నేతిమధ్య నుంచినయెడల సాధ్యుడు లోలడును.

ఇతి సర్వజనమోహనం.

---

అథ రాజకులమోహనం.

శ్లో॥ నీలోత్పలంగుగ్గులుంచ కృష్ణాగరుసమంసమం।
ధూపయిత్వానిజందేహం రాజ్ఞఃకులవిమోహనం॥

తా. నల్లగలువదుంప ఎండించిన చూర్ణము, గుగ్గిలము, కృష్ణాగరు, ఇవి సమముగా జేర్చి తనదేహమునకు పొగవేసికొని రాజగృహమునకు వెళ్లినచో నందఱు మోహితులై వీనిని గౌరవింతురు.

అథ ఈశ్వరకులమోహనం.

శ్లో॥ శుభామూలంతథాబీజం రక్తచందనసంభవం।
తృటీబీజంసమం పిష్ట్వా వచామూలంప్రయోజయేత్।
భోక్తుందేయం స్వహస్తేన మోహమాప్నోతిచేశ్వరః॥

తా. ఏలకులు, వసవేరు, రక్తచందనము, శుభయనెడి ద్రవ్యముయొక్క వేరు విత్తులు ఇవి సమముగా గలిపి తనచేతితో ప్రభువునకిచ్చినట్టయిన ప్రభువు మోహితుండగును.

అథ దుష్టజనమోహనం.

శ్లో॥ యస్యనామరక్తద్రవ్యేణ భూర్జేసంలిఖ్య మధుమధ్యేస్థాపయేసదుష్టోపి మోహమాప్నోతి॥ గోరోచనయాభూర్జే యస్య నామాభిలిఖ్య పుష్పాది షడంగైస్సంపూజ్య మధుమధ్యేస్థాపయేత్ సర్వదుష్టాన్మోహయతి॥

గ్రహించి ఎద్దుపేడతో నామన్నుగలిపి ఐదుబొమ్మలనుచేసి ఆబొమ్మలను గ్రామము లేక పట్టణముయొక్క నాలుగుదిక్కులను నాలుగుబొమ్మలను పాతిపెట్టి ఐదవబొమ్మను గ్రామమధ్యమునం దొకగుండము త్రవ్వి పాతిపెట్టి అక్కడనేయుండి ఉమ్మెత్తకాష్ఠము లతో నగ్నినిప్రజ్వలింపజేసి ఈమహాకాలమంత్రముతో ౧000 అహుతులిచ్చి ఉమ్మెత్త కఱ్ఱలతో హోమము చేయవలెను. ఆహోమమయినపిమ్మట చల్లారిన ఆభస్మను పిడికెడు తెచ్చి మహాకాలమంత్రముతో నేడుసార్లభిమంత్రించి గ్రామమంతటను లేక పట్టణమంత టను చల్లగా ఆగ్రామమునకు లేక ఆపట్టణమునకు ఉచ్చాటనముగలుగును.

శ్లో॥ బ్రహ్మదండీచితాభస్మ శివలింగేషు లేపయేత్ ।
గృధ్రాస్థిచమనుష్యాస్థి కేశైశ్చండాలవిప్రయోః ।
సూత్రేణచదిశోబధ్వా దేశస్యోచ్చాటనంభవేత్ ॥

మంత్రః.

ఓం నమః కాళరాత్రి శూలహస్తే మహిషవాహిని రుద్రకాల కృత శేఖరే ఆగచ్ఛ ఆగచ్ఛ భగవతి అతులవీర్యే సర్వ కర్మాణిమే వశం కురుకురు మహేశ్వర ఆజ్ఞాపయతి శ్రీం శ్రీం శ్రీం స్వాహా॥

తా. బ్రహ్మదండిచితిలోని భస్మ వీటిని శివలింగమందు లేపనము చేయవలెను. గద్ద ఎముకయున్న మనుజుని ఎముకయున్న చండాలుని యొక్కయు బ్రాహ్మణుని యొక్కయు తలవెంట్రుకలతో దారము పేని దానితో కట్టి పదిదిక్కులందు నిఖనము చేసినట్లాయెనేని ఏదేశమునరిహద్దులలో నీలాగునజేయునో ఆదేశమున నుచ్చాటనము గల్గును.

ఇతి శ్రీ ఇన్ద్రజాలవిద్యాసంగ్రహే ప్రథమభాగే
ఉచ్చాటనాధికారః సమాప్తః.
శ్రీ అమృతానంద నాథ సద్గుర్వర్పణమస్తు.

శుభమస్తు.
శ్రీఅమృతానందనాథ సద్గురవేనమః.

# ఇన్ద్రజాలవిద్యాసంగ్రహము.

## ప్రథమభాగే మోహనాధికారః.

శ్లో॥ (దత్తాత్రేయతంత్రే) ఈశ్వరఉవాచ॥ తులసీబీజచూర్ణంతు సహ
దేవీరసేనచ । తిలకంచరవౌవారే మోహనంసర్వతోజగత్ ॥

తా. ఈశ్వరుడుజెప్పుచున్నాడు. తులసివెన్నులలోని గింజలచూర్ణమును సహదేవి రసముతోనూరి ఆదివారమునాడు తిలకము పెట్టుకొనగా సర్వజగంబులును మోహించును.

శ్లో॥ హరితాళమశ్వగంధం పేషయేత్కదళీరసే ।
గోరోచనాసమాయుక్తం తిలకం లోకమోహనం ॥

తా. అర్దళము, పెన్నేరుదుంప, వీటిని అరటిదుంప రసముతో మర్దనచేసి గోరోజనముగల్పి తిలకము పెట్టుకుంటే లోకమోహనమగును.

శ్లో॥ శృంగీచందనసంయుక్తం వచాకుష్ఠసమన్వితం ।
ధూపోగ్రాహ్యస్తథావస్త్రే ముఖేచైవ విశేషతః ।
రాజాప్రజాపశుపక్షీ దర్శనాన్మోహకారకః ॥

తా. కర్కాటకశృంగి, చందనము, వస, చెంగల్వకోష్టు, ఇవి చూర్ణించి ఆచూర్ణమును ధూపమువేసి ఆధూపమును వస్త్రమందును ముఖమందును విశేషముగా పట్టియుండెనేని రాజు మోహించును. ప్రజలు పశువులు పక్షులును చూచినతోడనే మోహించును.

శ్లో॥ సింధూరంకుంకుమంచైవ గోరోచనసమన్వితమ్ ।
ధాత్రీరససమాయుక్తం తిలకం లోకమోహనం ॥

తా. గంగసింధూరము, కుంకుమము, గోరోచనము, వీటిని ఉసిరికపండ్లరసముతో నూరితిలకము పెట్టుకొనగా వానిని జూచినవారందఱును మోహపడుదురు.

శ్లో॥ మనశ్శిలాచకర్పూరం పేషయేత్కదళీరసే ।
అనేనైవతుతంత్రేణ తిలకం లోకమోహనం ॥

శూకరస్యతురోమాణి బీజతిక్తంసనింబకం। సప్తాహంశత్రునా
మ్నాతు హుత్వాచోచ్చాటనంభవేత్ ॥

మంత్రః.

ఓం నమోభగవతే ఉడ్డామరేశ్వరాయ ఉచ్చాటయ ఉచ్చాటయ
ఉచ్చాటయ ఉచ్చాటయ హనహన ఠః ఠః ॥ గుంజాదీనాముక్తానామయం
మంత్రః ॥

తా. నక్కమాంసము, పందిమాంసము, గద్దఎముక, నాభి ఇవిసమభాగములు చేర్చి ఆవుకాలున్ను గేదెకాలున్ను దెచ్చి శత్రుమందిరమందు పాతిపెట్టవలయును. బ్రహ్మదండివేరున్ను శ్మశానభస్మమున్ను చిత్రమూలము కుంకుమపువ్వు నాభి అడవిపంది రోమములు, తురకవేపనమిత్తులు, వేపనమిత్తులు, ఇవియన్నియు కలిపి ౭ దినములు శత్రునామముతో హోమము చేయగా నుచ్చాటనము గలుగును. గుంజాయోగము మొదలింత వరకు ఈ ఉడ్డామరమంత్రమే యుపయోగింప దగినది.

శ్లో॥ కృష్ణపక్షేశనౌభౌమే భరణ్యార్ద్రాధకృత్తికా। చితికాష్ఠా గ్రమా
దాయ కీలకంచతురంగుళం। వేష్టయేచ్ఛవకేశైస్తు ఆగ్నేయ్యాం
దిశిమంత్రయేత్ । అష్టోత్తరశతంజప్త్వా సూర్యందృష్ట్వాతికోపతః।
తం యస్యనిఖనేద్ద్వారే శీఘ్రముచ్చాటనం భవేత్ ॥

మంత్రః.

ఓం హ్రీం యమయమ ఉల్లూకకరాళే విద్యుజ్జిహ్వే అముకము
చ్చాటయ హుంఫట్ ॥

తా. కృష్ణపక్షమందు వచ్చెడు శనివారముగాని మంగళవారముగాని భరణి, ఆరుద్ర, కృత్తిక, ఈనక్షత్రములలో దేనితోనైన గూడినప్పుడు చితిలోనుండి కర్రయొక్క అగ్రమును దెచ్చి నాలుగంగుళములపొడవు మేకునుజేసి శవముయొక్క వెంట్రుకలతో దానినిచుట్టి ఆగ్నేయదిక్కునకు వెళ్లి ఈయమ యమమంత్రమును ౧౦౮ సారులు సూర్యునిపై దృష్టినిలిపి అతికోపముతో జపించి తరువాతదానిని యెవరియింట పాతిపెట్టుదురో వానికి ఉచ్చాటనము గలుగును. ఇది నిశ్చయము.

శ్లో॥ ఛాగరక్తం విమంరాజీ చితాంగారైస్సహైకతః।
నామగ్రస్తం లిఖేన్మంత్రం కాకపక్షేతిరోషతః।



శ్మశానే నిఖనేత్తంచ దశాహాదుచ్చాటయేద్రిపుం ॥

మంత్రః.

ఓం క్లీం దేధ్రాం దధ్రాం తధ్రాం ఉచ్చాటయ ధ్రాం ఠః ఓం
హ్రీం శేద్రాం ద్రాం ద్రాం తద్రాం అముకంఉచ్చాటయ ద్రాం ఠః ॥

తా. మేకనెత్తురు, నాభి, ఆవాలు, శ్మశానపు బొగ్గులు, ఇవిఏకముచేసి శత్రునామమును అముకం అనెడిచోట నిమిడ్చి కాకిరెక్కమీద అతికోపముతో వ్రాసి దానిని శ్మశానమందు పాతిపెట్టగా బదిదినములకు శత్రువున కుచ్చాటనము కల్గును.

శ్లో॥ ఉష్ట్రారూఢం రిపుంధ్యాత్వా హన్యాద్దండేన మంత్రితః।
దక్షిణాదిక్త్రిసప్తాహం దేశాదుచ్చాటయేద్రిపుం ॥

మంత్రః.

ఓం హ్రీం యమయమ ఉల్లూకకరాళే విద్యుజ్జిహ్వే అముకం ఉ
చ్చాటయ హుంఫట్॥

తా. శత్రువును ఒంటెమీదనెక్కి యున్నవానినిగా భావించి ప్రతిదినము ౨౧ రోజులవరకు దక్షిణదిక్కుకువెళ్లి ఈవిద్యుజ్జిహ్వామంత్రముతో అముకంఅన్నచోట శత్రునామమును సంపుటిజేయుచు ఆదిక్కు పొలిమేరదగ్గిర నొకకర్రనభిమంత్రించి ఒకస్థలమును శత్రువు ఒంటెనెక్కి యున్న వానినిగా భావించి కిందకొట్టుచుండగా శత్రునికి ఉచ్చాటనము గలుగును.

శ్లో॥ కాకపక్షంరవౌగ్రాహ్యం వేష్టయే దహికంచుకైః। కుసుంభసూ
త్రైస్తద్బాహ్యే వేష్టితవ్యంతతఃపునః। నింబపత్రేరిపోర్నామలిఖి
త్వావేష్టయేచ్ఛతం। తద్బహిశ్చితిభస్మేన మృతవస్త్రేణవేష్టయేత్।
తంయస్యనిఖనేద్ద్వారే తస్యైవోచ్చాటనంభవేత్ ॥

తా. ఆదివారమునాడు కాకిరెక్కలను సంపాదించి పాముకూసములోపొదిగి పైన కుసుంబాదారములను జుట్టి తర్వాత వేపఆకుమీద శత్రునామమును వ్రాసి దానిని కూడా పాముకూసము పొదిగినదానిలోగట్టి దీనిపైశ్మశానభస్మమును దెచ్చి పూసి శవముమీది వస్త్రముతో చుట్టి దానిని ఎవనివాకిట పాతిపెట్టుదురో వాని కుచ్చాటనము గలుగును

శ్లో॥ అధఃపుష్పీమురామాంసీ చితిభస్మసమన్వితం।
కూర్మశుండంచ పత్రస్థం నిఖనేచ్ఛత్రువేశ్మని।

బ్రహ్మవిష్ణుమహేశ్వరైః । కథితంసర్వదా సర్వైర్దుష్టదండో విధీయతే ॥

తా. ఇకను దుష్టచేష్టలయిన శత్రువులకు దండన చేయుట తప్పదు గనుక వారలకు ఉచ్చాటనము, ఘాత, విస్ఫోటము, వ్యాధిపుట్టించుట, పిచ్చ ఎత్తించుట, ఇవి గలుగు కారణములను పశువులు, సస్యము, ధనము, వీనినిగురించి వేదశాస్త్రి ఆగమాదులయందున్న రీతిగా బ్రహ్మ విష్ణు మహేశ్వరులు చెప్పిన ప్రకారము వానిలోనుండి కొన్ని దీసి సంగ్రహముగా జెప్పెదను. వినుడు.

దండనార్హజనానాహ.

శ్లో ॥ యేనాహృతం గృహంక్షేత్రం కళత్రంధనధాన్యకం।
మానంవాఖండితంయేన తస్యదండోవిధీయతే ॥

తా. ఎవని చేతను గృహము, పొలము, భార్య, ధనము, ధాన్యము, హరింపబడునో అభిమానము (మర్యాద) ఖండింపబడునో వానికి దండనము చేయుట విధియై యున్నది. కావున నాయావిధానములు చెప్పుచున్నాను.

శ్లో ॥ ఉడ్డీశంయోనజానాతి సంతుష్టఃకింకరిష్యతి।
తస్మాత్సర్వప్రయత్నేన దుష్టదండోవిధీయతాం ।
యోనహంత్యతికోపేన సోఽతిశోకే నసిధ్యతి ॥

తా. ఉడ్డీశునియొక్క మహిమను ఎవ్వడెఱుంగడో వాడు సంతోషించి యేమి చేయవలయును. అతికోపము గలిగినప్పు డెవ్వడు శత్రువును జంపలేడో వా డతిశోకములకు పాలగును.

శ్లో ॥ పంచాంగులంచిత్రకస్య మూలంగ్రాహ్యంపునర్వసౌ ।
సప్తాభిమంత్రితంగేహే లిఖితోచ్చాటనంభవేత్ ॥

మంత్రః.

ఓం లోహితముఖస్వాహా ॥

తా. చిత్రమూలమునొక్క పంచాంగములున్న వేరున్న పునర్వసునందు గ్రహించి ఏడుమార్లభిమంత్రించి యింటియందు లిఖించగా ఉచ్చాటనము గలుగును.

శ్లో ॥ స్వాత్యాంమహోదుంబరం బధ్నం మంత్రితంచతురంగళం ।
తంయస్యనిఖనేద్గేహే తస్యైవోచ్చాటనంభవేత్ ॥



మంత్రః.

ఓం గిలిస్వాహా ॥

తా. స్వాతీ నక్షత్రమందు మేడిబదినికను దెచ్చి నాలుగంగుళము లభిమంత్రించి దాని నెవ్వరిగృహమందు పాతిపెట్టుదురో వానికి ఉచ్చాటనము గల్గును.

శ్లో ॥ భరణ్యా మంకులీమాత్ర ములూకాస్థిచకీలకం ।
సప్తాభిమంత్రితం యస్య నిఖనోచ్చాటనం భవేత్ ॥

మంత్రః.

ఓం దహదహ దళదళ స్వాహా ॥

తా. భరణీ నక్షత్రమందు ఊడుగబదనికనున్న గుడ్లగూబ ఎముక మేకును ఏడుపర్యాయము లభిమంత్రించి ఎవనివాకిట పాతిపెట్టబడునో వానికి ఉచ్చాటనము గలుగును.

శ్లో ॥ పారావతవస్త్రగ్రాహ్య యస్యనామ్నాతు తాంక్షిపేత్ ।
గృహేతూచ్చాటయేచ్ఛీఘ్రం కోపాన్మంత్రంసముచ్చరేత్ ॥
నరాస్థికీలకంద్వారే నిఖన్యాచ్చతురంగుళం ।
మంత్రయుక్తమరిద్వారే సత్యముచ్చాటనంభవేత్ ॥

మంత్రః.

ఓం నమోభగవతే రుద్రాయ అముకం గృహ్ణగృహ్ణ పచపచ త్రాసయత్రాసయ త్రోటయత్రోటయ నాశయనాశయ పశుపతిరాజ్ఞాపయతి ఠఃఠః ॥ ఉక్తయోగద్వయే అయంమంత్రః ॥

తా. పావురముకొవ్వ చేతబట్టుకొని ఎవని పేరుతో నీమంత్రమును పఠింపుచు ఎవ్వనియొక్క యింటియందు చల్లునో వానికి శీఘ్రముగా నుచ్చాటనము గలుగును. మంత్రోచ్చారణ కోపముతో నుచ్చరింపవలయును. మరియు నరునియొక్క ఎముకను 4 అంగుళములుగలదానిని దెచ్చి మంత్రము నుచ్చరించుచు శత్రుని గృహద్వారమందు పాతిపెట్టగా నాతనికి శీఘ్రముగా నుచ్చాటనము గలుగును. ఈమంత్రము పదివేలు జపింపగా సిద్ధియగును.

శ్లో ॥ మధ్యాహ్నేలుఠతేభూమౌ గర్దభోయత్రధూళికాం । ఉదఙ్ముఖ
ఉదీచ్యాంతుగృహ్ణీయాం ద్వామపాణినా । యద్గృహేక్షిప్యతే

మంత్రస్తు.

ఓం నమో భగవతేరుద్రాయ దంష్ట్రా కరాళాయ అముకం సపుత్రబాంధవైస్సహ హనహన దహదహ పచపచ శీఘ్ర ముచ్చాటయోచ్చాటయ హుం ఫట్ స్వాహా ఠఃఠః ॥ అష్టోత్తరశతజపేనసిద్ధిః ॥

తా. "ఓం...ఠః" అనుమంత్రమును ౧౦౮ సారులు జపింపగా మంత్రసిద్ధి యగును.

శ్లో॥ (కామరత్నే) మంగళవారే రాత్రౌ శ్మశానాంగారం కృష్ణవస్త్రేణ
కృత్వా రక్తసూత్రేణ సంవేష్ట్యయస్యగృహే పరిక్షిపేత్ సప్తాహా
భ్యంతరేతస్య ఉచ్చాటనంభవతి ॥

తా. మంగళవారమురాత్రి శ్మశానములోని బొగ్గునుదెచ్చి నీలిబట్టలో పెట్టి యెఱ్ఱదారముతో చుట్టి ఎవ్వనియింట నుంచునో వానికి ౭ దినములలో ఉచ్చాటనమగును.

శ్లో॥ పంచాంగుళంచిత్రకస్య కీలంగ్రాహ్యం పునర్వసౌ ।
సప్తాభిమంత్రితం గేహే ఖనేదుచ్చాటనంభవేత్ ।
మంత్రస్తు ॥ ఓం లోహితముఖే స్వాహా ॥ అస్యఅష్టోత్తర సహస్ర
జపేన పురశ్చరణం॥

తా. అశోకవృక్షముయొక్క కొమ్మతో నైదుఅంగుళముల మేకును పునర్వసు నక్షత్రమందు చేయించి ౭ పర్యాయములు అభిమంత్రించి యింటియందు పాతగా ఉచ్చాటనమగును. పైమంత్రమును ౧౦౦౮ సార్లుజపింపగా సిద్ధియగును.

శ్లో॥ ఖ్యాతమౌదుంబరంకీలం మంత్రితంచతురంగుళం ।
తంయస్యనిఖనేద్గేహే తస్యచోచ్చాటనంభవేత్ ॥
మంత్రస్తు ॥ ఓంశినిశినిస్వాహా॥

తా. నాలుగంగుళముల పొడవుగల మేడిచెట్టుకొమ్మను మేకుచేయించి యెవ్వని యింట పాతిపెట్టుదురో వానికి శీఘ్రముగా నుచ్చాటనము గలుగును.

శ్లో॥ భరణ్యామంగుళైకస్తు ఉలూకస్యాస్థికీలకం।
సప్తాభిమంత్రితంయస్య నిఖనేచ్చాటనంభవేత్ ॥
మంత్రస్తు ॥ ఓందహదహ హలహలస్వాహా॥



తా. భరణీనక్షత్రమునాడు గుడ్లగూబయొక్క వెన్నెముక నొక్క అంగుళమును గ్రహించి "ఓం...స్వాహా" అనుమంత్రముతో నేడుపర్యాయము లభిమంత్రించి ఎవ్వని యింట పాతిపెట్టబడునో వానికి శీఘ్రముగా నుచ్చాటనముగలుగును.

శ్లో॥ కాకోలూకస్యపక్షాంస్తు హుత్వాహ్యష్టాధికంశతం।యున్మామ్నా
మంత్రయోగేన సమస్తోచ్చాటనంభవేత్ ॥ మంత్రస్తు॥ఓంనమో
భగవతేరుద్రాయ హుం దంష్ట్రాకరాళాయ అముకం సపుత్రబాం
ధవైస్సహ హనహన దహదహ పచపచ శీఘ్రముచ్చాటయ
ఉచ్చాటయ హ్రాంఫట్ స్వాహా ఠఃఠః॥

తా. శత్రువులయింట సపుత్రబాంధవులతో సహా ఉచ్చాటనము కావలెనని గోరువారు పైమంత్రముతో ౧౦౮ ఆహుతులు కాకి, గుడ్లగూబ, పీటియాకలతో హోమము చేయగా శత్రునింట నున్నయందరితో శత్రువునకు ఉచ్చాటనముగలుగును.

శ్లో॥ లేపయేత్కాకపిత్తేన కీలమఙ్గులసంభవం।
నిఖనేద్యస్యభవనే తస్యచోచ్చాటనంభవేత్ ॥
మంత్రస్తు॥ఓం హ్రీందండిణి దండిణి మహాదండిణి నమోస్తుతే ఠఃఠః॥

తా. "ఓం...ఠః" అనుమంత్రముతో ఊడుగకొయ్య మేకును దెచ్చి కాకిచేదుతో పూసి ఎవ్వనియింట పాతిపెట్టబడునో వాని కుచ్చాటనముగలగును.

శ్లో॥ నరాస్థికీలకంద్వారే నిఖన్యాచ్చతురంగుళం । అరేద్వారేమంత్ర
యుక్తం సద్యఉచ్చాటనంభవేత్ ॥ మంత్రస్తు ॥ ఓంనమోభగ
వతేరుద్రాయ అముకం గృహ్ణాగృహ్ణా పచపచ త్రాసయత్రాసయ
త్రోటయత్రోటయ నాశయనాశయ పశుపతి రాజ్ఞాపయతిఠఃఠః॥

తా. "ఓం...ఠః" అనుమంత్రముతో నభిమంత్రించి మనుజకపాలము నాలుగంగుళముల మేకుచేసి శత్రువునింటిద్వారమునందు పాతిపెట్టగా తత్క్షణమందే ఉచ్చాటనము గలుగును.

శ్లో॥ మృతకస్య పురుషస్య నిర్మాల్యంచేలమేవచ । ప్రేతాలయే సమా
గృహ్య యస్యగేహే నిధాపయేత్ । అష్టమ్యాంచ చతుర్దశ్యాం
తథైవోచ్చాటనంభవేత్ ॥ ఉద్ధృతేనశాంతిః ॥

మంత్రః॥ ఓం నమోమహాకపాలిని వృశ్చికోదరే దండపాశధరే అముకస్యాముకేన సహావిద్వేషం కురుకురుస్వాహా ॥

తా. నానావిధమచ్చలుగల పిల్లి అడవిపంది పందికొక్కు వీనిరోమములను గ్రహించి నలుగురియెదుటధూపము వేయగా నందరును ద్వేషపడుదురు. "ఓం... స్వాహా" అను మంత్రమును ౧౦ వేలుజపించిన సిద్ధియగును.

శ్లో॥ దుత్తూరకరసైర్లిప్త్వా చిత్యంగారంతతోలిఖేత్ । నామమంత్రయుతౌయంత్రౌ స్థాపయేత్తౌపృథక్పృథక్ । నద్యాముభయతీరస్థే నిఖనేద్వృక్షమూలకే।యన్నామ్నాలిఖితౌయంత్రౌ తయోర్ద్వేషః ప్రజాయతే। చతురస్రద్వయంమధ్యే మంత్రగర్భితం నామలిఖేత్ సిద్ధంభవతి ॥

తా. స్మశానములోని చితిసంబంధమయినబొగ్గును దెచ్చి ఉమ్మెత్తాకురసముపూసి ఆబొగ్గుతో నామమంత్రముగల యంత్రములనుగీసి వానిని వేఱువేఱుగా ఒకనదియొక్క ఉభయతీరములందుగల చెట్టుమొదట పాతిపెట్టవలయును. ఎవనిపేరుతో యంత్రములు లిఖింపబడినవో వారికిద్వేషముగలుగును.

| | |
|---|---|
| ఓంనమో మహాకపాలిని వృశ్చికోదరే దండపాశధరె సుగ్రీవస్య వాలినా సహా విద్వేషం కురుకురుస్వాహా. | ఓంనమో మహాకపాలిని వృశ్చికోదరే దండపాశధరె వాలినస్సుగ్రీవేణ సహా విద్వేషం కురుకురుస్వాహా. |

ఇట్టి రెండుమంత్రములందును ఎవనికి ఎవనితో ద్వేషము కలిగింపవలెనని తలంచుదురో వారిపేర్లు ఒకదానిలో షష్ఠీవిభక్తి రెండవదానిలో తృతీయావిభక్తిగాను ఒకదానిలోని తృతీయావిభక్తి రెండవదానిలో షష్ఠీవిభక్తిగాను నుండునట్లు కనిపెట్టి నామగర్భితముగా మంత్రమునుచ్చరించి వ్రాయవలయును. రెండుమండలములు సమముగా గీయవలెను.

శ్లో॥ ఏకహస్తేకాకపక్షముల్లూకస్యాపరేకరే। దర్భవద్ధారయేద్యత్నాత్త్రిసప్తాహంజలాంజలిం । నిత్యంనద్యాంప్రదాతవ్య మష్టోత్తరసహస్రకం । పరస్పరంభవేద్ద్వేష స్సిద్ధయోగఉదాహృతః ॥
మంత్రః ॥ ఓం ఆమోదకి ప్రమోదకి గౌరిమేగౌరి అముకస్యాముకేన సహా కాకోలూకాదివత్ కురుకురు స్ఫ్రీం స్ఫ్రీం స్వాహా ॥



తా. ఒకచేత కాకిరెక్కనున్ను రెండవచేత గుడ్లగూబ రెక్కనున్ను పట్టుకొని అనగా దర్భపవిత్రమువలె ధరించి ౨౧రోజు వానితో నీక్రిందిమంత్రముతో ప్రతిదినమును ౧౦౦౮ సార్లు అర్ఘ్యప్రదానము మోస్తరుగా నివ్వవలెను. అప్పుడు పరస్పరము ద్వేషము గలుగును. ఇది సిద్ధయోగము.

ఇతి శ్రీ ఇన్ద్రజాలవిద్యాసంగ్రహే
ప్రథమభాగే విద్వేషణాధికారః
సమాప్తః.

శ్రీ అమృతానందనాథ సద్గురర్పణమస్తు.

శ్లో॥ మార్జారవిష్ఠామాదాయ విష్ఠామాదాయ మూషికీం। పాదానాంమృ
త్తికాయుక్తం పుత్తళీం క్రియతేతతః। నీలవస్త్రేణసంవేష్ట్య మంత్ర
యిత్వాశతేనచ। విద్వేషంతత్క్షణాచ్చైవ భ్రాతరౌతాత పుత్రకౌ॥

తా. పిల్లిమలమును ఎలుకమలమును దెచ్చి కాలిఅడుగున వాలుగలమట్టిని దెచ్చి దానితోకల్పిబొమ్మను చేసి నీలిగుడ్డను దానికిచుట్టి ఈక్రిందిమంత్రమును నూరుసారులు అభిమంత్రించి యుంచగా తత్క్షణమందే విద్వేషముగలిగి అన్నదమ్ములుగాని తండ్రికొడుకులుగాని విద్వేషముగలవారగుదురు.

శ్లో॥ గృహీత్వా సర్పదంతంచ గృహీత్వాబభ్రురోమకం।
చితాభస్మసమాయుక్తం గుటికాంకారయేన్నరః।
ఉద్యానేనిఖనేద్భూమౌ మంత్రయిత్వాసనామకం।
విద్వేషంతత్క్షణాచ్చైవ నాన్యథాశంకరోదితం॥

తా. త్రాచుపాముయొక్క దంతమును, ముంగియొక్క వెంట్రుకను, స్మశానములోని భస్మముతో గలిపి ఘుటికగాజేసి ఎవరికెవరికి ద్వేషముగలిగించవలెనని సంకల్పముగలదో వారింటి పెరటితోటలో పేరుచెప్పి మంత్రించి పాతిపెట్టగా తక్షణమందే ఆయిద్దరికిని నిశ్చయముగా విద్వేషముగలుగును.

శ్లో॥ బభ్రురోమంకంచుకాహిం స ఛాయాంధూపందీయతే।
విద్వేషం జాయతే సత్యం నాన్యథా శంకరోదితం॥

తా. ముంగిసయొక్క రోమమును పాముకుబుసమును కల్పి ఎవరిపేరుచెప్పి సభలో ధూపమువేయునో వారికుపురకును ద్వేషముగలుగును.

శ్లో॥ గృహీత్వాశ్వానరోమాణి మార్జారస్యతథానఖం।
సభాయాదీయతే ధూపం విద్వేషం జాయతేతథా॥

తా. వేటకుక్క రోమములను పిల్లిగోరును కలిపి నూరి సభయందెవరిపేరులు జెప్పి ధూపమువేయబడునో వారిద్దరికిని వైరముగల్గును.

శ్లో॥ గృహీత్వా మయూరవిష్ఠాంచ సర్పదంతంచ పేషయేత్।
లలాటే తిలకంకృత్వా విద్వేషో జాయతే క్షణాత్॥

తా. నెమలిరెట్టనున్ను పాముకోరనున్ను నూరి ఎవరికి విద్వేషము గలిగించవలెనని సంకల్పించునో వారికి దీనినితిలకముపెట్టగా వారిద్దరికిని అదివరకెంత స్నేహమున్నను విరోధముగలుగును.



శ్లో॥ గృహీత్వా గజదంతంచ గృహీత్వా సింహదంతకం।
పేషయేన్నవనీతేన తిలకం ద్వేషకారకం॥

తా. ఏనుగుదంతమునున్ను సింహదంతమునున్ను కలిపి మెత్తగా నూరి వెన్నలో గలిపి తిలకముపెట్టుకొనగా నిర్దేశించినవారికి ద్వేషముగలిగి సభలో పోరాడుదురు.

శ్లో॥ అశ్వకేశం గృహీత్వాతు మాహిషం కేశసంయుతం।
సభాయాందీయతేధూపం విద్వేషో జాయతేధ్రువం॥

తా. గుఱ్ఱపువెంట్రుకను గమిడిదున్నపోతు వెంట్రుకను కలిపి సభలో ధూపము వేయగా నిశ్చయముగా విరోధము గలుగును.

శ్లో॥ గృహీత్వా సింహకంఠంతు నిఖనే ద్ద్వారతోభువి।
కలహోజాయతే నిత్యం విద్వేషం జాయతేతథా॥

తా. సింహకంఠమును సంపాదించి ద్వారముయెదుట భూమియందు పాతిపెట్టగా నిత్యముకలహమును యింటనున్నవారితో విరోధమును గలుగును.

శ్లో॥ యస్యయస్యభవేద్వైరం జీవాజీవౌ భవేత్తదా।
తత్పాదేమృత్తికాయుక్తం శత్రుపాంసుసమన్వితం।
పుత్తళీక్రియతే సమ్యక్ శ్మశానే నిఖనేద్భువి।
విద్వేషోజాయతేసత్యం సిద్ధియోగ ఉదాహృతః॥

తా. ఎవరెవరికి జీవికాజీవి స్నేహముండునో వారివారి పాదముల మృత్తికతో గలిపి శత్రువుయొక్క పాదమృత్తికతో గలిపి బొమ్మనుచేసి శ్మశానమందు గొయ్యిత్రవ్వి పాతిపెట్టవలయును. అందువలన సత్యముగా విద్వేషముగలుగును ఇదే సిద్ధియోగమని చెప్పబడును.

అథమంత్రః.

ఓంనమో నారాయణాయ అముకం అముకేన సహవిద్వేషం కురు కురుస్వాహా॥

శ్లో॥ (సిద్ధనాగార్జునకక్షపుటే) కాకోలూకస్యపక్షాంస్తు యయోర్నా
మ్నాతు హోమయేత్। ఉభయోర్నశ్యతిప్రీతిః కురుపాండవ
యోరివ॥

అథ క్షేత్రపాలపూజ.

క్షాం క్షీం క్షూం క్షౌం క్షేత్రపాలాయ నమః. బలింగృహ్ణస్వాహా॥
ఈమంత్రము చెప్పుచు సర్వోపచారములును జేయవలయును.

పద్మముద్ర.

శ్లో॥ అంగుష్ఠాగర్భకౌకృత్వా కమలేకర్ణికాఇవ ।
అంగుళ్యష్టార్క పత్రాష్టౌ పద్మముద్రాత్వియంభవేత్ ॥

తా. పద్మముద్రయనగా చేతులబొటనవ్రేళ్లను రెంటిని మధ్యకువచ్చునట్లుగా జేసి తక్కిన ఎనిమిదివ్రేళ్లున్ను ఎనిమిదిమూలలకు వచ్చునట్లు పద్మాకారముగానిలపవలయును. ఇదే పద్మముద్రయనబడును.

కరాళీముద్ర.

శ్లో॥ ముష్టిద్వయకనిష్ఠాభ్యాం విదార్యస్వక్విణీద్వయం ।
కరాళీయంభవేన్ముద్రా లోలజిహ్వ ప్రచాలనాత్ ॥

తా. రెండు చేతులుపిడికళ్లుపట్టి రెండుపిడికిళుల చిటికెనవ్రేళ్లను వదలి వానితో నోరు రెండుదవడలు లోపలికిగుచ్చి రెండుపిడికిళులమధ్యనుండి నాలుకను కదలించగా నది కరాళముద్ర యనంబడును.

మధ్యమాముద్ర.

శ్లో॥ కనిష్ఠానోన్యస్య మాక్రమ్య సంకుచ్యాంగుళ యోర్ద్వయోః ।
మధ్యమాభ్యాం సమాక్రమ్య తర్జన్యగ్రాధృతౌస్మృతౌ ।
నీత్వాపరాఙ్ముఖౌనాసాం పృష్టలోలావిచింతయేత్ ॥

తా. నడిమివ్రేళ్ల చేత తర్జనీవ్రేళ్లనదిమిపట్టి ముక్కునందు పరాఙ్ముఖములుగా (నాకదానికొకటి అభిముఖములేకుండా) బెట్టి వెనుకవ్రేలాడునట్లు పెట్టినట్టయిన నది మధ్యమాముద్ర యనంబడును.

భైరవీ ముద్ర.

శ్లో॥ స్వాహాహూంఫేంకృతైః కాయా చాలనాద్భైరవీమతా॥

తా. స్వాహా, హూం, ఫేం, అని యుచ్చరించుచు శరీరమును చలింపజేయుట భైరవీముద్ర యనంబడును.



వికృతాస్యముద్ర.

శ్లో॥ ముఖస్యవికృతాకార కరణాద్వి కృతాననా ।
ముద్రాభవతి సామర్థ్య దాయికా శంకరోదితా ।
ఏషాపూజాసమాఖ్యాతా కర్తవ్యా మంత్రసిద్ధిదా ॥

తా. ముఖమును వికృతాకారముగా బెట్టికొనుట వికృతాస్యముద్రయనంబడును. ఈపంచముద్రలును మంత్రసిద్ధికరములైనవియని శ్రీసాంబమూర్తి చెప్పెను. ఈచెప్పిన పూజ సమస్తమంత్రములకును సిద్ధికరమగును.

శ్లో॥ రవివారే మృతాయాగోః కీలనాస్థిసముద్భవాన్ । చతుర్దిక్షుచతుః
కీలాన్ గృహీత్వా చిహ్నయేత్స్వయం । రక్షయేత్ప్రయత్నేన
రుద్రమంత్రేణ మంత్రితాన్ । చతుర్ణాందాపయేద్ధస్తే తేధావంతి
నువేగతః । పూర్వదిక్పూర్వకంకీలం దక్షిణేదక్షిణంతథా । పశ్చిమే
పశ్చిమంకీలం ఉత్తరేఉత్తరంనయేత్ ॥

తా. ఆదివారమునాడు మృతినొందినగోవుయొక్క యెముకలను నాల్గింటిని దెచ్చి నాలుగు దిక్కులందును నాలుగు మేకులను గ్రహించి వాని కొకగుర్తు వేయవలెను. వానిని బ్రయత్నపూర్వకముగా రక్షింపవలయును. వానిని రుద్రమంత్రము చేత నభిమంత్రించి దాచవలయును. వానిని నలుగురి చేతికిచ్చి వారిని వేగముగా పరిగెత్తించి ఏదిక్కు కీలము నాదిక్కునకు పంపించవలెను.

శ్లో॥ అశ్వారూఢస్తువాగచ్ఛే త్పద్భ్యాం వాతనువేగతః । అశనిశ్చల
భామేఘా యాంతిపర్ష్ణోపలాః క్షయం । యావద్గచ్ఛంతి తేదూరం
తావద్బాధానవిద్యతే । గత్యంతే సంస్థితస్తత్ర యామమాత్రం
జపేన్మనుం । కీలకాన్నిఖనేత్తత్ర ప్రత్యాగచ్ఛేత్సుమంత్రితాన్ ।కీల
కాన్పాత్రరాదాయ రక్షయేత్స్వగృహేసదా । విద్యుత్పాతోన
తత్రాస్తి గ్రామేవానగరేపివా। ఏవంయదా యదాబాధా తదా
కార్యం పునశ్చతైః ॥

మంత్రః॥ ఓంనమోభగవతే ఉడ్డామరేశ్వరాయ సర్వదుష్టమేఘాశనీనాం సంజయసంజయ నాశయనాశయస్వాహా ఠః ఠః॥

పరులపై ప్రయోగింపదలంచినప్పు డొకపరియాయము మంత్రమును స్మరించినం జాలును. వచ్చి పనిజేయును.

శ్లో॥ మేషరక్తేనసంలిప్త లాంగలీపుష్పహోమతః । అష్టోత్తరసహస్రేణ మహేశీమంత్రదాభవేత్ । కాలానలసమప్రఖ్యం దుర్జయంనిర్జరై రపి। తదాదాయకరేమంత్రీ స్పర్ధయేద్విద్విషాంశ్రియం॥

మంత్రః॥ ఓం అఘోరరూపె శ్రీమాహేశ్వరీ అవతరఅవతర పావకాస్త్రం దేహిమేదేహి స్వాహా॥

తా. మేకనెత్తురుతో గలిపిన చెన్నచెర్ల లేక నేలతాడిపువ్వులను ౧౦౦౮ హోమముచేయగా మహేశ్వరియనెడు దేవి ప్రత్యక్షురాలై ఆగ్నేయాస్త్రమును దానిమంత్రమును నిచ్చిపోవును. దేవతలకైనను జయింప శక్యముగాని యా యాగ్నేయాస్త్రమును చేబూని శత్రుసేనతో యుద్ధమునకు నడువవలెను.

శ్లో॥ మహిషోత్థేనరక్తేన సంయుక్తంకుంకుమాహుతిం। అష్టోత్తరసహస్రంతు కౌమారీశక్తిదాభవేత్ । తయాకరస్థయామంత్రీ సాధయే దవనీతలం। సర్వరాజకమాక్రమ్య మహేంద్రఇవరాజతే॥

మంత్రః॥ ఓం అఘోరరూపే శ్రీకౌమారి శక్తిం శస్త్రం దేహిమే దేహి స్వాహా॥

తా. దున్నపోతురక్తముతో కుంకుమనుపడిపి ౧౦౦౮ ఆహుతులివ్వగా కౌమారీదేవి ప్రసన్నయై యొకశక్తినిచ్చును. ఆశక్తి చేతనుంచుకొని భూమండలమంతయు స్వాధీనపరచుకొనవచ్చును. సమస్తరాజులను నాక్రమించి దేవేంద్రునివలె నగును. ఇట్టి క్రియలు ప్రభుత్వముగలవారు చేయవలయును. తదితరులకు సిద్ధింపవు.

శ్లో॥ ఉలూకశోణితాభ్యక్త విభీతపత్రహోమతః । అష్టోత్తరసహస్రంతు హుత్వాతుష్యతివైష్ణవీ। చంద్రహాసంచసాదత్తే కరస్థశ్చక్రవర్తిజిత్ । అవత్యసామహావీరో రాజతేవరుణోయథా ॥

మంత్రః॥ ఓం శ్రీవైష్ణవి అవతరఅవతర ఖడ్గం దేహిమే దేహిస్వాహా॥

తా. గుడ్లగూబరక్తముతో తడపబడినసల్లజీడి ఆకులతో ౧౦౦౮ హోమము చేయగా వైష్ణవీదేవి సంతోషించి చంద్రహాసము నిచ్చును. దానిని చేతిబట్టుకొనగా చక్రవర్తులను జయింపవచ్చును. వీడు మహావీరుడై వరుణుడువలెనే ప్రకాశించును.



శ్లో॥ మీనస్నేహసమాయుక్త వరుణేంధనహోమతః । అష్టోత్తరసహస్రేణ వరుణాస్త్రంలభేన్నరః। మంత్రీపాణిగతందృష్ట్వా తదస్త్రం వసుధాతలం। ప్లావయంతిజలౌఘేన మేఘాదర్దురగర్జితాః॥

మంత్రః॥ ఓం అఘోరరూపే శ్రీవారాహి అవతర అవతర వరుణాస్త్రం దేహిమే దేహిస్వాహా॥

తా. చేపచమురుతో ఉలిమిరిచెట్టుసమిధలను దడిపి ౧౦౦౮ హోమము చేయుటచేత వారాహిదేవి సంతుష్టురాలై వరుణాస్త్రమునిచ్చును. దానిని మంత్రవేత్త చేతిలో చూచిన వారికి వారుండుభూమియందు నీళ్లప్రవాహము వ్యాపించి కప్పకూతలతో మేఘగర్జనములతో జలముపొంగి శత్రుసైన్యమును ముంచివైచును.

శ్లో॥ వజ్రపల్లవదుగ్ధాభ్యాం హోమాదేవప్రసీదతి। అష్టోత్తరసహస్రేణ కుండమధ్యేహుతాశనం। గృహీత్వాపాణినామంత్రీ మారయే ద్దుష్టభూభుజః । తదీయంరాజ్యమాసాద్య కుర్యాద్ధర్మమనేకధా॥

మంత్రః॥ ఓం అఘోరరూపే శ్రీఇంద్రాణి అవతర అవతర వజ్రం దేహిమే దేహిస్వాహా॥

తా. ఆకుచెముడు పాలతోను వానిఆకులతోను ౧౦౦౮ సారులు ఇంద్రాణీమంత్రమును హోమముచేయగా కుండమధ్యమునుండి అగ్నిలేచి వక ఆయుధమునిచ్చును. మంత్రియైనవాడు దానినిగ్రహించి దుష్టరాజులను జయింపగలడు. వారివారిరాజ్యమును దీసికొని అనేకధర్మములు చేయవలెను.

శ్లో॥ అష్టోత్తరసహస్రంతు సాజ్యశ్రీఫలహోమతః । త్రిశూలంకుండమధ్యోత్థం మహాలక్ష్మీఃప్రయచ్ఛతి। దుర్జయోదేవదైత్యానాం కైలాసమనుగచ్ఛతి॥ మంత్రః॥ ఓంఅఘోరరూపే శ్రీమహాలక్ష్మీ అవతరఅవతర శూలం దేహిమేదేహిస్వాహా॥

తా. నేతిలోనుంచిన మారేడుకాయలతో ౧౦౦౮ హోమముచేయగా శ్రీమహాలక్ష్మీదేవి ప్రత్యక్షురాలై అగ్నికుండములోనుంచి యుద్భవింపజేసి త్రిశూలమునిచ్చును. ఇది దేవదైత్యులకు దుర్జయమైనది. కైలాసమునకుగూడా వచ్చును.

శ్లో॥ అశ్వరక్తేనసంలిప్తం దేవదార్వింధనైర్హుతే। చతుర్దశసహస్రాణి విపరీతప్రయోగతః । దేహిమేరథఉచ్చార్య మంత్రాంతేసాధకో

చర్మపరిధానాయ జలం స్తంభయ స్తంభయ ఠః ఠః॥ చతుర్దినం నక్తభోజీ లింగపూజాకృతే జపేత్ । అయుతైకేనజప్తేన సిద్ధిభాగ్భవతి ధ్రువం॥

తా. మొసలి, నక్క, ముంగి, వీని కొవ్వులతో గలిపి నీటిపాము శిరస్సును నూరి లేడికొవ్వుతో గాచి దానిని నస్యముజేసిన గాని చెవులలో పూసికొనిన గాని జలము స్తంభించును. "ఓం...ఠః" అను మంత్రమును పదివేలు జపింపఁగా సిద్ధియగును. జపము చేయ దలంచినవాడు మొదట నాలుగుదినములు పగలు భుజింపక రాత్రిళ్లు భుజించుచు లింగపూజచేయుచు జపింపవలెను. పదివేలుజపింపఁగా నిశ్చయముగా సిద్ధిపొందును.

అథ సైన్యస్తంభనం.

శ్లో॥ లక్షమేకంజపేన్మంత్రీ పలాశతరుజైస్తథా । మధ్వాజ్యసంయుతైర్హోమాత్ కాలకర్ణీ ప్రసీదతి। సైన్యఖడ్గాదిధారాంబు గతిస్తంభకరోభవేత్ ।సతతం స్మరణాన్మంత్రీ వివిధాశ్చర్యకారకః॥ మంత్రః॥ ఓం ష్ణాం కాలకర్ణికే ఠః ఠః॥

తా. మంత్రవేత్తయైనవాడీ కాలకర్ణీమంత్రమును లక్షజపించి మోదుగసమిధలను తేనెలోను నేతిలోనుముంచి దశాంశము హోమము చేయగా కాలకర్ణీదేవి ప్రసన్నురాలై సైన్యము, ఖడ్గాదిధార, నీరు, వీనిగతులను స్తంభించును. మంత్రవిద్యగలవాడీ మంత్రమును నెల్లప్పుడు స్మరించుటవలన నానావిధములగు నాశ్చర్యములను జూపించును.

శ్లో॥ ద్విరదరథమధ్యస్థం పరసైన్యంవిచింతయేత్ ।
తత్క్షణాద్భంగమాయాతి స్తంభితంవావతిష్ఠతి ॥
మంత్రః ॥ ఓం స్తం ద్విరందాయస్వాహా॥

తా. పరసైన్యమును తనసైన్యములోని ఏనుగుదంతములు రెండింటి మధ్యనున్నట్టులభావించి "ఓం...స్వాహా" అను మంత్రమును పఠింపఁగా పరసైన్యము స్తంభితమవుటగాని భంగమునొందుటగాని యగును.

శ్లో॥ రక్తధుత్తూరమూలంవా పూర్వవజ్జాయతేఫలం । గుంజామూలం సమానీయ మర్కటీగృహగోధికా। ఛుఛుందరీసమాయుక్తం పిష్ట్వా శస్త్రాణిలేపయేత్ । తత్ఫలేచ్ఛిద్యమానేపి మ్రియతేచనసంశయః॥



మంత్రః॥ ఓం నమోభగవతే ఉడ్డామరేశ్వరాయ దహదహ పచ పచ ఘాతయ ఘాతయ హిలిహిలి స్వాహా॥ శస్త్రదూషణత్రయే ఽయంమంత్రః॥

తా. ఎఱ్ఱ ఉమ్మెత్తవేరున్ను, కాయయున్ను, గురిగింజవేరున్ను, సాలెపురుగు, బల్లి, చుంచు, వీనిని జంపి వీనితోకూడా పై వస్తువులు నూరి తన శస్త్రములకుబూసి శత్రువునెదుట నీ శస్త్రముతో నుమ్మెత్తకాయను కోసినయెడల శత్రువు కనబడడు.

శ్లో॥ షడ్బిందుమక్షికానీలా చూర్ణంఖర్జూరమూలకం । లేపయేత్సర్వశస్త్రాణి తద్ఘాతేక్రిమిరుగ్భవేత్ । క్రిమికోపాన్నిహంత్యాశు విష్ణునాయదిరక్షితం । జలౌకామక్షికానీలా షడ్బిందూనాంప్రలేపనాత్ ।తచ్ఛస్త్రచ్ఛిద్యమానేన మ్రియతేహ్యమరోపిసః॥ మంత్రః॥ ఓం నమోభగవతే ఉడ్డామరేశ్వరాయ దహదహ భిన్నభిన్న ఖఖ గృహ్ణ గృహ్ణ స్వాహా ఠః ఠః॥ఉక్తయోగద్వయేయంమంత్రః॥

శ్లో॥ హాలాహాలంవత్సనాభం వృశ్చికాగృహగోధికా।ఛుఛుందరీకృష్ణసర్పగృహగోధాశిరాంసిచ । షడ్బిందుకరవీరోత్థం మదనస్యఫలంతథా। ఏతానిసర్వచూర్ణాని ఉష్ట్రీక్షీరేణపేషయేత్ ।ఏవంశస్త్రప్రలేపస్తు రాజశత్రువినాశకృత్ ॥

తా. గరళము, వసనాభి, తేలు, బల్లి, చుంచు, నల్లత్రాచు, నల్లబల్లి, వీని శిరస్సులును, ఆఱుచుక్కలతుమ్మెద, గన్నేరువేళ్ళు, ఉమ్మెత్తకాయ ఇవన్నియు చూర్ణము చేసి లొట్టిపిట్టపాలతో నూరి శస్త్రములకుబూయగా రాజశత్రువులకు నాశముగలుగును.

శ్లో॥ కృష్ణసర్పశిరాంస్యష్టౌ తత్తుల్యంచిత్రమూలకం । హాలాహాలంచ తత్తుల్యం హరితాళంచతుఃఫలం।త్రిఫలంపద్మకాష్ఠంచ పలాశఫలషోడశః।లాంగలీకరవీరంచ నాగకేసరకంతథా। ప్రత్యేకంత్రిఫలం చూర్ణం గర్దభీవసయాసహ । ఏకీకృత్యపేషయేచ్చ సర్వాశస్త్రేషు లేపయేత్। పరసైన్యాదివర్గేషు స్పృష్టేస్యాన్మరణంధ్రువం।వాపీకూపతటాకానాం జలమేతేనదూషయేత్ । పిబంతితజ్జలంయేతు తేమ్రియంతే శివోదితం॥ మంత్రః॥ ఓం నమోభగవతే ఉడ్డామ

తా. ఆముదపాకురసమున్ను దిరిశినఆకు రసమున్ను సమభాగాలువండియుంచి శిరస్సునకు రాచుకొని ఒకకంబళిని నరతైలముతో పూసి మండించి శిరస్సునబెట్టుకొనగా శిరస్సు కాలదు. ఒక వెంట్రుకయైనా యంటుకొనదు.

శ్లో॥ తిలతైలాక్తసూత్రేణ విలంభ్యా కాంస్యభాజనం।
అధఃప్రజ్వాలయేద్వహ్నిం సక్షీరం పాయసంపచేత్ ।
నసూత్రందహ్యతే చిత్రం పాయసంకామలాపహం ॥

తా. నువ్వులనూనెతో నానిన దారముతో నొకకంచుగిన్నెను వ్రేలాడగట్టి పాలుపోసి దానిదిగువను అగ్నిదహించునట్లు మంటవేసి గిన్నెలోనిపాలను పాయసముగా పచనము చేయవలెను. ఆపాయసము పచనమైనను సూత్రము దహింపబడదు. ఇది యొకచిత్రము. ఆపాయసము భుజించినట్టయిన కామిలారోగమునశించును.

శ్లో॥ భూర్జపత్రపుటే తైలం కదళీపత్రపుట్టకే। క్షిప్త్వాబాహ్యాలిపే త్తైలం ఛిన్న భాండంముఖేపునః। సంస్థాప్య లేపయేత్సార్ధం గోమయేనతుతత్పునః। స్థితంచుర్యా మధోవహ్నిం ప్రజ్వాల్య వటకంపచేత్ ।
లోహపాత్రఇవాశ్చర్యం పుటీతత్రనదహ్యతే ॥

తా. భుజపత్రపుదొన్నియందు తైలముబోసి అరటిఆకుదొన్నెలోపెట్టి బయలువైపున తైలమునుపూసి దానిమీదకుండబొచ్చెపెట్టిచుట్టును పేడబూసి దానినొకపొయ్యిమీదపెట్టి క్రింద అగ్నిని ప్రజ్వలింపజేసి వటుకమును పచనముజేసినను లోహపాత్రమువలె ఆదొన్నెదహింపబడదు. ఇది యొకయాశ్చర్యము.

శ్లో॥ వార్తాకంకాంజికే క్లిప్త వేష్ట్య తైలాక్తతంతుభిః।
తత్పునఃపచతే వహ్నా నసూత్రందహ్యతేఽద్భుతం॥

తా. ఒకవంకాయను గంజిలోముంచితీసి నూనెలో నానిన దారములతో చుట్టి దాని నగ్నియందుపెట్టి కాల్చగా కాయగాలి మెత్తపడినను సూత్రము దహింపఁబడదు. ఇది యొకఅద్భుతము.

శ్లో॥ సప్తధాభావయేత్సూత్రం కన్యకాసంభవైర్ద్రవైః।
యోగపట్టంకృతంతేన క్షిప్తం వహ్నానదహ్యతే॥

తా. కలబందరసములో నేడుపర్యాయములు భావనచేసినదారమును యోగపట్టముగట్టి దానితో అగ్నియందువేసినను దహింపబడదు.



శ్లో॥ సూత్రంవారాహపయసా లిప్తంకుర్యాత్తతఃపునః।
యజ్ఞోపవీతకంతత్తు క్షిప్తం వహ్నానదహ్యతే॥

తా. ఒకదారమును పందిపాలలో దడపి దానిని యజ్ఞోపవీతముగాజేసి దానిని అగ్నియందు పడవైచినను కాలదు.

శ్లో॥ దగ్ధ్వా దౌతులసీకాష్ఠం శాల్మలీంవాధసేచయేత్ ।
ఖరమూత్రైస్తదంగారైర్జ్వాల చూల్యాంనివేశయేత్ ।
కాష్ఠభారశతేనాపి అంతఃపాకోనజాయతే ॥

తా. మొదట తులసికాష్ఠమునుదహించి లేదా బూరుగకాష్ఠమునైనా దహించియైనను గాడిద మూత్రముతో తడిపి ఆబొగ్గును మండుచున్న పొయిలోవేయఁగా నూరుమోపులకట్టెలు కాలినను పొయిమీదబెట్టినవస్తువు పచనము కానేకాదు.

శ్లో॥ మూలంతు శ్వేతగుంజోత్థం వహ్నామంత్రయుతంక్షిపేత్ ।
తస్యోపరిస్థితంచాన్నం మాసేనాపినపచ్యతే ॥

తా. తెల్ల గురిగింజవేరును దెచ్చి మంత్రయుక్తముగా మండుచున్న నిప్పులలో పడవేయుము ఆ పొయ్యిమీదనున్న అన్నము మాసమునకైనా పచనముగాదు.

శ్లో॥ పిప్పలీమరిచీచూర్ణం చర్వయిత్వాతతఃపునః। దీప్తాంగారేనరైర్భక్తే నవక్రం దహ్యతేక్వచిత్ ॥ మంత్రః॥ ఓం నమో మహామాయే వహ్నిందక్షస్వాహా॥ అయంమంత్రః ఉక్తయోగానాంయోజ్యః॥

తా. పిప్పళ్లు మిర్యాలు చూర్ణముచేసి నోటవేసుకొని నమలినతర్వాత కణకణలాడుచుండు నిప్పును నోటఁబెట్టుకొనినను నోరు దహింపఁబడదు. "ఓం...స్వాహా" అనుమంత్రమును పైయోగములన్నిటియందును ప్రయోగింపవలసినది.

ఇతి అగ్నిస్తంభనం.

---

అథ జలస్తంభనం.

శ్లో॥ పద్మకంనామయద్ద్రవ్యం సూక్ష్మచూర్ణంతుకారయేత్ । వాపీకూపతటాకేషు నిక్షిపేద్బుధ్య తేజలం॥ మంత్రః॥ ఓంనమోభగవతే జలంస్తంభయ వఃపః॥ అయంమంత్రః సర్వజలేసిద్ధిః॥

మర్దించి తరువాత జువ్విగింజలు, ప్రత్తివిత్తులు, ఆవాలు, తాడివేరు, పిల్లిపీచర, వీనిని నూరి మొదట నూరిన ముద్దయందుంచి ౭ లఘుపుటంబు లిడి పిమ్మట నొక కుండలో బెట్టి చీరయిచ్చి ఎండినతర్వాత గొయ్యి త్రవ్వి ౧౦౦౦ పిడకలతో గజపుటమిడి తీ వ్రాగ్ని గలుగునట్లు నాలుగు వైపులను విసరుచుండి చల్లారినతరువాత దీసి గోటియందు ధరింపగా శస్త్రములు స్తంభించును. దానిని భక్షింపగా నన్ని రోగములును బోయి ముదిమిని మృత్యువును జయించును. ఇది సురసుందరీగుటికి యను పేరు గలది. ఇది వరకు జెప్పిన యన్ని యోగములకును కుంభకర్ణమంత్రమును స్మరించినట్టయితే శత్రు సమూహము దూరమగును. ఇందుజెప్పిన రెండుమంత్రములును ఒక్కొకటి పదివేలు జపము చేయగా సిద్ధియగును.

## అథ అగ్ని స్తంభనం.

శ్లో॥ అథమంత్రంమహేశస్య హనూమతోపివాపునః।
నారాయణస్యసూర్యస్య జపేద్వాబ్రహ్మణోపిచ।
అయుతంపూర్వమేవై త త్తతోంగారైర్నదహ్యతే॥

తా. మహేశమంత్రము, హనుమంతమంత్రము, నారాయణమంత్రము, సూర్య మంత్రము, బ్రహ్మమంత్రము, వీనిలో నన్నియు ముందు పదివేలు జపించి సిద్ధిపొంది తనకు అగ్నివలన నాపదరానున్నప్పుడు మంత్రింపగా నగ్నివలన దహనము గలుగదు.

శ్లో॥ కుమారీంశూరణంపిష్ట్వా లిప్తహస్తోనరోభవేత్।
దీప్తాంగారైస్తప్తలోహైర్మంత్రయుక్తోనదహ్యతి॥

తా. కలబంద, కంద, వీనిని నూరి చేతులకు పూసుకొనినవాడు తపించుచున్న నిప్పులచేతనుగాని తప్తలోహము చేతగాని మంత్రస్మరణమువలన దహింపబడడు.

శ్లో॥ పాఠామూలంఘృతైః పిష్ట్వా లోహపిండంసుధూపితం।
లిప్తహస్తానదహ్యంతే మంత్రరాజప్రభావతః॥

తా. చిరిబొద్దువేళ్లను నేతితో నూరి దానితో తప్తలోహపిండముమీద ధూపము వేసి ఆవస్తువునే చేతికి రాచుకొనిన నరులు మంత్రప్రభావమువలన దహింపబడరు.

శ్లో॥ ఉలూకమేదమండూక వసామాదాయలేపయేత్। అనయాలిప్తగాత్రస్తు నాగ్నినాదహ్యతేనరః॥ మంత్రః॥ ఓం నమోభగవతి చంద్రకాంతే శుభేవ్యాఘ్ర చర్మనివాసిని చలమాణిస్వాహా॥ ఉక్తయోగద్వయే సా మంత్రః॥



తా. ఈచంద్రకాంత మంత్రమును జపించుచు గుడ్లగూబ, మేకపోతు, కప్ప, వీనికొవ్వులను దీసి శరీరమంతటను బూసికొనినట్టయిన మండుచున్నఅగ్నిలో బ్రవేశించి నను నరుడు దహింపబడడు.

శ్లో॥ మండూకవసయాపిష్ట్వా నింబవృక్షత్వచంతతః।
లిప్తగాత్రోనరోవహ్నిం స్తంభయత్యేవచధ్రువం॥

తా. కప్పకొవ్వుతో వేపచెక్కను నూరి శరీరమంతటను బూసికొనినవాడు అగ్నిని స్తంభింప జేయగలడు.

శ్లో॥ స్త్రీపుష్పంఖరమూత్రంచ పచేద్భకవసాయుతం।
తేనైవలిప్తహస్తస్తు తప్తతైలేనదహ్యతే॥

తా. స్త్రీయొక్క రజస్సును గాడిదెమూత్రమును కొంగకొవ్వుతో గలిపి చేతులకుబూసికొనినవాడు తప్తతైలముచేత దహింపబడడు.

శ్లో॥ విద్యుద్ధతస్య కాష్ఠస్య కీలేనవిహగస్యవా।
బిడాలస్యాస్థిగోవహ్నిర్నదహేదతికౌతుకం॥

తా. పిడుగుబడికాలిన కొయ్యయొక్క మేకుచేతను పక్షియొక్కగాని పిల్లియొక్కగాని ఎముకలనుకాల్చిన అగ్ని యిక దేనిని కాల్చలేదు. ఇది గొప్పవినోదము.

శ్లో॥ కుమారీతైలలిప్తస్తు హస్తౌలోహైర్నదహ్యతే।
జలౌకాపాటలీమూలం శైవాలకుసుమంశుభం।
మండూకవసయాపిష్టం లిప్తగాత్రోనదహ్యతే॥

### మంత్రః.

ఓంఅగ్నిబలంతీమై ధరీమలీమైహనుమైవేశ్వానరధమిజౌగారీ మహేశ్వరసాధు॥ ఉక్తయోగానామయంమంత్రః॥

తా. కలబంద నూనెకలిపి అరచేతికిపూసుకొని లోహమును ఎఱ్ఱగాగాల్చి బట్టుకొనినను కాలదు. మరియు జలగ తెల్లతెగడవేరు, నాచుపూత, వీనిని కప్పక్రొవ్వుతోనూరి శరీరమునకు బూసికొనినవాడు అగ్నిచే దహింపబడడు, "ఓం...సాధు" అనుమంత్రమును ఈ క్తయోగములందు పదివేలుజపింపవలయును.

తా. భూర్జపత్రమందు పసుపుతో యంత్రమును వ్రాసి పచ్చనిదారముతో జుట్టి పచ్చని పువ్వులతో పూజించి రెండుశిలల మధ్యను పాతిపెట్టవలెను. ఎవరికి వాక్కులు స్తంభించవలెనని జపము చేయుదురో వానికి వాక్స్తంభనమగును.

శ్లో॥ భృంగరాజోప్యపామార్గం సిద్ధార్థం సహదేవికా। తుల్యంతుల్యం వచాశ్వేతా ద్రవమేషాం సమాహరేత్ । తిలకే సర్వశత్రూణాం బుద్ధిస్తంభకరం భవేత్ ॥ మంత్రః॥ ఓం నమో భగవతే విశ్వామిత్రాయ నమస్సర్వముఖీభ్యాం విశ్వామిత్రాయ విశ్వామిత్రోద్ధాపయతి శక్త్యా ఆగచ్ఛతు॥ అనేనమంత్రేణ నదీం ప్రవిశ్య అష్టోత్తరశతాం బుభిస్తర్పయేత్ । శత్రూణాంముఖస్తంభో భవతి ॥

తా. గుంటకలగర, ఉత్తరేణు, తెల్లఆవాలు, సహదేవి, వస, తెల్లతెగడ, వీనిని సమభాగాలుగానూరి ద్రవముతీసి దానితో తిలకము పెట్టుకొనగా శత్రువుల బుద్ధి స్తంభనమగును. ఈవిశ్వామిత్రమంత్రముచేత నీటిలో దిగి నూటయెనిమిదిసార్లు నీళ్లలో తర్పణముచేయగా శత్రువులకు వాఙ్ముఖ స్తంభనమగును.

చోరాణాంగతి స్తంభనం.

మంత్రః.

ఓం నమో బ్రహ్మవేసరి రక్షరక్ష ఠః ఠః ॥ అనేనమంత్రేణ సప్తపాషాణాన్ గృహీత్వా త్రీన్ కట్యాంబధ్వా అపరేముష్టికాభ్యాం ధారణీయాః చోరాణాంగతి స్తంభోభవతి ॥

తా. "ఓం...ఠః" అనుమంత్రముచేత నభిమంత్రించుచు ౭ చిన్నచిన్న రాళ్లను దెచ్చి అందులో మూటిని మొలకు కట్టుకొని తక్కిన నాల్గింటిని రెండుచేతుల పిడికిళులలో బట్టుకొనగా సొమ్ముకొంగిలించుకొని పోయినచోరులు నడవలేక ఆగిపోదురు.

శ్లో॥ అంకులీలక్ష్మణాపుంసీ సర్పాక్షీలిఖమాలికా। విష్ణుక్రాంతాజటా నీలా పాఠా శ్వేతాపరాజితా। పాటలీసహదేవీచ మూలంచసహదేవికా। పుష్యార్కేతుసముద్ధృత్య ముఖేసిరసిసంస్థితా। ఏకైకం వారయత్యేవ శస్త్రసంధారణంనృణాం । వహ్నివ్యాఘ్రభూపాల చోరశస్త్రభయంత్యజేత్ ॥

తా. ఊడుగ, లక్ష్మిపంజి, పురుషరత్నము, సర్పాక్షి, మయూరశిఖ, ఓటివేళ్ళున్న విష్ణుక్రాంత, జటామాంసి, కనుము, బోద్ది, తెల్లసోమింద, ఓటిసమూలములున్న, తెల్ల



తెగడ, సహదేవి, కురువేరు, పెద్దసహదేవి, వీనినన్నిటిని పుష్యమీనక్షత్రముగల ఆదివారమునాడు సంగ్రహించి నోటబెట్టుకొనినగాని శిరస్సునందు ధరించినగాని యీచెప్పినప్రతి దినుస్సున్ను శస్త్రములను స్తంభింపజేయును. మరియు అగ్ని, పెద్దపులి, రాజు, చోరులు, వీనిభయమును బోగొట్టును.

శ్లో॥ శ్వేతగుంజీయమూలంతు ఋక్షేఉత్తరభాద్రకే।
ఉత్తరాభిముఖంగ్రాహ్యం బాణస్తంభకరంముఖే॥

తా. తెల్లగురిగింజవేరును ఉత్తరాభాద్రనక్షత్రమునందు ఉత్తరాభిముఖముగానున్న దానిని తెచ్చి నోటనుంచుకొనగా బాణమును స్తంభించును.

శ్లో॥ మూలంశుక్లత్రయోదశ్యాం గ్రాహ్యంశిఖరికన్యయోః ।
బలామూలంతథాగ్రాహ్యం పిష్ట్వాతద్గోలకీకృతం।
ధార్యంమూర్ధ్నికరోబాహౌ సర్వశత్రునివారణం ॥

తా. మొక్కము, కలబంద, చిన్నముత్తవపులగము, వీనివేళ్ళను శుద్ధత్రయోదశియందు దెచ్చి నూరి గోళకములుగాజేసి శిరస్సునందు చేతియందు దండచేతియందు గట్టుకొనగా సర్వశత్రువులు నివారితులదురు.

శ్లో॥ గోజిహ్వాహరలీద్రాక్షా వట శ్వేతాపరాజితా ।
విష్ణుక్రాంతాహస్తికర్ణీ సుశ్వేతాకంటకారికా।
మూలాన్యాదాయపుష్యార్కే రంభాసూత్రేణవేష్టయేత్ ।
స్వహస్తేకంకణంధార్యం శత్రుస్తంభకరం రణే॥

తా. బెండవేరు, కొండపిండివేళ్లు, ద్రాక్షవేళ్ళు, మఱ్ఱివేళ్లు, తెల్లసోమిందవేళ్ళు, విష్ణుక్రాంతను, ములుమోదుగవేరు, తెల్లవాకుడువేరు, వీనిని పుష్యమీనక్షత్రముగల ఆదివారమునాడు పెల్లగించితీసి అరటినారతో చుట్టి. తనహస్తమందు కంకణముగాధరించి యుద్ధమునకువెళ్ళగా నెదిరించిన శత్రువు స్తంభితుడగును.

శ్లో॥ పాఠారుద్రజటావాథ శ్వేతాచశరపుంఖకా ।
శ్వేతగుంజీయకంమూలం పుష్యార్కేతుసముద్ధృతం।
ప్రత్యేకంముఖమధ్యస్థం రణేషు స్తంభకృద్రిపోః ॥

తా. పుష్యమీ ఆదివారమునాడు నీరుబొద్ది, రుద్రజట, తెల్లవెంపలి, తెల్లగురిగింజ, వీనివేళ్లను పెల్లగించి అందులో నేదైనను నోటనుంచుకొని యుద్ధమునకు వెళ్లగా శత్రువునకు స్తంభనముగలుగును.

తా. పెద్దపాపరవేరును పుష్యమీనక్షత్రమునందు దిగంబరుడై పెల్లగించవలయును. శొంఠి పిప్పలి మిర్యాలతోను ఆవుపాలుతోను లెస్సగా మర్దించి మాత్రలు చేసి నీడను యెండించి యుంచి రతికాలమందు నోటనుంచుకొనగా నింద్రియ స్తంభనమగును.

శ్లో॥ నీలీమూలంశ్మశానస్థం కట్యాంబద్ధ్వాతువీర్యధృక్ ।
కృష్ణోన్మత్తనచామూలం మధుపిష్టంప్రలేపయేత్ ।
అత్యర్థంరమతేకాంతాం స్వభావాద్ద్విగుణంనరః ॥

తా. శ్మశానమందు మొలచిన నీలిచెట్టును పెల్లగించి తెచ్చి ఆవేరును నడుమున కట్టుకొనగా వీర్యమును నిలుపును. మఱియు నల్లయుమ్మెత్తవేరును, వసవేరును దెచ్చి తేనె మైనముతోనుబూసి కటిప్రదేశమందు గట్టుకొనిన మామూలుకంటె నధికముగా స్త్రీతో రమింపగలడు.

శ్లో॥ శృంగీవిషం పారదంచ ప్రత్యేకంతుద్విగుంజకం ।
వరాటంతుక్షిపేద్బిందుః స్థిరస్యామస్తకేధృతం ॥

తా. కర్కాటకశృంగి, నాభి, పాదరసము, ప్రత్యేకము రెండు గురిగింజలంత యెత్తుదెచ్చి యీరెంటిని పాదరసములో నిముడునట్లు చేసి గవ్వలో నొకబిందువుగా వేసి మైనముతో కప్పి దానిని శిరస్సునందుంచుకొని రమించెనేని స్ఖలనముకానేకాదు.

శ్లో॥ రక్తాపామార్గమూలంతు సోమవారేనిమంత్రయేత్ ।
భౌమేప్రాతస్సముద్ధృత్య కట్యాంబద్ధ్వాతువీర్యధృక్ ॥

తా. ఎఱ్ఱయుత్తరేణువేరును దీయుటకు సోమవారమునాడు పూజించి నిమంత్రించి మంగళవారముదయమున దానిని పెల్లగించి కటిప్రదేశమందుకట్టుకొని రమింపగా వీర్యస్తంభనమగును.

శ్లో॥ పునర్నవాచూర్ణవిలేపనంవా జహాతివీర్యం నకదాచిదేవ ॥

✓ తా. తెల్లగలిజేరువేరును చూర్ణముజేసి రహస్యావయవమునకు రాచికొనినను వీర్యముపడదు.

శ్లో॥ కృష్ణధూర్తం మహాకాలం శనివారేనిమంత్రయేత్ । రవివారేసమాదాయ అదత్తారమణీకృతైః । సూత్రైస్త్రిగుణత్రయైర్బద్ధం కగేవామేప్రయత్నతః । ఉపవేశ్యాసనేఖండ త్రయేకామంత్రయంతితః । బిందుస్థిరత్వమాప్నోతి ముక్తేఃరతి తత్క్షణాత్ ॥



తా. నల్లయుమ్మెత్తవేరును ఒద్ది (దుష్టపు) వేరును శనివారమునాడు ధూపదీపనైవేద్యములతో బూజించి నిమంత్రణజెప్పి మరునాడాదివారమునాడు నియతుడై పెల్లగించి కన్యకల్లచేతను మూడుదారములు పేనించి ఆదారములతో గట్టిగా కట్టించి ఎడమచేతియందు కట్టుకొని వశీకరణాధ్యాయమునందు జెప్పిన కామమంత్రమును మూడుఖండములుగాజేసి మూడుపర్యాయములు జపింపవలయును. అప్పుడు బిందువు స్థిరత్వమును బొందును. కరమందుగట్టిన వేరువిప్పితే బిందువుజారును.

### కామ మంత్రము.

1 ఐం పిం స్త్రీం క్రీం కామపిశాచిని అముకీం కామేన గ్రాహయ
2 కామేన కామరూపేణ సఖైర్ద్వదారయ విదారయ దారయ
3 స్నేహేన బంధయ బంధయ శ్రీం ఫట్.

శ్లో॥ (సిద్ధనాగార్జునకక్షపుటే) గమనోత్థానవాగ్బాణ ఖడ్గాదాశస్త్రకేషుచ । శత్రుసైన్యాశనీనాంచ స్తంభనంశంభునోదితం ॥

తా. నడచుటను, లేచుటను, నోటిని, బాణమును, ఖడ్గము మొదలైనవాటిని, శస్త్రములను, శత్రుసైన్యమును, పిడుగును, స్తంభనము చేయుటకు శ్రీశివునిచే జెప్పబడినది.

### గతి స్తంభనం.

శ్లో॥ రజన్యాహరితాలైర్వా భూర్జపత్రేసమాలిఖేత్ । యంత్రంహారితసూత్రేణ వేష్టయిత్వాతతఃపునః । శిలాయాంబంధయేత్తంచ గతిస్తంభకరం భవేత్ ॥

తా. పసుపుచేతనైనను, అర్దళముచేతనైనను, భుజపత్రియందు యంత్రమును వ్రాసి దానిని పసుపుపచ్చనిదారముతో చుట్టి అపిమ్మట ఒకరాతియందు గట్టి గమనమార్గమునందు వ్రేలగట్టగా నాగిమనము సాగక నిలచిపోవును.

### ఉత్థాన స్తంభనం.

శ్లో॥ చర్మకారస్యకుండాచ్చ రజకస్యతథైవచ । కుండాన్మలంసముద్ధృత్య చండాలీఋతువాససా । బంధయేత్పోటలీంప్రాజ్ఞోయస్యాగ్రేతాంవినిక్షిపేత్ । తస్యోత్థానే భవేత్ స్తంభః సిద్ధయోగ ఉదాహృతః ॥

శ్లో ॥ జాతీమూలం ముఖేక్షిప్తం శస్త్రస్తంభనముత్తమం ।
పుంఖాయా పాటలాయావా ముఖస్తం కాండశస్త్రహృత్ ॥

తా. జాజివేరును నోటియందుంచుకొనిన శస్త్రము నాటదు. పుంఖావృక్షము, కలిగొట్టు చెట్టు, వీటివేరులను నోటియందుంచికొనిన బాణమును శస్త్రమును వారించును.

శ్లో ॥ కపిత్థస్యచవందాకం కృత్తికాయాంసమాహరేత్ ।
వక్త్రసంస్థంతు దేవస్య శస్త్రస్తంభకరంపరం ॥

తా. వెలగచెట్టుయొక్క బదనికను కృత్తికానక్షత్రమునందు దీసి నోటబెట్టుకొనిన దేవునియొక్క శస్త్రమైనా స్తంభించును.

శ్లో ॥ సర్వేషాముక్తయోగానాం కుంభకర్ణప్రసీదతి ।
ఆయాంతంసైన్యకం శస్త్ర సమూహంసనివారయేత్ ॥

మంత్రః.

ఓం అహోకుంభకర్ణ మహారాక్షస నికషా గర్భసంభూత పరసైన్య స్తంభన భగవన్ రుద్రప్రాజ్ఞాపయితిస్వాహా॥ సర్వయోగానాం అష్టోత్తర సహస్రజపేన సిద్ధిః॥

తా. ఇంతకుముందు జెప్పిన అన్నియోగములకును కుంభకర్ణుడను పేరుగల రుద్రుడు ప్రసన్నుడై అభిముఖముగావచ్చుచున్న సేనను శస్త్రసమూహమును స్తంభించును. ఈమంత్రమును ప్రతియోగమునకు ౧౦౦౮ సారులు జపముచేయగా సిద్ధియగును.

శ్లో ॥ త్రిలోహవేష్టితం కృత్వా రసంవజ్రాభ్రసంయుతం ।
వక్త్రస్థంచకరస్థంచ సర్వాయుధనివారణం ॥

తా. వజ్రాభ్రకముతోగూడా పాదరసమును జేర్చి దానిని త్రిలోహములలో నిమిడ్చి యుంగరముగాజేసి నోటయుంచుకొనినను చేతనుంచుకొనినను సర్వాయుధములను నివారించును.

శ్లో ॥ బ్రహ్మాదండీచ కౌమారీ ఈశ్వరీవైష్ణవీతథా ।
వారాహీ వైష్ణవీచైంద్రీ మహాలక్ష్మీస్తథైవచ ।
ఏతాంశ్చౌషధయో దివ్యా స్తథైతామాతరస్మృతాః ।
స్మృత్వాచైవ కరేబద్ధ్వా సర్వశస్త్రనివారికాః ॥



తా. బ్రహ్మదండివేరు, కూతురుబుడమవేరు, ఈశ్వరవేరు, విష్ణుక్రాంతవేరు, నేలతాటివేరు, సరస్వతీవేరు, తెల్లవావిలివేరు, గొల్లజిడ్డువేరు, ఈయెనిమిదిటిని సంపాదించి హస్తమునందుగట్టి యుద్ధమునందునిలువగా సర్వశస్త్రములను నివారణమగును.

అథ అగ్నిస్తంభనం.

శ్లో ॥ జప్త్వానరోజటీందేవీం తారీం మహిషమర్దినీం ।
ఖదిరాంగార మధ్యేతు ప్రవిష్టోసౌ నదహ్యతే ॥

తా. నరుకుజటీ, తారి, మహిషమర్దనీ, అను దేవిమంత్రములను జపించి చండ్రనిప్పులమధ్యనున్నను నిప్పువానిని దహింపదు.

మంత్రము.

1 ఓం మత్తకీటీపచ్ఛయఘనేనేకటీయమూలీయసీ ।
ఆలిప్యాగ్నాయమునీయ తేశనకబీజేమస్దీ హ్రీంఫట్ ॥
2 ఓం హ్రీం మహిషవాహినీ స్తంభయ మోహయ ఖేదయ అగ్నిం
స్తంభయ ఠ ఠ ॥

ఏతన్మంత్రద్వయస్య పూర్వమేవ ఆయుతజపేనసిద్ధిః ॥

తా. పైరెండుమంత్రములును పదివేలుజపింపగా సిద్ధియగును.

శ్లో ॥ కుమారీరసకం పిష్ట్వా లిప్తహస్తోనరోభవేత్ ।
దీప్తాంగారైస్తప్తలోహైర్మంత్రయుక్తైర్నదహ్యతి ।
కరేసుదర్శనా మూలం బధ్వాగ్నిస్తంభనంభవేత్ ।

తా. కలబందరసము చేత బూసికొని మండుచున్న నిప్పుగాని ఎఱ్ఱగాకాలిన యినుపగుండుగాని దీసినచో దహింపదు. మాసరివేరును చేతపట్టుకొని మంత్రమును స్మరించినచో నగ్ని స్తంభనమగును.

అథ మనుష్యస్తంభనం.

వా॥ గోరోచనాలక్తకకుంకుమేన భూర్జేసంలిఖ్యజలేధారయేత్ । లక్షనామకరోతి తేన స్తంభనంభవతి॥

తా. గోరోజనము, లత్తుక, కుంకుమము, వీనిరసద్రవ్యముగాజేసి భూర్జపత్రియందు మనుజుని పేరు వ్రాసి దానిని జలమందు ధరింపజేయవలయును. అదే లక్షనామమునై మనుష్యుని స్తంభనము జేయును.

కదురుగా వెళ్లితే సైన్యము భయపడును. సింహనాదము చేయగా సైన్యము పరువిడును. శంకరుడు జెప్పినది వృథాకాదు. రాజు, ప్రజలు, ఏనుగులు లోనగునవి పారిపోవును.

శ్లో॥ శ్మశానభస్మనాలిప్య మృత్తికాపాత్రమధ్యతః ।
రిపునామ సమాయుక్తం నీలసూత్రేణబంధయేత్ ।
గర్తకుండేవినిక్షిప్తే పాషాణోపరిదీయ ।
స్తంభనం కురుతే సైన్యం సిద్ధయోగ ఉదాహృతః ॥

తా. శ్మశానములోనిభస్మమును మట్టిశిడతలోపలనుబూసి శత్రుని పేరును వ్రాసి నల్లనిదారముతో గూర్చి బంధించవలెను. ఒకగొయ్యిత్రవ్వి దానియం దీమట్టిపాత్రనునిచి పైనరాయియుంచగా సైన్య స్తంభనము గలుగును. ఇది సిద్ధయోగము.

అథ గోమహిష్యాది స్తంభనం.

శ్లో॥ ఉష్ట్రస్యాస్థి చతుర్దిక్షు నిఖనేద్భూతలే ధ్రువమ్ ।
గోమహిష్యాదికః స్తంభః సిద్ధయోగ ఉదాహృతః ॥

తా. లొట్టిపిట్టయొక్క ఎముకను దొడ్డి నాలుగుదిక్కులయందు భూమియందు పాతవలెను. గోవులు, గేదెలు, స్తంభించుకొనియుండును. ఇదిసిద్ధియోగము.

శ్లో॥ ఉష్ట్రలోమం గృహీత్వాతు పశూపరివినిక్షిపేత్ ।
పశూనాంభవతి స్తంభః సిద్ధయోగ ఉదాహృతః ॥

తా. ఒంటియొక్క రోమమునుగ్రహించి తెచ్చి పశువుమీదను వేయవలెను. అప్పుడా పశువెంత పొగరుబోతై పొడవవచ్చునదైనను వెంటనే కదల మెదలలేక స్తంభించుకొనును.

అథ మనుష్య స్తంభనం.

శ్లో॥ గృహీత్వారజస్వలావస్త్రం గోరోచనాసమన్వితం ।
యస్యనామక్షిపేత్కుంభే సద్య స్తంభనకారకః ॥

తా. ముట్టుఅయినదానియొక్క బట్టను గ్రహించి దానిపైగోరోచనముతో నెవని పేరువ్రాసి కుండయందుంచుదురో ఆయుంచినతక్షణమే స్తంభనము చేయును.

అథ మేఘ స్తంభనం.

శ్లో॥ ఇష్టకాద్వయ మాదాయ శ్మశానాంగారసంపుటే ।
స్థాపయేద్వనమధ్యేతు మేఘ స్తంభనకారకం ॥



తా. రెం డిటికలను దీసికొని శ్మశానములోనిబొగ్గులను రెంటిమధ్యనువుంచి దానిని అరణ్యమధ్యమందు స్థాపనచేయవలయును. అప్పుడు మేఘముపట్టదు.

అథ నిద్రా స్తంభనం.

శ్లో॥ మూలంబృహత్యామధుకం పిష్ట్వానశ్యంసమాచరేత్ ।
నిద్రా స్తంభనమేతద్ధి మూలదేవేన భాషితం ॥

తా. వాకుడువేరు, యష్టిమధుకమును, చూర్ణించి నశ్యముచేయగా నిద్రపట్టక స్తంభించునని మూలదేవునిచే జెప్పబడినది.

అథ నౌకా స్తంభనం.

శ్లో॥ భరణ్యాంక్షీరకాష్ఠస్య కీలంపంచాంగుళంక్షిపేత్ ।
నౌకా స్తంభనమేతద్ధి మూలదేవేనభాషితం॥

తా. పాలకర్రను భరణీనక్షత్రాన 5 అంగుళముల మేకునుగా జేసి యోడయందు పడవేయగా నాయోడ కదలక నిలవయుండును. దానిని తీసివేయగా కదలును. ఇది మూలదేవునిచే జెప్పబడినది.

అథ జల స్తంభనం.

శ్లో॥ పద్మకంనామయద్ద్రవ్యం సూక్ష్మచూర్ణంతుకారయేత్ ।
వాపీకూపతటాగాద్యా నిక్షిపేత్స్తంభతేజలం॥

తా. పద్మక మనునట్టిద్రవ్యమునుదెచ్చి కాటుకవలె నూరి దిగుడుబావి, చేదుడు బావి, చెరువు మొదలయినవాని నీళ్లయం దుంచగా జలము ఘనీభవించును.

మంత్రము.

ఓం నమోభగవతేరుద్రాయ జలం స్తంభయ స్తంభయ ఠఃఠఃఠః ॥

అథ గర్భ స్తంభనం.

శ్లో॥ ఏరండబీజంఋతుస్నాతే భుక్తం స్తంభనగర్భకం ।
దుత్తూరమూలంకట్యాం బధ్వాగర్భ స్తంభనకంపరం ।
సిద్ధార్థమూలంశిరసి బధ్వా కాంతెంరమేత్తుయా ।
నగర్భంధారయేత్సాస్త్రీ ముక్తేనలభతేపునః॥

తా. ఆముదపుగింజను ఋతుస్నానదినమున భుజంచినయెడల గర్భముగలుగదు. ఉమ్మెత్తవేరునుకటియందు గట్టికొనిరమి స్తీగర్భము నిలువదు. తెల్లావాలవేరును శిరస్సున

శ్లో ॥ సహదేవీ మపామార్గం లోహపాత్రేచ పేషయేత్ ।
తిలకం సర్వభూతానాం బుద్ధి స్తంభకరంభవేత్ ॥

తా. సహదేవి ఆకు, ఉత్తరేణు ఆకు, ఇవి యినపపాత్రలో మెత్తగా నలగ కొట్టి దానిని తిలకము పెట్టుకొనగా శత్రువులయొక్క బుద్ధి స్తంభించును.

మంత్రము.

ఓంనమోభగవతే శత్రూణాం బుద్ధిం స్తంభయ స్తంభయస్వాహా॥

తా. "ఓం ..స్వాహ" అనుమంత్రమును ౧౦౮ సారులు జపింపగా సిద్ధియగును.

---

అథ శస్త్రస్తంభనం.

శ్లో ॥ పుష్యార్కేణ సముద్ధృత్య విష్ణుక్రాంతాం సమూలకం ।
వక్త్రే శిరసిధార్యేత శస్త్రం సంహరతేనృణాం ॥

తా. పుష్యమీ ఆదివారమునాడు సమూలముగా విష్ణుక్రాంతమును పెల్లగించి నోటియందును శిరస్సునందును ధరింపగా శస్త్రముయొక్క ఘాత తగులదు.

శ్లో ॥ వరాహ వ్యాఘ్రభూపాల చోరశత్రు భయేజయం ।
జాతీమూలం ముఖేక్షిప్తం శస్త్రస్తంభన ముత్తమమ్ ॥

తా. అడవిపందులు, పెద్దపులులు, ప్రభువులు, దొంగలు, శత్రువులు, వీరివలన భయము గలుగునని తోచినవెంటనే జాజివేరును నోటబెట్టుకొని యుంటే ఏభయము గలుగదు. శస్త్రమునాటదు.

శ్లో ॥ కరేసుదర్శనా మూలం బధ్వా స్తంభనశస్త్రకం । కేతకీ మస్తకే చైవ తాలమూలం ముఖేస్థితం । ఖర్జూరీచరణేహస్తే ఖడ్గస్తంభః ప్రజాయతే । ఏతానిత్రీణి మూలాని చూర్ణేనచ ఘృతైఃపిబేత్ । అహోరాత్రా తతశ్శస్త్రై ర్యావజ్జీవం నబాధ్యతే । ఆయాంతం శైవశస్త్రంచ సమూహే సన్నివారయేత్ ॥

తా. చేతియందు దూసరవేరుకట్టుకొనగా శస్త్రమునాటదు. శిరస్సున మొగలి వేరున్ను, నోటను తాడివేరున్ను, కాళ్లు చేతులకు ఈతవేరున్ను, కట్టియుంటే ఖడ్గము స్తంభించును. మొగలి, తాడి, ఈత, ఈవేళ్లుదెచ్చి చూర్ణము చేసి నేతిలోగలిపి పానము చేయగా ఒకరోజు రాత్రింబవళ్లు వంట జీర్ణింపగా పిమ్మట యావజ్జీవము శస్త్రముల



వలన గాయముకాదు. కావున అందువలన బాధ అతనికిలేదు. తనమీదికి వచ్చెడి శివుని త్రిశూలమునైనను నివారింపవచ్చును.

శ్లో ॥ గృహీత్వా పుష్యనక్షత్రే అపామార్గస్యమూలకం ।
లేపమాత్రే శరీరాణాం సర్వశస్త్రనివారణం ॥

తా. పుష్యమీ నక్షత్రాన ఉత్తరేణువేరును దెచ్చి అరగదీసి గంధమును శరీరమునకు పట్టించుకొనగా సమస్తశస్త్రములు నివారణము లగును.

శ్లో ॥ ఖర్జూరీ ముఖమధ్యస్థా కటీబద్ధాచ కేతకీ ।
భుజదండ స్థితేచార్కే సర్వశస్త్ర నివారణం ॥

తా. ఈతవేరు, లేక ఖర్జూరపువేరును నోటియందుంచుకొని మొగలివేరును కటియందుగట్టి జిల్లేడువేరు దండచేతికిగట్టి యుండగా సర్వశస్త్రములు నివారణమగును.

శ్లో ॥ పుష్యార్కే శ్వేతగుంజాయా మూలముద్ధృత్య ధారయేత్ ।
హస్తేచాస్త్రభయం నాస్తి సంగ్రామేనకదాచన ॥

తా. పుష్యమీ ఆదివారమునాడు తెల్ల గురుగింజవేరు పెల్లగించి తెచ్చి చేతను ధరింపగా వానికి యుద్ధమునందైనను అస్త్రభయముగలుగదు. దానివలన దెబ్బతగిలి బాధపడడు.

శ్లో ॥ గృహీత్వా రవివారేతు బిల్వపత్రంచ కోమలం ।
పిష్ట్వావిషసమంసద్యః శస్త్రస్తంభనలేపనాత్ ॥

తా. ఆదివారమునాడు లేతమారేడుపత్రిని దెచ్చి వసనాభితో సమపాలుగా చేర్చి నూరి లేపనము చేయగా శస్త్రము స్తంభించును.

అథ మంత్రః.

ఓం అహోకుంభకర్ణ మహారాక్షస నికషాగర్భసంభూత పరసైన్య స్తంభన మహాభగవాన్ రుద్రోపజయతిస్వాహా ॥ అష్టోత్తరశత జపేన సిద్ధిః ॥

తా. "ఓం... స్వాహా" అనుమంత్రమును ౧౦౮ సారులు జపింపగా సిద్ధియగును.

---

అథ శస్త్రలేపః.

శ్లో ॥ విష్ణుక్రాంతీయ బీజాని మంత్రభావేనగ్రాహయేత్ । తత్తైలం

మంత్రః.

ఓం ఆక్ష్యం చాదుంచాదుం ఫట్ ॥

శ్లో॥ లక్షమేకం జపేదస్య పూర్వమేవసమాహితః ।
దురాదాకర్షయే న్నారీం తత్రస్థాంత్రో భయత్యపి ॥

తా. "ఓం...ఫట్" అను మంత్రమును నొకలక్ష జపింపగా నెంతదూరము లో నున్నను స్త్రీ నాకర్షించి తెచ్చును.

వా॥ మంత్రః॥ ఓం అలమృత్యుజయమేమే ॥ అనేనమంత్రేణ కుంభకార మృత్తికయా ప్రతిమాంకృత్వా మనుష్యాస్థికీలేన అష్టోత్తర సహస్రాభిమంత్రితేన స్వహస్తేనసిఖనేత్ సారుధిరంస్రవతి। అథప్రతిమాకృతింత్రికటకే నాలిప్య మధూచ్ఛిష్టేన వేష్టయేత్ । అస్యాంఅగం సూచికయా విధ్య లలాటే తస్యానామాక్షరం అనామికాయారుధిరేణలిఖేత్ । ప్రతికృతింఖదిరాంగారే స్థాపయేత్ । తతః పూర్వంమంత్రం జపేద్యావత్తి స్యాస్థికం లగతితావదాకర్షణం భవతి ॥

తా. "ఓం... మే" అను మంత్రము చేతను కుమ్మరవాని కుండల మట్టిని దెచ్చి సాధ్యుని విగ్రహము చేసి మనుష్యుని అస్థికీలను చేతబట్టుకొని ౧౦౦౮ సార్లు ఈ మంత్రమును జపించి తనచేతితో తానొకగొయ్యి త్రవ్వి ఆప్రతిమకు కొంత పిప్పలి మిర్యాలకల్కమును బూసి తేనెమైనముతో కల్పి తర్వాత ఆవిగ్రహశరీరమును సూదితో గుచ్చి గుచ్చి నొసటియందు సాధ్యనామమును అనామికా రక్తముతో వ్రాసి ఆబొమ్మను చంద్రబొగ్గుల నిప్పులలో పడవేయవలెను. అందులోని ఎముక కాలువఱకు మంత్రమును జపించుచుండిన యెడల ఆకర్షణమగును.

ఇతి శ్రీ ఇన్ద్రజాలవిద్యాసంగ్రహే ప్రథమభాగే
ఆకర్షణాధికారః సమాప్తః.

—•—

శ్రీ అమృతానందనాధ సద్గురర్పణమస్తు.

—•—

శ్రీరస్తు.

శ్రీ అమృతానందనాధ సద్గురవేనమః.

# ఇన్ద్రజాలవిద్యాసంగ్రహము

## ప్రథమభాగే - స్తంభనాధికార

—•—

### అథాగ్నిస్తంభనం.

శ్లో॥ (దత్తాత్రేయతంత్రే) (ఈశ్వరఉవాచ) అధాత స్సంప్రవక్ష్యామి
అగ్నిస్తంభన ముత్తమం । యస్మైకస్మై నదాతవ్యం నాన్యథా శంకరోదితం ॥

తా. ఇక నుత్తమమయిన యగ్నిస్తంభనమును చెప్పుచున్నాను. నీవే దీనిని దెలిసికొని యుండుము గాని యిక నెవ్వరికిని చెప్పవలదు. శంకరుడు చెప్పినది అన్యథా కాదు.

శ్లో॥ వసాంగృహీత్వా మాండూకీం కొమారీరసపేషితాం ।
లేపమాత్రే శరీరాణా మగ్నిస్తంభః ప్రజాయతే ।

తా. కప్పయొక్క మెదడును దెచ్చి కలబందరసముతో నూరి శరీరమునకు బూసికొనినమాత్రాన అగ్ని శరీరమును గాల్పదు.

శ్లో॥ అర్కదుగ్ధం సమాదాయ కుమారీవారిపేషయేత్ ।
లేపమాత్రే. శరీరాణా మగ్నిస్తంభః ప్రజాయతే॥

తా. జిల్లేడుపాలను దెచ్చి కలబందరసముతో గలిపి నూరి శరీరమునిండా బట్టించుకొనుటచేత నగ్నివలన శరీరము కాలదు.

శ్లో॥ కదలీ రసమాదాయ కుమారీరసపేషితాం ।
లేపమాత్రే శరీరాణా మగ్నిస్తంభః ప్రజాయతే॥

తా. అరటిదుంపను దెచ్చి కలబందరసముతో నూరి శరీరమంతయు బట్టించగా నిప్పుసెగ శరీరమునకంటదు.

౫౦౦ పర్యాయములు జపము చేయుటచేతను శాశ్వతమైన ఫలము గలుగును. ఈమంత్ర జపమువలన మనుష్యులు, అసురలు, దేవతలు, యక్షులు, ఉరగులు, రాక్షసులు, స్థావరులు, జంగములు, నైన యావన్మంది ఆకర్షింపబడుదురు.

శ్లో॥ హకారం రేఫంసమాదాయ యకారం తువిశేషతః। అక్షరం త్రితయం
తచ్చ ద్విధాకృత్వా ప్రజాపయేత్ । భక్ష్యంకృత్వా స్వహస్తేన కృ
త్వా మంత్రవిధానం। దీయతే స్యభక్ష్యంతత్సర్వేషాం ప్రాణినాం
శుభే। తేన సర్వేయత్రనీయంతే తత్రగచ్ఛతి తక్షణాత్॥

మంత్రః॥ హరయహరయ॥

తా. హకారంబును రేఫంబును యకారంబును అకారమిశ్రితముగా మేళనము చేసి దానిని రెండుసారు లుచ్చరించి జపింపవలయును. ఓ శుభురాలా! తనచేతిలో నేదియైన భక్ష్యమునుజేసి మంత్రముతో నభిమంత్రించి యెవ్వని కాభక్ష్య మిచ్చునో వాడు ఏప్రాణికిచ్చిన యాప్రాణి వీనితో నెవటికి తీసుకొనిపోయినను బోవును.

శ్లో॥ హ్రీంకారేణమంత్రయేత్పాశం క్రాంకారేణాంకుశంతథా।
త్రిఫలంవామగంపాశం దక్షిణేజ్వలితాంకుశం।
సంధ్యాయాంస్వకరేమంత్రీ తతోమంత్రమిదంజపేత్॥

తా. హ్రీంకారముచేతను పాశము (త్రాడు)ను అభిమంత్రింపవలయును. హ్రాంకారముచేత నంకుశమును అభిమంత్రింపవలయును. వామపార్శ్వమున నున్న పాశమును మూడుపర్యాయము లభిమంత్రింపవలయును. దక్షిణపార్శ్వమందు అంకుశము నుంచుకొని సంధ్యాకాలమందు స్వకరమందుంచుకొని పిమ్మట మంత్రమును జపింపవలయును.

మంత్రః.

ఓం హ్రీం రక్షరక్ష చాముండే తురుతురు అముకీమాకర్షయ ఆకర్షయ హ్రీం॥ అస్యమంత్రస్యపూర్వమేవ అయుతజపేసిద్ధిః॥

తా. "ఓం...హ్రీం" అనుమంత్రమును పదివేలు జపింపగా సిద్ధియగును.

మంత్రః.

ఓంచాముండే జ్వలజ్వల ప్రజ్వలప్రజ్వల స్వాహా ॥ అనేనమంత్రేణ స్త్రీయందృష్ట్వా జాప్యంకారయేత్ ॥ తత్క్షణాత్ పృష్ఠతస్యమాగచ్ఛతి। పూర్వమేవాయుతజపేసిద్ధిః॥



శ్లో॥ ఆశ్లేషాయాంసమాహృత్య అర్జునస్యతుబధ్నకం।
అజామూత్రేణసంపేష్య స్త్రీణాంశిరసిదాపయేత్ ।
పురుషస్యపశూనాంవా క్షిపేదాకర్షణంభవేత్॥

శ్లో॥ సాధ్యావామపదస్థాంతా స్మృత్తికామాహరేత్తతః।
కృకలాసస్యరక్తేన ప్రతిమాంకారయేద్బుధః।
సాధ్యనామాక్షరం తస్యా స్తద్రక్తైర్విలిఖేద్భువి।
మూత్రస్థానేచనిఖనే త్సదాతత్రైవమూత్రయేత్ ।
ఆకర్షయేత్తుతాంనారీం శతయోజనసంస్థితాం॥

శ్లో॥ సూర్యావర్తస్యమూలంతు పంచమ్యాంగ్రాహయేద్బుధః।
తాంబూలేనసమందద్యాత్ స్వయమాయాంతి(తత్)భక్షణాత్॥

శ్లో॥ రతికర్మకరాగ్రాహ్యా భ్రమరాయత్నతోబుధైః॥ భిన్నాకృత్వా దహేత్తత్తు చిత్రకాష్ఠైస్తయోఃపునః। వస్త్రేణబంధయేద్భస్మ పృథక్ కృత్వాపుటలీద్వయం॥ తయోరేకామజాశృంగే దృఢం బధ్వాపరీక్షయేత్ । యాంయాంయాతిచసామేషీ పృథక్తురక్షయేద్బుధః॥ తద్భస్మశిరసిన్యస్తం క్షణాదాకర్షయేత్ స్త్రియం। అపరంరక్షయేద్ధస్తేనోచేన్నాయాతికామినీ॥ మంత్రః॥ ఓంకృష్ణవర్ణాయస్వాహా॥ ఇమంమంత్రంపూర్వమేవాయుతంజపేత్ । జప్త్వాఽథక్రియాంగే నాభిమంత్ర్యసిద్ధిః॥

---

శ్లో॥ (సిద్ధనాగార్జునకక్షపుటే) ఓంకారేమన్త్రయేత్పాశం క్రోంకారేచాంకుశంతథా। త్రిగుణంవామగంపాశం దక్షిణేజ్వలితాంకుశం। సన్ధ్యాయేత్ స్వకరేమంత్రీ తతో మంత్రమిమంజపేత్॥ మంత్రః॥ ఓం హ్రీం రక్తచాముండే తురుతురు అముకీంఆకర్షయ హ్రీం స్వాహా॥ అస్యమంత్రస్యపూర్వమేవాయుతజపేసిద్ధిః॥

తా. ఓంకారమునందు పాశమునున్ను క్రోంకారమునందు అంకుశమునున్ను ఈమంత్రము చేత నభిమంత్రించవలయును. పాశమును ఎడమపైని మువ్వెనిగా చేసి దాని నెడమచేతియందున్ను కుడిచేతియందు అంకుశమున్ను ధరించి మంత్రవేత్తయయిన

యస్యమధ్యేలిఖేన్నామ మధుమధ్యేచనిక్షిపేత్ ।
తదాచాకర్షణంయాతి సిద్ధయోగఉదాహృతః ।
యస్మైకస్మైనదాతవ్యం దేవానామపిదుర్లభం॥

తా. అనామిక (అనగా చిటికెనవ్రేలు ప్రక్క వ్రేలు) వ్రేలు రక్తముతో భుజపత్రియందు మంత్రమునువ్రాయుచు మధ్యను సాధ్యనామమును లిఖించి దానిని తేనె మధ్యమందునిచిన ఆకర్షణమగును. ఇది సిద్ధయోగము. దీనిని ఎవరికిని చెప్పవలదు. ఇది దేవతలకైనను దుర్లభము.

శ్లో॥ నృకపాలేలిఖేన్మంత్రం గోరోచనసహైవచ ।
తాపయేత్ఖదిరాంగారై స్త్రిసంధ్యంతుప్రయత్నతః ।
ఊర్వశీచాపిత్వాయాతి నాన్యథాశంకరోదితం ।
యస్మైకస్మైనదాతవ్యం దేవానామపిదుర్లభం॥

తా. మనుష్యకపాలమునందు గోరోజనముతో మంత్రమునులిఖించి మూడుపూటలందును చంద్రబొగ్గులమీదను కాపవలయును. ఇటులజేయుగా ఊర్వశియైనను ఆకర్షితురాలై లోబడును. ఇది శంకరప్రోక్తము. దీనికన్యథాసిద్ధిలేదు. ఇట్టియోగము నెవ్వరికిని జెప్పదగదు. దేవతలకైననిదిదుర్లభము.

శ్లో॥ వశ్యాకర్షణవిద్వేష స్తంభనోచ్చాటనాదికం ।
కర్మాణికుర్యాదిష్టాని మంత్రేణానేనమంత్రవిత్॥

తా. వశ్యము, ఆకర్షణము, విద్వేషము, స్తంభనము, ఉచ్చాటనము, మొదలయిన అన్నియిష్టకర్మలను ఈమంత్రము చేతనే మంత్రవేత్తయైనవాడు చేయవలయును.

శ్లో॥ ఆలిఖ్యమంత్రేణవిదర్భితంతత్ సాధ్యాహ్వయంతాళవరస్యపత్రే।
ప్రాణాన్ప్రతిష్ఠాప్యశతంయథాష్టౌ జప్త్వాధృతంచేచ్ఛరణంప్రయాతి॥

తా. తాను సాధింపదగినవాని పేరును గర్భమునందుంచిన మంత్రమును తాటిఆకునందు లిఖించి ౧౦౮ సార్లు ప్రాణప్రతిష్ఠజేసి జపించి చేతనుంచుకొనగా నెంతటివాడైనను శత్రువు శరణుపొందును.

శ్లో॥ తాంబూలంయద్యష్టోత్తరసహస్రంజప్త్వా దత్తంభుక్త్యైయస్యాః।
వశ్యానిత్యంప్రత్యుపదేశా ద్దాస్యత్యర్థాన్ప్రీతిభోగాన్॥



తా. తాంబూలమును ౧౦౦౮ సారులు అభిమంత్రించి ఎవనికి యివ్వగా వేసికొనునో వాడు వశ్యుడై ధనములనిచ్చి యిష్టభోగముల నిచ్చును.

శ్లో॥ మంత్రంజపన్నథపంచకమూలం యుక్తసకాహ్వయమంగపంచయుక్తం । లేహ్యాభోజ్యవిధిషుప్రతియోజ్యం సాస్యయాతివశమామరణాంతం॥

తా. మంత్రమును జపించుచు ఉమ్మెత్తవేరు, పట్ట, కాయ, పువ్వు, గింజ, వీనిని చూర్ణముజేసి లేహ్యపదార్థములందుగాని భోజ్యపదార్థములందుగాని ప్రయోగించి యేమనిషి కిచ్చునో ఆమనిషి మరణాంతపర్యంతము వశ్యమై తిరుగును.

శ్లో॥ మూలంమూలకసహితం చితాహ్వయస్యత్వచంపుష్పం ।
బీజంస్వవీర్యహస్తికుసుమం స్వర్ణాసికాంతర్జలం ।
పత్రంరోహిణమంగపంచకమలం తద్భాండయుక్తంమిథో ।
దత్తంవాపురుషస్యతద్ధ్రుతమిదం వశ్యాంగనామన్మథైః॥

తా. పెద్దముల్లంగిదుంప, కురువేరు, జమ్మిచెట్టుపట్ట, పువ్వును, గింజ, తనవీర్యము, ఏనుగుపల్లేరు, లేక నాగకేసరపువ్వు, తనముక్కులోనినీరు, మొణుగుదామర, అంగపంచకమలములు, వీనినిచేర్చి ఒకకుండయందుంచి వేరువేరుగానుంచి ఎవరికిచ్చునో వారు మోహితులగుదురు. పంచకమలములనగా గులివి, చీమిడి, నాలికపాచి, దంతములపాచి, తలచుండు, అనునవి.

శ్లో॥ అష్టోత్తరశతంజప్త్వా హయమారప్రసూనకం ।
సప్తరాత్రౌక్షిపేద్యస్య మూర్ధ్నిసాస్యవశాభవేత్॥

తా. ౧౦౮ సారులు మంత్రమును జపించి గన్నేరు పువ్వును ఏడురాత్రు లెవనిశిరస్సునం దుంచునో వాడు వశమగును.

శ్లో॥ భూర్జేసాధ్యవిదర్భితంమనుమిమం సంలిఖ్యకాలాలమృత్స్నాకా
కల్పితపుత్తలీహృదికృతం ప్రాణాన్ప్రతిష్ఠాప్యచ।జప్త్వానప్రతిదినం
త్రిసంధ్యమథతాం మాలోద్యఖాండీరసైః లింపేద్వశ్యమవశ్యమేవ
భవితా చాస్యేష్వజనస్స్వపి॥

తా. భుజపత్రమునందు సాధ్యనామము గర్భమున గలుగునట్లుగా మంత్రమును లిఖించి కుమ్మరివాడు కుండలు చేయుటకు సిద్ధపరచిన మట్టితో నొక విగ్రహము చేసి దాని హృదయమునం దీపత్రమునునిచి ప్రాణప్రతిష్ఠను జేసి ఏడుదినములు మూడుపూటలును

తా. గొలిమిడి గింజలు, చెన్నచెర్లగడ్డ, మేకపాలును కషాయముగా గాచి దానితో యోనిలేపనము చేయగా దానితోనే కడిగివేయవలెను. తర్వాత ప్రత్తివేరు నీళ్లతో నరుగదీసి ఆగంధముగలనీళ్లను మృన్మగ్నిగా పచనము చేయవలెను. దానితో రెండు సార్లు ప్రక్షాళనము చేయగా వృద్ధురాండ్రకైనను యోనిసంకుచించి రతియోగ్యమగును.

ఇతి శ్రీ ఇన్ద్రజాలవిద్యాసంగ్రహే

ప్రథమభాగే వశ్యాధికారః సమాప్తః.

----

శ్రీ అమృతానందనాథ సద్గుర్వర్పణమస్తు.

శుభమస్తు.

శ్రీఅమృతానందనాథ సద్గురవేనమః.

# ఇన్ద్రజాలవిద్యాసంగ్రహము.

## ప్రథమభాగే - ఆకర్షణాధికారః.

శ్లో॥ (శ్రీదత్తాత్రేయతంత్రే) (ఈశ్వరఉవాచ) ఆకర్షణవిధింవక్ష్యే శ్రుణుసిద్ధింప్రయత్నతః । రాజాప్రజాచసర్వేషాం సత్యమాకర్షణంభవేత్ ॥

తా. ఓదత్తాత్రేయా? రాజులకు ప్రజలు, ప్రజలకు రాజులు, ఇంకాయితరుల కితరులకును ఆకర్షణవిధిని చెప్పెదను. ప్రయత్నపూర్వకముగా వినుమని ఈశ్వరుడు దత్తాత్రేయుని సంబోధించుచున్నాడు. నేను చెప్పబోవు విధానము యథార్థముగా నాకర్షణమే యగుచున్నది.

శ్లో॥ కృష్ణదుత్తూరపత్రాణాం రసంగోచనసంయుతం ।
భూర్జపత్రేలిఖేన్మంత్రం శ్వేతకరవీరలేఖనైః ।
యస్యనామలిఖేన్మధ్యే ఖదిరాంగారేణదాపయేత్ ।
శతయోజనమాయాతి నాన్యథాశంకరోదితం॥

తా. నల్లయుమ్మెత్త ఆకులరసముతో గోరోచనమునుగలిపి నిరాపాకముగానూరి తెల్లగన్నేరుకొమ్మను కలముగాచెక్కి యారంగుతో భుజపత్రముపై మంత్రమువ్రాసి ఆమంత్రమునందు అనుకం అనుచోట ఎవని పేరును లిఖించవలెనని తలంచునో వాని పేరు నుపెట్టివ్రాసి చంద్రబొగ్గులలోనుంచి పాతిపెట్టియుండవలెను. ఆమంత్రమువలన నూరామడ దూరమునందున్నవాడైనను తత్క్షణము ఆకర్షితుడైవచ్చును. చంద్రబొగ్గులలో దహించవలెనని కొందరందురు. అప్పుడు దాహయేత్ అనిపాఠము. ఇది శంకరప్రోక్తమయిన యోగముగనుక దీని కన్యథాభావములేదు.

శ్లో॥ అనామికాయారక్తేన లిఖేన్మంత్రంచభూర్జకే ।

తా. నువ్వులను సైంధవలవణముతో నేడుపర్యాయములు మాటిమాటికి భావన చేసియుంచి తర్వాత నీళ్లతో నూరి ఆముద్దను యోనియందు రాచుకొని రతిచేయగా పతి దాసుడగును. మరియు సౌవర్చలవణము, వస, సైంధవలవణము, చేపచేదు, చేప క్రొవ్వు, నేయి, సౌవీరాంజనము వీనిని సమభాగములుగ నూరి దానిమ్మచెట్టు పంచాంగములను తెల్లావాలతో కలిపి నూరి మర్మస్థానమునందు బూసినచో రతికాలమందు పతి వశ్యుడగును. ఎంత కురూపియైనను పతిని దాసునిగా జేసికొనగలదు. "ఓం... ఠః" అను మంత్రమును ప్రతియోగమునకు నేడుమారు లభిమంత్రింపగా సిద్ధియగును.

శ్లో॥ రోచనంమత్స్యపిత్తంచ పిష్ట్వాతుతిలకేకృతే ।
వామహస్తకనిష్ఠాయాం పతిర్దాసోభవత్యలం॥

తా. గోరోజనము, చేపచేదు వీనిని నూరి ఎడమచేతి చిటికెనవ్రేలితో తిలకము పెట్టుకొనగా భర్త వశ్యుడైవచ్చును.

శ్లో॥ స్వయోనావృతుకాలేతు రోచనం నిక్షిపేత్పునః ।
స్వపుష్పంభావయేత్తేన తిలకంపతివశ్యకృత్ ।
దుత్తూరబీజచూర్ణంతు సప్తాహంభావయేన్మలైః ।
సర్వద్వారోద్భవైస్తేన ఖానేపానేపతిర్వశః॥

తా. తన ఋతుకాలమందు ఆఋతుపుష్పమును గోరోజనముతో మూడు దినములును భావనచేసి పతి సంగమకాలమునందు దానితో తిలకము పెట్టుకొనగా పతి వశ్యుడగును. ఉమ్మెత్తగింజల చూర్ణమును స్వమలముల చేత ననగా పంచమలముల చేతను ౭ దినములు భావనచేసి దానిని ఖానపానము లందివ్వగా భర్త స్వాయత్తుండగును.

శ్లో॥ పుత్రజీవీచరక్తాచ మోహినీ గిరికర్ణికా ।
శ్వేతాపరాజితామూలం సమాంశం చూర్ణమధ్యతః ।
దీయతేపరిశ్చమేరాత్రౌ సతాంబూలేతి వశ్యకృత్॥

తా. పుత్రజీవి, ఎఱ్ఱాముదపు వేరు, గంజాయి, దింతెనవేరు, తెల్ల సోమిందవేరు వీనిని తెల్లవారికట్లను రాత్రియందును తాంబూలమం దివ్వగా శీఘ్రముగా వశ్యము చేయును.

శ్లో॥ సుశ్వేతంకంటకార్యాశ్చ మూలంచ గిరికర్ణికా ।
తాంబూలేనప్రదాతవ్యం దాసవత్కురుతేపతిం॥



తా. తెల్లవాకుడు వేరు, దింతెనవేరును తాంబూలములో నివ్వగా దాసుని వలె భర్తను స్వాధీనపర్చికొనును.

శ్లో॥ సమూల చూర్ణాంభూధాత్రీం వస్త్రేబధ్వాని వేశయేత్ ।
నవనీతేవినిక్షిప్తం తచ్చూర్ణం పాచయేద్ఘృతే ।
తద్ఘృతంభోజనే దేయం పతిర్దాసోభవత్యలం॥

తా. నేలయుసిరికచెట్టును సమూలముగా చూర్ణముచేసి గుడ్డను మూటగట్టి వెన్నలో పాదిగియుంచి దానితో నావెన్నను నేతితో గాచవలయును. ఆనెయ్యితో భోజనము చేయించగా దానివలన పతి దాసునివలెనగును.

శ్లో॥ పుంబిందుంగ్రాహ్యకార్పాసాద్రతావంతేస్వయోనిగం ।
సజీవమండూకస్యాస్యే కార్పాసంతంవినిక్షిపేత్ ।
కన్యావర్తితసూత్రేణ పుంపాదాంతంశిరోమిలేత్ ।
ఖట్వాంగంవేష్టయేత్సూత్రే చతుష్పాదంతతఃపునః ।
తేనసూత్రేణమండూకం బద్ధ్వాస్యంహాండికాంతరే ।
రుధ్వాతన్నిఖనేద్భూమౌ పతిర్వశ్యోభవత్యలం ।
అన్యత్రషండంమదనో భవత్యత్రతయాసహ॥

తా. పురుషునియొక్క వీర్య బిందువును తన మర్మస్థానములో నుండగా ప్రత్తి పింజలో బట్టి బ్రతికియున్న కప్పనుబట్టుకొని దానినోట్లో యాప్రత్తినివేసి యుంచవలెను. తర్వాత కన్యచేత నొకదారమును పేనించవలెను. ఆదారము పొడుగు పతియొక్క పాదము మొదలు శిరస్సుపొడుగు నా యుండవలెను. ఆసూత్రముతో మంచముచుట్టును గట్టవలెను. నాలుగు కోళ్లకును గట్టవలయును. తర్వాత ఆసూత్రమును దెచ్చి యాకప్పను గట్టి నోరుగట్టి నొకకుండలో బెట్టి దానినోరుమూసి భూమియందుపాతిపెట్టగా పతివశ్యుడగును. ఆపతి యితరస్త్రీలయెడ నపుంసకుడై ఆస్త్రీయొద్దనె మన్మథ సౌఖ్యము లనుభవింప గలడు.

శ్లో॥ యత్రమూత్రయతేభర్తా తత్రమృద్వామపాణినా ।
యత్నాద్గ్రాహ్యంనమంత్రేణ ప్రజపన్ పంచభిర్నఖైః ।
మృదంకులాలచక్రస్థాం విపరీతస్యవాహరేత్ ।

సిద్ధిదః॥ ౩౫॥ గర్ధభస్యశిరోమధ్యే పూరయేన్నరపాత్రకే।భృంగరాజరసై
ర్భావ్యావర్తిః కార్పాససంభవా।సప్తవారంతుసాశుష్కా మజ్జాపాత్రేప్రదీ
యతే। కజ్జలంనరపాత్రేతు శనివారేసముద్ధరేత్। తేనాంజయేద్వశీకుర్యా
త్కామినీంతువిలోకనాత్॥౩౬॥శిలాతాళంస్వవీర్యంచ అంకోలతైలమిశ్రి
తం। గజగండమదోన్మిశ్రం తిలకంస్త్రీవశంకరం॥౩౭॥మనశ్శిలాప్రియంగుంచ
నాగకేసరరోచనం। అంజితాక్షీనరోరామాం వశీకుర్యాన్మనోరమాం॥
౩౮॥ ప్రియంగుంచవచాపత్రం రోచనాంజనచందనం। అంజితాక్షీనరో
రామాం దృష్ట్వామోహయతిధ్రువం॥ ౩౯॥ సోమరాజీగవేర్మూలం మూ
లంవాచక్రమర్దజం। కంటిస్థంనరనార్యోర్వా పరస్పరవశంకరం॥ ౪౦॥ కృ
ష్ణాష్టమ్యాంచతుర్దశ్యాం పీతధుత్తూరమూలకం। హేమతారపుటీకుష్ఠం దేవ
దారుసమంసమం। చూర్ణంస్త్రీణాంశిరఃక్షిప్తంపుంసోవాధవశంకరం॥౪౧॥
జలేనసహఘృష్ట్వాతు సౌధామలకమంజయేత్। తిలకేవాకృతేవశ్యం కు
ర్యాత్ స్త్రీమండలంక్షణాత్॥ ౪౨॥ ఇంద్రవారుణికామూలం పుష్యే
నగ్నస్సముద్ధరేత్। కటత్రయైర్గవాంక్షీరైః పిష్ట్వాతద్వటికీకృతం। చంద
నేనసమాయుక్తం తిలకంస్త్రీవశంకరం॥ ౪౩॥ పర్ప్యాటబ్రధ్నకంస్వాత్యాం
విదార్యాస్త్వనురాధయా। బ్రధ్నంవాధారయేద్ధస్తే పృథక్ స్త్రీవశ్యకార
కా॥ ౪౪॥ ఊర్ధ్వపుష్పీ అధఃపుష్పీ లజ్జాళుగిరికర్ణికా। సప్తాహంభావయే
చ్ఛక్రే పంచాంగమలసంయుతే। భానేపానేప్రదాతవ్యం నారీవశ్యకరం
పరం॥ ౪౫॥ శుక్లపక్షయుతేపుష్యే సంగ్రాహ్యంరతిసంగమే। యోనిస్థ
ముధరూర్ధ్వశ్యం యత్నతోవామపాణినా। తేనస్పృష్టాః స్త్రియోవశ్యా
వామపాణితలేకిల।కృష్ణపక్షగుతేపుష్యే పూర్వవత్త్రివశాభవేత్॥౪౬॥
శ్వేతార్కంలాంగలీవచా కజ్జలీనిష్పుష్పికా। తుల్యంతుల్యంప్రచూర్ణ్యా
ధగుత్స్మైః స్నానపయస్స్నుతం। దుత్తూరఫలమధ్యస్థ మేకీకృత్యప్రయోజ
యేత్। కామబాణమిదంఖ్యాతం భోజనేస్త్రీవశంకరం। ఉక్తానాంసర్వ



యోగానాం చండమంత్రేణమంత్రణం। సిద్ధ్యన్తినాత్రసందేహః పూర్వ
మేవాయుతేకిల ॥ ౪౭॥ పానీయస్యాంజలీన్సప్త దత్వావిద్యామిమాంజ
పేత్। సాలంకారాంనరఃకన్యాం లభతేమాసమాత్రతః॥ మంత్రః॥ ఓం
విశ్వావసుర్నామగంధర్వఃకన్యకానామధిపతిః సురూపాం సాలంకారాందే
హిమేనమస్తస్మై విశ్వావసవేస్వాహా॥ ౪౮॥ ససేనంలాంగలీకందం మధు
పిష్టంవిలేపయేత్। నాభౌయోనౌచకన్యాయా బాలాభవతికామినీ॥ మం
త్రః॥ ఓంద్రావికాసయస్వాహా॥ ౪౯॥

ఇతి స్త్రీవశీకరణం.

అథ స్త్రీద్రావణం.

శ్లో॥ అర్కమూలంసకర్పూరం హరిద్రాకనకంమధు। మేషీపిత్తే
నలేపోయం లింగస్త్రీద్రావకారకః॥ ౧॥ కర్పూరోన్మత్తమూలంవా లక్త
కంసృకపాలకే। ఘృష్ట్వాసమధులేపోయం లింగస్త్రీద్రావకారకః॥ ౨॥
శైవాలపుష్పంకర్పూరం ముండిపుష్పంచపేషితం। లింగలేపేవశంయాంతి
ద్రవంతిరతిసంగమే॥ ౩॥ కపిలింగంసమానీయ కర్పూరంకనకంమధు। గృ
ధ్రవిష్ఠానరస్యాస్థి ఘృష్ట్వాలింగంప్రలేపయేత్। ఏవమహాలాహలోయోగో
ద్రావకోవశ్యకృత్స్త్రియః॥ ౪॥ శైవాలంమాలతీపుష్పం ముండీపుష్పం
సమంమధు। లింగలేపస్త్రియోవశ్య ద్రావణంభవతిధ్రువం॥ ౫॥
టంకణంమధుకర్పూరం పారదంమర్దయేత్సమం। తేనలేపఃపరంలింగే వశ్య
కృద్వరయోషితాం॥ ౬॥ బృహతీఫలమూలాని పిప్పలీమరిచానిచ। మధు
రోచనయాసార్ధం లింగలేపోఽతివశ్యకృత్॥ ౭॥ స్వశుక్రేణసహాలేపో లింగ
స్త్రీద్రావకారకః। నరాజోలూకగృధ్రాణాం నమమస్థీని పేషయేత్॥ ౮॥
శ్వేతార్కచందనాలేపో లింగేస్యాత్సర్వవల్లభం। విష్ఠాలేపశ్చతుల్యాచ
లింగేస్త్రీద్రావకారకః॥ ౯॥ క్షుద్రగంధకలేపేన శిలాయుక్తేనతత్ఫలం।

తా. ఆశ్లేషానక్షత్రమందు నాగకేసరవృక్షముయొక్క బదనికను దెచ్చి చేతికి కట్టుకొనగా అఖండభూమండలాధిపతియైనను వశ్యుడగును.

శ్లో॥ నిఘృష్యాంకోలతైలేన రక్తమండలమూలకం।
సప్తాభిమంత్రితంకృత్వా తిలకంరాజవశ్యకృత్ ।
ఉక్తయోగానాం చండ మంత్రేణసిద్ధిః॥

తా. లక్ష్మిపంజివేరును ఊడుగతైలముతో నూరి ఏడుపర్యాయము లభిమంత్రించి తిలకము పెట్టుకొనగా రాజవశ్యమగును. ఇంతవరకు చెప్పిన యోగముల కిదియే మంత్రము. చండమంత్రము వల్లనే సిద్ధికలుగును. ఒకపర్యాయము సహస్రము జపముచేసి నట్టయితేచాలును. తక్కిన యోగములందు ఏడుపర్యాయము లభిమంత్రించిన చాలును.

శ్లో॥ హోమయేత్కటుతైలేన రక్తచందనరాజికా।
సహస్రాహుతిమాత్రేణ రాజానంవశమానయేత్ ॥

తా. రక్తచందనమున్ను ఆవాలున్ను కటుతైలముచేతను వేయిమారులు చండమంత్రముతో హోమముచేయగా రాజు వశ్యమగును.

శ్లో॥ సర్షపంఛాగరక్తేన హుత్వారాత్రౌస్వకేగృహే।
సంఖ్యాచపూర్వవద్వశ్యో రాజాభవతినాన్యథా ॥

తా. ఆవాలను మేకనెత్తురుతో రాత్రివేళ తనగృహమందు వేయిసారులు చండమంత్రముచే హోమముచేసినయెడల రాజుస్వాధీను డగును.

శ్లో॥ మధునాతస్యపుష్పంతు రాత్రౌహుత్వాచపూర్వవత్ ।
చక్రవర్తీభవేద్వశ్యశ్చండమంత్రప్రభావతః॥

తా. రాత్రికాలమందు ఆవపువ్వులను మద్యము లేక తేనెతో తడిపి పూర్వమువలెనె వేయి హోమముచేయగా చక్రవర్తియైనను వశ్యుడగును. చండమంత్ర ప్రభావ మట్టిది.

ఇతి రాజవశీకరణం.

—⁂—

అథ స్త్రీవశ్య మాహ.

శ్లో॥ పారావతస్యహృచ్ఛుక్తిః స్వరక్తంరోచనంతథా। జిహ్వామలసమాయుక్త మంజనేస్త్రీవశీభవేత్ ॥ ౧॥ రోచనంచితిభస్మాపి నరతైలంస్వాకు



క్రకం। పిష్టేపిష్ట్వాప్రదాతవ్యం సద్యోవశ్యాః పరస్త్రియః॥ ॥ ౨ ॥ చితాభస్మవచాకుష్ఠం తగరంకుంకుమంసమం। చూర్ణం స్త్రీశిరసిక్షిప్త్వా పురుషస్యతుపాదయోః। స్వదాసదాసతాంయాతి యావజ్జీవం నసంశయః॥ ౩ ॥ ఉన్మత్తంమాతులుంగంచ స్వరక్తంమలపంచకం। చేటికాహృదయంచైవ భక్షేపానే స్త్రియోవశాః ॥ ౪ ॥ త్రింశచ్చణకబీజాని షోడశేంద్రయవాస్తథా। గోదంతంనరదంతంచ పిష్ట్వాతైలేన లేపయేత్ । లలాటేతిలకం కృత్వా వశీకుర్యాత్త్రిలోత్తమా ॥ ౫ ॥ టంకణంమధుయష్టీచ రోచనం చితిభస్మచ। కాకజిహ్వాసమంక్షౌద్రం తిలకే స్త్రీవశాభవేత్ ॥ ౬ ॥ పుష్యే పుష్పంచసంగ్రాహ్యం భరణ్యాంతు ఫలంతథా। శిఖాంచైవ విశాఖాయాం హస్తేపత్రం తథైవచ।మూలేమూలం సముద్ధృత్య కృష్ణోన్మత్తస్య చక్రమాత్ । పిష్ట్వాకర్పూరసంయుక్తం కుంకుమంరోచనంసమం। తిలకే స్త్రీవశంయాతి యదిసాక్షాదరుంధతీ ॥ ౭ ॥ కాకజంఘావచాకుష్ఠం బిల్వపత్రంచకుంకుమం। స్వరక్తసంయుతంఫాలే తిలకందారవశ్యకృత్ ॥ ౮ ॥ కాకజంఘావచాకుష్ఠం శుక్రశోణితసంయుతం। దత్తేసాభోజనేబాలాశ్మశానేరుదతేసదా ॥ ౯ ॥ కలవింకశిరస్తుల్యం శ్వేతార్కస్యమూలకం। మంజిష్ఠాఖదిరంపానే దత్తేకాంతాంవశంనయేత్ ॥ ౧౦ ॥ సర్వత్వగ్బీజపూరంచ తైలమేరండజంసమం। యోషితాంమోహకృద్ధూపో రతికాలేప్రపూజయేత్ ॥ ౧౧ ॥ అశ్విన్యాంగ్రాహయేద్ధీమాన్ పలాశస్యచబంధ్నకం। కరేబధ్వాభవేద్యాంతు నాయికావశగాభవేత్ ॥ ౧౨ ॥ ఔదుంబరస్యబంధ్నంతు మృగశీర్షేసమాహరేత్ । హస్తేబధ్వాస్పృశేత్కన్యాం సావశ్యాభవతిధ్రువం ॥ ౧౩ ॥ శిరీషస్యధనిష్ఠాయాం బంధ్నమాదాయబంధయేత్ । కరేవాధాతకీబంధ్నం స్వాతౌరామాంవశంనయేత్ ॥ ౧౪ ॥ మూలేవాబదరీబంధ్నం భోజనే స్త్రీవశాభవేత్ । రేవత్యాంవటశృంగంచ హస్తేబధ్వావశంనయేత్ ॥ ౧౫ ॥ స్వర్ణశేతారపుష్పమూలం ఘృష్ట్వాస్పృష్టే స్త్రియోవశాః ।

శ్లో॥ "ఓంఘంటాకర్ణాయనమః" అస్య పూర్వమేవాయుతంజపేత్ ॥ జప్త్వా ॥ తతోనేనమంత్రేణ పాషాణం సప్తాభిమంత్రితం కృత్వాపత్తనే వా గ్రామేక్షిపేద్వాతేన పాషాణేన వృక్షం తాడయేత్ । గ్రామమధ్యే అప్రార్థితం సుఖభోగం ప్రాప్నోతి॥

తా. "ఓం ఘంటాకర్ణాయనమః" అనెడిమంత్రమును పదివేలు జపించియుండవలెను. పిమ్మట నామంత్రముచేతను ఏడుపర్యాయము లభిమంత్రించి యొక్క పాషాణమును పట్టణమందైనను గ్రామమునందైనను ఉంచినట్టయితేనున్న ఆపాషాణముతో నొక చెట్టును గొట్టవలయును. గ్రామమధ్యమందు ప్రార్థించకుండగనే సుఖభోగమును బొందుచున్నాడు.

శ్లో॥ కందబాధోజపేల్లక్షద్వయం మంత్రస్యసాధకః । ఘృతాక్తైర్గుగ్గులైర్హోమె ర్దేవీశౌభాగ్యదాయినీ। త్రైలోక్యం వశమాయాతి స్పృష్టమాత్రేనసంశయః॥ క్లీంజనకేస్వాహా॥

తా. దారిద్ర్యబాధ గలవాడు యీక్రింద చెప్పినమంత్రమును రెండులక్షలుజపించి సాధించవలెను. తరువాత నేతితో తడిపిన గుగ్గిలముతో సౌభాగ్యదాయినీ అనెడి దేవిని గురించి హోమము చేయవలెను. పిమ్మట వానిచే స్పృశించబడినవారందరును వశ్యులగుదురు.

శ్లో॥ యక్షమంత్రేణ సంతాడ్యం సప్తధాక్షీరభూరుహం । తత్కాష్ఠంచైవసంగ్రాహ్య మేకవింశతి మంత్రితం। ధారయే ద్దక్షిణేకర్ణే అన్నమప్రార్థితంలభేత్ ॥ మంత్రః॥ ఓం మహాయక్షసేనాధిపతయే మణిభద్రాయ అప్రార్థితమన్నం దేహి మే దేహిస్వాహా॥

తా. ఈక్రింద వ్రాసిన యక్షమంత్రముతో పాలచెట్టును యేడువిధములుగా కొట్టవలెను. దాని పుల్లను ౨౧ పర్యాయము లభిమంత్రించి తీసుకొనవలెను. దానిని కుడిచెవియందు ధరించగా అడుగకుండానే అన్నము లభించును. యిందుకు సందియము లేదు.

శ్లో॥ అశ్వత్థవృక్షమారూఢః పూర్వమేవాయుతంజపేత్ । కరవీరకపుష్పంచ సప్తమంత్రాభిమంత్రితం । తత్పుష్పందీయతేయస్యసవశ్య



స్తత్క్షణాద్భవేత్ ॥ "ఓం నమోభగవతె రుద్రాయ సిద్ధరూపిణె సిఖిబంధస ర్వేషాం శివమస్తుశివమస్తు హనహనరక్షరక్ష సర్వభూతేభ్యశ్చనమః॥

తా. రావిచెట్టుమీద యెక్కి "ఓం .. నమః" అనుమంత్రమును ముందుగా పదివేలు జపించితరువాత గన్నేరుపువ్వును యేడుపర్యాయములు అభిమంత్రించి ఆ పువ్వును నెవరికిచ్చునో వాడు తత్క్షణము స్వాధీనుడగును.

శ్లో॥ వాసోపిధాయకౌసుంభం రాత్రౌమంత్రాయుతంజపేత్ । నరనారీ వరేంద్రాణాం సతతం క్షోభకారకః॥ మంత్రః॥ ఓంనమోభూతనాథాయ యంభూపాలవశంకురుకురుభువన క్షోభక సర్వలోకాన్ క్షోభయక్షోభయ స్ఫేం ప్లీంప్లీంప్లీంస్వాహా॥

తా. రాత్రివేళ కుసుంబావస్త్రమును కప్పుకొని "ఓం... స్వాహా" అను మంత్రమును పదివేలు జపించవలెను. అది పురుషులను స్త్రీలను రాజులను క్షోభింపజేయును.

శ్లో॥ రాత్రౌదశసహస్రాణి జప్తవ్యం పద్మకేసరైః । సితామధుపయోమిశ్రైః కృతహోమోదశాంశతః । రంజక శ్చైష తేలోకాన్ దర్శనస్తుష్టి కారకః॥ మంత్రః॥ ఓం ఐం అముకం రంజయ హ్రీం స్వాహా॥

తా. "ఓం... స్వాహా" అనుమంత్రమును రాత్రివేళ పదివేలు జపము చేసి పిమ్మట పంచదార తేనె పాలతో గలిపిన తామరపువ్వు కింజల్కములచేత పదియవవంతు హోమము చేయవలయును. ఈజపము చేసినవాడు లోకులను రంజింపజేసును. అతని దర్శనము అందరికి తృప్తికరమగును.

శ్లో॥ భుక్త్వోచ్ఛిష్టోజపేన్మంత్రీ పూర్వమేవాయుతంతతః । ఏకాంతేస్మరణాన్మంత్రీ త్వత్రైవాయాతిభోజనం ॥ మంత్రః ॥ ఓం వుచ్ఛిష్టచాండాలీ వాగ్వాదినీ రాజమోహినీ ప్రజామోహినీ స్త్రీమోహినీ ఆగ్ ఆగ్ వేవే వాయువాయువుచ్ఛిష్టచాండాలి సత్యవాదిని కీళ క్త్రిఫురై॥

తా. భోజనముచేసి ఎంగిలి మూతి చెయ్యి గలవాడై "ఓం... ఫురై" అను మంత్రమును పదివేలు జపించవలెను. పిమ్మట ఎప్పుడైనను ఏకాంతము దీమంత్రమును స్మరించుటవలన భోజనపదార్థము అక్కడికే వచ్చును.

శ్లో ॥ సునిర్వాతచితాంగారం సృగాలరుధిరైస్సహ ।
యస్యైవశిరసిక్షిప్తం సవశ్యోభవతిధ్రువం ॥

తా. బాగాకాలిచల్లారిన స్మశానములోని బొగ్గును నక్కరక్తముతో నూరి ఎవని శిరస్సునం దుంచునో వాడు వెంటనే వశ్యుడగును.

శ్లో ॥ శిఖిపిత్తంచగోరంభా మోహినీరోచనీశిఖా ।
పేషయేత్కన్యకాహస్తా త్సర్వేషానేజగద్వశం ॥

తా. నెమలిచేదు, కాజదుంప, ఉమ్మెత్త, గోరోజనము, మయూరశిఖి, వీటిని సమభాగాలుచేర్చి కన్యపిల్లచేత నూరించి దానినిధరించి యితరులను స్పృశించినా, సాధ్యుడుపానముచేయు నీళ్లలోగాని కలిపిత్రాగించగా నందరు వశులగుదురు.

శ్లో ॥ శ్వేతాపరాజితామూలం చంద్రగ్రహణఉద్ధృతం ।
అంజితాక్షోనరస్తేన తిలకోలోకవశ్యకృత్ ॥

తా. చంద్రగ్రహణముపట్టిన రోజున తెల్లసోమింద వేరును పెల్లగించితెచ్చి దానిలో నేత్రముల కంజనము వేయుగానైనను, తిలకము పెట్టుకొన్నను లోకవశ్యము.

శ్లో ॥ మేఘనాధస్యమూలంతు వక్త్రస్థంవశ్యకారకం ।
పరవాదీభవేన్మూకోఽథవాయాతిదిగంతరం ॥

తా. చిత్తివేళ్లు నోటనుంచుకొని మాటలాడగా ఎదుటివాడు వశ్యుడగును. ఇంతేగాక ఎదుట వాదించువాడు మూకవాడగును. లేదా దేశాంతరగతుం డగును.

శ్లో ॥ గ్రాహ్యంకృష్ణచతుర్దశ్యాం శ్వేతగుంజీయమూలకం ।
తాంబూలేనప్రదాతవ్యం సర్వలోకవశంకరం ॥

తా. కృష్ణపక్షచతుర్దశీదినమునందు తెల్లగురిగింజవేరును పెల్లగించిదెచ్చి తాంబూలమునం దివ్వగా సర్వజనవశ్యమగును.

శ్లో ॥ శిలారోచనతన్మూలం వారిణాతిలకేకృతే ।
సంభాషణేనసర్వేషాం వశీకరణముత్తమం ॥

తా. తెల్లగురిగింజవేరును, మణిశిల, గోరోజనమును కలిపి నీళ్లతో గంధముతీసి తిలకముపెట్టుకొని సంభాషింపగా సర్వజనులును వశ్యులగుదురు. ఈయోగము ఉత్తమమయినది.



శ్లో ॥ స్వర్ణవేష్టితతన్మూలం సముద్రంకారయేద్బుధః ।
తద్వాక్యాద్వశమాయాతి ప్రాణైరపిధనైరపి ॥

తా. తెల్లగురివెంద వేరు బంగారులో పొదిగి ఉంగరముగా జేయించి దానిని ధరించి ఎవరితో మాట్లాడినను వాడు వశ్యుడైయుండి ప్రాణములచేతను ధనములచేతను స్వాధీనుడగును.

శ్లో ॥ చర్వయిత్వాతుతన్మూలం తేనైవతిలకంకృతం । దృష్టమాత్రేవశం యాతి నారీవాపురుషోపివా ॥ మంత్రః ॥ ఓం వజ్రకిరణేశివే రక్ష రక్ష భగవతి మమాది అమృతం కురుకురుస్వాహా ॥ ఉక్తయోగానాం సహస్రజపేసిద్ధిః ॥

తా. తెల్లజిల్లేడువేరును నమిలి దానితోనే తిలకము పెట్టుకొని చూచినంతమాత్రముననే స్త్రీగాని పురుషుడుగాని వశమును బొందును. "ఓం...స్వాహా" అనుమంత్రమును ప్రతియోగమునందును సహస్రజపమువలన సిద్ధియగును.

శ్లో ॥ కృతోపవాసోమంత్రీతు పుష్యేకృష్ణాష్టమీయుతే । పుష్పధూపబలిందత్వా ఘృతేనైవతుదీపయేత్ । దత్వామంత్రంజపేత్తత్ర అష్టాధికసహస్రకం ॥ మంత్రః ॥ ఓం శ్వేతవర్ణేసిత పర్వతవాసిని అప్రతిహితే మమకార్యం కురుకురు ఠఃఠఃస్వాహా ॥

తా. పుష్యమీనక్షత్రముతో గూడిన కృష్ణాష్టమియం దుపవాసముచేసి తెల్లగురిగింజ వేరుకు పుష్పధూపబలులనిచ్చి నేతితో దీపారాధన చేయవలెను. అప్పుట "ఓం...స్వాహా" అనుమంత్రమును 1008 సారులు జపింపగా సిద్ధియగును.

శ్లో ॥ శ్వేతగుంజాఫలంగ్రాహ్యం తత్థాసనాన్మృత్తికాయుతం ।
ఘృతేనలేపయేత్సర్వం నవపాత్రేతుశోభనే ।
క్షిప్త్వాకృష్ణచతుర్దశ్యా మష్టమ్యాంభువినిక్షిపేత్ ।
సమంత్రేణోదకేనైవ సించ్యాన్నిత్యంఫలావధి ॥

తా. తెల్లగురిగింజను దెచ్చి దాని మొదటిమట్టితో నేతిని కలిపి క్రొత్తపాత్రయందు పూయవలెను. దానియం దాగింజనునిచి అష్టమియందు భూమిలోపాతవలెను. మంత్రోదకముతో నిత్యమును చెట్టుపెరిగకాయకాచి గురిగింజలగువరకు చల్లవలెను.

శ్లో ॥ రాత్రౌకృష్ణచతుర్దశ్యాం లాంగలీమూలముద్ధరేత్ ।
శ్వేతచ్ఛాగలికాగర్భే శయ్యాయాంనరతైలకం ।
క్షౌద్రతాలకసంయుక్తం తిలకంసర్వవశ్యకృత్ ॥

తా. కృష్ణపక్షచతుర్దశీదినమందు చెన్న చెర్లగడ్డను పెల్లగించి దానిని తెల్లమేక గర్భమునందుంచి నరతైలమును తేనెతాళకములతోఁగలిపి తిలకము పెట్టుకొనగా సర్వ వశ్యకరమై యొప్పును.

శ్లో ॥ అజమోదస్యమూలేన తురగీగర్భశయ్యయా । హరితాళంచసం
పిష్య గుటికాముఖమధ్యగా । యద్యస్మాద్యాచతేవస్తు తత్తదేవద
దాత్యసౌ ॥ మంత్రః ॥ ఓం అస్మకర్ణేశ్వరిదుర్బలే అయికేశికజటా
కపాలే ధక్కారఫేక్కారిణిస్వాహా"!

తా. ఆడగుఱ్ఱపుగర్భమందు వాయుచెట్టు పాతిపెట్టి అదిపెరిగినతర్వాత ఆవేరును పెల్లగించి దానికి సమము అర్దళంవేసినూరి గుటికనుజేసి దాని నోటనుంచుకొనివెళ్ళి ఎవని వలన నే వస్తువు కావలెనని గోరునో వానివలన నావస్తువు లభించును. "ఓం...స్వాహా" అను మంత్రమును పదివేలు జపించిన సిద్ధియగును.

శ్లో ॥ వటపత్రంమయూరశిఖయా తుల్యంతిలకం లోకవశ్యకృత్ ।
విష్ణుక్రాంతాభృంగరాజం రోచనంసహదేవికా ।
శ్వేతాపరాజితామూలం కన్యాహస్తేప్రలేపయేత్ ।
వారిణాతిలకంకుర్యా త్సర్వలోకవశంకరం ॥

తా. మఱ్ఱియాకును మయూరశిఖతో సమానముగా చూర్ణించి తిలకము పెట్టుకొనగా లోకవశ్యకరమగును. విష్ణుక్రాంత, గుంటకలగర, గోరోజనము, సహదేవి, తెల్ల నోఖింపవేరు, వీనిని కన్యయొక్క హస్తములోనూరించి నీళ్లలోరంగరించి నీటితో తిలకము పెట్టుకొనఁగా సర్వలోకవశంకరమగును.

శ్లో ॥ రక్తాశ్వమారపుష్పంచ కుష్ఠంచ శ్వేతసర్షపం।
శ్వేతార్కమూలంతగరం శ్వేతగుంజాచవారుణీ ।
కృష్ణాష్టమ్యాంపుష్యయుక్తంచతుర్దశ్యాంతథావిధం।
పేషయేత్కన్యకాహస్తే తిలకంసర్వవశ్యకృత్ ॥



తా. ఎఱ్ఱగన్నేరు పువ్వు, చెంగల్వకోష్టు, తెల్లఆవాలు, తెల్లజిల్లేడువేరు, గ్రంథితగరము, తెల్ల గురిగింజ, చాగచెట్టువేరు, వీనిని సమభాగములుగ పుష్యమీ నక్షత్రయుక్తమయిన కృష్ణాష్టమినాడుగాని కృష్ణచతుర్దశియందుగాని ఒక కన్యపిల్లచేతితో నూరించి తిలకము పెట్టుకొనగా సర్వవశ్యకరమగును.

శ్లో ॥ అపామార్గస్యమూలంతు పేషయేద్రోచనేనతు । లలాటేతిలకం
కృత్వా వశీకుర్యాజ్జగత్రయం ॥ మంత్రః॥ "ఓం నమోవరజాలినీ
సర్వలోకవశంకరీస్వాహా" అయం మంత్రఉక్తయోగానాం అష్టో
త్తర సహస్రజపాత్సిద్ధిః ॥

తా. ఉత్తరేణువేరును గోరోజనముతోఁకలిపి నూరి లలాటమందు తిలకముంచుకొనగా జగత్తు అంతయు స్వాధీనమగును. ఈ మొదలయిన యోగము లన్నిటికిని "ఓం...స్వాహా" అను మంత్రమును ౧౦౦౮ సారులు జపము చేయగా సిద్ధియగును.

శ్లో ॥ ఉలూకచక్షురాదాయ గోరోజనసమన్వితం ।
వారిణాసహదాతవ్యం పానాద్వశ్యకరంపరం ॥

తా. గుడ్లగూబయొక్క కనుగుడ్డునుదీసి దానిని గోరోజనముతోఁగలిపి నీటితోనూరి నీళ్లలోఁగలిపి పానము చేయించవలయును. అందువలన సర్వలోకవశంకరమగును.

శ్లో ॥ ఉలూకస్యతుకర్ణౌద్వా చటకస్యవిలోచనం ।
తచ్చూర్ణంతిలకేపానే భక్షణేగంధపుష్పయోః ।
క్షిపేద్వామస్తకేయస్య సవశ్యోజాయతేఽచిరాత్ ॥

తా. గుడ్లగూబయొక్క రెండుచెవులున్ను పిచ్చుకయొక్క కనుగుడ్లున్ను సమభాగములుగ నీ మూడును చూర్ణించి తిలకము పెట్టుకొనినను పానమునం దిచ్చినను, భక్షణమునం దిచ్చినను, లేక గంధమునందుగలిపినను, పుష్పమునందుచిలికినను, లేక శిరస్సున జల్లినను, ఎవడీపనుల నొకనివలనబొందునో వానికి వాడు వశ్యుడుకాగలడు. ఇది శీఘ్రఫలము.

శ్లో ॥ మాంసంగ్రాహ్యముతూకస్య కుంకుమాగరుచందనం । గోరోచన
సమంపిష్టం భక్షేపానేజగద్వశం । స్త్రీయోవాపురుషోవాపి సహా
స్ర జపనాద్భవేత్ ॥ మంత్రః ॥ "ఓం హ్రీం హ్రీం హ్రాః హ్రః
హ్రీః ఫట్ నమః"

సినీనాం। వామంవిలిప్యతిపదం సహసైవతత్ర తస్యైవ సాభవతి నాత్రవికల్పభావః॥౮॥సిద్ధార్థమాక్షికకపోతమలానిపిష్ట్వా లింగం విలిప్యరమతే తరుణీంనవ్రోఢాం। సాన్యంనయాతిపురుషం మనసాపి నూనం దాసీభవేదితి మనోహరదివ్యమూర్తిః॥౯॥ గోరోచనా శిశిరదీధితిశంభుబీజైః కాశ్మీరచందనయుతైః కనకద్రవైశ్చ। పిష్ట్వా ధ్వజోపరిరమత్య బలాంనవ్రోఢాం తస్యాస్స్వపవహృదయే ముకుటత్వమేతి॥౧౦॥ పుష్పైరుద్రజటామూలం ముఖస్థంకారయేద్బుధః। తాంబూలాదిప్రదాతవ్యం వశ్యాభవతినిశ్చితం॥౧౧॥ తథైవపాటలయమూలం తాంబూలేనతువశ్యకృత్।త్రిపత్రఘంటికామూలం పిష్ట్వాగాత్రేతుసంక్షిపేత్। యస్యాస్సావశమాయాతి బిందుమాత్రేణతత్క్షణాత్॥౧౨॥స్వకీయకామమాదాయ కామదేవంస్మరేత్పునః। తరుణ్యాహృదయేదత్తం తత్క్షణాత్స్త్రీవశేభవేత్॥౧౩॥ మంత్రక్రమః॥ ఐంపింస్త్రీం క్రీం కామపిశాచిని అముకీం కామేన గ్రాహయకామేన కామరూపేణ నఖైర్విదారయ విదారయ దారయ దారయ స్నేహేన బంధయబంధయ శ్రీంఫట్॥౧౪॥ నాగపుష్పంప్రియంగుంచ తగరంపద్మకేశరం। జటామాంసీంసమంకృత్వా చూర్ణయేన్మంత్రవిత్తతః। సాంగం ధూపయతే తేన భజంతేకామవత్స్త్రియః॥ మంత్రః॥ ఓం మాలీమాలీమహామాలీసర్వంసంక్షోభయఏభ్య ఉపద్రవేభ్యఃస్వాహా॥ ధూపమంత్రః॥౧౫॥ పానీయస్యాంజలీన్సప్త దత్వావిద్యామిమాంజపేత్। సాలంకారాంనరఃకన్యాం లభతేనాత్రసంశయః॥ మంత్రః॥ఓం విశ్వావసుర్నామ గంధర్వః కన్యానా మధిపతి స్సురూపాంసాలంకారాం దేహిమేనమ స్తస్మై విశ్వావసవేస్వాహా॥౧౬॥ కన్యాగృహేశాలకాష్ఠం క్షిపేదేకాదశాంగుళం। ఋక్షేచపూర్వ



ఫల్గుణ్యాం తతః కన్యాంప్రయచ్ఛతి। గోరోజనా కుంకుమాభ్యాం భూర్జేయస్యానామలిఖ్య ఘృత మధుమధ్యేస్థాపయేత్ సావశ్యా భవతి॥౧౭॥

ఇతి స్త్రీవశీకరణం.

---

### అథ పతివశీకరణం.

శ్లో॥ ఖంజరీటస్యమాంసాని మధునాసహపేషయేత్।
అనేనయోనిలేపేన పతిర్దాసోభవేద్ధ్రువమ్॥

తా. కాటుకపిట్ట మాంసమును తేనెతో మర్దించి యోనియందురాచి భర్తతో రమింపగా నాభర్త దాసునివలె లోబడియుండును.

శ్లో॥ పంచాంగదాడిమంపిష్ట్వా శ్వేతసర్షపసంయుతం।
యోనిలేపేపతిర్దాసః కరోత్యపిచదుర్భగా।
కర్పూరందేవదారుంచ సక్షౌద్రంపూర్వవత్ఫలం॥

తా. దానిమ్మపట్ట, వేరు, పువ్వు, కాయ, వేరుమన్ను లేక ఆకు, ఇవితెచ్చి తెల్ల ఆవాలతో కలిపి నూరి యోనిలేపముచేయఁగా నది యెంతయనాకారిదైనను భర్తను దాసునివలెజేయును. ఇంతేకాక కర్పూరము, దేవదారుచెక్క, తేనెతో నూరి యోనిలేపము జేసి రమించినను భర్త దాసునివలె లోబడును.

ఇందుకు మంత్రము.

ఓం కామమాలినిపతిం మేవశమానయ ఠఠ॥ఉక్తయోగానాంసప్తాభిమంత్రితేనసిద్ధిః॥

తా. ఈమంత్రమును యోనిలేపమునకు బూర్వము స్త్రీ ఏడుపర్యాయము లభిమంత్రించిన మాత్రమువ సిద్ధియగును.

శ్లో॥ గోరోచనామత్స్యపిత్తం పిష్ట్వాపితిలకేకృతే।
వామహస్తకనిష్ఠాయాం పతిర్దాసోభవత్యలం॥

తా. గోరోజనము, కటుకరోహిణి, యీ రెంటినినూరి తిలకము పెట్టుకోగా పతి దాసుడుకాగలడు. ఆ పెట్టుకొనెడి తిలకను ఎడమచేతి చిటికనవ్రేలితో బెట్టుకొనవలయును.

శ్లో ॥ గోరోచనంపద్మపత్రం ప్రియంగుంరక్తచందనం ।
ఏకీకృత్యాంజయేన్నేత్రం యంపశ్యతివశోభవేత్ ॥

తా. గోరోచనము, తామరరేకు, ప్రేంకణము, రక్తచందనము, వీని నేకీభవింపజేసి నేత్రములందు అంజనముచేసి నేత్రములధరించి యెవనినిచూచునో వాడు వశ్యుడగును.

ఇతి సర్వజన వశీకరణం.

---

అథ రాజవశీకరణం.

శ్లో ॥ కుంకుమంచందనంచైవ రోచనంశశిమిశ్రితం । గవాంక్షీరేణతిలకం రాజవశ్యకరంపరం ॥ మంత్రము॥ ఓం హ్రీం సః అముకంమేవశమానయస్వాహా॥ వా॥ పూర్వమేవసహస్రం జప్త్వాతతోనేనమంత్రేణ సప్తాభిమంత్రితం తిలకంకుర్యాత్ ॥

తా. కుంకుమపువ్వు, చందనము, గోరోచనము, పచ్చకర్పూరముతో మిశ్రితముచేసి ఆవుపాలతోనూరి తిలకముపెట్టుకొనగా రాజవశ్యకరము॥ "ఓం...స్వాహా" అను మంత్రములో అముకం అనుచోట రాజుపేరుమబలికి ముందుగానే ౧౦౦౦ పర్యాయములు జపించియుండి పిమ్మట నీమంత్రముచేతను సప్తసంఖ్యగా మంత్రించి పైనజెప్పిన తిలకమును బెట్టుకొనవలయును.

శ్లో ॥ చంపకస్యతువృందాకం కరేబధ్వాప్రయత్నతః ।
సంపూజ్యభరణీఋక్షే పుష్యాయాం వావిధానతః ।
రాజానంతత్క్షణాదేవ మనుష్యో వశ్యతాంనయేత్ ॥

తా. సంపెంగవృక్షముయొక్క బదనికనుదెచ్చి భరణీనక్షత్రము రోజునగాని పుష్యమీనక్షత్రము దినమునంగాని విధియుక్తముగా బూజించి చేతంగట్టుకొని రాజదర్శనముచేసినేని తక్షణమే రాజు వశ్యుడగుచున్నాడు.

ఇతి రాజవశీకరణం.

---



అథ స్త్రీ వశీకరణం.

శ్లో ॥ పుష్యేపుష్పంతుసంగృహ్య భరణ్యాంఫలకంతథా । శాఖాంచైవ విశాఖాయాం హస్తేపత్రంతథైవచ । మూలేమూలంసముద్ధృత్య కృష్ణోన్మత్తస్యతత్క్రమాత్ । పిష్ట్వాకర్పూరసంయుక్తం కుంకుమంరోచనంసమం । తిలకాత్ స్త్రీవశంయాతి యదిసాస్యాదరుంధతీ॥ ౧॥ కాకజంఘావచాకుష్ఠం శుక్రశోణితమిశ్రితం । తద్ధస్తేభోజనేబాలా శ్మశానేరోదతేసదా ॥ "ఓం నమోభగవతేరుద్రాయ ఓం చాముండే అముకంమేవశమానయస్వాహా॥" ఉక్తయోగానామయమేవమంత్రః॥ ౨ ॥ ప్రాతర్ముఖంతుప్రక్షాళ్య సప్తవారాభిమంత్రితం। యస్యనామ్నాపిబేత్తోయం సాస్త్రీవశ్యాభవేద్ధ్రువం॥ తోయపానమంత్రః॥ఓం నమః క్షిప్రకర్మణి అముకీంమేవశమానయస్వాహా॥ ౩॥ కృష్ణాపరాజితామూలం తాంబూలేనసమాయుతం। అవస్యాయైస్త్రియైదద్యా ద్వశ్యాభవతినాన్యథా॥ తాంబూలమంత్రః॥ ఓం హ్రూం స్వాహా ॥ అనేనాభిమంత్ర్యదద్యాత్ ॥౪॥ సాధ్యసాధకనామ్నాతు కృత్వాసప్తాభిమంత్రితం । దీయతేకుసుమంయస్యై సావశ్యాభవతిధ్రువం । సుసాధితోహ్యయంమంత్ర అవశ్యంఫలదాయకః। తస్మాదేతత్ప్రయత్నేన సాధయేన్మంత్రముత్తమం ॥ ఓం హ్రూం స్వాహా॥ ఇదం పుష్పదానే మంత్రితవ్యం॥౫॥ విశాఖాయాంతువృందాకం మంగళస్యసమాహరేత్ ।హస్తైబధ్వా తుకురుతే వశతాంవరయోషితాం॥ మంత్రః ॥ ఓంపాతేవజ్రాయ స్వాహా॥ అనేనాభిమంత్ర్యబధ్నయేత్ ॥ ౬ ॥ కృష్ణోత్పలంమయూరస్యచపక్షయుగ్మం మూలంతథాభాగవతంశిలెకాకజంఘా।యస్యాశ్శిరోగతమిదంవిహితం విచూర్ణం దాసీభవేన్ముడితి సాతరుణీసురూపా॥౭॥స్వవేనపాణికమలే నరతావసానే యోరేతసంనిజకంతువిలా

దన్తేందీవరమూలకం । రోచనాభిస్తామ్రపాత్రే మృష్ట్వా నేత్రద్వయాంజనాత్ । ప్రియోభవతిసర్వేషాం దృష్టిమాత్రేనసంశయః। తన్మూలంమధుసమ్మిశ్రం లలాటేతిలకేకృతే । తాంబూలేవాప్రదాతవ్యం వశీకరణముత్తమం । తన్మూలంరంజనాఖ్యంచ పిష్ట్వామూలంప్రదాపయేత్ । తాంబూలేనతుతద్భుక్తే ధ్రువంచవశమానయేత్ ॥

మంత్రః.

పింగళాయైనమః ॥ అనేన మన్త్రేణాభిమంత్ర్య ఉక్తయోగాన్ సాధయేత్ ॥

తా. కాలిదుమ్ము, కంటిపుసి, ముక్కులోచీమిడి, యీ మూటిని కలిపి యొక యుండజేసి యొక పోకచెక్కయందుంచి యెండించవలయును. ఆపోకచెక్కను ఎవడు నములునో వాడా పోకచెక్కనిచ్చినవానికి యావజ్జీవమును వశ్యుడైయుండును. మఱియు తెల్లకల్వదుంపను ఈ క్రిందిమంత్రముతో నభిమంత్రించి గోరోచనముతో రాగి పాత్రయందు మర్దించి రెండు నేత్రములకు అంజనముగా బెట్టుకొనగా చూచినవారి కందఱికి నితండు ప్రియుండైయుండును. దీని దుంప వేరును తేనెతోనూరి లలాటమందు తిలకము పెట్టుకొనినను, తాంబూలములోనిచ్చినను ఉత్తమమయిన వశీకరణమగుచున్నది. వెనుక చెప్పినవేరును సిందూరమునుకల్పి నూరి యామూలము నివ్వవలయును. దానిని తాంబూలముతో తినినట్టయిన ధ్రువముగా వశ్యుడగును. "పింగళాయైనమః" అను మంత్రమును వేయి జపించిన సిద్ధియగును.

శ్లో ॥ రక్తగృధ్రోమయంనేత్ర మథవాకృష్ణపేచికం।
కృత్వాచమధునాలిప్త్వా వర్తికజ్జలపాతనే।
తేననేత్రాంజనంకృత్వా త్రైలోక్యంవశమానయేత్ ॥

తా. ఎఱ్ఱ గద్దయొక్క రెట్టయు, నేత్రమునుగాని, లేక నల్లగుడ్లగూబయొక్క రెట్టయు కనుగుడ్డునుగాని సంపాదించి తేనెతోపూసి దానినొకవత్తిచేసి దానితో కాటుకను పట్టి దానిని కన్నులకు కాటుకగా నుంచుకొనినట్టయిన మూడులోకములను వశపరచుకొనవచ్చును.



శ్లో ॥ దేవదానవ సిద్ధ్యర్థం గుటికాంకారయేద్బుధః ।
ముఖేనిక్షిప్యసర్వేషాం ప్రియోభవతి నాన్యథా ।
భృంగమూలంముఖేక్షిప్త్వా సర్వత్ర పూజితోభవేత్ ॥

తా. దేవతలును, దానవులును, వశ్యులయ్యే నిమిత్తము బుధుడగువాడు గుటికను చేయించి దానిని నోటియందుంచుకొనగా నందరికి ప్రియుండై యుండును. గుంటకలగర వేరును నోటియందుంచుకొని మాటలాడెనేని సర్వప్రదేశములందును పూజ్యుడగును. గంజాయి వేరనికొందరిమతము.

శ్లో ॥ రోహిణ్యాంవటవృందాకం సంగృహ్యాధారయేత్కరే ।
వశ్యంకరోతిసకలం విశ్వామిత్రేనభాషితం ॥

తా. రోహిణీనక్షత్రమునందు మఱ్ఱిబదనికను సంగ్రహించి చేతను ధరించినట్టయిన సకలమును వశ్యమగునని విశ్వామిత్రునిచే జెప్పబడినది.

శ్లో ॥ కుంకుమంతగరంకుష్ఠం హరితాళం సమంసమం।
అనామికారుధిరక్తేన తిలకంసర్వవశ్యకృత్ ॥

తా. కుంకుమను, తగరము, *చెంగల్వకోష్టు, అర్దళము, ఇవి సమభాగములుగ అనామికవ్రేలియొక్క రక్తముతో కల్పి బొట్టుపెట్టుకొనగా సర్వము వశ్యమైయుండును.

శ్లో ॥ విష్ణుక్రాంతా శుభాభృంగీ సుదండ మూలరోచనాం।
పిష్ట్వాతు వటికాంకృత్వాం తిలకం వశ్యకృత్పరం॥

తా. విష్ణుక్రాంతము, గుంటకలగర, బ్రహ్మదండివేరు, గోరోచనము, వీటిని నూరి మాత్రలుగా జేసి తిలకము పెట్టుకొనగా మిక్కిలి వశ్యమైయుండును

శ్లో ॥ పుష్యోద్ధృతం శ్వేతభాను మూలమజామూత్రరక్తైః।
వటికాం కారయేత్ప్రాజ్ఞ స్తిలకేన జగద్వశం ॥

తా. పుష్యమీనక్షత్రమునదీసిన తెల్లజిల్లేడు వేరును మేకపంచితము, మేకరక్తము, వీనితోనూరి మాత్రగాజేసి తిలకముంచుకొనిన జగద్వశ్యమగును.

శ్లో ॥ అజారక్తేనతన్మూలం పుష్యాయాం పేషయేద్బుధః ।
కజ్జలంపాతయిత్వాతు చక్షుషీ రంజయేన్నరః ।
త్రైలోక్యం వశతాంయాతి దృష్టిమాత్రేనసంశయః ॥

తా. మంత్రజపము కాగానే తాను వశ్యము చేసికొన దలచినవానిని స్పృశించిగాని చూచిగాని వానిపేరును గ్రహించిగాని యీలాగంటె సమస్తమును చేయవలసినది మంత్రమును గ్రహించురీతి యేలాగనగా;-భక్తితో నొకగురువు నాశ్రయించి యాగురువువలన నుపదేశమును బొందినట్టయిన సమస్తకార్యములు సిద్ధించును. అదిగాక తా నేపుస్తకమునందైనా మంత్రాక్షరములం జూచి చదివి దానితో జపించినట్టయిన కార్యము సిద్ధింపదు.

మంత్రము.

ఓం నమః కటవికట ఘోరరూపిణిస్వాహా ॥ అనేనమంత్రేణ సప్తాభిమంత్రితం భక్తపిండం యస్యనామ్నా సప్తాహం ఖాద్యతే స ధ్రువమేవ వశ్యోభవతి॥

తా. "ఓం... స్వాహా" అనుమంత్రము నుచ్చరించుచు ప్రతిదినము అన్నము తిను నప్పుడు మొదటిముద్ద నేడుమారు లభిమంత్రించి యీలాగున యేడుదినములవరకు యెవడు తనకు వశ్యుడు కాదగియుండునో వానిపేరు నుచ్చరించుచు భక్షించినట్టయిన నిశ్చయముగా వాడు వశ్యుడై తననుగొల్చును.

మంత్రము.

ఓం వశ్యముఖి రాజముఖి స్వాహా॥

తా. ఈమంత్రమును జెప్పుకొనుచు నేడు ప్రకారములుగా యేడుదినములు దంతధావనము చేసికొనగా (లేక) ముఖమును కడుక్కొనగా నందఱు వశ్యులగుదురు. ఏడుదినము లేడువిధములైన పుల్లలతో దంతధావనము చేయవలెను. ఈపుల్ల లివియని ముందు వివరింపబడును.

మంత్రము.

ఓం రాజముఖి వశ్యముఖి స్వాహా-ఈమంత్రముతో జపించుచు, వా॥ వామహస్తే తైలంసంస్థాప్య అనామికాయా త్రిధాభిమన్త్ర్య పునర్మూలమంత్రం త్రిధాపఠిత్వా ప్రాతఃకాలే శయ్యాయాం స్థిత్వా ముఖకేశాద్యా విలేపయేత్ ॥ తదా సర్వేజనావశ్యాభవంతి ॥ వ్యాఘ్రోపినఖాదతి ॥



తా. పైమంత్రమును మూడుమారు లుచ్చరించి ఎడమచేతిలో నువ్వులనూనె వేసికొని కుడిచేతి అనామికవ్రేలిచేతను (చిటికెనవ్రేలిప్రక్కది) మూడుసారు లభిమంత్రించి ప్రాతఃకాలంబున లేచి తాను శయనించినశయ్యయందు గూర్చుండి ముఖమువైపున కలవెంట్రుకలకు రాచివేయగా సర్వజనులు వశ్యులగుదురు. పెద్దపులియైనను పైకిరా వెఱచును.

మంత్రము.

ఓం చాముండే జయజయ స్తంభయ స్తంభయ మోహయ మోహయ సర్వసత్వాన్నమస్స్వాహా ॥ అనేన పుష్పమభిమంత్ర్య యస్మైదీయతే సవశ్యోభవతి ॥

తా. పైనవ్రాసియున్న మంత్రముచే నభిమంత్రించినపుష్పము నెవ్వనికిచ్చినను వాడు వశ్యుడై సకలకార్యములు నెరవేర్చును.

శ్లో॥ ఏకచిత్తస్థితో మంత్రీ మంత్రంజప్త్వాయుతద్వయం ।
తతఃక్షోభయతే లోకాన్ దర్శనాదేవ సాధకః ॥

తా. ఈపైనవ్రాసిన మంత్రములు మంత్రించువాడు ఇరువదివేల పర్యాయములు జపము చేసి పిమ్మట నామంత్రమును సాధించువాడు జనులను తనస్వాధీనమందుంచుకొనవలయును. ఆప్రకారము స్వాధీనపరచుకొనగలడని భావము.

శ్లో॥ రుద్రాక్షవటమూలంచ జలేనసహఘర్షయేత్ ।
విభూత్యాసంయుతంమంత్రం తిలకంలోకవశ్యకృత్ ॥

తా. రుద్రాక్షవేరును మఱ్ఱివేరును నీటితో నరగదీసి విభూదిలోకల్పి మంత్రముచ్చరించుచు తిలకము పెట్టుకొనెనేని లోకవశ్యము గలుగును.

శ్లో॥ పుష్యేపునర్నవామూలం కరేసప్తాభిమంత్రితం ।
బద్ధ్వాసర్వత్రపూజ్యస్స్యాత్ స్మంత్రమత్రైవకథ్యతే ॥

తా. పుష్యమీనక్షత్రమునాడు తెల్లగలిజేరు వేరును తీసి చేతనుంచుకొని యీదిగువను కనపర్చినమంత్రముచే నేడుమారు లభిమంత్రించి చేతికి కట్టుకొనగా సర్వత్ర పూజనీయుడగును. ఆమంత్ర మిచ్చట నే కనుపర్చుచున్నాను.

మంత్రము.

ఏం వతు ఓం క్షోభయ క్షోభయ భగవతి త్వం స్వాహా ॥ ఇమం మంత్రం పూర్వోక్తమయుతద్వయ జపేసిద్ధిః ॥

శ్లో ॥ ధాత్రీఫలరసేభావ్య మశ్వగంధామనశ్శిలా ।
అనేనతిలకంఫాలే సర్వలోకవశంకరం ॥

తా. పెన్నేరుగడ్డ, మణిశిల ఈ రెండును ఉశిరికపండ్లరసములో నానవేసి నూరి దానితో తిలకము పెట్టుకొన్న వానికి సర్వజనులు వశ్యులగుదురు.

మంత్రః.

ఓం నమః సర్వలోకవశంకరాయ కురుకురుస్వాహా ॥ అష్టోత్తర శత జపేనసిద్ధిః ॥

తా. ఈ పై క్రియలన్నిటియందీ మంత్రము ౧౦౮ సార్లు జపించఁగా కార్య సిద్ధియగును.

అథ స్త్రీవశీకరణం.

శ్లో ॥ (ఈశ్వర ఉవాచ) రవివారేగృహీత్వాతు కృష్ణధుత్తూరపుష్పకం । శాఖాలతాగృహీత్వాతు పత్రంమూలంతథైవచ । పిష్ట్వాకర్పూర సంయుక్తం కుంకుమంరోచనంసమం । తిలకై స్త్రీవశీభూతా యది సాక్షాదరుంధతీ ॥ ౧ ॥ కాకజంఘాంచతగరం కుంకుమంశుక్రశో ణితం । దత్వాతుభోజనేబాలా శ్మశానేముదితాసదా ॥ ౨ ॥ చితా భస్మవచాకుష్ఠం తగరంకుసుమంసమం । చూర్ణం స్త్రీశిరసిక్షిప్త్వా వశీకరణముత్తమం ॥ ౩ ॥ జిహ్వామలందంతమలం నాసాకార్ణమ లంతథా । తాంబూలేసంప్రదాతవ్యం వశీకరణముద్భవం ॥ ౪ ॥ భౌమ వారేలవంగంచ స్త్రీయాశ్శిరసినిక్షిపేత్ । బుధవారేసముద్ధృత్య ఖానేపానేవశీభవేత్ ॥ ౫ ॥ కరపాదనఖానాంచ తద్భస్మక్రియతే నరః । ఖానేపానేప్రదాతవ్యం వశీకరణమద్భుతం ॥ ౬ ॥ శనివారే గృహీత్వాతు వనితాపాంశుపాదజం । వామేపుత్తళికాంకృత్వా తత్కేశసంయుతంకృతం । సీలీవస్త్రేణసంవేష్ట్య ( ) సం యుతం ( )। సింధూరలేపికాంకృత్వా నిఖనేద్ద్వారవా



మకే । ఉల్లంఘ్యవశమాయాతి మానైరపిధనైరపి । యస్మైకస్మై నదాతవ్యం దేవానామపిదుర్లభం ॥ ౭ ॥ బ్రహ్మదండీచితాభస్మ యస్యాంగేనిక్షిపేన్నరః । వశీభవతిసానారీ నాన్యథాశంకరోదితం ॥ ౮ ॥ పూగీఫలంగృహీత్వాతు చంద్రవారయుతేమృగే । ఖండకం వీర్యసంయుక్తం తాంబూలంవశ్యకారకం ॥ ౯ ॥ తాంబూలరస మధ్యేచ పిష్ట్వాతాళంమనశ్శిలాం । భామేతుతిలకంకృత్వా వశీ కుర్యాచ్చవయోషితాం ॥ ౧౦ ॥ సింధూరంకదళీకందం పేషయేద్గురు వాసరే । అనేనతిలకంకృత్వా సద్యోనారీవశీభవేత్ ॥ ౧౧ ॥ గోదం తంనరదంతంచ పిష్ట్వాతైలేనపేషయేత్ । ఏభిస్తుతిలకంకృత్వా కాంతావశ్యకరంపరం ॥ ౧౨ ( ) గృహీత్వాతుఖా నేపానేప్రదాపయేత్ । వశీభవతిసానారీ వినామంత్రేణసిద్ధ్యతి ॥ ౧౩ ॥ స్వ ( ) సంయుతంకుష్ఠం దత్తంతాంబూలవశ్యకృత్ । జిహ్వామలంజాతీఫలం తాంబూలేవశ్యకారకం । ఉలూమాంసం గృహీత్వాతు ఖానేపానే ప్రదాపయేత్ । సిద్ధయోగమిదం సత్యం వినామంత్రేణసిద్ధ్యతి ॥ ౧౪ ॥ యవచూర్ణంహరిద్రాచ గోమూత్రఘృతసర్షపాః । తాంబూలరససంయుక్త మనేనబంధ యేత్సుధీః । ముఖంభవతిపద్మాభం పాదాపద్మదళోపమా । ప్రియో భవతిసర్వేషాం స్త్రీషురాజకులేషుచ ॥ ౧౫ ॥ గోరోచనం పద్మ పత్రం పేషయేత్తిలకంకృతం । శనివారేకృతేయోగే వశీభవతికా మినీ ॥ ౧౬ ॥ గృహీత్వామాలతీపుష్పం పట్టసూత్రేణవర్తికా । భృగువారేనృకపాలే ఏరండతైలకజ్జలం । కజ్జలేనాంజయేన్నేత్రం దృష్టిమాత్రంవశీభవేత్ । వినామంత్రేణసిద్ధిస్స్యా న్నాన్యథాశం కరోదితం ॥ ౧౭ ॥

ధూపమంత్రః.

ఓం మూలేమూలే మహామూలే సర్వం సంక్షోభయ భయేభ్య ఉపద్రవేభ్య స్వాహా ॥

అన్యచ్చ.

శ్లో ॥ పానీయస్యాంజలీంత్సప్త దత్వావిద్యామిమాంజపేత్ ।
సాలంకారాం నవాంకన్యాం లభతే మాసమాత్రతః ॥

ఓం విశ్వావసుర్నామగంధర్వః కన్యానామధిపతిః । సురూపాంసాలంకారాం దేహి మేనమస్తస్మై విశ్వావసవేస్వాహా" కన్యాగృహే శాలకాష్ఠం క్షిపేదేకాదశాంగుళం । ఋషేచపూర్వఫల్గున్యాం యస్తాం కన్యాం ప్రయచ్ఛతి ॥

తా. ఉదకాంజలు లేడింటినియిచ్చి యీక్రిందిమంత్రమును జపింపవలెను. అలంకారముతోగూడిన నూతన కన్యను ఒకమాసములో లభించును. ఈ మంత్రమును జపించి పుబ్బా నక్షత్రమందు కన్యాగృహమందు ౧౧ అంగుళాలపొడవుగల టేకుశిల యొకటి యుంచినట్టయిన కన్యాప్రదాత స్వతస్సిద్ధముగానే యిచ్చుచున్నాడు మంత్రమును సహస్రము జపము చేయవలెను.

అథ సర్వజనవశీకరణం.

శ్లో ॥ శిలాచరోచనామూలం వారిణాతిలకేకృతే । దృష్టిమాత్రే వశం యాతి నారీవాపురుషోపివా । స్వర్ణేనవేష్టనంకృత్వా తేనైవతిలకే కృతే । సంభాషణేనసర్వేషాం త్రైలోక్యంవశమానయేత్ ॥

తా. మణిశిల, గోరోజనము, తురువేరు, వీనిని ఉదకముతోనూరి తిలకముపెట్టుకోగా దృష్టిమాత్రమున వశమునుపొందును. దానినే సువర్ణమునకుజుట్టి దానిచేతనే తిలకముపెట్టుకుంటే సంభాషణమాత్రమున నే వశ్యులగుదురు.

మంత్రః.

ఓం హ్రీం క్లీం ఐం శ్రీం భోగప్రదాభైరవీ,మాతంగీ, త్రైలోక్యంవశమానయ స్వాహా ॥ ఔషధోపరి సహస్రజపంకుర్యాత్ ॥ పునస్స



ప్తవారజపేన తిలకంకారయేత్ ॥ శత్రుసమోపివశ్యోభవతి ॥

తా. "ఓం... స్వాహా" అను మంత్రముచే తిలకముంచుకొనెడి దానిని ౧౦౦౦ సార్లభిమంత్రించి తిలకను పెట్టుకొనునపుడు ౭ సార్లు తిరిగిజపించి తిలకముపెట్టుకొనగా శత్రువుడైనను వశ్యుడగును.

శ్లో ॥ (దత్తాత్రేయతంత్రే) ఈశ్వరఉవాచ ॥ బ్రహ్మదండీవచాకుష్ఠ చూర్ణేస్తాంబూలం దాపయేత్ । రవౌవారేకృతోయోగ స్సర్వలోకవశంకరః ॥

తా. ఆదివారమునందు బ్రహ్మదండి, వస, చెంగల్వకోష్టు వీనిని చూర్ణము చేసి ఆ చూర్ణమును తాంబూలమువేసుకొనెడి సున్నముతోగల్పియివ్వగా సర్వలోకము స్వాధీనపడును.

శ్లో ॥ గృహీత్వావటమూలంచ జలేన సహఘర్షయేత్ ।
విభూత్యా సంయుతోఫాలే తిలకో లోకవశ్యకృత్ ॥

తా. మఱ్ఱిచెట్టువేరును తెచ్చి నీటితోనరగదీసి నొష్టను విభూతితోకూడా కలిపి బొట్టుపెట్టుకోగా సర్వలోకము వశ్యమగును. వేరును ఆదివారమునాడే తేవలెను.

శ్లో ॥ పుష్యేపునర్నవామూలం కరేసప్తాభిమంత్రితం ।
బధ్వాసర్వత్ర పూజ్యేత సర్వలోకవశంకరః ॥

తా. పుష్యమీ నక్షత్రమునందు గలిజేరువేరునుతెచ్చి ౭ మార్లు అభిమంత్రించి దండచేతికి కట్టుకొనగా సర్వత్ర పూజింపబడును, సర్వలోకమును వశంకరము చేయును.

శ్లో ॥ అపామార్గస్య మూలంతు కపిలాపయసాపేషయేత్ ।
లలాటే తిలకంకృత్వా వశీకుర్యా జ్జగత్త్రయం ॥

తా. ఉత్తరేణువేరును నల్ల ఆవుపాలతోనూరి లలాటమందు తిలకమును ధరింపగా సర్వలోకమును స్వాధీనపరచుకొనవచ్చును.

శ్లో ॥ గృహీత్వాసహదేవీంచ ఛాయాశుష్కంచ కారయేత్ ।
తాంబూలే దత్తచూర్ణంతు సర్వలోకవశంకరం ॥

ఈచూర్ణము చేతనే మూడు పర్యాయము లే చెట్టునైనను పూసినట్టయితే ఆచెట్టు పుష్పించి ఫలించును. ఇక నరవానరులవిషయ మేమి చెప్పవలెను.

అన్యప్రకారః.

శ్లో॥ జిహ్వామూలే సప్తరాత్రం సైన్ధవే నాపిమిశ్రితం ।
దదాతియస్యపానేషు సోపివశ్యోభవేత్క్షణాత్ ॥

తా. ఏడుదినముల రాత్రిళ్లు నాలుక క్రింద పెట్టియుంచిన సైంధవలవణమును చూర్ణము చేసి పానాదులయం దెవరికిచ్చునో వాడువశ్యుడగును.

అన్యప్రకారః.

శ్లో॥ గోపిత్తంసైన్ధవంచైవ బృహతీఫలమేవచ ।
లేపమేతత్ప్రయోక్తవ్యం నరనారీవశంకరం ॥

తా. గోరోజనము, సైంధవలవణము, వాకుడుపండు, వీనిని లేపనద్రవ్యములైన చందనాదులలో గలిపియియ్యగా నరనారీ వశంకరము కాగలదు.

అన్యప్రకారః.

శ్లో॥ బలామూలంచూర్ణయిత్వా రక్తరేతస్సమన్వితం। దద్యాత్పానేన ప్రమదాం క్షిప్రమేవవశంనయేత్ । పుత్రాదించధనంత్యక్త్వా దాసీవద్భవతీతుసా । యత్రవాసీయతేతత్ర పశ్చాద్భ్రమతివిహ్వలా ॥

అన్యప్రకారః.

వా॥ వల్మీకమృత్తికయా ప్రతికృతికృత్వాక్షీరేణ స్నాప్యాజ్యేన విభాజ్యతస్య లవణాహుతి మేకవింశతివారం జుహుయాత్ । త్రిరాత్రేణ వశ్యోభవతి । సప్తరాత్రేణాథవా । దేవీంచగాంధారీం యక్షిణీం శుక్రస్యాపి పత్నీం వశమానయతి ॥

అన్యప్రకారః.

శ్లో॥ ఉద్గాతుఃపత్నీనో మలమాత్మనోరుధిరాన్వితం ।
స్త్రీపుంసయోఃప్రదాతవ్యం వశీకరణముత్తమం ॥



అత్రమంత్రః.

త్రిశూలినేత్రినేత్రాయ హిలిహిలిస్వాహా ॥ సప్తజప్తేనసిద్ధిః॥

తా. ఈ మంత్రము నేడుపర్యాయములు జపింపగా సిద్ధియగును.

అన్యప్రకారః.

శ్లో॥ కృష్ణపక్షచతుర్దశ్యాం మృతభస్మతుగ్రాహయేత్ । స్త్రీణాంచ మూర్ధ్నిదాతవ్యం విద్యయాపరిజప్తయా। దహ్యతేముహ్యతేనారీ పచ్యతేశుష్యతేపిచ । అంగానిచైవభజ్యంతే యదితంనపమావిశేత్ ॥

అత్రమంత్రః.

ఓం నమశ్చాముండే శ్మశానవాసినీస్వాహా॥సప్తరాత్రేణప్రేరకః॥

అన్యప్రకారః.

శ్లో॥ శ్వేతార్కరోచనాయుక్తం ఆత్మమూత్రేణపేషయేత్ । లలాటే తిలకంకృత్వా త్రైలోక్యం క్షోభయేత్క్షణాత్ । దృష్టమాత్రేణ తేనైవ సర్వోభవతికింకరః ॥

తా. తెల్లజిల్లేడువేరును, గోరోజనమును, తనమూత్రముతో నూరి దానిని లలాటమునందు తిలకముగా బెట్టుకొని చూచినంతమాత్రమున మూడులోకములవారిని క్షోభ పెట్టవచ్చును. అందరును కింకరులయ్యెదరు.

అన్యప్రకారః.

శ్లో॥ శ్వేతార్కచందనేనైవ రమయేత్ సహలేపయేత్ । దీయతే కస్యచిద్వాపి పశ్చాద్దాసో భవిష్యతి ॥

తా. తెల్లజిల్లేడువేరు గంధమును మంచిగంధమును మిశ్రమము చేసి యెవనికైనను బూసినను యిచ్చినను వాడు దాసుడై లోబడును.

అథ పతి వశీకరణమ్.

శ్లో॥ మధుకంసహతైలేన సార్షపేణతుపేషయేత్ । పతితైలేనపాణి

వలయును. ఇదే శోషణము. శోషణమువలనను సిద్ధిపొందనియెడల అగ్నిబీజముతో దహనము చేయవలెను.

దహనము జేయు రీతి.

శ్లో ॥ ఆగ్నేయేనచబీజేన మంత్రస్యైకైకమక్షరం। ఆద్యంతమధ్యఊర్ధ్వంతు యోజయేద్దాహకర్మణి। బ్రహ్మవృక్షస్యతైలేన మంత్రమాలిఖ్యధారయేత్ ।కంఠదేశతతో మంత్ర సిద్ధిస్స్యాచ్ఛంకరోదితం। ఇత్యేవంసర్వమంత్రాణా ముపాయశ్శంభునోదితః ॥

తా. అగ్నిబీజము (రం) చేతను మంత్రమునందలి ప్రతిఅక్షరమునకు సంపుటిజేసి ఆదిని అంతమున ఊర్ధ్వమునందును యోజింపవలయును. మఱియు మోదుగగింజల తైలముచేతను మంత్రమును దాని పత్రమునందు లిఖించి కంఠమునధరింపవలయును. అంతట తప్పక సిద్ధియగునని శ్రీసాంబమూర్తిచే జెప్పబడినది. ఈలాగున సర్వమంత్రములకును సిద్ధిగలుగునని శివుడు జెప్పెను.

ఇతి శ్రీ ఇన్ద్రజాల విద్యాసంగ్రహే ప్రథమ భాగే
మంత్రసాధనం నామ ప్రథమ పటలః.

శ్రీ అమృతానంద నాథ సద్గుర్వర్పణమస్తు.

---

శుభమస్తు.

శ్రీ అమృతానందనాథ సద్గురవే నమః.

# ఇన్ద్రజాలవిద్యాసంగ్రహము.

## ప్రథమభాగే ద్వితీయ పటలః.

### అథ వశ్యాధికారః.

శ్లో ॥ (ఇన్ద్రజాలే) మాతులుంగస్యమూలంతు ధుత్తూరబీజకేనచ। పలాండుపుష్పమాదాయ సూక్ష్మచూర్ణంతుకారయేత్ । యోస్యగంధంసమాఘ్రాతి సచస్నేహేనపశ్యతి । దుందుభింపటహంచైవ శంఖాంశ్చైవతులేపయేత్। ఏవభూతోపసృష్టానాం కుమారీణాం గృహేషుచ । భూపతేస్సేవ్యమానానాం తథాపత్పాపజీవినాం । నచాగ్నిర్దహ్యతేవేశ్మ యత్రఏషోగదోభవేత్ ॥

అత్ర మంత్రః.

ఓం రక్తచాముండీ అముకంమేవశమానయ హ్రీం హ్రీం హుం ఫట్॥ అయుతజపేనసిద్ధిః॥

తా. మాదీఫలపుచెట్టువేరున్ను ఉమ్మెత్తగింజలున్ను ఉల్లిపువ్వున్ను సమభాగములు చూర్ణము చేయవలయును. దాని పరిమళము తగిలినవాడు వానికి స్నేహితుడగును. ఢంకా పటాహములకును శంఖములకును యీ చూర్ణముపూసి వాయించవలెను. అందువలన దయ్యముపట్టిన వాండ్రకు నివారణమగును. రాజుయొక్క సేవకులకును పాపజీవులకును నివారణమయినది. ఇల్లు దహింపబడదు. దీనికి రోగమును గలుగదు. దీని కేర్పడిన పైమంత్రము పదివేలు జపము చేసిన సిద్ధియగును.

మంత్రః.

ఓం నమోస్తు ఆదిత్యాయ కిలికిలి చిలిచిలి దూమంలిహి యక్షిణి మోందతేహి శాకిని అని దుద్రుశూలపాణి స్వాహా ॥

తా. ఆవుపాలు, ఆవునెయ్యి, తేనె, వీనితో వశ్యపౌష్టిక కర్మలయందు హోమము చేయవలయును. హోమగుండము త్రికోణముగానైనా గుండ్రముగానైనా నుండవలయును. హోమద్రవ్యములు లవంగాలు, మారేడుపండు, జాజికాయ, త్రేంకణము, మోదుగచెట్టువేరు, అనెడి యీ ౫ ద్రవ్యములచేతను హోమము చేయవలయును. దానివలన ఆకర్షణము గలుగును.

శ్లో॥ లవంగై కేవలాగుర్వా త్రిర్యగుదఙ్ముఖస్థితః।
కార్యానమ స్తతంత్రోక్తా తథావారాటబీజకం।
విద్వేషేజుహుయాన్మంత్రీ రాక్షసీదిక్కృతాననః॥

తా. కేవల లవంగములచేతనైనా హోమము చేయవచ్చును. అడ్డను గాతిరిగి ఉత్తరవైపు చూచుచు హోమము చేయవలెను. విద్వేషమునందు నైఋతీ ముఖముగా గూర్చుండి హోమము చేయవలయును. సమస్త తంత్రోక్తమయిన కార్యములు చేయదగినవి.

శ్లో॥ ఔదుంబరవటాశ్వత్థ ప్లక్షబీజై ర్ఘృతప్లుతైః।
ఉచ్చాటనేమత్స్యకుండే జుహుయాత్పావకాననః॥

తా. అత్తి, మఱ్ఱి, రావి, జువ్వి, వీని కాయలలోని గింజలను నేతిలోముంచియుంచి మత్స్యాకారమయిన కుండమునందు ఉచ్చాటనకర్మను ఆగ్నేయముఖముగా గూర్చుండి హోమము చేయవలయును.

శ్లో॥ అజాసర్పిశ్చతత్క్షీరం బీజంకార్పాససంభవం।
దగ్ధాస్థినరమాంసంచ సాధ్యరోమనఖాస్తథా।
అష్టోత్తరసహస్రంచ వజ్రకుండేనలోత్థితే।
దక్షిణాస్యస్తుపంచత్వే జుహుయాన్మారయేద్రిపూన్॥

తా. మారణకర్మయందు మేకనెయ్యి, మేకపాలు, వీనితో ప్రత్తిగింజలనున్ను కాలిన యెముకలకుగల నరునిమాంసమునున్ను సాధింపదలచిన శత్రువుయొక్క రోమములు గోళ్లునుగలిపి గచ్చుచేసిన గుండమునందు అగ్నిప్రజ్వలింపజేసి దక్షిణముఖముగా గూర్చుండి విరోధులకు మారణము గలుగజేయు హోమమును జేయవలయును.

శ్లో॥ అథవాయత్రేయద్ద్రవ్యం ప్రోక్తంమంత్రస్యసిద్ధయే।
తథాహోమః ప్రకర్తవ్యః శాస్త్రదృష్టేనకర్మణా।



పూజయిత్వాథహుత్వాథ జప్త్వాధ్యాత్వాథదేవతాం।
మృదుసోష్ణంసుపక్వంచ భుంజీతలఘుభోజనం।
యద్వాతద్వాపరిత్యజ్య దుష్టానాం కుత్సితోదనం।
శస్తమన్నంతు భుంజీయా జ్జితాత్మా సిద్ధిభాగ్భవేత్॥

తా. అటుగాకున్న దేనికే ద్రవ్యము చెప్పఁబడినదో యా ద్రవ్యమును మంత్రసిద్ధికొరకు నాయాద్రవ్యముల నాయారీతిగా బూజింపవలయును. శాస్త్రమందు జెప్పిన తీరుగా పూజించి హోమము చేసి జపించి దేవతను ధ్యానముచేసి హోమాదులను జేయవలయును. మృదువుగాను కొంచెము వేడిగాను బాగా పక్వమైనదిగాను జూచి లఘువుగా భుజింపవలయును. ఏ విధముగానో కుత్సితమయిన యితరాన్నమును విడిచిపెట్టి ఇంద్రియజయము గలిగినవాడు మంత్రసిద్ధిని పొందగలడు. ఇష్టమువచ్చినటుల ఆహారవ్యవహారములు జరుగకూడదు.

శ్లో॥ అన్యథాభోజనేదోషః సిద్ధిహానిశ్చజాయతే।
ఇతిసర్వంశివేనోక్తం మంత్రాణాం సాధనంశుభం॥

తా. భోజనమువిషయమై నియమముతప్పితే దోషమున్ను కార్యసిద్ధికి హానిన్ని కలుగును. ఈలాగున నీ సమస్తమును శివునిచేత జెప్పబడిన మంత్రసాధనము శుభకరమై యున్నది. కావున దానిలో జెప్పిన నియమము తప్పక జరుపవలయును.

శ్లో॥ అనుష్ఠితోయథాన్యాయం యదిమంత్రోనసిద్ధ్యతి। పునస్తావద
నుష్ఠేయః తతస్సిద్ధోభవత్యలం। పునస్త్వనుష్ఠితోమంత్రో యది
సిద్ధోనజాయతే। ఉపాయాస్తత్ర కర్తవ్యాస్సప్తశంకరభాషితాః॥

తా. చెప్పినరీతిగా మంత్రమనుష్ఠింపబడినప్పుడు సిద్ధింపకపోయినట్టాయినా రెండవసారి యనుష్ఠించినట్టయితే తప్పక సిద్ధిపొందును. ఒకవేళ రెండవసారి యనుష్ఠించినను సిద్ధిపొందని పక్షమునకు సిద్ధింపజేసికొను నుపాయములు శంకరోదితములైనవి యేడున్నవి. అవి యేవనగా—

శ్లో॥ ద్రావణంబోధనంవశ్యం పీడనంశోషపోషణం।
దహనంతంత్రకమంకుర్వన్నతస్సిద్ధోభవేద్ధ్రువం॥

తా. ద్రావణము, బోధనము, వశ్యము, పీడనము, శోషణము, పోషణము, దహనము అనువాటిని అనుక్రమముగా జేయుచును తరువాత ధ్రువముగా సిద్ధుడగును.

జేసికొని ఇవన్ని వచ్చినపక్షమునకు మనస్సు వికలముకాగా మంత్రము సిద్ధింపదు గావున యత్నపరుడై యుండవలయును. సద్యత్నమువలన సన్మంత్రము సిద్ధించును.

శ్లో॥ వ్యాఘ్రచర్మాసనంవశ్యే మోక్షేచధనసాధనే । ఆకృష్టౌయద్యది ష్టంస్యా ద్వారణంశాంతిపౌష్టికే। ఉచ్చాటేమాహిషంచర్మ మారణేనరకేశజం। శాంతికేస్వస్తికేప్రోక్తం పౌష్టికేపద్మజాసనం॥

తా. వశ్యకర్మయందు పులిచర్మయాసనమునందును, మోక్షమందును ధనసాధనమునందును ఆకర్షణమందును ఏదేదియిష్టమైనదో ఆయాసనమునందును, శాంతికపౌష్టికములందు గజాసనమున్ను, ఉచ్చాటనమందు దున్నపోతుచర్మమున్ను, మారణకర్మయందు మనుష్యుని తలవెంట్రుకలతో నల్లబడిన యాసనమందును, గూర్చుండవలయును. శాంతికపౌష్టికములందు పద్మాసనముగా గూర్చుండవలయును. శాంతికకర్మయందు స్వస్తికాసనముగా గూర్చుండవలయును.

శ్లో॥ ఆకృష్టౌపార్ష్ణికంజ్ఞేయం విద్వేషే కుక్కుటాసనం ।
అర్ధస్వస్తికముచ్చాటే అర్ధోద్ధానంతుమారణే॥

తా. ఆకర్షణకర్మయందు పార్ష్ణికాసనము ముఖ్యము. పార్ష్ణికాసనమనగా రెండు మడమలమీదను వానికూర్చుండుట. విద్వేషకర్మయందు కుక్కుటాసనమున గూర్చుండవలయును. కుక్కుటాసనమనగా గొంతుకూర్చుండి చేతులు మోకాలిమీదికి ముడుచుకొనుట. ఉచ్చాటనకర్మకు అర్ధస్వస్తికాసనముగా గూర్చుండవలయును. రెండుకీలమండలు నొక్కచోటికిజేర్చి కూర్చుండుటయును గాక కూర్చుండినట్లుండి జపము చేయుట. మారణకర్మయందు సగములేచి అనగా సగములేవక లేవబోవుచున్న వానివలెనుండి జపము చేయుట అర్ధోద్ధానమనబడును.

శ్లో॥ మహాకాళ్యాశ్చదుర్గాయా వశ్యేఉక్తంశివాలయే । ఆకృష్టానియమోనాస్తి విద్వేషస్యశ్మశానకే । ఉచ్చాటనంకుత్సితేచ శూన్యదేవాలయోపరి । శ్మశానేకాలికాక్షేత్రే ప్రేతమారుహ్యమంత్రవిత్ । దక్షిణాభిముఖోభూత్వా దంతైస్సంపీడ్యచాధరం । రిపుంస్మృత్వాజపంకుర్వన్ సప్తరాత్రేణమారయేత్॥

తా. మహాకాళీ, దుర్గాదేవతల వశ్యమునందు జపము శివాలయమందు జెప్పబడినది. ఆకర్షణకర్మయం దిచ్చటనచ్చటయను నియమములేదు. విద్వేషకర్మకు శ్మశానము



నందు జేయదగినది. ఉచ్చాటనకర్మయందు కుత్సితమై శూన్యమైన దేవాలయమువిూదను జపము చేయవలయును. శ్మశానమునందుగాని కాళికాక్షేత్రమందుగాని శవమువిూద నెక్కి మంత్రము జపింపవలయును. మారణకర్మయందు శ్మశానమునందు దక్షిణాభిముఖుడై పండ్లతో నధరోష్టమును కొరుకుచు శత్రువును దలంచుచుజపముచేయగా నేడు రాత్రిళ్లకు మరణముగలిగించును.

శ్లో॥ వాసనాత్రయథాప్రోక్తా కర్మషట్కానురూపిణీ। శాంతికేసౌమ్యరూపాసా పౌష్టికేవశ్యకర్మణి । కాకోలూకాదిభిశ్శత్రుం భక్ష్యమాణంమృతంస్మరేత్ । ఇత్యేవంవాసనాకార్యా స్థానధ్యానమథోచ్యతే॥

తా. ఇచ్చట వాసన యనునది నొకటిచెప్పబడినది. అది షట్కర్మలననుసరించినది. ఆవాసన యనునది శాంతికపౌష్టికములందును వశ్యకర్మయందును సౌమ్యరూపమయినది. శత్రువును మృతుడైనవానిగాను, కాకులు గుడ్లగూబలు మొదలయినవానిచేత తినబడుచున్నవానినిగాను స్మరింపుట వాసన యనంబడును. ఆట్ట్రిక్రియకు ధ్యానము స్థానమును చెప్పబడుచున్నది.

శ్లో॥ చతుష్పత్రాంబుజేగుహ్యే కుర్యాన్మూలేమనస్థిరం । రససిద్ధింతథావశ్య మాకృష్టింకాలవంచనం। జపనాద్విషభూతాది కార్యారంభోగమాగమా । సారస్వతంస్తంభనంచ వామవాహేనసాధయేత్ ॥

తా. నాలుగు దళములుగల పద్మమువలెనుండు గుహ్యమైన మూలమునందు మనస్సును స్థిరముగా నుంచవలెను. తర్వాత రససిద్ధిని వశ్యమును ఆకర్షణమును కాలవంచనమును చేయవచ్చును జపమువలన విషములను (పెట్టినవిషము) భూతాదులను (పిశాచగ్రస్తత్వాదికము) కార్యము నారంభించుటయును, గమనాగమనములును, స్తంభనమును, సారస్వతమును, (విద్యావిషయమైన జపము) వామాచారము (చంద్రనాడీకాలము) చేత నాచరింపవలయును.

శ్లో॥ హృత్పద్మకర్ణికాంధ్యాయన్ స్థిరచిత్తేనయోజయేత్ । లభతేపౌష్టికేంసిద్ధిం శత్రూచ్చాటనమారణే। విద్వేషేరవివాహేన నరనారీ

తా. ఉత్తమము, మధ్యమము, అధమము, అని మూడుక్రమములున్నవి. అందు మేరువు పూసతోఁగూడినదై ముత్తెయంగులు గలదని మేరుతంత్ర మనెడిగ్రంథమునందు శివుఁడు చెప్పెను.

శ్లో॥ మన్త్రప్రత్యక్షతాసిద్ధ్యై శాంతికేవాథపౌష్టికే । స్ఫాటికీమౌక్తికీ వాపీ ప్రోక్తవ్యాసితసూత్రకైః । సర్వకామప్రసిద్ధ్యర్థం జపేద్రుద్రాక్షమాలయా । ధర్మార్థకామమోక్షార్థీ జపేత్పద్మాక్షమాలయా । సారస్వతే ప్రవాళోత్థా వశ్యేసైవప్రకీర్తితా । పద్మరాగమయీ వాపి సమస్తేపుత్రజీవికా । వేగాదుచ్చాటయేచ్ఛత్రుం మహాదేవేనభాషితం ॥

తా. శాంతికమునందు పౌష్టికమునందును మంత్రప్రత్యక్షతా సిద్ధికొరకును స్ఫటికపుపూసలతోఁగాని ముత్యములతోఁగాని తెల్లనిదారముతోఁగూర్చిన జపమాల కావలయును. సర్వకామములు సిద్ధించునిమిత్తము రుద్రాక్షమాలిక కావలయును. ధర్మార్థకామమోక్షములను గోరువాఁడు పద్మాక్షమాలిక తేవలయును. విద్యాభివృద్ధినిమిత్తమును, వశ్యమునందును పగడములమాలిక కావలయును. తక్కిన సమస్త కోర్కెలయందును పద్మరాగములమాలిక యైనను పుత్రజీవిపూసలమాలిక యైనను, వేగముగా శత్రువు నుచ్చాటనచేయవచ్చును. అని యీలాగున శ్రీమహాదేవునిచే భాషింపబడినది

శ్లో॥ గర్దభస్యహ్యధోదంతైర్మణికృత్వాచబాలకైః ।
జపమాలాప్రకర్తవ్యా శత్రూణాంమారకర్మణి॥

తా. శత్రువులకు మారణకర్మ చేయువలసివచ్చినప్పుడు గాడిదయొక్క నోటిలోనున్న క్రిందివరుసదంతములు దెచ్చి దానివెంట్రుకలతోఁ జేసిన త్రాడుతోఁగుచ్చి జపమాల చేయవలయును. ఇది శత్రువులను మారణము చేయుటయం దుపయోగించును.

శ్లో॥ నామ్నాపుల్ల్యస్యసూత్రేణ ప్రోతవ్యా కార్యసిద్ధిదా ।
ప్రేతదంతైరధోదూర్ధ్వైః కర్తవ్యాజపమాలికా ।
సాధ్యదేహనఖైః కేశైర్గ్రథితా ద్వేషకర్మణి॥

తా. శవమునోటిలోని క్రిందివరుసదంతముల చేతను పుల్లయసూత్రము చేతను (సాగనారదారము) కూర్పదగినది. ఇది సాధ్యుఁడైన శత్రునియొక్క దేహమందుబుట్టిన కేశనఖములతోఁగూర్చినది ద్వేషకర్మయందు పనికివచ్చును.



మణిభిశ్శంఖసంభూతై రక్షమాలార్థసాధనే ।
నిధానయక్షిణీసిద్ధ్యై ప్రోతవ్యాసితసూత్రకైః॥

తా. ధనసాధనము విషయమై నిధానయక్షిణి సాక్షాత్కరించుకొఱకు శంఖములోఁబుట్టిన ముత్యములను తెల్లదారముతోఁ గూర్చి యుపయోగింపవలెను.

---

## జపమాలిక పట్టుకొనువిధము.

శ్లో॥ అంగుష్ఠానామికాభ్యాంతు జపేదుత్తమకర్మణి । అంగుష్ఠమధ్యమాభ్యాంతు జపేదాకృష్టికర్మణి । తర్జన్యంగుష్ఠయోగేన విద్వేషోచ్చాటనేజపః । కనిష్ఠాంగుష్ఠికాభ్యాంతు జపేన్మారణకర్మణి॥

తా. బొట్టనవ్రేలు పవిత్రపువ్రేలుతో నుత్తమకర్మలయందు జపింపవలయును. బొట్టనవ్రేలు నడిమివ్రేలుతోఁబట్టి ఆకర్షణవిద్యయందు జపింపవలయును. తర్జని అంగుష్ఠములతో విద్వేషము, ఉచ్చాటనము, ఈకర్మలయందు జపింపవలయును. చిటికెనవ్రేలు బొట్టనవ్రేళ్లతో మారణకర్మయందు జపము చేయవలయును.

శ్లో॥ ఉదయాద్యామపర్యంతం హేమంతేపౌష్టికేజపేత్ । యామద్వయంపూర్వరాత్రే శిశిరేమారణంజపేత్ । వసంతేప్రహరాదూర్ధ్వం యామద్వయమితేజపేత్ । కార్యమాకర్షణంతత్ర మంత్రైరిష్టస్యవస్తునః । గ్రీష్మేతృతీయకేయామేఽభిహితో ద్వేషకర్మణి । తతోస్తమయపర్యంతముచ్చాటేజలదాగమే। అర్ధరాత్రేనిశాంతే చ జపేచ్ఛరది శాంతికే॥

తా. ఉదయమును మొదలుకొని యామముపర్యంతము పౌష్టికకర్మవిషయమై హేమంతఋతువునందు జపింపవలయును. మారణకర్మకు శిశిరఋతువునందు రెండుఝాముల రాత్రికిపూర్వము జపింపవలయును. వసంతేప్రహరాదూర్ధ్వం యామద్వయమితే, అనుచోట వసంతఋతువునందు ఝాముప్రొద్దు యెక్కినతర్వాత నారంభించి రెండుఝాముల వరకును ఆకర్షణకర్మయందు జపింపవలయును. ద్వేషకర్మయందు గ్రీష్మఋతువున మూడవయామమునందు జపింపవలయును. వర్షఋతువునందు ఉచ్చాటనవిషయమై మూఁడు

తా॥ ఏ యంత్రము శత్రుచాకములో జేరునో అది సుసిద్ధి యనఁబడును. ఇది ఆది సిద్ధాంత సిద్ధమైనది. మధ్యసిద్ధుడును కార్యవిదుడగును. సుసిద్ధచాకము సాధకులకు ఫలప్రదమగును. మంత్రము ఆదిసుసిద్ధము అంత్యసుసిద్ధము నైనయెడల సాధకునకు మూడు లోకములనైన నిచ్చును. సిద్ధము అనుదానికి ఆదిసిద్ధమనియు, మధ్యసిద్ధమనియు, అంత్యసిద్ధమనియును, వ్యవస్థగలదు. సాధ్యమునకును నిట్లే ఆదిమధ్యాంతములుగలవు. సుసిద్ధమునకును నిట్లేగలవు. అరిస్థానమునకును ఆదిమధ్యాంతములు గలవని యెఱుంగునది.

శ్లో॥ ఆదావంతేచసాధ్యోఽతికాలేన సిద్ధ్యతి । ఆదావంతేచ యశ్శత్రుః సాధకం మారయత్యలం । సిద్ధసిద్ధ్యతికాలేన సాధ్యోధజపహోమతః । సుసిద్ధస్మరణాదేవ రిపుస్సాధక మారకః ॥

తా॥ ఆద్యంతములందు సాధ్యచాకమునుండనేని యది యతికాలమునకు సిద్ధించును. ఆద్యంతములందు శత్రువయ్యేనేని సాధకునికి మృతిగలిగించును. ఆద్యంతములందు సిద్ధమయ్యేనేని చిరకాలమునకు సిద్ధించును. సాధ్యమయ్యేనేని జపహోమమువలన గార్యసిద్ధియగును. ఆద్యంతములయందు సుసిద్ధమయ్యేనేని స్మరణమాత్రముననే సిద్ధినిచ్చును. ఆద్యంతములందు రిపువయ్యేనేని సాధకునికి మారకము చేయును.

శ్లో॥ ఏవంమంత్రాంశకం జ్ఞాత్వా సుసిద్ధం సిద్ధమేవచ ।
సాధ్యంచాపి క్వచిద్గ్రాహ్యం సిద్ధ్యర్థం మంత్రముత్తమం॥

తా॥ ఈరీతిగా సుసిద్ధ సిద్ధ సాధ్యములని మంత్రాంశములను గుర్తెరిగి సుసిద్ధ సిద్ధముల నవలంబింపవలయును. సాధ్యమైన నొకప్పు డంగీకరింపదగినదే. శత్రుస్థానము మాత్రము ఎప్పటికిని నవలంబింపగూడదు అని అర్థమువలననే దెలియగలదు.

శ్లో॥ శాస్త్రాద్వాగురువక్త్రాద్వా గ్రాహయేత్సాధయేత్పునః॥

తా॥ శాస్త్రమువలనగాని గురుప్రోక్తమయిన వాక్యమువలన గాని మాటిమాటికిని జూచి గ్రహించి సాధింపవలయును.

శ్లో॥ పురేవా పట్టణేగ్రామే కటకే సింధుసంగమే । వనేచోపవనేతీరే మహాపీఠేచసాగరే । పర్వతేసిద్ధవృక్షేచ మూలేవృక్షేశ్మశానకే । గుహామాతృగృహేపుణ్య క్షేత్రేవాథ మహానదే । శిద్ధమంత్రే శివస్థానే గృహేవాథ యధోదితే॥

తా॥ మంత్రమును సాధించురీతియు దానికి స్థలములను చెప్పబడుచున్నవి.



పట్టణము, ఊరు, గ్రామము, పర్వతముచరియ, నదీసముద్రసంగమస్థానము, పెద్దవనము, ఉపవనము, తీర్థము, దేవాలయము, సముద్రతీరము, పర్వతము, పావనవృక్షము, మూలవృక్షము, శ్మశానము, గుహాలు, గ్రామశక్తిగుడి, పుణ్యక్షేత్రము, మహానదము, సిద్ధమంత్రము. శివస్థానము, వీనిలో దేనియందైనను సరే లేదా స్వగృహామందైనను ఈ చెప్పినవానిలో దేనియందైనను.

శ్లో॥ దీపస్థానంసునిశ్చిత్య కూర్మచక్రేసుసిద్ధిదం । అపవర్గంలిఖేద్ధీమాన్ మధ్యతో యావదుత్తరం । ఈశాన పదేక్షేత్రే వేదాస్తేనైక కోష్ఠకే । హృదాస్యభుజకుక్ష్యంఘ్రి పుష్యవర్గక్రమాత్ స్థితాః। యదాదిదీప సంజ్ఞాని తేషుక్షేత్రాధిపాలకాః॥

తా॥ కూర్మచక్రము వేసి దానియందు క్షేత్రపాలకులలో దీపసంజ్ఞగల క్షేత్రపాలకు డున్నదిక్కుకని పెట్టి మధ్యభాగమునుండి ఉత్తరముచివరవరకు రేఖలు లిఖింపవలెను. ఈశానకోణమందు మొదలు వేదములనులిఖించి (ఒక్కొక్కగదియం దొక్కొక్క వేదము లిఖింపవలెను.) హృదయము, ఆస్యము, భుజములు, కుక్షి, పాదములు, వీనియందు క్రమముగా దీపుడు మొదలగు క్షేత్రపాలకులను లిఖింపవలయును.

శ్లో॥ అమృతంవృషభంచైవ శూలరాజంచవాసుకిం । అమరంఅజరంచైవ పూజ్యంశక్తియుతంతథా । యద్యద్యోనిమహాశంఖో జ్ఞేయస్తత్రా ననుక్రమాత్ । మధ్యమాత్పూర్వాదితః పూజ్యా మంత్రమత్రైవకథ్యతే ॥

తా॥ అమృతుడు, వృషభుడు, శూలరాజు, వాసుకి, అమరుడు, అజరుడు, పూజ్యుడు, శక్తియుతుడు, ఏదేది కారణముగలిగినదో యది మహాశంఖు డని చెప్పదగినది. మధ్యమునందు ప్రారంభించి తూర్పు మొదలు అష్టదిక్కులయందు పూజింపదగినది. అట్లు పూజింపవలయునట్టి మంత్రము నిచ్చుటనె చెప్పుచున్నాడను.

మున్నది. ఈసంగతి పార్వతీదేవి యడిగినప్పుడల్లా శ్రీసాంబమూర్తి చెప్పచూవచ్చిన యీ సంగతులనే చెప్పుచున్నాను.

శ్లో॥ అన్యై ర్దేవగణైస్సిద్ధై ర్మునిదేశికసాధకైః।
యద్యదుక్తంహి శాస్త్రేషు తత్సర్వమవలోకితం॥

తా. ఇంక నితర దేవగణముల చేతను, సిద్ధుల చేతను, మునుల చేతను, ఉపదేశికుల చేతను, సాధకుల చేతను, శాస్త్రములయం దేదేది చెప్పఁబడినదో యదియంతయును నాచేత జూడఁబడినది. అనఁగా నభ్యసింపఁ బడినదనుట.

ఆశాస్త్రము లెవ్వియనఁగా.

శ్లో॥ శాంభవేయామళేశాస్త్రే మాలేకాలేయడామరే। స్వచ్ఛందే కాకుళేకౌచే రాజరత్నేమృతేశ్వరే। ఉడ్డీశేవాతులేతంత్రే ఉచ్ఛిష్టేసిద్ధశాబరే। కింకిణీమేరుతంత్రేచ కాలచండీశ్వరేమతే। శాకినీడాకినీతంత్రే రౌద్రేనుగ్రహనిగ్రహే। కౌతుకేశాల్యతంత్రే చక్రియాకాలగుణోత్తరే।హారమేఖలకేగ్రంథే ఇంద్రజాలేరసార్ణవే। అధర్వణేమహావేదే చార్వాకేగారుడేపిచ। ఇత్యేవమాగమోక్తంచ వక్త్రాద్వక్త్రేణ యచ్ఛ్రుతం। ఏతత్సర్వంసముద్ధృత్య దధ్నో ఘృతమివాదరాత్॥ సాధకానాం హితార్థాయ మంత్రఖండ మిహోచ్యతే॥

తా. విద్యాసాధకములైన శాస్త్రము లేవియనఁగా—౧ శాంభవము, ౨ యామళశాస్త్రము, ౩ మాలము, ౪ కాళేయడామరము, ౫ స్వచ్ఛందము, ౬ కాకుళము, ౭ కౌచము, ౮ రాజరత్నము, ౯ అమృతేశ్వరము, ౧౦ ఉడ్డీశము, ౧౧ వాతులతంత్రము, ౧౨ ఉచ్ఛిష్టము, ౧౩ సిద్ధశాబరము, ౧౪ కింకిణీమేరుతంత్రము, ౧౫ కాలచండేశ్వరము, ౧౬ శాకినీతంత్రము, ౧౭ డాకినీతంత్రము, ౧౮ రౌద్రతంత్రము, ౧౯ అనుగ్రహనిగ్రహము, ౨౦ కౌతుకము, ౨౧ శాల్యతంత్రము, ౨౨ క్రియాకాలగుణోత్తరము, ౨౩ హారమేఖలము, ౨౪ ఇన్ద్రజాలము, ౨౫ రసార్ణవము, ౨౬ అధర్వణవేదము, ౨౭ చార్వాకము, ౨౮ గారుడము, ౨౯ కాలేయము, ౩౦ కింకిణీతంత్రము ఇవి మొదలైన వానివల్లను దెలిసికొనినవి, వారినోటవారినోటను, వినినవి, ఇవన్ని సంఘము



గాఁజేసి పెరుగునుమథించి నెయ్యినిదీసినట్లు సారమునుదీసి సాధకులకు హితముసిమిత్తము మంత్రఖండమిచ్చట చెప్పఁబడుచున్నది. ఈగ్రంథమునకు మంత్రఖండమనియును పేరుగలదు.

ఈగ్రంథమునందుండు విషయములు.

శ్లో॥ వశ్యమాకర్షణం స్తంభం మోహముచ్చాటమారణం। విద్వేష వ్యాధికరణం పశుసస్యార్థనాశనం। కౌతుకంచేంద్రజాలంచ యక్షిణీమంత్రసాధనం। చేటకంచాంజనందివ్య మదృశ్యం పాదుకాగతిం। గుటికాఖేచరత్వంచ మృతసంజీవనాదికం॥

తా. వశ్యము, ఆకర్షణము, స్తంభనము, మోహనము, ఉచ్చాటనము, మారణము, విద్వేషము, వ్యాధీకరణము, పశునాశనము, సస్యనాశనము, అర్థనాశనము, కౌతుకము, ఇంద్రజాలము, యక్షిణీమంత్రసాధనము, చేటకము, అంజనము, అదృశ్యము, పాదుకాగతి, గుటిక, ఖేచరత్వము, మృతసంజీవనము, ఈ మొదలైనవిద్య లీగ్రంథమునందున్నవి.

శ్లో॥ తథాకక్షపుటీసిద్ధాః సాంగోపాంగమనేకధా। సుసాధ్యంప్రత్యయోపేతం సాధకానాంహితంప్రియం। తత్తన్మంత్రముఖంజ్ఞాత్వా కర్తవ్యాసిద్ధిమిచ్ఛతా। మంత్రసాధనకం పూర్వం సిద్ధ్యర్థం సాధకోత్తమైః। వినామంత్ర విధానేన నసిద్ధింలబ్ధవాన్ భవేత్॥

తా. ఈకక్షపుటీసాధనము ప్రకారము అనేకవిధములుగా సాంగోపాంగముల నొందినసిద్ధు లనేకులున్నారు. మిక్కిలిసాధింపఁదగినట్టియు, విశ్వాసముతోఁగూడినట్టియు సాధకులకు ప్రియమైనహితమై యున్నది. ఆయామంత్రములఆదులు తెలిసికొని జపము చేయఁగా సిద్ధిగలుగుచున్నది. సాధకులైనవారు మంత్రములను ముందుగా సాధించినపిమ్మట సమస్తకార్యములను సిద్ధించును. మంత్రసాధనములేకుండా కొన్నిక్రియలు సాధ్యములుగును.

మంత్రసాధకులక్రియలు.

శ్లో॥ అథమంత్రాంశకంవక్ష్యే మేరుతంత్రే శివోదితే। మంత్రసాధకయోర్వర్ణా స్వరాంశ్చక్రమతఃపృథక్।విధాయసిద్ధసాధ్యాదై

శ్లో॥ (దత్తాత్రేయస్తోత్రం) దత్తాత్రేయమహంవందే సర్వయోగేశ్వరేశ్వరం। యత్ప్రసాదాల్లభంతేస్యే లోకోత్తరసమున్నతాం। దత్తాత్రేయస్సభగవాన్నారాయణ కళోద్భవః। దీయతాంసర్వైర్భక్తాయ దయయాన్వితః॥

శ్లో. కైలాసశిఖరాసీనం దేవదేవంమహేశ్వరం॥
దత్తాత్రేయశ్చ పప్రచ్ఛ శంకరంలోకశంకరం॥

తా. కైలాసపర్వత శిఖరమునందు కూర్చునియున్నట్టియు దేవదేవుఁడయిన మహేశ్వరునిగూర్చివచ్చి దత్తాత్రేయమహర్షి లోకములకు శుభమును చేయు స్వభావము గలశంకరునితో నొక ప్రశ్న చేసెను.

శ్లో॥ కృతాంజలిపుటోభూత్వా పృచ్ఛతేభక్తవత్సలం।
భక్తానాంచ హితార్థాయ కాలమంత్రం ప్రకథ్యతాం ॥

తా. బద్ధాంజలిపుటుండై భక్తవత్సలుఁడైన సాంబమూర్తిని గూర్చి ఓస్వామీ! నీభక్తుల కందరకును హితము గలుగునిమిత్తము నొక కాలమంత్రమును నాకొరకు చెప్పవలయునని అడిగెను.

శ్లో॥ కలౌసిద్ధిర్మహాకాల మంత్రతంత్రవిధాయికా। కథయస్వమహాదేవ దేవదేవ మహేశ్వర। సంతినానావిధాలోకే యంత్రమంత్రాభిచారికాః। ఆగమోక్తాఃపురాణోక్తా వేదోక్తాడామరేతథా ॥

తా. ఓ మహాకాలమూర్తీ! కలియుగమునందు మంత్రతంత్రములవలన కాదగిన సిద్ధిని చెప్పుము. లోకమందు ఆగమోక్తములు పురాణోక్తము, వేదోక్తములుగాని యంత్రములు, మంత్రములు, అభిచారికములును, నానావిధములునున్నవని డామరగ్రంథమునందు చెప్పంబడి యున్నవి.

శ్లో॥ ఉడ్డీశ మేరుతంత్రేచ కాలచండేశ్వరీతథా। రాధాతంత్రేచ దేవేశి తారాతంత్రే మృతేశ్వరే। తత్సర్వంకీలకం కృత్వా కలౌవిద్యావివ



ర్జితః। బ్రాహ్మణాః కామవశగ స్తస్యకారణసిద్ధయే। కీలకంచవినామంత్రం కార్యసిద్ధిప్రదంనృణాం। కథయస్వమహాదేవకృపాం కురుమహాప్రభో॥

తా. ఉడ్డీశతంత్రము, మేరుతంత్రము, కాలచండేశ్వరీతంత్రము, రాధాతంత్రము, తారాతంత్రము, అమృతేశ్వరతంత్రము, వీటియందు మంత్రయంత్ర తంత్రములు చెప్పియున్నవి. వానినన్నిటిని సంగ్రహముచేసి కలియుగమునందు బ్రాహ్మణులు విద్యావివర్జితులైయనేక కామములకులోనై యుందురు. వానికి కారణసిద్ధికొరకు కీలకములేనిమంత్రమును, అందువలన జనులకు కార్యసిద్ధిగలుగు విధమును, నాయందుదయయుంచి ఓస్వామీ! నాకు చెప్పవలయును.

శ్లో॥ (ఈశ్వరఉవాచ) శృణుసిద్ధిం మహాయోగిన్ సర్వయోగవిశారద। మంత్రవిద్యామహాగుప్తం దేవానామపిదుర్లభం। తవాగ్రేకథితోహ్యేష మంత్రవిద్యాశిరోమణిః। గుహ్యాద్గుహ్యంమహాగుహ్యం గుహ్యం గుహ్యం పునః పునః॥

తా. ఈశ్వరుఁడుఁజెప్పుచున్నాఁడు. ఓమహాయోగీ సర్వయోగవిశారదుడా! సిద్ధిని వినుము. మంత్రవిద్యయందు గుప్తమై దేవతలకైనను దుర్లభమైన దీనిని చెప్పెదను. ఇది మంత్రవిద్యలలో శిరోమణివంటిది. అతిగుహ్యమహాగుహ్య పరమగుహ్యమైన దీనిని నీ ముందర చెప్పఁబడినది.

శ్లో॥ గురుభక్తాయ దాతవ్యంనాభక్తాయకదాచన। శివభక్తాయ మనసిదృఢచిత్తసమన్వితే। కథితస్యం ప్రవక్ష్యామి శృణుత్రేయ స్తాత్మనః। కలౌసిద్ధిర్మహామంత్రం వినాకాలేనకథ్యతే। నతిథిర్నచ నక్షత్రం నియమో నాస్తివాసరః। నపూజానజపోహోమో నచకాలాదినిర్ణయః॥

తా. నేనిచ్చినయీవిద్యను గురుభక్తుఁడు కానివానికొరకు నివ్వగూడదు. గురుభక్తునకే యియ్యవలయును. శివభక్తుఁడై ఏకమనస్కుఁడై దృఢచిత్తుఁడగువానికివ్వవలెను. కావున నాత్రేయునకు నీకు చెప్పఁగలను. మహామంత్రసిద్ధిని కాలనియమములేకుండా కలియుగమునందు సిద్ధించునని చెప్పఁబడుచున్నది. దానికి తిథి, నక్షత్రము, వారము

శ్లో॥ విద్వేషోచ్చాటనం వహ్ని వాయు యోగేన కారయేత్॥

తా. విద్వేషము, ఉచ్చాటనము, వహ్నికూట వాయుకూటముల యోగము నందు జేయవలయును.

శ్లో॥ జ్యేష్ఠాచైవోత్తరాషాఢా అనూరాధాచరోహిణీ ।
మహేంద్రమండలస్థా ప్రోక్తాకర్మప్రసిద్ధిదా ॥

తా. జ్యేష్ఠ, ఉత్తరాషాఢ, అనూరాధ, రోహిణి, ఈ నక్షత్రములు మహేంద్ర మండలంబున నుండునవియై కర్మలకు సిద్ధిగలిగించునవిగా జెప్పఁబడుచున్నవి.

శ్లో॥ స్యాదుత్తరపదామూలా ఋక్షేశతభిషాతథా ।
పూర్వాభాద్రపదాశ్లేషా జ్ఞేయావారుణమధ్యగాః ।
పూర్వాషాఢా తతః కర్మ సిద్ధిదాశంభునాస్మృతా ॥

తా. ఉత్తరాభాద్ర, మూల, శతభిషము, పూర్వాభాద్ర, ఆశ్లేష, పూర్వాషాఢ, ఈ నక్షత్రములు వారుణమండల మధ్యస్థములై తమయందు కర్మల నారంభించు వారికి సిద్ధిప్రదములైనవని శ్రీ శంభుమూర్తిచేత జెప్పఁబడినది.

శ్లో॥ స్వాతీహస్తామృగశిరా ఆర్ద్రాచోత్తరఫల్గునీ ।
పుష్యాపునర్వసూవహ్ని మండలస్థా ప్రకీర్తితా ॥

తా. స్వాతి, హస్త, మృగశిర, ఆరుద్ర, ఉత్తర, పుష్యమి, పునర్వసు, ఈ నక్షత్రములు అగ్నిమండలమునం దుండునవిగా జెప్పంబడినవి.

శ్లో॥ అశ్వనీ భరణీ చిత్రా ధనిష్ఠాశ్రవణామఖా ।
విశాఖాకృత్తికాపూర్వ ఫల్గునీ రేవతీతథా ।
వాయుమండలమధ్యస్థా తత్తత్కర్మప్రసిద్ధిదా ॥

తా. అశ్వని, భరణి, చిత్త, ధనిష్ట, శ్రవణము, మఘ, విశాఖ, కృత్తిక, పుబ్బ, రేవతి, ఈ నక్షత్రములు వాయుమండల మధ్యస్థములై యుండును. ఆయాకర్మలను సిద్ధిబొందించును.

మాహేంద్రమండలము. జ్యేష్ట, ఉ-ఆ, అనూ, రోహిణి.

వారుణమండలము. ఉ-భా, మూ, శత, పూభా, ఆశ్లే. పూషా.

అగ్నిమండలము. స్వా-హ-మృ-ఆర్ద్ర-ఉఫ-పుష్య-పున.



వాయుమండలము. అశ్వని-భ, చి, ధ, శ్ర, మఘ, వి, కృ, పుభ, రే.

ఈవిధముగా నక్షత్రమండలముల నెఱుంగునది.

శ్లో॥ శాంతికేపౌష్టికేచైవ అభిచారికకర్మణి । తర్జన్యాది సమారభ్య ధంకుర్యాద్యత్నా త్క్రమంసుధీః॥ తత్రాఙ్గుష్ఠసమారూఢః సర్వకర్మశుభేరతః॥

తా. శాంతికము, పౌష్టికము, మారణము, ఈ కర్మలయందు ప్రయత్నపూర్వకముగా జపమాలికను బొటనవ్రేలు తర్జనీ (చూపుడు) వ్రేలును గలిపి జపపూసలను త్రిప్పుచు జపించినట్టయిన యాయాకర్మలు సిద్ధించును. అనఁగా అంగుష్ఠముతో తర్జన్యాదిగా నంగుళులం గల్పి జపించినచో నాయా కార్యములు సిద్ధించునని తాత్పర్యము.

---

## అథ మూలికాగ్రహణవిధిః.

శ్లో॥ విధిమంత్రసమాయుక్త మౌషధంసఫలంభవేత్ ।
విధిమంత్ర విహీనంతు కాష్ఠవద్భేషజం భవేత్ ॥

తా. విధియును, మంత్రమును, వీనితోగూడిన యౌషధము సఫలమగును. విధి మంత్రములులేక కేవలముగా గ్రహించునౌషధము నిష్ఫలమైపోవును.

శ్లో॥ ఏకాన్తేతు శుభారణ్యే తిష్ఠత్యేవయదౌషధం।
కార్యసిద్ధిర్భవేత్తేన వీర్యమస్తి శతత్రనై॥

తా. నిర్జనమై పావనమైన యరణ్యమందు నే యౌషధము నిలచియుండునో దానిచేతనే కార్యసిద్ధియగును. దానియందు గొప్ప సామర్థ్యముండును.

శ్లో॥ వల్మీకకూపరథ్యాతరుతల దేవాయతనశ్మశానేషు । జాతా నా విహితా హ్యౌషధయ స్సిద్ధిదానస్యుః ॥

తా. పుట్టమీద, నూతిలోను, బజారుచెట్టునందు, దేవాలయమందు, శ్మశానమందు మొలచినయౌషధులు విధివిహితమయినను కార్యసిద్ధి కరములుగావు.

శ్లో॥ జలజీర్ణమగ్నికబళిత మకాలజాతం క్రిమిభక్ష్య భూతల శ న్యూనంతదాధికియ ద్ద్రవ్యమద్రవ్యం జగుర్భిషజః॥

శ్లో॥ వశ్యాకర్షణ కర్మాణి వసంతే సాధయేత్ప్రియే।
గ్రీష్మే విద్వేషణం కుర్యాత్ ప్రావృషి స్తంభనం తథా॥
శిశిరే మారణం చైవ శాంతికం శరది స్మృతం।
హేమంతే పౌష్టికం కర్మ కృత్వా కర్మ విభాగతః॥

తా. [illegible] వసంతఋతువునందు [illegible], సాధింపవలయును. [illegible] గ్రీష్మఋతువునందు సాధింపవలయును. ఆకర్షణము [illegible] వర్షఋతువునందు [illegible]. స్తంభన [illegible]. మారణకర్మను, శిశిరఋతువునందు సా[illegible]. శాంతికర్మను [illegible] చేయవలయును. హేమంత ఋతు వునందు పౌష్టిక కర్మ చేయవలయును. ఎందు వశ్యము కర్మయను నది యొక కర్మయని యెంచుకొనవలె. పౌష్టికమనగా తనకు జయకరమైనకర్మ.

శ్లో॥ వసంతే పూర్వాహ్ణే గ్రీష్మే మధ్యాహ్న ఉచ్యతే।
వర్షాస్వేయా పరాహ్ణేతు ప్రదోషే శిశిరస్మృతః।
అర్ధరాత్రౌ శరత్కాల ఉషా హేమంత ఉచ్యతే।
ఋతవః కథితా హ్యేతే నక్షేయేన క్రమేణతు॥

తా. వసంతఋతువునందు కర్మ చేయువారు ప్రాతఃకాలమునను, గ్రీష్మఋతువునందు చేయువారు మధ్యాహ్నకాలమునను, వర్ష కాలమున చేయువారు అపరాహ్ణమందును, శిశిర ఋతువునందు చేయువారు ప్రదోషకాలమందును, శరత్కాలమందు చేయు వారర్ధ రాత్రివేళను, హేమంత ఋతువునందు చేయువారు అయిదుగడియల తెల్లవారుజామును చేయవలయును. [illegible] చెప్పబడినట్లు యా క్రమముగానే కర్మ చేయవలయును.

శ్లో॥ తద్విహీనాన సిద్ధ్యంతి ప్రయత్నే నాపి సర్వతః।
అనన్యకరణాత్తేషాం ప్రసంసిద్ధ్యంతి నాన్యథా॥

తా. ఏ ఋతువున [illegible] చెప్పబడినట్లో యా ఋతువునందా కాలమునందు చేయుగాని మంత్రయత్నము చేసినను యాకార్యములు సిద్ధింపవు. చెప్ప న కాలములయందు [illegible] నిశ్చయముగా సిద్ధించునుగాని యందుల సంశయము లేదు.

ఇతి వశ్యాదికర్మణాం ఋతునిర్ణయః.

---



శ్లో॥ వశీకరణకర్మాణి సప్తమ్యాం సాధయేద్బుధః। తృతీయాయాం త్రయోదశ్యాం తథాకర్షణ కర్మణి। ఉచ్చాటనం ద్వితీయాయాం షష్ఠ్యాం చైవ ప్రకారయేత్। [illegible] చతుర్థ్యాం ప్రతిపద్యపి। మారణం [illegible] ప్రయోజయేత్। [illegible] మేకాదశ్యాం తథైవచ। పంచమ్యాం [illegible] శాంతి కాదికం। సర్వవిద్యా[illegible] క్రమాచ్చ॥

తా. వశీకరణ కర్మలను సప్తమీతిథియందు సాధింపవలయును. ఆకర్షణ వి ద్యను తదియ, త్రయోదశి తిథులయందు సాధింపవలయును. ఉచ్చాటన కర్మను విది య, షష్ఠి తిథులయందు చేయవలయును. స్తంభన కర్మకు [illegible] తిథులయందు ప్రశస్తము. మోహన కర్మ [illegible] సాధింపవల యును. మారణ కర్మను [illegible] ప్రశస్తము. శాంతిక పౌష్టికములకు పంచమి, పూర్ణిమ [illegible] ప్రశస్తములైన తిథులు. [illegible] గ్రహింపవల యును. అమావాస్య నెవికిని ప్రశస్తము కాదు.

ఇతి తిథినిర్ణయః.

శ్లో॥ స్తంభనం మోహనంచైవ వశీకరణముత్తమం।
మహేంద్రవారుణే చైవ కర్తవ్యమితి నిశ్చితం॥

తా ॥ స్తంభనము, మోహనము, వశీకరణమును, మహేంద్రమండలమందు [illegible] నక్షత్రములలో నేదైయైననుగాని, వారుణ [illegible] నక్షత్రములలో నేదైనను గాని చేయుట యుత్తమము. [illegible] చెప్పబడుచున్నవి.)

శ్లో॥ వశ్యాకర్షణ కర్మాణి వసంతే సాధయేత్ప్రియే।
గ్రీష్మే విద్వేషణం కుర్యాత్ ప్రావృషి స్తంభనం తథా॥
శిశిరే మారణం చైవ శాంతికం శరది స్మృతం।
హేమంతే పౌష్టికం కుర్యాత్ ద్వ్యృతు కర్మ విభాగతః॥

తా. వశ్యాకర్షణములను [illegible] వసంతఋతువునందు [illegible], ఆకర్షణమును, సాధింపవలయును. ద్వేషణ కర్మను గ్రీష్మఋతువునందు సాధింపవలయును. స్తంభన కర్మను వర్షఋతువునందు సాధింపవలయును. మారణకర్మను, శిశిరఋతువునందు సాధింపవలయును. శాంతికర్మను శరదృతువునందు చేయవలయును. హేమంత ఋతువునందు పౌష్టిక కర్మ చేయవలయును. ఇందు వశ్యము [illegible] కర్షణమునను నది యొక్క [illegible] కర్మయని యెఱుంగునది. పౌష్టికమనగా తనకు జయకరమైనకర్మ.

శ్లో॥ వసంతశ్చైవ పూర్వాహ్ణే గ్రీష్మో మధ్యాహ్న ఉచ్యతే।
వర్షాశ్చైవా పరాహ్ణేతు ప్రదోషే శిశిరస్స్మృతః॥
అర్ధరాత్రౌ శరత్కాల ఉషా హేమంత ఉచ్యతే।
ఋతవః కథితాహ్యేతే [illegible] క్రమేణతు॥

తా. వసంతఋతువునందు గర చేయువారు ప్రాతఃకాలంబునను, గ్రీష్మఋతువునందు చేయువారు మధ్యాహ్న కాలంబునను, వర్ష కాలంబున చేయువారు అపరాహ్ణమందును, శిశిర ఋతువునందు చేయువారు ప్రదోషకాలమందును, శరత్కాలమందు చేయువారర్ధ రాత్రివేళను, హేమంత ఋతువునందు చేయువారు అయిదుగడియల తెల్లవారుజామునను చేయవలయును. ఏ క్రమముగా [illegible] చెప్పబడినవో యా క్రమముగానే కర్మ చేయవలయును.

శ్లో॥ తద్విహీనాన సిద్ధ్యంతి ప్రయత్నేనాపి సర్వతః।
అనన్యకరణాత్తేషాం ప్రసంసిద్ధ్యంతి నాన్యథా॥

తా. ఏ ఋతువున ఏ కాలము నియమముగా చెప్పబడినదో యా ఋతువునందా కాలమునందు చేయుగాని మంత్రప్రయుక్తము చేసినను యా కార్యములు సిద్ధింపవు. చెప్పిన కాలములయందు యాయా కర్మల జేసితేని నిశ్చయముగా సిద్ధించునుగాని యందుల సంశయము లేదు.

ఇతి వశ్యాదికర్మణాం ఋతునిర్ణయః.

---



శ్లో॥ వశీకరణకర్మాణి సప్తమ్యాం సాధయేద్బుధః। తృతీయాయాం త్రయోదశ్యాం తథాకర్షణ కర్మణి। ఉచ్చాటనం ద్వితీయాయాం షష్ఠ్యాంచైవ ప్రకారయేత్। స్తంభనం [illegible] దశ్యాం చతుర్థ్యాం ప్రతిపద్యపి। మోహనం [illegible] నవమ్యాం [illegible] అష్టమ్యాం ప్రయోజయేత్। [illegible] ఏకాదశ్యాం తిథౌ వచ। పంచమ్యాం [illegible] పూజయేచ్ఛాంతికాదికం। సర్వవిద్యాప్రసిద్ధ్యర్థం [illegible] క్రమాచ్చ।

తా. వశీకరణ కర్మలను సప్తమీతిథియందు సాధింపవలయును. ఆకర్షణ విద్యను తదియ, త్రయోదశి తిథులయందు [illegible]లయును. ఉచ్చాటన కర్మను విదియ, షష్ఠి తిథులయందు చేయవలయును. స్తంభన కర్మకు [illegible] చవితి, పాడ్యమి తిథులయందు ప్రశస్తము. మోహన కర్మకు [illegible] తిథులయందు సాధింపవలయును. మారణ కర్మను ద్వాదశీ తిథియందును ఏకాదశి తిథియందును ప్రశస్తము. శాంతిక పౌష్టికములకు పంచమి, పూర్ణిమ, [illegible] ప్రశస్తము. ఇవి సర్వకార్యములకును ప్రశస్తమైన తిథులు. ఈ తిథులు [illegible] గ్రహింపవలయును. అమావాస్య నేనికిని ప్రశస్తము కాదు.

ఇతి తిథి నిర్ణయః.

శ్లో॥ స్తంభనం మోహనం చైవ వశీకరణముత్తమం।
మహేంద్ర దేవారుణే చైవ కర్తవ్యమితి సిద్ధిదం॥

తా॥ స్తంభనము, మోహనము, వశీకరణమును, మహేంద్రకూటమునందు చేరిన నక్షత్రములలో చేసినదైననుగాని, వారుణకూటములలో చేరిన నక్షత్రములలో చేసినదైననుగాని చేయుట యుత్తమము. ఇది సిద్ధికరమైనది. (కూటగత నక్షత్రము క్రింద [illegible]చున్నవి.)

తా. నీళ్ళలోనానునట్టిది, నిప్పున కాలినది, కాలము గాని కాలమునబుట్టినది, చెదలుపట్టదగిన భూమియందు పాకినది లేక పడినది, నిజమైనపరిమాణమునకు దక్కువగానున్నది, లేక ఎక్కువగానున్నదియు నగువస్తువును నిష్ఫలమైనదానిగా వైద్యులు చెప్పుచున్నారు.

శ్లో॥ భూతాదియుక్తమభ్యర్చ్య గౌరీశం ప్రాతరుత్థితైః।
శ్రాద్ధైరుపాసితైర్వాపి సంగ్రాహ్యం సర్వమౌషధం॥

తా. ఉదయమున నేలేచి ప్రమథగణయుక్తుండైన సాంబమూర్తిని లెస్సగాబూజించి లేక తమతమ యిష్టదైవములను శ్రద్ధతో బూజించియైనను, సమస్తమైన యౌషధిమూలములను సంగ్రహింపవలయును. అనగా యుక్తకాలంబునందు మూలికలసంపాదించి యుంచుకొనవలయునని భావము.

శ్లో॥ ఇత్యేవంసర్వమూలానాం విధిర్మంత్రశ్చ కథ్యతే।
ఆదౌగత్వావృక్షమూలం తతో వై అభిమంత్రయేత్.

తా. ఈప్రకారము సమస్తమూలములకును విధిని మంత్రమును జెప్పుచున్నాను. ముందుగా వృక్షమూలమును జేరి పిమ్మట అభిమంత్రింపవలయును. కోరిన వృక్షమునొద్దకు వెళ్ళి దానికిజెప్పినమంత్రముతో నీళ్లుచల్లవలెననుట.

ఓం వేతాళాశ్చ పిశాచాశ్చ రాక్షసాశ్చ సరీసృపాః।
అపసర్పంతు తే సర్వే వృక్షాదస్మాచ్ఛివాజ్ఞయా॥

తతో నతిః.

తా. ప్రణవమునుచ్చరించి యీశ్లోకమును చదివి నమస్కరింపవలయును. (వృక్షమునకు) శ్లోకములోని తాత్పర్యమేమనగా, భేతాళములు - పిశాచములు. (రాక్షసులనగా బ్రహ్మరక్షస్సులనుట) సర్పములు, బల్లులు, తొండలు, ఇతరములయిన క్రిమికీటకాదులు అన్నియును ఈవృక్షమునుండి తొలగిపోవలయును. ఈలాగున శివునియాజ్ఞ అయినదని చెప్పవలయును.

పిమ్మట ఆవృక్షమునకే నమస్కారము చేయవలయును.

ఓం నమస్తే మృతసంభూతే బలవీర్యవివర్ధని।
బలమాయుశ్చ మేదేహి పాపాన్మే త్రాహి దూరతః॥



తా. ఓ అమృతసంభూతురాలా! బలమును వీర్యమును, వృద్ధిపొందించుదానా నాకుబలమును ఆయుష్యమును నీయుము. నాకు పాపములు రాకుండా దూరముగా బోనట్లుచేసి నన్ను రక్షింపుము. నీకొరకు నమస్కరించుచున్నానని ముందుగా వృక్షమును ప్రార్థింపవలయును.

తతః ఖననం.

తరువాత నావృక్షమును ద్రవ్వవలెను.

శ్లో॥ యేన త్వాం ఖనతే బ్రహ్మా యేన త్వాం ఖనతే భృగుః।
యేన ఇంద్రో థ వరుణో యేన త్వాముపచక్రమే।
యేనాహం ఖనయిష్యామి మంత్రపూతేన పాణినా।
మా తే పాతే మా నిపాతి మా తే తేజోన్యథా భవేత్.

తా. వృక్షమూలమును ద్రవ్వునప్పుడీమంత్రము ననుసంధింపవలెను అనగా చదువవలెను. ఈశ్లోకముల తాత్పర్యము. ఓ వృక్షమా! నిన్ను ముందుగా బ్రహ్మదేవుడు త్రవ్వినాడు, పిమ్మట భృగుమహర్షియు ద్రవ్వినాడు, తర్వాత ఇంద్రుడును వరుణుడును ద్రవ్వినారలు. ఏహేతువుచేతను వీరందరు నిన్ను ద్రవ్వి ప్రోషించినారో మన్త్రపూతమయిన యీహస్తముచేత నేపనికై త్రవ్వబోవుచున్నానో ఆహేతువుచేతనే నీకుపాతముగాని నష్టముకలుగదు. నీకు గల తేజస్సును నీమూలిక యందుంచుము. నీ తేజస్సు విపరీతము కాకూడదు.

శ్లో. అత్రైవ తిష్ఠ కల్యాణి మమ కార్యకరీ భవ.

తా. ఓ మంగళకరురాలవగు వృక్షమా నీవిక్కడ నేయుండుము. నా కార్యమును జేయుము. అని యీలాగున ధ్యానించి పిమ్మట.

ఓం-హ్రీం-హ్రాం-ఫట్-స్వాహా. అనేన మూలకం ఛేదయేత్.

తా. ఈబీజములనుచ్చరించుచు ఫట్ స్వాహా అన్నతర్వాత వేరును ఖండింపవలయును.—

శ్లో॥ ఇత్యేవం సర్వవిద్యానాం సిద్ధయే బుటినిర్ణయః।
కథితశ్చాత్రియత్నేన మూలికాగ్రహణాదికం.

తా. ఈప్రకారము సర్వవిద్యలకు సిద్ధినిమిత్తమై బుటినిర్ణయమును, మూలికాగ్రహణవిధియును, లెస్సగా చెప్పబడినది.

ఇతి మూలికాగ్రహణవిధిః.

శ్లో॥ వశ్యాకర్షణ కర్మాణి వసంతే సాధయేత్ప్రియే।
గ్రీష్మే విద్వేషణం కుర్యాత్ప్రావృషి స్తంభనం తథా॥
శిశిరే మారణం చైవ శాంతికం శరదిస్మృతం।
హేమంతే పౌష్టికం కుర్యాద్వృతు కర్మ విభాగతః॥

టీ. ... వసంతఋతువునందు వశ్యమును, ఆకర్షణమును, సాధింపవలయును. ద్వేషణ కర్మను గ్రీష్మఋతువునందు సాధింపవలయును. స్తంభన కర్మను వర్షఋతువునందు సాధింపవలయును. మారణకర్మను, శిశిరఋతువునందు సాధింపవలయును. శాంతికర్మను శరదృతువునందు చేయవలయును. హేమంతఋతువునందు పౌష్టిక కర్మ చేయవలయును. ఇందు వశ్యము ఆకర్షణమునను నది యొకటే కర్మయని యోజించునది. పౌష్టికమనగా తనకు జయకరమైనకర్మ.

శ్లో॥ వసంతశ్చైవ పూర్వాహ్ణే గ్రీష్మే మధ్యాహ్న ఉచ్యతే।
వర్షాశ్చైవా పరాహ్ణేతు ప్రదోషే శిశిరస్స్మృతః॥
అర్ధరాత్రౌ శరత్కాల ఉషాహేమంత ఉచ్యతే।
ఋతవః కథితాహ్యేతే సర్వేషాం క్రమేణతు॥

టీ. వసంతఋతువునందు గర చేయువారు ప్రాతఃకాలంబునను, గ్రీష్మఋతువునందు చేయువారు మధ్యాహ్నకాలంబునను, వర్షకాలంబున చేయువారు అపరాహ్ణమందును, శిశిరఋతువునందు చేయువారు ప్రదోషకాలమందును, శరత్కాలమందు చేయువారర్ధరాత్రివేళను, హేమంతఋతువునందు చేయువారు అయిదుగడియల తెల్లవారుజామునను చేయవలయును. ఏక్రమముగా ఋతువులు చెప్పబడినవో యాక్రమముగానే కర్మ చేయవలయును.

శ్లో॥ తద్విహీనాన సిద్ధ్యంతి ప్రయత్నేనాపి సర్వతః।
అనన్యకర్మ ... క్రమేణ సిద్ధ్యంతి నాన్యథా॥

టీ. ఏ ఋతువున కే కాలము నియమితముగా చెప్పబడినదో యా ఋతువున యా కాలమునందు చేయవలెనని యెంతప్రయత్నము చేసినను నా కార్యములు సిద్ధింపవు. చెప్పిన కాలములయందు ఆయా కర్మల చేసిన నిశ్చయముగా సిద్ధింపనుగాని యందుల సంశయమును లేదు.

ఇతి వశ్యాదికర్మణాం ఋతునిర్ణయః.



శ్లో॥ వశీకరణకర్మాణి సప్తమ్యాం సాధయేద్బుధః। తృతీయాయాం త్రయోదశ్యాం తథాకర్షణ కర్మసు। ఉచ్చాటనం ద్వితీయాయాం షష్ఠ్యాంచైవ ప్రకారయేత్। స్తంభనం ... చతుర్థ్యాం ప్రతిపద్యపి। మోహనం ... నవమ్యామథాష్టమ్యాం ప్రయోజయేత్। ద్వాదశ్యాం ... మేకాదశ్యాం తథైవచ। పంచమ్యాం పౌర్ణమాస్యాం ... చాంతికాదికం। సర్వవిద్యాప్రసిద్ధ్యర్థం ... కథితాః క్రమాత్।

టీ. వశీకరణ కర్మలను సప్తమీతిథియందు సాధింపవలయును. ఆకర్షణ విద్యను తదియ, త్రయోదశి తిథులయందు సాధింపవలయును. ఉచ్చాటన కర్మను విదియ, షష్ఠి తిథులయందు చేయవలయును. స్తంభన కర్మకు చతుర్దశి, పాడ్యమి తిథులయందు ప్రశస్తము. మోహన కర్మను నవమి, అష్టమి తిథులయందు సాధింపవలయును. మారణ కర్మను ద్వాదశి తిథియందును ఏకాదశి తిథియందును ప్రశస్తము. శాంతిక పౌష్టికములకు పంచమి, పూర్ణిమ, ఇవి రెండును ప్రశస్తము. ఇవి సర్వ విద్యలకును ప్రశస్తములైన తిథులు. ఈ తిథులు శుక్ల కృష్ణపక్షములయందు గ్రహింపవలయును. అమావాస్య దేనికిని ప్రశస్తము కాదు.

ఇతి తిథినిర్ణయః.

---

శ్లో॥ స్తంభనం మోహనంచైవ వశీకరణముత్తమం।
మహేంద్ర దేవారుణే చైవ కర్తవ్యమితి సిద్ధం॥

టీ॥ స్తంభనము, మోహనము, వశీకరణము, మహేంద్రమండలమందు చేరిన నక్షత్రములలో చేసినదైనను గాని, వారుణ మండలములో చేరిన నక్షత్రములలో చేసినదైననుగాని చేయుట యుత్తమము. ఇది సిద్ధికరమైనది. (మండలగత నక్షత్రములు ముందు చెప్పబడుచున్నవి.)

తా. నీళ్ళలోనానుచట్టిది, నిప్పునకాలినది, కాలము గానికాలమునబుట్టినది, చెదలుపట్టదగిన భూమియందు పాకినది లేకపడినది, నిజమైనపరిమాణమునకు దక్కువగానున్నది, లేక ఎక్కువగానున్నదియు నగువస్తువును నిష్ఫలమైనదానిగా వైద్యులు చెప్పుచున్నారు.

శ్లో॥ భూతాదియుక్త మభ్యర్చ్య గౌరీశం ప్రాతరుత్థితే ॥
శ్రాద్ధైరుపాసితైర్వాపి సంగ్రాహ్యం సర్వమౌషధం॥

తా. ఉదయమున నేలేచి ప్రమథగణయుక్తుండైన సాంబమూర్తిని లెస్సగా బూజించి లేక తమతమ యిష్టదైవములను శ్రద్ధతో బూజించియైనను, సమస్తమైన యౌషధిమూలములను సంగ్రహించవలయును. అనగా యుక్తకాలంబునందు మూలికలసంపాదించి యుంచుకొనవలయునని భావము.

శ్లో॥ ఇత్యేవంసర్వమూలానాం విధిర్మంత్రశ్చకథ్యతే ।
ఆదౌగత్వావృక్షమూలం తతో వై అభిమంత్రయేత్.

తా. ఈప్రకారము సమస్తమూలములకును విధిని మంత్రమును జెప్పుచున్నాను. ముందుగా వృక్షమూలమును జేరి పిమ్మట అభిమంత్రింపవలయును. కోరిన వృక్షమువొద్దకు వెళ్ళి దానికిజెప్పినమంత్రముతో నీళ్లుచల్లవలెననుట.

ఓం వేతాళాశ్చ పిశాచాశ్చ రాక్షసాశ్చ సరీసృపాః।
అపసర్పంతు తే సర్వే వృక్షాదస్మాచ్ఛివాజ్ఞయా॥

తతో నతిః.

తా. ప్రణవమునుచ్చరించి యీశ్లోకమును చదివి నమస్కరింపవలయును. (వృక్షమునకు) శ్లోకములోని తాత్పర్యమేమనగా, భేతాళములు - పిశాచములు. (రాక్షసులనగా బ్రహ్మరక్షస్సులనుట) సర్పములు, బల్లులు, తొండలు, ఇతరములయిన క్రిమికీటకాదులు అన్నియును ఈవృక్షమునుండి తొలగిపోవలయును. ఈలాగున శివునియాజ్ఞ అయినదని చెప్పవలయును.

పిమ్మట ఆవృక్షమునకే నమస్కారము చేయవలయును.

ఓం నమస్తే, మృతసంభూతే బలవీర్యవివర్ధని।
బలమాయుశ్చ మే దేహి పాపాన్మే త్రాహి దూరతః॥



తా. ఓఅమృతసంభూతురాలా! బలమును వీర్యమును, వృద్ధిపొందించుదానా నాకుబలమును ఆయుష్యమునునీయుము. నాకు పాపములు రాకుండా దూరముగా బోవునట్లు చేసి నన్ను రక్షింపుము. నీకొరకు నమస్కరించుచున్నానని ముందుగా వృక్షమును ప్రార్థింపవలయును.

తతః ఖననం.

తరువాత నావృక్షమును త్రవ్వవలెను.

శ్లో॥ యేన త్వాం ఖనతే బ్రహ్మా యేన త్వాం ఖనతే భృగుః।
యేనఇంద్రోథవరుణో యేన త్వాముపచక్రమే।
యేనాహంఖనయిష్యామి- మంత్రపూతేన పాణినా।
మా తే పాతే మానిపాతి మా తే తేజోన్యథా భవేత్.

తా. వృక్షమూలమును త్రవ్వునప్పుడీమంత్రము ననుసంధింపవలెను అనగా చదువవలెను. ఈశ్లోకముల తాత్పర్యము. ఓవృక్షమా! నిన్ను ముందుగా బ్రహ్మదేవుడు త్రవ్వినాడు, పిమ్మట భృగుమహర్షియు త్రవ్వినాడు, తర్వాత ఇంద్రుడును వరుణుడును త్రవ్వినారలు. ఏహేతువుచేతను వీరందరు నిన్ను త్రవ్విపోషించినారో మంత్రపూతమయిన యేహస్తముచేత నేపనికై త్రవ్వబోవుచున్నానో ఆహేతువుచేతనే నీకుపాతముగాని నష్టము కలుగదు. నీకు గల తేజస్సును నీమూలికయందుంచుము. నీ తేజస్సు విపరీతము కాకూడదు.

శ్లో. అత్రైవ తిష్ఠ కల్యాణి మమ కార్యకరీ భవ.

తా. ఓ మంగళకరురాలవగు వృక్షమా నీవిక్కడ నేయుండుము. నాకార్యమును చేయుము. అని యీలాగునధ్యానించి పిమ్మట.

ఓం-హ్రీం-హ్రాం-ఫట్-స్వాహా. అనేకమూలాకం ఛేదయేత్.

తా. ఈబీజములనుచ్చరించుచు ఫట్ స్వాహా అన్నతర్వాత వేరును ఖండింపవలయును.—

శ్లో॥ ఇత్యేవంసర్వవిద్యానాం సిద్ధయే ఋతునిర్ణయః।
కథితశ్చాత్రయత్నేన మూలికాగ్రహణాదికం.

తా. ఈప్రకారము సర్వవిద్యలకు సిద్ధినిమిత్తమై ఋతునిర్ణయమును, మూలికాగ్రహణవిధియును, లెస్సగా చెప్పబడినది.

ఇతి మూలికాగ్రహణవిధిః.

అనునియమములేదు. పూజలేదు. జపములేదు. హోమములేదు. కాలనిర్ణయమును

శ్లో॥ కేవలంమంత్రతంత్రేణ ఔషధీసిద్ధిరూపిణీ।
యస్యసాధనమాత్రేణ క్షణం సిద్ధిశ్చజాయతే॥

తా. కేవలమంత్రముచేతను తంత్రముచేతను ఓషధియు సిద్ధిరూపముగలది గుచున్నది. దానిని సాధించుమాత్రమున క్షణములోసిద్ధియగుచున్నది.

శ్లో॥ మారణంమోహనం స్తంభం విద్వేషోచ్చాటనంవశీ। ఆకర్షణం చేన్ద్రజాలం యక్షిణీచరసాయనం। కాలజ్ఞానమ నాహారం తథైవ నిధిదర్శనం। వంధ్యాపుత్రవతీయోగః మృతాచమృతజీవితం। వాజీకరణవిద్యాచ భూతగ్రహనివారణం। సింహవ్యాఘ్ర భయంసర్ప వృశ్చికానాంతథైవచ। విషాదినాశనంచైవ నాన్యథాశంకరోదితం। గోప్యంగోప్యం మహాగోప్యం గోప్యంగోప్యం పునఃపునః॥

తా. ఈతంత్రమునందువచ్చు కార్యసిద్ధులు ఏవనఁగా? మోహనము, మారణము, స్తంభనము, విద్వేషము, ఉచ్చాటనము, వశ్యము, ఆకర్షణము, ఇంద్రజాలము, యక్షిణి, రసాయనము, కాలజ్ఞానము, అనాహారము, నిధిదర్శనము, వంధ్యలకుపుత్రులఁగలిగించుట, మృతవత్సాచికిత్స, మృతజీవనోపాయము, వాజీకరణవిద్య, భూతగ్రహనివారణము, సింహవ్యాఘ్రభయము, సర్వవృశ్చికాది విషనివారణము, ఇవన్నియునిరువదివిద్యలు సిద్ధికరములయినవి. శంకరుఁజెప్పిన దెన్నఁటికిని వ్యర్థముకాదు.

## అథ సర్వోపరిమన్త్రః.

### ఇట్టి అన్నివిద్యలమీదను మంత్రము.

ఓం పరబ్రహ్మ పరమాత్మనే. ఓం. నమః ఉత్పత్తిస్థితి ప్రళయకరాయ బ్రహ్మహరి హరాయ త్రిగుణాత్మనే సర్వకౌతుకాని దర్శయదత్తాత్రేయతంత్రాణి సిద్ధిం కురుకురు స్వాహా॥ అష్టోత్తరశతజపేనసిద్ధిః॥

ఈమంత్రమును ౧౦౮ సార్లు జపింపగా సిద్ధియగును. ఇందుఁజేరియు ఏమంత్రము జెప్పినను ౧౦౮ సార్లుజపమువలననే సిద్ధియని యెఱుంగునది.



శ్లో॥ (సిద్ధనాగార్జునకక్షపుటె) యశ్శాంతః పరమాలయః పరశివః కంకాళ కాలాన్తకో ధ్యానాతీత అనాదినిత్యనిచయః సంకల్పసంకోచకః। ఆభాసాంతరభాసక స్సమరసః సర్వాత్మనాబోధకః సోయం శర్మదదాతు నిత్యజగతాం విద్యాదిసిద్ధ్యష్టకం॥

తా. ఎవ్వఁడుశాంతుఁడై యుత్తమోత్తమపురుషుఁడై కంకాళకాలాన్తకుఁడని సంజ్ఞగలిగి ధ్యానాతీతుఁడై అనాదియై నిత్యసమూహుఁడై సంకల్పములులేనివాఁడై ఆభాసాంతరముల ప్రకాశింపఁజేయుచు సమానురాగముగలిగి సర్వవిధజ్ఞానరూపుఁడై యుండునో అట్టిపరశివుండు ప్రవాహనిత్యములైన జగత్తులకు తద్గతజనకోటికి విద్యమొదలయిన అష్టసిద్ధుల నిచ్చుగాక.

శ్లో॥ యానిత్యాకులకేళిశోభితవపుః ప్రోద్బోధితాజృంభతే। పూర్ణాభామృతకుండలా పరపరాం మంత్రాత్మికాసిద్ధిదా। మాలాపుస్తకధారిణీంత్రినయనాం కుందేందు వర్ణోజ్జ్వలాం నిత్యానందకులప్రకాశజననీం వాగ్దేవతామాశ్రయే॥

తా. ఏసరస్వతీదేవి పూర్ణరాత్రైచంద్రబింబమువలె ప్రకాశించు కర్ణకుండలములు గలిగి జ్ఞానబోధవాక్కులుగలదై నిత్యస్వరూపుణై గృహక్రీడాసరస్సువలె ప్రకాశించు స్వరూపము గలదై ప్రకాశించుచున్నదో అట్టిజపమాలిక, పుస్తకములను, ధరించి మూఁడు నేత్రములుగలిగి మొల్లలు చంద్రుఁడువంటి వర్ణముచేత ప్రకాశించుచున్న నిత్యానందదాయికురాలై ప్రశస్తిని గలిగించు సరస్వతీదేవి నాశ్రయించుచున్నవాఁడను.

శ్లో॥ యేషాంవక్త్రాచ్ఛ్రుతంకించి న్మణిమంత్రౌషధాదికం।
తత్కర్మణిరతాః పూర్వం ప్రణమామి మహాత్మనః॥

తా. ఏమహాత్ములయొక్క ముఖతఃమణి, మంత్రి, ఔషధములనుగురించి కొంచెము వినియుంటినో ఆయామణిమంత్రౌషధకర్మలయందు నిరతులైన యామహాత్ములనుగూర్చి ముందుగా నమస్కరించుచున్నాను.

శ్లో॥ సంసారేబహువిస్తీర్ణే విద్యాసిద్ధిరనేకధా।
ప్రోక్తవాంచ్ఛంకరఃపూర్వం యదిపృచ్ఛతిపార్వతీ॥

తా. బహువిస్తీర్ణమైన యీసంసారమందు విద్యాసిద్ధి అనేకవిధములుగాగలుగు

ర్గణయేన్మంత్రవిత్తమః॥ అనుస్వారంవిసర్గంచ జిహ్వామూలీయసంజ్ఞ
కం॥ సహితోచ్చారణా త్ప్రాప్తం కేవలాక్షర సంయుతం। అప
భ్రంశాక్షరంత్యక్త్వా సాధకశ్చాత్ర శోధయేత్॥

తా. మంత్రాధిదేవతాక్షరమునకున్ను సాధకుని నామాక్షరమునకున్ను కలిగిన యక్షరతత్వములంబట్టి జయాపజయముల నెరింగి సాధకుఁడు ప్రయత్నించవలెను. మంత్రసాధకులయొక్క వర్ణములున్ను స్వరములున్ను వేఱువేఱుగా క్రమముగా విన్యాసమొనర్చి సిద్ధసాధ్య(సుసిద్ధ అరి) ఈ మొదలగు వానిచే మంత్రవేత్తయయినవాఁడు గణింపవలయును. అనుస్వారము, విసర్గ, జిహ్వామూలీయ ఉపధానీయ సంజ్ఞలుగలవియున్నప్పుడాయా యక్షరములు, ప్రధానములుగా నెంచి కేవలాక్షరముల సహితము లెక్కింపవలయును. ఇందు అపభ్రంశ భాషాక్షరములను విడిచిపెట్టవలెను. అవి ఏవనఁగా-(ళ. ఱ) అను అక్షరములుతప్ప తక్కినయక్షరములను గణింపవలెను.

శ్లో॥ వ్యజనైర్వ్యంజనం శోధ్యం స్వరైర్నామ స్వరాస్తథా। ఆద్య
మాద్యేనసంశోధ్యం ద్వితీయేనద్వితీయకం। అనేనైవప్రకారేణ
శేషాశోధ్యాయథాక్రమం। ఆద్యంయదక్షరంనామ్నా గోప నే
నతదాదితః। ఏవంమంత్రాక్షరంస్థానం మాత్రాంకాయామయం
క్రమః.

తా. హల్లక్షరములతో హల్లక్షరములున్ను, అచ్చులతో అచ్చులగు నక్షరములున్ను, మొదటి అక్షరముతో మొదటి అక్షరమున్ను, అది కలియకపోతే రెండవ అక్షరమునకు రెండవ అక్షరమునకున్ను సరిచూడవలయును. ఈ ప్రకారముగానే శేషించిన యక్షరములకున్ను ఇదే క్రమముగా నెంచవలయును. పేరునందు ఏది మొదటి యక్షరమో యదిన్ని యీ ప్రకారముగా మంత్రాక్షరముయొక్క స్థానమునుబట్టి మాత్రలను లెక్కించుట కిదే క్రమము అయియున్నది.

శ్లో॥ చతుష్కంచ చతుష్కంచ పరిత్యాజ్యం పునఃపునః। సిద్ధసాధ్య
సుసిద్ధారి సంజ్ఞయైవ యథాక్రమం ॥ ఏవంక్రమేణ సర్వేషాం
మంత్రాణాంగణనేకృతే। కియత్సిద్ధంకియత్సాధ్య మిత్యాద్యపివి
చింతయేత్। యన్త్రమన్త్రే భవేదేత త్సిద్ధారీణాం చతుష్టయం॥



అర్ణవ చక్రము.

| | | | |
|---|---|---|---|
| సిద్ధ | సాధ్య | సిద్ధ | సాధ్య |
| అరి | సుసిద్ధ | అరి | సుసిద్ధ |
| సిద్ధ | సాధ్య | సిద్ధ | సాధ్య |
| అరి | సుసిద్ధ | అరి | సుసిద్ధ |

| | | | |
|---|---|---|---|
| సి | ద్ధ | సా | ధ్య |
| | | | |
| అ | రి | సు | సిద్ధ |
| | | | |


ఇట్టి చక్రమునందు నాలుగేసి గదులు ఒక్కచౌకముగా నెంచికొని మొదటి గదిలో సాధకుని నామము మొదటి యక్షరమునుంచి మంత్రాధిదేవత నామమునందలి మొదటి అక్షరము తననామమునకు అరిక్షేత్రమందుండకుండా చూచి ఆ మంత్రమును నుపాసించుటకు ప్రయత్నింపవలయును. శత్రుస్థానమునందు మంత్రనామాక్షరము వచ్చిన దేవతనుగురించి యుపాసన చేసెనేని సాధకునికి మృతిగలుగును. సిద్ధసాధ్య సుసిద్ధముల లో దేనిలోనికి వచ్చినను మంచిదేను. సుసిద్ధము ఉత్తమము, సాధ్యము మధ్యమము, సిద్ధము అధమము, శత్రుస్థానము కీడు, ఈలాగున నెరింగి జరుపవలెను. ఎంతవరకు సిద్ధమో ఎంతవరకు సాధ్యమో అని యీసంగతియును విచారింపదగినది. యంత్రమంత్రములందును ఈ సిద్ధాది చౌకములను జూడఁదగినది.

శ్లో॥ సుమంత్ర సిద్ధ ఇత్యుక్త స్సాధ్యోవై సిద్ధవర్జితః॥
రిపువర్జం మంత్రయంత్రం సానుసిద్ధిరిహోచ్యతే॥

తా॥ మంత్రవర్ణము సిద్ధచౌకమునందుండగా మంత్రిసిద్ధుఁడగును. సాధ్యచౌకమునందుండగా మంత్రసాధ్యుఁడగును. మంత్రయంత్రములు ఒక్కచౌకమున వచ్చెనేని సుసిద్ధ మనంబడును. ఏలాగయినను శత్రుచౌకమునందుండగూడదు దానియందు వచ్చిన మంత్రయంత్రములను వదలివేయవలెను.

శ్లో॥ సుసిద్ధి మవిహీనంచ యంత్రం యచ్ఛత్రుభూషితం। ఆదిసిద్ధాంత
సిద్ధోయం మధ్యసిద్ధోధవాభవేత్। సుసిద్ధస్తువిజ్ఞేయః సాధకా
నాం ఫలప్రదః। ఆహావంతేసుసిద్ధోయం త్రైలోక్యమపిదాస్యతి॥

## కూర్మచక్రము.




మంత్రః.

ఓం అముకక్షేత్రపాల అమృతదేవీపుత్ర అవతారమువల్లీం నిహితం గృహ్ణ. ఓం ఖఖలల ఖఖలల క్షేత్రపాల సర్వవిఘ్నాన్ హనహనస్వాహా॥

ఈ మంత్రమును జపించుచు సప్తదిక్పాలకులయిన అమృతాది క్షేత్రపాలకును బూజింపవలయును.

శ్లో॥ అనేన మంత్రేణ సర్వక్షేత్రపాలా అమృతాదయః పూజ్యాః । యత్రయత్రభవేద్వర్గే క్షేత్రాణామాద్యమక్షరం। తన్ముఖం శేషవర్గేషు కరకుక్ష్యంఘ్రికల్పనా । ముఖస్థితోభయేన్మంత్రీ కరస్థః స్వల్పభోగభాక్ ॥ కుక్షిస్థితో హృదాసీనః పాదస్థో దుఃఖమాప్నుయాత్ । పుచ్ఛస్థితో బద్ధోబంధ తత్తదాప్నోతినిశ్చితం॥



తా. ఈమంత్రము చేతను సమస్తక్షేత్రపాలకు లయిన అమృతాదులు పూజింపదగినవారు. యేయేవర్గమందు క్షేత్రములకు ప్రథమాక్షరమును ముఖముగానెంచుకొని శేషవర్గాక్షరములను కరములు, కుక్షి, అంఘ్రులని కల్పనచేయవలెను. ఉదా॥ ముఖమందు క అను యక్షరమును, కరములు రెంటియందును ఖ, గ, అనునవియును ఘ, ఙ అనునవి పాదములందును జేర్చవలయును. మంత్రవేత్త ముఖస్థమైన యక్షరాది మంత్రమును జపింపవలయును. కరస్థమయిన యక్షరమయితే స్వల్పభోగములను బొందును. కుక్షిస్థమై హృదయాసీనుడై పాదములయం దుండినయక్షరమైతే దుఃఖమును బొందును. పుచ్ఛస్థితమైన యక్షరమైతే వధగాని బంధముగాని కలుగును. నిశ్చయముగా నాయాఫలముల నొందును.

శ్లో॥ దీపస్థానమతః క్షేత్రం జ్ఞాత్వామంత్రంశుచిర్జపేత్ । క్షేత్రసాధనమంత్రాణా మేకమేవాద్యమక్షరం। యదిస్యాత్సధ్రువంమంత్రం క్షిప్రమేవసుసిద్ధ్యతి ॥

తా. దానిమీద క్షేత్రమునందు దీపస్థానమును దెలిసికొని శుచియై మంత్రమును జపింపవలయును. క్షేత్రసాధనమంత్రముల కొక్కటియే ప్రథమాక్షరమైనయెడల ఆ మంత్రజపము శీఘ్రముగా సిద్ధికలుగును.

ఇతి కూర్మచక్రం సమాప్తం.

---

### అథ జపమాలా విధిః.

శ్లో॥ జపమాలాదిసిద్ధాన్తా మంత్రాణాంసాధనోచ్యతే ।
అష్టోత్తరశతంచైవ చతుః పంచాశ దేవతాః ।
సప్తవింశన్మణిర్వాథ కర్తవ్యా జపమాలికా ॥

తా. మంత్రములను సాధించుటకు జపమాలికలు సిద్ధాంతములైయున్నవి. ఆ జపమాలికయందు జెప్పబడిన పూసలు ౧౦౮, ౫౪, ౨౭ అని మూడు తరగతులుగా నున్నవి.

శ్లో॥ ఉత్తమా మధ్యమాహీనా త్రిధాప్రోక్తా క్రమేణతు ।
బ్రహ్మగంధర్వసిద్ధా త్రాహోక్తా మేరుతంత్రే శివోదితా॥

ఝాములు కాగానే ఆరంభించి సాయంకాలమగునంతకును జపింపవలయును. శరదృతువునందు అర్ధరాత్రమందైనా లేక తెల్లవారవచ్చెడి ఝామునందైనను శాంతికమువిషయమై జపింపవలయును.

అన్యమతం.

శ్లో॥ తస్మిన్ కస్మిన్ ఋతౌ కార్యం మన్త్రాణాం సాధనం శుభం। పూర్వాహ్ణే వశ్యపుష్ట్యర్థం మధ్యాహ్నే ప్రీతినాశనం । ఉచ్చాటమపరాహ్ణే తు సంధ్యాయాం మారణం తథా। సోమదేవగురూపేతా పౌష్టికేభిహితా బుధైః॥

తా. మంత్రసాధన మేఋతువునందైనను జేయవచ్చును. ఉదయము మొదలుకొని యామములోపల వశ్యపౌష్టికక్రియలందు మంత్రజపము చేయదగినది. ద్వేషము గలుగజేయు కర్మలయందు మధ్యాహ్నమున జేయదగినది. ఉచ్చాటనకర్మవిషయమై అపరాహ్ణమునందు జేయదగినది. సంధ్యాకాలమునందు మారణకర్మవిషయమై చేయదగినది. సోమవారగురువారములతో గూడినదై పౌష్టికకర్మయందు క్రియ చెప్పబడినదైయున్నది.

శ్లో॥ అష్టమీ నవమీ చైవ దశమ్యేకాదశీ తథా ।
శుక్రభానుసుతోపేతా ప్రశస్తాకృష్టికర్మణి॥

తా. అష్టమి, నవమి, దశమి, ఏకాదశి, ఈతిథులు శుక్రశనివారములతో గూడినప్పుడు ఆకర్షణకర్మయందు జపించుట యుత్తమము.

శ్లో॥ అష్టమీ పౌర్ణమాసీ చ ప్రతిపన్నవమీ తథా ।
శుక్రభానుసుతోపేతా ప్రశస్తా ద్వేషకర్మణి॥

తా. అష్టమిగాని పూర్ణిమగాని పాడ్యమిగాని నవమిగాని శుక్రవారమైనా శనివారమైనా అయియున్నప్పుడా తిథులందు జపించుట ద్వేషకర్మకుత్తమము.

శ్లో॥ తతశ్చతుర్దశీ కృష్ణా శనివారే తథాష్టమీ ।
ఉచ్చాటనేతిశస్తేయం జపేచ్ఛంకరభాషితా॥

తా. బహుళచతుర్దశిగాని అష్టమిగాని శనివారయుతమైయున్నప్పుడు ఉచ్చాటనమునుగోరువారు జపింపవలయునని శంకరునిచేత భాషింపబడినది.



అమావాస్యాష్టమీ కృష్ణా తాదృశీ చ చతుర్దశీ ।
భానునా తత్సుతోపేతా భూసుతేనాథ సంయుతా ।
మారయేదద్భుతం హోమాద్దీక్షితం శంభునాపి వా॥

తా. అమావాస్య, బహుళ అష్టమి, చతుర్దశి, ఈతిథులు ఆదివార, శనివార, మంగళవారము లయ్యేని మారణహోమము చేయదగును. అట్టిసమయమున శంభునిచేత దీక్షింపబడినను శత్రువు మృతినొందును.

శ్లో॥ ఏవం సిధ్యంతి కర్మాణి తిథివారానుసారతః।
యథోక్తాసనమారూఢో జపం మంత్రే సమాచరేత్॥

తా. తిథివారముల ననుసరించి ఈలాగుననే కర్మలు సిద్ధించుచున్నవి. చెప్పిన ప్రకారముగా నాయా యాసనములందు గూర్చుండి మంత్రము జపము చేయవలయును.

శ్లో॥ కుశాజినాంబరైరక్తే చతురంగుళమూర్ధ్వతః ।
చతురస్రం ద్విహస్తం చ సుదృఢం మృదు నిర్మితం ।
తతోపరి నియుంజీత యోగమంత్రస్య సిద్ధయే॥

తా. దర్భాసనము, కృష్ణాజినము, రక్తవస్త్రము, వీనితో భూమికి నాలుగంగుళముల ఎత్తుగలుగునట్లుగా చతురశ్రముగా రెండుచేతులపొడవును, దృఢము, మృదువుగానున్నట్లు నిర్మించి దానిమీదను యోగమంత్రసిద్ధికొరకు నియోగించవలయును.

శ్లో॥ వదన్న శృణ్వన్ స్వపన్నాన్యమాశ్రయన్నపి స్మరన్ ।
క్షుత్తృడ్జృంభణహిక్కాది వికలాకృతమానసః ।
మంత్రసిద్ధిం న వాప్నోతి యస్మాద్యత్నపరో భవేత్॥

తా. ఎవరితోనైనను మాటలాడుటగాని భుజించుచుగాని కునుకుపాట్లు పడుచుగాని ఇక నెవరినైనా నాశ్రయించిగాని ఏదైనా తలంచుచుగాని ఆకలి, దాహము, ఆవలింత, ఎక్కిళ్లు, ఇట్టివానిచేత వికలమయిన మనస్సుగలవాడైనపక్షమున మంత్రసిద్ధిని పొందజాలడు గనుక యత్నపరుండై యుండవలయును. యత్నమనగా నిర్జనస్థలమందుండి అతిథక్షణలేక నిద్రవచ్చుసమయమును నంతకుముందే పోగొట్టుకొని ఎవరైనను వచ్చినను వారితో మాటలాడక వారియందు మనస్సుపెట్టుకొనక ఆకలికాకుండునట్లు కొంచెము పదార్థమేదైన భుజించి దాహము కాకుండునట్లు సాత్త్వికాహారమును భుజించి తామసపదార్థములు తినుటవలన నావలింతలును, ఎక్కిళ్లును వచ్చును గనుక నవిరాకుండ

విమోహనం। శాంతికంపౌష్టికంవశ్యం సాధయేచ్ఛంకరోదితం॥

తా. హృదయకమలకర్ణికను ధ్యానముచేయుచు స్థిరచిత్తముతో యోజింపవలయును. శత్రూచ్చాటన మారణములందును పౌష్టికమందును సిద్ధినిపొందును. పురుషులను స్త్రీలను మోహింపజేయుట, విద్వేషము, శాంతికము, పౌష్టికము, వశ్యము, ఈక్రియలను సూర్యనాడిప్రవహించుకాలమునందు జేయవలయునని సాక్షాత్ శంకరునిచేత జెప్పబడినది.

శ్లో॥ భ్రువోర్మధ్యేద్విపత్రేచ దక్షవాహేనసాధయేత్। క్షుద్రవిద్యా
మహావిద్యా మోక్షకౌతూహలానిచ। యస్యమంత్రస్యయద్ధ్యా
నం ధ్యాయేత్ స్థానగతంబుధః। అథవాసర్వమంత్రాణాం ధ్యానం
సిద్ధికరంశృణు॥

తా. క్షుద్రవిద్య, మహావిద్య, మోక్షము, వినోదము, ఈవిద్యలలో నేమంత్రమునకే ధ్యానముచెప్పబడియున్నదో యాయాస్థానమునకు నాయామంత్రధ్యానములను కుంభకమునందుగాని రేచకపూరకములందుగాని లేదా దక్షిణనిశ్వాసమనగా సూర్యనాడియందుగాని చేయవలయును. లేదా సమస్తమంత్రములకు ధ్యానము సిద్ధికరమైయున్నది. వినుము.

శ్లో॥ కక్షంబిందుగతంధ్యాత్వా ప్రాణశక్తిసముత్థితం। శుద్ధస్ఫటికసం
కాశం శాంతికేపౌష్టికేశుభే। సారస్వతేరసేమోక్షే ఖేచరత్వేరసా
తలే। సారక్తాసర్వవశ్యేషు స్తంభనేమోహనేపిచ। ఆకర్షణేబ్ర
హ్మవాదే కౌతుకేసిద్ధిదాయినీ॥

తా. తానుపలచిన మంత్రదేవతను బీజబిందుగతమునుగా ధ్యానించవలెను. మరియు ప్రాణముశక్తివలన నుదయించినటువంటిస్ని శుద్ధస్ఫటిక సన్నిభమైనదానిగా ధ్యానింపవలెను. శాంతికమందును, పౌష్టికమందును, శుభమందును, విద్యాలాభమందును, రసవాదమునందును, మోక్షమందును, ఆకాశగమనమందును, భూలోక అధోలోకగమనమందును, నుపయోగించును. ఆదేవత రక్తవర్ణముగలదై సర్వవశ్యములందును స్తంభనమోహనములందును ఆకర్షణమందును బ్రహ్మవాదమందును, వినోదవిద్యలయందును సిద్ధినిచ్చును.

శ్లో॥ పీతాతూచ్చాటనేద్వేషే. కృష్ణామారణకర్మణి॥



తా. ఉచ్చాటనద్వేషములందు పచ్చని వర్ణముగలదానినిగాను మారణకర్మయందు నల్లనిరూపముగలదానినిగాను ధ్యానింపవలయును.

శ్లో॥ ఏవంధ్యాత్వాజపంకుర్యాన్మానసోపాంశువాచికం।
శాంతికేపౌష్టికేమోక్షే మానసంజపమాచరేత్।
వశ్యాకృష్టావుపాంశుస్యాద్వాచికంక్షుద్రకర్మణి॥

తా. ఈలాగున ధ్యానముచేసి మానసము, ఉపాంశు, వాచికము నని మూడు విధములుగా జపముచేయవలయును. శాంతిక పౌష్టిక మోక్షములందు మానసిక జపము చేయవలయును. వశ్యాకర్షణములందు ఉపాంశుజపము చేయవలయును. క్షుద్రకర్మయందు అందరికి వినబడునట్లు నోటపలుకవలయును.

శ్లో॥ శనైశ్శనైస్సువిస్పష్టం నద్రుతంనవిలంబితం।
జపంసప్రణవంకుర్యాత్సర్వకార్యార్థసిద్ధయే॥

తా. మెల్లమెల్లగా మిక్కిలి స్పష్టముగా తొందరలేకుండానున్న ఆలస్యము లేకుండగనున్న, ఓంకారసహితముగ ప్రతిమంత్రము ప్రతికర్మసిద్ధించుటకును జపము చేయవలయును.

శ్లో॥ జపప్రారంభకాలేతు మంత్రాయార్ఘ్యంప్రదాపయేత్। నాతి
రిక్తంచనూన్యంచ జపంకుర్యాత్సునిశ్చితం। జప్తస్యచదశాంశేన
హోమంకుర్యాద్దినేదినే। అథవాలక్షపర్యంతం హోమఃకార్యో
విపశ్చితా॥

తా. జపప్రారంభకాలమందు మంత్రాధిదేవతకొరకు నర్ఘ్యమియ్యవలెను. అధికముగాకుండా తక్కువకాకుండా జపమును నియమితసంఖ్యవరకు జేయవలెను. ప్రతిరోజును జపించినమట్టులో ౧౦వ భాగము హోమముచేయవలయును. లేదా ఒకలక్షపర్యంతము అయినతరువాత హోమము చెయ్యవచ్చును.

శ్లో॥ గవ్యక్షీరాజ్యమధుభిర్వశ్యపౌష్టికకర్మణి। త్రికోణేవృత్తకోణేవా
వాయువ్యాభిముఖోహునేత్। లవంగంశ్రీఫలంజాతీ ప్రియంగు
కింశుకంతథా। పంచద్రవ్యైర్మిశ్రితంహోమం కుర్యాదాకృష్టి
కర్మణి॥

## ద్రావణము చేయు రీతి.

శ్లో॥ ద్రావణం వారుణే బీజే గ్రంథనం క్రమపోషితః। తన్మాత్రాద్యంత మాలిఖ్య శిలాకర్పూరకుంకుమైః। ఉశీరరోచనాభ్యాంచ మంత్రం సంగ్రథితం లిఖేత్। క్షీరాజ్యతోయమధుభి ర్మధ్యే తం లిఖితం క్షిపేత్। పూజనాజ్జాపనాద్ధోమా ద్రోచితస్సిద్ధిదో ధ్రువం। ద్రావితోపి నసిద్ధిశ్చే ద్బోధనా త్తత్తు కారయేత్॥

తా. ద్రావణమనగా వరుణబీజమైన (క్లీం) అనుబీజముతో క్రమముతో పోషింపబడి యనగా మంత్రమునకు సంపుటీ చేసి ఆమాత్రలాద్యంతమునందు లిఖించి మణిశిల, కర్పూరము, కుంకుమముల చేతను, వట్టివేరు, గోరోజనములతో మంత్రమును లిఖించవలయును. పాలు నెయ్యి ఉదకము తేనెలతో మధ్యలిఖించిన బీజమును నిక్షేపింపవలయును. పూజించుటవలనను జపించుటవలనను హోమమువలనను ప్రకాశింపజేయబడినదై నిశ్చయముగా సిద్ధికరమైనది. ఈప్రకారము ద్రావితము చెప్పినప్పటికిని సిద్ధికానియెడల బోధనమువలన జపము చేయవలయును.

## బోధనము వశీకరణము చేయు రీతి.

శ్లో॥ సారస్వతేన బీజేన సంపుటీకృత్య సంజపేత్। ఏవంబుద్ధో భవేత్సిద్ధో నోచేత్తర్హి వశీకురు। ఆరక్తచందనంకుష్ఠం హరిద్రామదనంశిలాం। ఏతైస్తుమంత్రమాలిఖ్య భూర్జపత్రే సుశోభనే। ధార్యం కంఠే భవేత్సిద్ధి ర్వశ్యమేతత్ప్రకీర్తితం। వశీకృతోనసిద్ధశ్చే పీడనం తస్య కారయేత్॥

తా. మంత్రమును సారస్వతబీజము చేతను సంపుటిని జేసి జపింపవలయును. సారస్వతబీజమనగా (హ్రాం) ఈప్రకారము బుద్ధుడైనవాఁడు సిద్ధుడగును. అప్పటికిని సిద్ధికానియెడల వశీకరణము చేయవలయును. వశీకరణ మేలాగనగా - రక్తచందనము, చంగల్వకోష్టు, పసుపు, ఉమ్మెత్తగంజలు, మణిశిల, ఇవన్నియు ద్రవద్రవ్యముగా జేర్చి దానితో మంత్రమును భుజపత్రముపైన వ్రాసి దానిని కంఠమున ధరించి జపము చేయగా సిద్ధియగును. దీనికి వశ్యమని పేరు. వశీకృతమైనను సిద్ధికానిపక్షమునందు పీడనమును చేయవలయును.



## పీడనము చేయు రీతి.

శ్లో॥ అధరోత్తరయోగేన యదాతు పరిజప్యతే। ధ్యాయాత దేవతం తత్వ దధరోత్తరరూపిణీ। విద్యామాదిత్యముగ్ధేతు లిఖిత్వా కస్యవాంఘ్రిణా। తథాభూతేన మంత్రేణ హోమః కార్యోదినేదినే। పీడితో లజ్జయావిష్ట సిద్ధిస్స్యాద్వాధ పోషయేత్॥

తా. ఈపైన జెప్పిన (హ్రాం) అనెడి బీజమును మంత్రమునకు ముందును చివరను సంపుటిజేసి జపము చేయవలయును. ధ్యానము చేయువాడు అడుగునను ఊర్ధ్వమునను నా బీజము వచ్చునట్లుగానే జపింపవలయును. ఈమంత్రమును శేతజిల్లేడాకుమీదను లిఖించి ఎవ్వని పాదము చేతనైనను త్రొక్కించి అట్లు పీడితమైన మంత్రముతో దినదినమును హోమము జేయవలయును. ఈలాగున పీడింపబడగా లజ్జగలిగి యంతట సిద్ధియగును. అప్పటికిని గాకున్న పక్షమునకు పోషింపవలయును.

## పోషణము జేయు రీతి

శ్లో॥ నిత్యాయాస్త్రైపురంబీజ మాద్యంతే తస్య యోజయేత్। గోక్షీరై ర్మధునాలిఖ్య విద్యాంపాణౌ విధారయేత్। పోషితోత్రి భవేత్సిద్ధో నోచేత్కార్యస్య శోషణం॥

తా. మంత్రమునకు బూర్వము త్రిపురబీజము అద్యంతములందు సంపుటిజేయవలెను. ఆవుపాలు తేనె గలిపి ఆమంత్రము నరచేతిలో వ్రాసుకొనవలయును. అందువలన పోషింపబడినదై సిద్ధించును. అట్లును గాకున్న కార్యమునకు శోషణమును జేయవలయును.

## శోషణము జేయు రీతి.

శ్లో॥ ద్వాభ్యాం ద్వాభ్యాంచ బీజాభ్యాం మంత్రైః కుర్యాద్విదర్భణం। ఏషావిద్యాగళే ధార్యా లిఖిత్వా వటభస్మనా। శోషితోపి నసిద్ధశ్చే ద్దహసీయోఽగ్నిబీజతః॥

తా. మొదట రెండు చివర రెండునుగా బీజములను సంపుటిచేసి యామంత్రమును భుజపత్రమునందు వటపత్రభస్మముతో వ్రాసి ఈమంత్రమును విద్యను కంఠమందు ధరింప

వా ॥ నరతైలం పీతాంబరవర్తికాంకృత్వా రాత్రౌ ప్రజ్వాల్యార్క వృక్షస్కన్ధే కజ్జలంకృత్వా చక్షుషీ అభ్యంజయేత్ - యంపశ్యతి సవశ్యో భవతి.

తా. నరకపాలమువలన దీసినతైలమును పసుపువర్ణముగల వస్త్రముతో వత్తిజేసి యాతైలములో ముంచి రాత్రియందు వెలిగించి జిల్లేడు చెట్టుకొమ్మను కాటుకపట్టించి ఆకాటుకనుదీసి నేత్రముల కంజనము వేసుకొని ఎవనిఁజూచునో వాడు వశ్యుడగును.

అన్యప్రకారః.

శ్లో ॥ కర్ణదంతమలంలాలా స్వరేతాక్షిమలత్రయం । నాసికోద్భవరక్తం చ చూర్ణమేతద్బలాయుతం । ఏతత్సర్వంసముద్ధృత్య గుటికాంకారయేద్బుధః । పానభోజనకే దేయా వశీకరణముత్తమం ॥

తా. చెవిలోనిగులిమి, పండ్లలోనిపాచి, నోటిలోనిచొల్లు, రెండుకన్నులపుసి, దేహమును నలిచినమన్ను, ముక్కునగారెడు రక్తము, చిన్నముత్తవపులగము, వీటిని చూర్ణము చేసి వీని నన్నిటి నొకగుటికగా జేసి పానమునందుగాని భోజనమునందుగాని యుపయోగించునటుల జేసెనేని యిది యుత్తమమయిన వశీకరణముగానున్నది.

అన్యప్రకారః.

శ్లో॥ కాకజంఘావచాకుష్ఠ మాత్మనోరుధిరం స్త్రియాః । తద్భావితం చమంజిష్ఠా తగరంగౌరసర్షపాః । శివనిర్మాల్యసంయుక్తం సమభాగానికారయేత్ । భోజ్యేపానేథవాదేయా స్త్రీణాంతు వశకారకాః । నిత్యంపురుషమిచ్ఛన్తి మృతమప్యనుగచ్ఛతి॥

తా. వెలమసంధిచెట్టువేరు, వస, చెంగల్వకోష్టు, తన యొక్కయు సాధ్య స్త్రీ యొక్కయు, రక్తములో భావనచేసిన మంజిష్ఠయు, గ్రంధితగరము, తెల్లావాలు, శివనిర్మాల్యములతో కూడా సమభాగములు చూర్ణముచేసి దానిని భోజనపదార్థములోగాని పానపదార్థములోగాని యివ్వగా స్త్రీవశ్యురాలై నిత్యము పురుషసంయోగమునుగోరుచు ఆపురుషుడు మృతుడైనను వానితోననుగమించును.

అన్యప్రకారః.

వా ॥ కృష్ణసర్పమప్యంగుళ ప్రమాణం శిరశ్ఛిత్వాస్యాస్యం సర్ష



పాదిభిః పూరయిత్వాఛాయాశుష్కంశోషయేత్ పరతస్సర్షపాన్ గ్రాహయిత్వాతాని యస్మైదీయతేసవశ్యోభవతి ॥

తా. కృష్ణసర్పమును బట్టితెచ్చి దానిశిరస్సును అంగుళప్రమాణము దిగగొట్టి దానిలో ఆవాలు మొదలైన సన్నగింజలుపోసి నిండించి దానిని నీడను బాగాఎండనిచ్చి అందలి యావాలనుదీసియుంచి ఎవనికొరకు ఆయావాలనిచ్చునో వాడు వశ్యుడగును.

అన్యప్రకారః.

వా ॥ పూగీఫలంనిర్గళిత్వా పానమార్గేనిర్గతంగృహ్య దుత్తూర రసాంతరితంకృత్వా సప్తదినానిపూజయేత్ । పునః కుంకుమచందనైరధిభావ్య యస్మైదీయతేసవశ్యో భవతి.

తా. పోకచెక్కను నమలకుండా మింగవలెను. అది మరునాడుగాని ఆమరునాటి నాడుగాని అపానమార్గముగుండా బయలుదేరివచ్చును. దానినిదీసి ఉమ్మెత్తాకు పసరులో ముంచి 7 దినములు పూజింపవలెను. తిరిగి కుంకుమచందనముల చేతను భావనచేసి ఎవనికిచ్చునో వాడు వశ్యుడై యుండును.

అన్యప్రకారః.

వా ॥ దుర్దురయుగ్మం గృహీత్వా తద్ధూమేనదాహయేత్ ।
తద్భస్మసహపానేనవశ్యకృత్ పరమోమతః ॥

తా. రెండుకప్పలను గ్రహించి వాని పొగచేత దహింపవలయును. ఆతగులబడిన భస్మమును పానములో కూడా కలిపియిచ్చినట్టయిన నిక్కలి వశ్యమును జేయును.

అన్యప్రకారః.

శ్లో ॥ అజగన్ధస్యపత్రాణి పచాకుష్ఠేనభావయేత్ । శ్మశానభస్మసంయుక్తం చూర్ణంచేత్రిషుదుర్లభం । అనేనైవతుచూర్ణేన జోటయేత్త్రిశ్చ పాదపం । పుష్పితంఫలితంచూర్ణం వృక్షాద్విలగ్నయేత్ । తత్త్వగాత్ఫలతేవృక్షో నరనారీషుకాకథా ॥

తా. వామనుచెట్టుయొక్క ఆకులను, వస, చెంగల్వకోష్టు వీనిలో భావన చేయవలయును, దానిని శ్మశానభస్మముతో కలిపినట్టయితే వానికి దుర్లభ మయినదేదియును లేదు.

మభ్యుజ్యభర్త్రాసహితాస్వపేత్ । సంప్రాప్తేమైథునీభావే పతిర్దాసోభవిష్యతి ॥

తా. ఆవనూనెతో యష్టిమధుకమును నూరవలెను. ఆ తైలమును చేతులకు బూసికొని భర్తతోగూడి నిద్రింపవలయును. పిమ్మట మైథునము కలుగగానే భర్త దాసుని వలె వశవర్తియగును.

అన్యచ్చ.

శ్లో ॥ మనశ్శిలాకుంకుమసర్షపాశ్చ తథాచకుష్ఠం సహదేవదారు। రక్తం చరక్తంపలితేనసార్థం ప్రపేషయేత్సూక్ష్మతరం మహాంతం ॥

తా. మణిశిల, కుంకుమ, ఆవాలు, చెంగల్వకోష్టు, సహదేవి వేరు, దేవదారు వేరు, ఎఱ్ఱ అనుపము చెట్టు వేరు, పారేవతము అనగా ఈడె చెట్టు వేరు, పలితముతో గలిపి నూరి మర్దింపవలెను. పిమ్మట మిక్కిలి మృదువుగా చూర్ణింపవలెను.

శ్లో ॥ ప్రస్నాతపూర్వాభిముఖోऽభిభూత్వా సంస్మృత్యలక్ష్మీంచరుకేణ పూజ్యా । తతఃప్రకుర్యాత్తిలకంలలాటే వామాచ్చహస్తాచ్చతురంగులీభిః । పుంద్దృష్టిమాత్రేణ భవేత్సకాంతా దాసాతిదాసశ్చ కిమత్రచిత్రం ॥

తా. స్నానముచేసి తూర్పునకభిముఖురాలై లక్ష్మిని సంస్మరించి చరువుచేత పూజించి పిమ్మట లలాటమందు తిలకముంచి (ఎడమచేయిపలన నాలుగంగుళములచేతను తిలకముంచవలెను) ఆకాంత పురుషుని చూచినమాత్రముచేతను దాసానుదాసుడగును. ఇం దేమి చిత్రమున్నది.

అథ లింగలేపాధికారః.

శ్లో ॥ బృహతీఫలమూలాని పిప్పలీమరిచానిచ । తయారోచనయాసార్థం లింగలేపోత్తమోమతః ॥ ౧ ॥ నిశ్చైవస్త్రీజగత్కర్షం నామ్నాస్త్రీ హృదయాంకుశం। మోహనంశస్త్రమేతద్ధి మదనస్యస్మృతంబుధైః ॥ ౨ ॥ కుష్ఠంచధాతకీపుష్పం మరిచానివచాతథా । అనేనలింగమాలిప్య కృత్వాస్నంశ్యామాం వశంనయేత్ ॥ ౩ ॥ తాసాంచిత్తహరో



వ్యైషా మృతమప్యనుగచ్ఛతి । వివశాభక్తిభావేన పశ్చాత్సర్వం ప్రయచ్ఛతి ॥ ౪ ॥ పంచరక్తానిసంగృహ్య శుభానిచయథేచ్ఛయా। సర్వాణిసమభాగాని ప్రియంగుంచాపితత్సమం । నాగరందశభాగేన లేపఃకాంతావశంకరః ॥ ౫ ॥ దేవదారుపచాకుష్ఠం చతుర్థం విశ్వభేజనం। అమ్లబీజరసైర్యుక్తం గౌరీశ్యామావశంకరం॥ ౬ ॥ హరిద్రాబృహతీమూలం భద్రముస్తంతథోత్పలం। విడంగంకృష్ణం వైరంచ సమభాగానికారయేత్ । లింగలేపోత్తమోహ్యేష రక్తవల్లీవశంకరః ॥ ౭ ॥ హరిద్రాపిప్పలీమూలం పద్మంమధుకమేవచ । ఏతానిసమభాగాని నవనీతేనపేషయేత్ । లింగలేపోత్తమోహ్యేష గౌరీప్రీతాయశంకరః ॥ ౮ ॥ కౌశికశోణితలేపాత్తే చనాద్యాపుష్టం భవేల్లిగం । తద్వశంతేజస్తంభమయః కీలకసదృశంభవేచ్చ । కౌశికంరుధిరంగృహ్య గోమూత్రేణచపేషయేత్ । వీర్యంహిస్తంభయేన్నిత్యం ప్రహరార్థంనసంశయః ॥

సర్వసాధారణమంత్రః.

ఓం ఏం హ్రీం హ్రీం శ్రీం ఫట్ స్వాహా ॥ అనేన మన్త్రేణ సర్వయోగానభిమన్త్ర్యసిద్ధిః ॥

శ్లో ॥ సింధూరనూక్షీకకపోతమలానిపిష్ట్వా లింగం విలిప్యరమతే తరుణీంనవోఢాం । శాంతింనయాతిపురుషో మనసాపినూనం దాసీభవేదితి మనోహరదివ్యమూర్తిః ॥ ౧ ॥ పుష్పైరుద్రజటామూలం ముఖస్థంకారయేద్బుధః । తాంబూలాదప్రదాతవ్యం వశ్యాభవతినిశ్చితం । తథైవపాటలీమూలం తాంబూలేనతువశ్యకృత్ ॥ ౨ ॥ నాగపుష్పంప్రియంగుంచ తగరంపద్మకేశరం। జటామాంసీసమం నీత్వా చూర్ణయేన్మంత్రవిత్తమః । స్యాద్గంధూపయతేతేన భజతేకామవల్లిప్రియః ॥ ౩ ॥

తా. సహదేవి చెట్టును వేరు సహితముగా సంగ్రహించి నీడను ఎండింపవలెను. దానిని చూర్ణము చేసి తాంబూలములో నెవ్వరికిచ్చినను వశులగుదురు.

శ్లో॥ రోచనాసహదేవీభ్యాం తిలకో లోకవశ్యకృత్ । గృహీత్వోదుంబరంమూలం లలాటే తిలకంకృతం । ప్రియోభవతి సర్వేషాం దృష్టిమాత్రేనసంశయః। తాంబూలేనప్రదాతవ్యం సర్వలోకవశంకరం॥

తా. గోరోజనము, సహదేవి వేరు, వీనిని తిలకము పెట్టుకొనగా సర్వలోక వశంకరము మేడిచెట్టు వేరును గ్రహించి లలాటమందు తిలకము గ్రహింపగా సమస్తమయినవారికి ప్రియుండై యొప్పును. ఈ చూర్ణమును తాంబూలమున నిచ్చిన సర్వలోకవశ్యము.

శ్లో॥ దేవదానీచ సిద్ధార్థం గుటికాం కారయేద్బుధః ।
ముఖేనిక్షిప్య సర్వేషాం సర్వలోక వశంకరః ॥

తా. దేవదానివేరున్ను తెల్లావాలున్ను గుటికను చేసి మంత్రవేత్తయయిన వాడు తన నోటియందుంచుకొనగా అందరును స్వాధీనులగుదురు.

శ్లో॥ కుంకుమం తగరం కుష్ఠం హరితాళం మనశ్శిలాం ।
అనామికాయా రక్తేన తిలకో సర్వవశ్యకృత్ ॥

తా. కుంకుమ, గ్రంథితగరము, చెంగల్వకోష్టు, అరిదళము, మణిశిల వీనిని అనామికా రక్తముతో తిలకము పెట్టుకొనగా సర్వజనవశ్యమగును.

శ్లో॥ గోరోచనాం పద్మపత్రం ప్రియంగుం రక్తచందనం ।
ఏకీకృత్యాంజయే న్నేత్రే సర్వలోక వశంకరం॥

తా. గోరోజనము, తామరాకు, ప్రేంకణము, రక్తచందనము, వీని నేకముగా చూర్ణము చేసి సన్నని చూర్ణముతో నేత్రములకు అంటించితే సమస్తజనులు వశ్యులగుదురు.

శ్లో॥ గృహీత్వా శ్వేతగుంజాంతు ఛాయాశుష్కంతు కారయేత్ ।
కపిలాపయసార్ధేన తిలకో లోకవశ్యకృత్ ॥

తా. తెల్లగురిగింజను దెచ్చి నల్లావుపాలతో నూరి నీడ నెండించి తిలకము పెట్టుకొనగా లోకము వశ్యమైయుండును.

శ్లో॥ శ్వేతదూర్వాంగృహీత్వాతు కపిలాదుగ్ధేపేషయేత్ ।
లేపమాత్రేశరీరాణాం సర్వలోకవశంకరం ॥



తా. తెల్లగరికను దెచ్చి నల్లావుపాలతో నూరి తన శరీరమునను పూసికొనగా సర్వలోకవశం బగును.

శ్లో॥ శ్వేతమర్కం గృహీత్వాతు ఛాయాశుష్కంతు కారయేత్ ।
కపిలాపయసార్ధేన తిలకో సర్వవశ్యకృత్ ॥

తా. తెల్లజిల్లేడువేరును దెచ్చి నల్లావుపాలతో నూరి నీడ నెండించవలెను. దానితో తిలకము పెట్టుకోగా సమస్తలోకమున్ను స్వాధీనమగును.

శ్లో॥ బిల్వపత్రాణిసంగృహ్య మాతులుంగంతథైవచ ।
అజాదుగ్ధేనసంపేష్య తిలకో లోకవశ్యకృత్ ॥

తా. మారేడుదళములు మాదీఫలపు చిగుళ్లు వీనిని మేకపాలతో నూరి తిలకము పెట్టుకొనగా సకలజనులు వశ్యులగుదురు.

శ్లో॥ కుమారీ కందమాదాయ విజయా బీజసంయుతం ।
తిలకం క్రియతే భావే లోకవశ్యకరం పరం ॥

తా. కలబంద దుంపరసముతో తక్కిలిగింజలను నూరి ముఖమున తిలకము పెట్టుకొనగా సర్వజనులు స్వాధీనులగుదురు.

శ్లో॥ హరితాళమశ్వగంధాం సింధూరంకదళీరసం।
తిలకం క్రియతే ఫాలే సర్వలోక వశంకరం ॥

తా. అర్దళము, పెన్నేరుదుంప, గంగసిందూరము, లేక రససిందూరము, అరటి దుంపరసముతో నూరి తిలకము పెట్టుకోగా సర్వజనవశ్యమగును.

శ్లో॥ అపామార్గస్య బీజాని ఛాగీదుగ్ధేనపేషయేత్ ।
లేపమాత్రేశరీరాణాం సర్వలోకవశంకరం ॥

తా. ఉత్తరేణుబీజములను మేకపాలతో నూరి దానిని శరీరమునకు బట్టించుకొనగా సకలజనులు తాను జెప్పినమాటనుబట్టి నడతురు.

శ్లో॥ హరితాళంతులసీపత్రం కపిలాదుగ్ధేపేషయేత్ ।
అనేనతిలకంఫాలే సర్వలోకవశంకరం ॥

తా. అర్దళము, తులసిఆకు వీటిని నల్ల ఆవుపాలతో నూరి ఫాలప్రదేశమునందు తిలకము పెట్టుకొనగా సర్వజనవశంకరం బగును.

మంత్రః.

ఓం నమః కామాఖ్యాదేవి అముకీం మేవశంకురుస్వాహా ॥ అష్టోత్తరశతజపేనసిద్ధిః ॥

అథ రాజవశీకరణం.

శ్లో ॥ (ఈశ్వరఉవాచ) హరితాళంఅశ్వగంధా కర్పూరంచమనశ్శిలా।
అజాక్షీరేణతిలకం రాజవశ్యకరంపరం ॥

తా. అర్దళము, పెన్నేరుదుంప, కర్పూరము, మణిశిల, పీనిని మేకపాలతో నరగదీసి తిలకముపెట్టుకుంటే రాజవశ్యము కాగలదు.

శ్లో ॥ గృహీత్వాసుదర్శనామూలం పుష్యనక్షత్రవాసరే।
కర్పూరంతులసీపత్రం పేషయేల్లిప్తవస్త్రకే ॥

తా. దూసరివేరును పుష్యమీ నక్షత్ర యుక్త గురువారమునాడు గ్రహించి (లేదా గురువారము కాకపోయినను పుష్యమీ నక్షత్రమునాడు గ్రహించి) చూర్ణము చేసి దానిని కర్పూరము, తులసిదళము న్ను పూసిన వస్త్రమందు వస్త్రగాలితము చేసి యుండవలెను.

శ్లో ॥ విష్ణుక్రాంతానిబీజాని తైలంప్రజ్వాల్యదీపకే।
కజ్జలంపాతయేద్రాత్రౌ శుచిపూర్వస్సమాహితః।
కజ్జలేనాంజయేన్నేత్రే రాజవశ్యకరంపరం ॥

తా. విష్ణుక్రాంతబీజములతో దీసిన తైలమును దీపము వెలిగించి రాత్రి తెల్లవారులను కాటుకపట్టియుంచి ఆకాటుకతో నేత్రములను ధరింపగా నిక్కిలి రాజవశ్యమగును. విష్ణుక్రాంత బీజములను తిలతైలములో వేసి ఆతైలమును దీపము వెలిగించి యనియు, దూది వత్తిచేయునపుడు విష్ణుక్రాంతబీజములుపోసి వత్తిచేసి ఆవత్తిని దూది వత్తితో వెలిగించిన దీపమునబట్టిన కాటుకను ధరింపగా రాజవశ్యమనియు కొందరి మతమై యున్నది.

శ్లో ॥ చక్రవర్తీభవేద్వశ్య శ్చాన్యలోకేషుకాకథా।
అపామార్గస్యబీజాని గృహీత్వాపుష్యభాస్కరే।
ఖానేపానేప్రదాతవ్యం రాజవశ్యకరంపరం ॥



తా. ఉత్తరేణు విత్తులను పుష్యనక్షత్రయుక్తమగు నాదివారము రోజున గ్రహించితెచ్చి అవి చూర్ణముచేసి దానిని భోజనపదార్థములోగాని పానపదార్థములో గాని యిచ్చినట్టయిన చక్రవర్తియైనను వశ్యుడై వర్తించును.

మంత్రస్తు.

ఓం నమో భాస్కరాయ త్రిలోకాత్మనే అముకమహీతంమే వశీకురు కురుస్వాహా ॥ అష్టోత్తరశతజపేనసిద్ధిః ॥

సర్వజన వశీకరణం.

శ్లో ॥ (కామరత్నే) వర్ణానాముత్తమంవర్ణ మత న్తస్థంతథైవచ।
ఓంకారశిరసాచాపి ఓంకారశిరసంతథా।
అధోభాగేచరేఫంచ దత్వామన్త్రంసముద్ధరేత్ ।
నిరామిషాన్నభోక్తాచ జప్తవ్యోమంత్రఏవచ ॥

తా. అన్ని యక్షరములలో నుత్తమమయిన యోంకారమును ప్రారంభమందును నంతమునందునుజేర్చి క్రింద క్రారావడియుంచి మంత్రము నుద్ధరింపవలెను. మంత్రోపాసనచేయు దినములందు మాంసవర్జితముగా భోజనముచేయవలెను.

క్రీం క్రీం అనేనమన్త్రేణ.

తా. ఈయక్షరములుగల యీమంత్రము చేతను.

శ్లో॥ అసాధ్యమపిరాజానం పుత్రమిత్రాశ్చబాంధవాన్ ।
యేయేగోత్రేసముత్పన్నా పశవోయేచసర్వతః।
తేసర్వేవశతాంయాతి సహస్రార్ధస్యజాపనాత్ ॥

తా. అసాధ్యుడయినరాజును, పుత్రులను, మిత్రులను, బంధువులను, ఇంకా తన గోత్రమునందుబుట్టినవారిని, పశువులను సయితము నీమంత్రము నైదునూర్లు జపముచేయుటవలన వశపరచుకొనవచ్చును.

శ్లో ॥ స్పృష్ట్వాదృష్ట్వాచయేసాధ్యా గృహీత్వానామతస్యవై ।
ఇత్యాదికంచ సర్వంచ మన్త్రింభక్త్యాగురోస్తదా।
సిధ్యన్తి సర్వకార్యాణి చాన్యథాఽసిద్ధిభాగ్భవేత్ ॥

తా. ఈమంత్ర మిరువదివేలు జపింపగా సిద్ధియగును.

శ్లో॥ అపామార్గస్యమూలంతు పేషయేద్రోచనేనతు।
లలాటేతిలకంకృత్వా వశీకుర్యాజ్జగత్త్రయం॥

మంత్రము.

ఓం నమః కోదండ శరవిజాలిని మాలిని సర్వలోకవశంకరి స్వాహా॥ ఇమంమంత్రం ఉక్తయోగస్యాష్టోత్తర సహస్రజపేసిద్ధిః॥

తా. ఉత్తరేణువేరును గోరోచనములో కల్పి మర్దనచేసి ఈ క్రిందిమంత్రముతో నభిమంత్రించి లలాటమునందు తిలకముగాధరించుకొనిన ముల్లోకములును స్వాధీనమగును "ఓం...స్వాహా" అను మంత్రమును ౧౦౦౮ సార్లు జపింపగా సిద్ధియగును.

శ్లో॥ కృష్ణపక్షేచతుర్దస్యా మష్టమ్యాంవా ఉపోషితః। బలిందత్వాసము ద్ధృత్యసహదేవీంసు చూర్ణయేత్। తాంబూలేనతు తచ్చూర్ణం దత్తంవశకరంధృవం। స్నానేలేపేచతచ్చూర్ణం యోజ్యం వశ్య కరంభవేత్। రోచనాసహదేవీభ్యాం తిలకం లోకవశ్యకృత్।ముఖే క్షిప్త్వాచ తాంబూలం కట్యాంబధ్వాచ కామయేత్। యానారీ సాభవేత్తస్యా మంత్రయోగేనకథ్యతే॥

తా. కృష్ణపక్ష చతుర్దశినాఁడుగాని యష్టమినాఁడుగాని ఉపవాసముండి బలియిచ్చి సహదేవివృక్షమును పెల్లగించి సమూలముగా చూర్ణముచేసి ఆ చూర్ణమును తాంబూలములో కలిపియిచ్చినయెడల నిశ్చయముగా వశ్యముకాగలదు. తలఁటద్దునప్పుడు కుంకుడుకాయ మొదలగు రసములోవేసిరుద్దుచు శరీరమునకు నలుగుబెట్టునప్పుడు నలుగుపిండిలో కలిపి నలుగుపెట్టినచో వశ్యమగును. గోరోచన సహదేవిచూర్ణములతో తిలకంబుపెట్టుకొనగా సకలజనవశ్యమగును.

మంత్రము.

ఓం నమోభగవతి మాతంగేశ్వరి సర్వముఖరఞ్జని సర్వేషాం మహామాయే మాతఙ్గె కుమారికే లహలహజిహ్వే సర్వలోకవశంకరి స్వాహా॥ సహస్రంజప్త్వా ఉక్తయోగానాం సిద్ధిః॥



తా. ఈమంత్రము వేయిసార్లుజపింపఁగా సిద్ధియగును.

శ్లో॥ శ్వేతాపరాజితామూలం చంద్రగ్రస్తే సముద్ధృతం। అంజిత్వా క్షీనరక్తేన వశీకుర్యాజ్జగత్త్రయం। తన్మూలంరోచనాయుక్తతిల కేన జగద్వశం। తన్మూలేన ప్రదాతవ్యం తాంబూలం విశ్వవశ్య కృత్। శిలాశచైతన్మూలం నారిణాతిలకేకృతే। సంభాషణేనసర్వే షాం వశీకరణముత్తమం। దృష్టమాత్రే వశంయాతి నారీవాపురు షోపివా। స్వర్ణేనవేష్టనంకృత్వా తేనైవతిలకేకృతే। గ్రాహ్యంశు క్లచతుర్దశ్యాం శ్వేతగుంజాయిమూలకం। తాంబూలేనప్రదా తవ్యం సర్వలోకవశంకరం॥

తా. తెల్ల ఈశ్వరివేరును చంద్రగ్రహణసమయమున పెల్లగించితెచ్చి దానితో నేత్రములకు అంజనము చేసిపెట్టుకొనగా జగత్తు వశ్యమైయుండును. అనగా నావేరును ఆవునేతిలోనుంచి దానిచేత నేత్రములను తుడిచికొనుట. ఆవేరే గోరోచనములో కల్పి గంధముతీసి తిలకముపెట్టుకోగా లోకమంతయు స్వాధీనమైయుండును. ఆ వేరుతో తాంబూలమిచ్చినచో విశ్వమంతయు స్వాధీనమగును. మణిశిలతో నీవేరును నీటితో గంధముతీసి తిలకముపెట్టుకుంటే సంభాషణమాత్రముచేతనే సర్వజనులు వశ్యులయ్యెదరు. ఇది యుత్తమము. ఆవేరును బంగారుతో పొదిగి దానితో తిలకముబెట్టుకొని చూచినంత మాత్రాన సర్వజనులు లోబడుదురు. శుద్ధచతుర్దశీదినంబున తెల్లగురివెందచెట్టువేరును పెల్లగించియుంచి దానిని తాంబూలములో యిచ్చినట్టయిన సర్వలోకము వశీకరమై యుండును.

ఇందుకు మంత్రము.

ఓం వక్రకిరణే శివే రక్షభయే మయాహ్యామృతం కురుకురుస్వాహా॥ ఉక్తయోగానాం సహస్రజపేనసిద్ధిః॥

తా. ఈమంత్రమును సహస్రము జపముచేయగా సిద్ధించి వెనుకజెప్పిన యోగములందు జయముగలుగ జేయును.

శ్లో॥ కృత్వాపాదచతుర్నాసానాం మలంపూగేప్రదాపయేత్। తత్పూ గంఖాద్యతేయేన యావజ్జీవంవశీభవేత్। అనేనమంత్రితంకృత్వా

తా. ఆ తెల్లజిల్లేడువేరును పుష్యమీ నక్షత్రమున మేకరక్తములో మర్దనచేసి కాటుకవలెనూరి అది కన్నులకు బెట్టుకొనినతోడనే యందరును వశ్యులగుదురు. ఇందుకు సంశయములేదు.

శ్లో॥ మూలంతుశ్రవణా బుక్షే పిండీతగరసంభవం।
సంగృహ్యాధారయేద్వశ్యం కురుతేసకలంజగత్॥

తా. పిండితగరముచెట్టుయొక్క వేరును శ్రవణనక్షత్రమునాడు సంగ్రహించి తిలకముబెట్టుకొనగా జగంబంతయు వశంబగును.

శ్లో॥ కృష్ణాపరాజితామూలం పుష్యేణోద్ధృత్యపేషయేత్।
గోమూత్రేణసమాలోడ్య కజ్జలంకారయేద్బుధః।
ధ్రువమేతేనాంజనేన వశీకుర్యాజ్జగత్త్రయం॥

తా. పుష్యమీ నక్షత్రమున నల్లయీశ్వరివేరును దెచ్చి చూర్ణించి గోమూత్రముతో మర్దించి దానివలన కాటుక దింపవలయును. ఆకాటుక నెవడు కన్నుల ధరించునో వానికి మూడులోకములును వశీకృతమగును.

శ్లో॥ పుత్రజీవకబీజంచ తిలకం రోచనాయుతం।
ప్రియోభవతిసర్వేషాం నరఃకృత్వాలలాటకే॥

తా. పుత్రజీవిగింజలను గోరోచనముతో కల్పి నూరి లలాటమందు తిలకముంచుకొనినవాడు అందరికిని యిష్టుడై నెగడును.

శ్లో॥ శ్వేతాపరాజితామూలం తథా శ్వేతజయాశ్వయోః।
నాసాగ్రేతిలకంకృత్వా వశీకుర్యాజ్జగత్త్రయం॥

తా. తెల్ల ఈశ్వరివేరును, తెల్ల బాడిసవేరును, తెల్ల పెన్నేరువేరును అరగదీసి ముక్కుచివరను తిలకముంచుకొనిన వానికి ముల్లోకములు స్వాధీనమగును.

శ్లో॥ మంజిష్ఠాకుష్టకైఃకృత్వా లలాటేఫలకేకృతజ్ఞః।
లోకాలోకంవశయతి క్షణమాత్రకేన॥

తా. మంజిష్ఠము, చెంగల్వకోష్టు, వీనితో తిలకమును నుదుటపెట్టుకొనిన కృతజ్ఞుడు లోకాలోకములను స్వాధీనపర్చుకొనును.



శ్లో॥ ఘృతంజలంచ మధుకంచ జలాంజలించ హవ్యంసమం నిజశరీరమలేనమిశ్రం। ఆలేపభక్షణవిధా తిలకేకృతేవా యోగాత్తు యావద్భువనాని వశీకరోతి॥

తా. ఆవునెయ్యి, మంచినీళ్లు, యష్టిమధుకము, లేక తేనె, వీనిని దోసెడునీళ్లలో నుంచి తనశరీరమునందలి నలచుటచేత వచ్చిన మన్నునుకల్పి దానిని వంటబూసికొనినగాని లేక తిలకముపెట్టుకొనినగాని సర్వలోకమును వశమగును.

శ్లో॥ మూలంజటీతగరమేషవిషాణికానాం పంచాంగజంనిజశరీరమలం తథైవ। ఏకీకృతానిమధునా దివసేకుజస్య కుర్వంతిశక్ర తిలకేన వశంజగంతి॥

తా. కురువేరు, జటామాంసి, గ్రంధితగరము, దుష్టుపు లేక ఒద్దిచెట్టు వీని సమూలము తెచ్చి చూర్ణముచేసి తనశరీరమునందలి చెమటవలన గలిగెడి మట్టినికూడ గలిపి మంగళవారము మొదలుపెట్టి తేనెతో గలిపి వంకరగా తిలకముబెట్టుకొనగా జగత్తులు స్వాధీనముకాగలవు.

శ్లో॥ భృంగస్యపక్షయుగళం శుకమాంసయుక్తం స్నానాదధోరుధిరకంతునిజాచ్ఛరీరాత్। ఏతానిలేపవిధినా ప్యథభక్షణాద్వా కుర్వన్తివశ్యమఖిలం జగదప్యకస్మాత్॥

తా. తుమ్మెదయొక్క రెండురెక్కలను చిలుకమాంసములో గలిపి స్నానము చేయకమునుపు తనశరీరము నుండి కొంచమురక్తమునుదీసి యివన్నియుకలిపి దీనిని వంటినిండా పూసికొనుటచేతను గాని భక్షించుటవలనగాని సమస్తజగత్తును ఆకస్మాత్తుగా వశ్యమగును.

శ్లో॥ తాళీశకుష్ఠతగరైః పరిలిప్యవర్తిం సిద్ధార్థతైలసహితాం దృఢపట్టవస్త్రాం। పుంసఃకపాలఫలకే వినిపాతితంచ తేనాంజనేనవశతాం కిలయాతిలోకః॥

తా. దిట్టమైన చిక్కని పట్టుగుడ్డమీదను తాళీశపత్రి, చెంగల్వకోష్టు, గ్రంధితగరము, వీనిని చూర్ణముచేసినచూర్ణమును తెల్లఆవాలనూనెతో గలిపి రాచి పురుషునికపాలమునకు కాటుకపట్టించి యాయంజనమును ధరించిన లోకము వశ్యమగును.

శ్లో ॥ స్వశోణితంరోచనయా తిలకం పతివశ్యకృత్ ।
చిత్రకస్యతుపుష్పాణి మధుయుక్తానికారయేత్ ।
అన్నేపానేప్రదాతవ్యం పతివశ్యకరంభవేత్ ॥

తా. తనశోణితమును గోరోచనముతో కల్పి తిలకము పెట్టుకుంటే పతి స్వాధీనుడగును. చిత్రమూలపుష్పములు తేనెతో కల్పి అన్నపానములందు పతికియిచ్చెనేని పతి స్వాధీనుడైయుండును.

శ్లో ॥ సర్జపత్రంచమధునా యోనిలేపేపతిర్వశః ।
జలౌకసాంముఖేదేయం శంబూశంఖాదిచూర్ణకం ।
తచ్చూర్ణంతుసమాగృహ్య తాంబూలేనసమాయుతం ।
దాతవ్యంస్వామినేభోక్తుం వశోభవతినాన్యథా ॥

తా. మద్దిచిగురు తేనెతో నూరి యోనికిరాచుకొని పతితో సంభోగించిన వశ్యుడగును. నత్తగుల్లలు శంఖము మొదలైనవానిని చూర్ణముచేసి చేపనోటియందుంచి ఆ చూర్ణమును తిరుగాదీసికొని తాంబూలములోనిసున్నముతో భర్తకిచ్చిన వశుడై చెప్పిన ప్రకారము నడచుకొనుచుండును. ఇది తప్పక జరుగును.

శ్లో ॥ గోరోచనానలదకుంకుమభావితాయాః తస్యాస్సదైవకురుతేతిలకం
వశిత్వం । వాత్స్యాయనేనబహుధా ప్రమదాజనానాం సౌభాగ్య
కృత్యసమయే ప్రకటీకృతోసౌ ॥

తా. గోరోచనము, వట్టివేరు, కుంకుమపువ్వు, వీనితో నూరినట్టి వస్తువుతో ఏస్త్రీ తిలకము పెట్టుకొనునో ఆస్త్రీకి పతి వశ్యుడైయుండును. స్త్రీలయుపయోగముకొఱకు వాత్స్యాయనఋషి యనేకవిధములుగా నీయోగమును సౌభాగ్యముగలుగుటకై ప్రకటనచేసియుండెను.

శ్లో ॥ సంభోగశేషసమయే నిజకామమేఢ్రంయాకామినీస్పృశతివామ
పదాంబుజేన । తస్యాఃపతిస్సపదివిందతి దాసభావం గోణీసుతేన
కథితః కిలయోగరాజః ॥

తా. సంభోగించుసమయమునఆర్వాత శేషమునందు పతియొక్క అవయవమును తాను తన యెడమకాలితో స్పృశింపఁగా పతిస్వాధీనుడగునని గోణీసుతుడనెడిఋషి చెప్పిన యోగమైయున్నది.



(సిద్ధనాగార్జున కక్షపుటే)

సర్వజన వశీకరణం.

శ్లో ॥ ఏకచిత్తస్థితోమంత్రీ మంత్రంజప్త్వాయుతద్వయం ।
తతఃక్షోభయతేలోకాన్ దర్శనాదేవసాధకః ॥

తా. మంత్రవేత్తయైన సాధకుడు యుక్తమంత్రమును నిరువదివేలు జపించిన తరువాత దర్శనానంతరముననే జనులకు క్షోభకరుండగును.

శ్లో ॥ విదారీవటమూలంతు జలేనసహఘర్షయేత్ ।
విభూత్యాసంయుతంమంత్రీ తిలకంలోకవశ్యకృత్ ॥

తా. నేలగుమ్మడిదుంప, మఱ్ఱివేరు, వీనిని నీటితో నరగదీసిన గంధమును విభూదిని గలిపి తిలకము పెట్టుకొనుటవలన వానిని చూచినలోకులు వశ్యులగుదురు.

శ్లో ॥ పుష్యేపునర్నవామూలం రుద్రదంతీయమూలికా। యవబీజంతథా
బధ్వా కరేసప్తాభిమంత్రితం । పూజ్యోభవతిసర్వత్ర మంత్రమ
త్రైవకథ్యతే ॥ మంత్రః ॥ "ఓం ఐంపురంక్షోభయ భగవతిగంభీర
యబ్లుంస్వాహా" ఏతన్మంత్రమయుతద్వయం జప్త్వాసిద్ధోభవతి॥

తా. పుష్యమీనక్షత్రమునందు గలిజేరువేరునున్న ఎఱ్ఱఅగిసెవేరునున్న యవబీజమునున్న ఈ పంచ్యాయము లభిమంత్రించి చేతికికట్టుకొనిన సర్వత్రపూజనీయుండగును. "ఓం... స్వాహా" అను మంత్రము నిరువదివేలు జపము చేయగా సిద్ధియగును.

శ్లో ॥ ఉద్భ్రాంతపత్రంమంజిష్ఠాం కకుభంతగరంసమం ।
ఖానేపానేతథాస్పర్శే దత్తేవశ్యంభవత్యలం ॥

తా. గంజాయి, మంజిష్ఠ, తెల్లమద్దిచెక్క, గ్రంధితగరము, వీనిని సమభాగములు చూర్ణముచేసి భోజనవస్తువులలో గాని పానవస్తువులలోగాని స్పర్శ చేయునపుడు గాని యివ్వగా ముఖ్యముగా వశ్యమగును.

శ్లో ॥ సింహీమూలంహరేత్పుష్యే కట్యాంబధ్వాజగత్ప్రియః ।
నిశికృష్ణచతుర్దశ్యాం మహాసీలింశ్మశానతః ।
ఉద్ధృత్యనరతైలేన అంజనేలోకవశ్యకృత్ ॥

తా. పుష్యమీ నక్షత్రమునందు నేలములక వేరును తీసి కటిప్రదేశమందు గట్టికొనఁగా జగత్తులకు ప్రియుమైనవాఁడగును. కృష్ణచతుర్దశినాటిరాత్రియందు శ్మశానమునుండి నల్లతీగచెట్టును పెల్లగించి సమూలముగా చూర్ణము చేసి నరతైలముతో అంజనము చేయగా లోకమంతయు వశ్యమగును.

శ్లో ॥ తన్మూలంస్వస్యశుక్రేణ అంజనేలోకవశ్యకృత్ ।
తన్మూలంబంధయేద్ధస్తే సర్వలోకప్రియోభవేత్ ॥

తా. ఆనల్లతీగచెట్టువేరు తనశుక్రముతో నరగదీసి కన్నులకుబూయగా లోకవశ్యమగును. ఆవేరును హస్తమునకు గట్టుకొనఁగా సర్వలోకప్రియుండగును.

శ్లో ॥ చంద్రపుష్యేసముద్ధృత్య బ్రహ్మదండీయమూలకం ।
భోజయేత్సర్వసత్వానాం వశీకరణమద్భుతం ॥

తా. పుష్యమీ నక్షత్రముతోఁగూడిన సోమవారమునాఁడు బ్రహ్మదండివేరును చూర్ణముచేసి సమస్తజంతువులకును భుజింపజేయవలయును. అవన్నియు వశ్యంబులగును.

శ్లో ॥ ఉలూకహృదయంతుల్యం కుమారీరోచనంసుధీః । అంజనంలోచనేవశ్యమానయేద్భువనత్రయం ॥ మంత్రః ॥ ఓంనమో మహాయక్షిణి అముకంమేవశమానయస్వాహా" అస్యమంత్రస్య పూర్వమేవాయుతంజప్త్వా ఉద్భ్రాంతపత్రాది సర్వేయోగాః కర్తవ్యాః। శతవార మభిమంత్ర్యసిద్ధాభవంతి ॥

తా. గుడ్లగూబయొక్క గుండెను దెచ్చి దానికి సమానముగా కలబంద గోరోజనము వీనితో లోచనమునకు నంజనము పెట్టినట్టయిన లోకములను వశపరచుకొనును. "ఓం... స్వాహా" అను మంత్రమును పదివేలుజపించగా సిద్ధియగును. ఈ మంత్రమును వెనుకజెప్పిన యుద్భ్రాంతపత్రాది సమస్తయోగములును చేయునపుడు నూరుమారు లభిమంత్రించిన అన్నియోగములందును సిద్ధులగుదురు.

శ్లో ॥ సర్వేషామేవమంత్రాణాం మంత్రధ్యానంపృథక్పృథక్ ।
ఉక్తస్థానేయథాసంఖ్య మను క్తేత్వయుతంజపేత్ ॥

తా. అన్నిమంత్రములకును మంత్రధ్యానము వేఱువేరుగానుండును. ఈ మంత్రమిన్నిపర్యాయములు జపింపవలసినదని సంఖ్య చెప్పినచోట నంతమట్టుకు జపము చేయవలయును. చెప్పనిస్థానమందు పదివేలు జపము చేయవలెనని యెఱుంగవలయును.



శ్లో ॥ మృతశీర్షేతుసంగ్రాహ్యం సురక్తకరవీరకం । నవాంగుళంకీలకంతు సప్తవారాభిమంత్రితం । యస్యనామ్నాఖనేద్భూమౌ సవశ్యోభవతిధ్రువం ॥ మంత్రః ॥ "ఓం ఐం స్వాహా" ప్రథమమయుతజపః॥

తా. నరకపాలమందు మొలిపించి పెంచిన ఎఱ్ఱగన్నేరుచెట్టు కొమ్మసంబంధమయిన మేకు ౯ అంగుళములుగల దానిని ౭ పర్యాయము లభిమంత్రించి ఎవరిపేరుతో భూమియందు పాతిపెట్టబడునో వాఁడు వశ్యుఁడగును. నిశ్చయము. ఈమంత్రము ౧౦ వేలు జపించిన సిద్ధియగును.

శ్లో ॥ అపామార్గస్యకీలంతు మూలముత్సార్యత్ర్యంగుళం । సప్తభిర్మంత్రితంయస్య గృహేక్షిప్త్వావశీభవేత్ ॥ మంత్రః ॥ "ఓం మదనకామదేవాయఫట్ స్వాహా" శతమష్టోత్తరంజప్త్వా పూర్వమేవాభవన్నరః । సిద్ధోభవతితత్సత్యం తిలకంకురుతేవశం ॥

తా. ఉత్తరేణువేరుతో మూఁడంగుళముల మేకును జేసి యీ మంత్రముతో నేడు పర్యాయము లభిమంత్రించి ఎవ్వనియింట నుంచుదురో ఆయింటి యజమానుఁడు వశుండగును. ౧౦౮ సార్లీమంత్రమును ముందుగాజపించిన సిద్ధుఁడగును. అట్టి యుత్తరేణువేరు గంధమును తిలకముగా పెట్టుకొనఁగా వశ్యుఁడగును.

శ్లో ॥ స్వయంభూకుసుమంవస్త్రే గృహీత్వాత్రిపథేదహేత్ । శనిభౌమస్యవారేవా తద్భస్మతిలకంకృతం । వశంనయతిరాజాన మన్యలోకేషుకాకథా ॥ మంత్రః ॥ "ఓన్నమోభైరవీతరే, అజ్ఞాకాలే, కమలముఖే, రాజమోహనే, ప్రజావశీకరణే, స్త్రీపురుషరంజని, లోకవశ్యమోహిని, మే, సోహం, ఓం గురూప్రసాదేన"

తా. మండూకబ్రహ్మియొక్కయు లేక మోదుగచెట్టుయొక్క పుష్పములను వస్త్రమందుగట్టుకొనివెళ్లి మూఁడుమార్గములుకలసినచోట శనివారమునాఁడుగాని మంగళవారమునాఁడుగాని వస్త్రమును పుష్పములను దహించి ఆభస్మమును తిలకము బెట్టుకొనిన ప్రభువులను వశపరచును. ఇక సామాన్యులనగా నెంత? "ఓం... సాదేన" అను మంత్రమును పదివేలు జపించిన సిద్ధియగును.

తా. గుడ్లగూబమాంసముతో కుంకుమపువ్వు, అగరు, చందనము, గోరోజనము, సమభాగములుగ జేర్చి నారి భక్ష్యమందుగాని పానమునందుగాని యిచ్చినట్టయితే జను లు వశ్యులగుదురు. స్త్రీగాని పురుషుఁడుగాని "ఓం... నమః" అను మంత్రమును వేయి సార్లు జపించగా సిద్ధియగును.

శ్లో ॥ కృతోపవాసోగృహ్ణీయా త్సమూలాంచేంద్రవారుణీం। ఉత్తరాభి ముఖేనైవ కుట్టయేత్తదుదూఖలే । తత్కల్కంత్రికటుంతుల్య మజామూత్రేణ పేషయేత్ । ఛాయాశుష్కాంవటీంకుర్యా త్తాసె వటీరక్తచందనం। ఘృష్ట్వాథస్వాంగుళీంలిప్త్వా తయాస్పృష్టే జగద్వశం॥

తా. ఒకరోజు ఉపవాసముజేసి పాపరవేరును ఉత్తరాభిముఖుఁడై దెచ్చి దానిని రోటియందుంచి ఉత్తరాభిముఖుఁడయి దంచి, ఆముద్దకుసమముగా త్రికటువులం జేర్చి మేకమూత్రముతో మర్దించి వటివటిగాజేసి నీడనెండించి ఆవటిని రక్తచందనముతో నరు గదీసి వ్రేళ్లకుబూసికొని దానితో నెవరిని ముట్టుకొనునో వాడు వశ్యుఁడగును.

శ్లో ॥ సావటీదేవదారుంచ తుల్యంచసితచందనం। జలేఘృష్ట్వావిలేపాయ దత్తంయస్యభవేద్వశః। సావటీరోచనంతుల్యం కృత్వాతోయేన పేషయేత్ । అనేనతిలకంకృత్వా సర్వత్రవిజయీభవేత్ ॥

తా. పై వటుకమునకు సమముగా దేవదారును, తెల్లగంధమును నీటితో నరుగదీసి వంటబూసుకొనుట కెవ్వరికియ్యంబడునో వాడు వశ్యుడగును. మఱియు ఆవటికిసమాన ముగా గోరోజనముకల్పి నీటితోనూరి దానితో తిలకము పెట్టుకొనగా అంతటను జయిం చినవాడగును.

---

## వశీకరణ మంత్రః.

ఓం నమః శచీ ఇంద్రాణీ సర్వవశంకరీ సర్వార్థసాధినీస్వాహా ॥ అస్య సహస్రజప్తే పూర్వయోగసిద్ధిః ॥

తా. "ఓం... స్వాహా" అనుమంత్రమును వేయి జపముచేయగా పూర్వయోగ ములకు సిద్ధికలుగును.



శ్లో ॥ కృష్ణపక్షే చతుర్దశ్యా మష్టమ్యాంవా ఉపోషితః।
బలిందత్వాసముద్ధృత్య సహదేవీంసుచూర్ణయేత్
తాంబూలేనతుతచ్చూర్ణం యోజ్యంవశ్యకరంపరం ॥

తా. కృష్ణపక్ష చతుర్దశినాడుగాని అష్టమినాడుగాని ఉపవాసముండి సహ దేవిచెట్టును పూజించి బలియిచ్చి సమూలముగా దెచ్చి చూర్ణించి వస్త్రగాళితముచేసి తాంబూలములో నివ్వగా మిక్కిలి వశంకరమగును.

శ్లో ॥ రోచనాసహదేవీభ్యాం తిలకోవశ్యకారకః।
మనశ్శిలాచతస్మాల మంజయేత్సర్వవశ్యకృత్ ॥

తా. గోరోజనము, సహదేవి, వీనితో తిలకము పెట్టుకొనగా వశ్యకారకమగును. మణిశిల సహదేవివేరు వీనితో నేత్రాంజనము పెట్టగా సర్వజనులు వశులగుదురు.

శ్లో ॥ సప్తాహంతాంబూలస్యాంతః సహదేవీంప్రయోజయేత్ ।
రాజావశమవాప్నోతి సర్వలోకేషుకాకథా ॥

తా. ఏడుదినములవరకు సహదేవి చూర్ణమును తాంబూలమధ్యమందు ప్రయో గింపగా రాజ్యమేలు రాజైనను స్వాధీనుడగును. ఇతరుల జెప్పనేల.

శ్లో ॥ శిరసాధారయేత్తచ్చ చూర్ణంసర్వత్రవశ్యకృత్ । ముఖేక్షిప్త్వా ధతస్మాలా కట్యాంబధ్వాచ కామయేత్ । యానారీసాభవేద్వశ్యా మంత్రయోగేననాన్యథా ॥ మంత్రః ॥ ఓం నమో భగవతి మా తంగేశ్వరి సర్వముఖరంజని సర్వేషాం మహామాయే మాతంగి కుమారి కేలేపే లఘులఘు వశం కురుకురుస్వాహా॥ సహస్రజప్తేన పూర్వయోగానాంసిద్ధిః ॥

తా. "ఓం... స్వాహా" అనుమంత్రమును సహస్రముజపింపగా నిదివరకు జెప్పిన యోగములన్నిటికిని సిద్ధియగును. సహదేవి వేరుచూర్ణమును శిరసావహించగా సర్వత్ర వశంకరము. ఆవేరును నోటనుంచికొనియు, కటిసూత్రమునందు గట్టియు నే స్త్రీని మోహించునో యా స్త్రీ వశ్యురాలగును. నిందుకు మంత్రసహాయ ముండనిచోడల సిద్ధింపదు.

ఇందుకు మంత్రము.

ఓం శ్వేతవర్ణేసితవాసిని, శ్వేతపర్వతనివాసిని, సర్వకార్యాణి కురుకురు అప్రతిహితే నమోనమః స్వాహా॥ ఇతి సేచనమంత్రః॥ ఈసేచన మంత్రమును ముందుగా పదివేలు జపింపవలెను.

శ్లో॥ పునః పుష్యేశుచిర్భూత్వా సోపవాసోజితేన్ద్రియః ।
ధూపదీపోపహారాద్యై ర్న్యాసంకృత్వాసముద్ధరేత్ ॥

తా. తిరిగీ పుష్యమీనక్షత్రము వచ్చినప్పు డుపవాసముజేసి జితేంద్రియుండై ధూపదీప నైవేద్యములొసంగి న్యాసముచేసి ఆ వేరును పెల్లగించవలెను.

న్యాసక్రమః.

ఓం శ్వేతహృదయాయనమః । ఓంపద్మముఖేశిరసేస్వాహా । ఓంనమః సర్వజ్ఞానమయెశిఖాయైవషట్ । ఓంనమస్సర్వశక్తిమత్యైకవచాయహుం। ఓంనమఃనేత్రత్రయాయవౌషట్ । ఓం పరమంత్రభేదనే అస్త్రాయఫట్ । సర్వాణ్యాంగాని నమోంతాదీని. ఇతి న్యాసంకృత్వా మూలమంత్రేణో త్పాటయేత్ । ఓంనమో భగవతి హ్రీం శ్వేతవాసేనమోనమః స్వాహా॥ అస్యచమూలమంత్రస్య పూర్వమేవాయుతంజపేత్ । దశాంశంహవనంకు ర్యాత్ తిలదూర్వాఘృతప్లుతం । ఏవంకృత్వాసముద్ధృత్య గుంజామూలం సుశిద్ధిదం । తన్మూలంచందనం శ్వేతం లేపస్స్యాద్వశ్యకారకః॥ తన్మూలం మధునాయుక్తం లేపస్సర్వత్రవశ్యకృత్ ॥

తా. అస్త్రాయఫట్ అనునంతవరకు నదేక్రమముగా జెప్పవలయును. ఇంతియే కాక శిరస్సుమొదలుకొని పాదములవరకు ఓంనమః శ్వేతనమః శిరసి, ఓంనమః పద్మ ముఖీనమః అని ముఖమందు అనగా నోటియందు గప్పవలెను ఓంనమః సర్వజ్ఞానమయే నమః అని హృదయమునందు అరచేయి యుంచవలయును. ఓంనమ స్సర్వశక్తిమత్యై నమః అని నాభియందును, ఓంనమోనమః గుహ్యమందును, ఓంనమః పరమంత్రభేదనే నమః జానువులందుంచవలెను. ఓంనమః సర్వరూపిణీనమః అని పాదములం దుంచవల యును. ఈమూలమంత్రమును ముందుగా పదివేలు జపముచేసి సిద్ధిబొందవలయును.



శ్లో॥ మనశ్శిలాచతన్మూలం వారిణా శ్వేతచందనం ।
ఘృష్ట్వాత త్తిలకంకుర్యా త్సర్వలోకవశంకరం॥

తా. ఆగురివింద వేరున్ను మణిశిల, మంచిగంధము, వీనిని నీళ్లతో నరగదీసి తిల కము పెట్టుకొనగా సమస్తజనులు వశ్యులగుదురు.

శ్లో॥ తన్మూలంసర్షపం శ్వేతం ప్రియంగుంచసమంసమం । చూర్ణితం మస్తకేయస్య క్షిప్త్వావశ్యకరంపరం ॥ మంత్రః ॥ ఓంనమః శ్వేతగాత్రే సర్వలోకవశంకరిదుష్టాన్ వశంకురుమేవశమానయస్వాహా॥ ఉక్తయోగా నామష్టోత్తరశతజపేనసిద్ధిః॥

తా. ఆగురివిందవేరును తెల్లఆవాలు, ప్రేంకణము, సమభాగములుగ చూర్ణించి ఎవ్వనిశిరమున నుంచిన వాడు వశ్యుడగును. ఇదివరకుజెప్పిన యోగములన్నిటికిని "ఓం ...స్వాహా" అను మంత్రమును ౧౦౮ సార్లు జపించిన సిద్ధియగును.

శ్లో॥ వాసామూలం ప్రియంగుంచ కుష్ఠైలానాగకేసరం।
శ్వేతసర్షపసంయుక్తో ధూపః సర్వవశంకరః॥

తా. అడ్డసరపువేరు, ప్రేంకణము, చెంగల్వకోష్టు, ఏలకులు, నాగకేసరములు, తెల్లఆవాలు, వీనితో గల్పిన ధూపము సర్వవశంకరమగును.

మంత్రః.

ఓంకామినిమాధవినమః । అనేనధూపమభిమన్త్రయేత్ । అథా నేనమంత్రేణ శత మభిమంత్రితం పుష్పంయస్యదీయతే యస్యనామ్నాని త్యంసప్తరాగానమన్నం భుజ్యతే సప్తదినేన సవశ్యోభవతి ॥ ఓం కటంకట ఘోరరూపిణి ఠఃఠః॥ అస్యమంత్రస్య ఉక్తసిద్ధిశ్చ పూర్వమంత్రవత్ ॥

తా. "ఓం...నమః" అను మంత్రము చేతను ధూపము నభిమంత్రింప వల యును. ఈమంత్రము చేత నూరుసార్లభిమంత్రించిన పుష్పమును ఎవనికిత్తురో ఎవని పేరుచెప్పుచు దినదిన మేడుదినములు ఏడుముద్దల నెవ్వడు నన్నమును దినునో వాడు వానికి వశ్యుడగును.

శ్లో॥ మన్త్రలక్షమిదంజప్త్వా భూతనాథప్రసిధ్యతి । ఖంభూపాతాళభూతానిస్మరణాత్కురుతేవశం॥ మంత్రః॥ ఓం నమోభూతనాథాయ సమస్త భువనభూతాని సాధయహుం॥

తా. "ఓం...యహుం" అను మంత్రమును లక్షజపించినవాడు భూతముల కధిపతియగును. అందువలన నాకాశమందును, భూమియందును, పాతాళమందును గల భూతము లన్నియును స్వాధీనము లై తలచుకున్నప్పు డల్లవచ్చి తీని కార్యము నెరవేర్చును.

ఇతి సర్వవశీకరణం.

## అథ రాజవశ్యమాహ.

శ్లో॥ కుంకుమంచందనంచైవ రోచనం శశిమిశ్రితం। గవాక్షీరేణతిలకం రాజవశ్యకరంపరం॥ మంత్రః॥ ఓం క్లీం సః అముకం మేవశంకురు కురుస్వాహా॥ పూర్వమేవ సహస్రంజప్త్వా తతోఽనేన మంత్రేణసప్తాభిమన్త్రితంపూర్వతిలకంకుర్యాత్॥

తా. కుంకుమము, చందనము, గోరోజనము, కర్పూరము, ఇవి ఆవుపాలతో నూరి తిలకము పెట్టుకొనగా రాజవశీకరణ మగును. అందుకు "ఓం...స్వాహా" అను మంత్రమును ముందుగా సహస్రము జపించియుండి తిలకమును ధరించునపు డేడుమారు లభిమంత్రింపవలయును.

శ్లో॥ చక్రమర్దస్యమూలంతు హస్తర్క్షేతు సముద్ధరేత్। రాజద్వారేథ వేత్యూజ్యో హస్తేబధ్వాచవాదజిత్॥మంత్రః॥ఓంసుకర్శనాయ హుం ఫట్ స్వాహా॥ పూర్వమేవ సహస్రజపేసిద్ధిః॥

తా. హస్తానక్షత్రసమయమున తగిలిసె చెట్టువేరును పెల్లగించి దానిని హస్తమందు గట్టుకొనిన రాజసభయందు పూజ్యుడగును. మరియు వాదములో జయించును.

శ్లో॥ పూర్వమేవాయుతంజప్త్వా చండమంత్రస్యసిద్ధయే । తతోహ్యౌషధయోగాయ కురుసప్తాభిమంత్రితం। సిధ్యంతే సర్వకర్మాణి పూర్వమేవ ప్రభావతః॥మంత్రః॥ ఓం హ్రీంరక్తచాముండే కురుకురు అముకం మే వశమానయ స్వాహా॥ అయంచండమంత్రః సర్వసిద్ధో భవతి॥



తా. "ఓం...స్వాహా" అను చండమంత్రమును సిద్ధికొరకు పదివేలు జపించి తర్వాతను ఔషధయోగములకొరకు నేడు పర్యాయము లభిమంత్రించి యిచ్చిన సమస్త కర్మలు సిద్ధిపొందగలవు. ఇదే చండమంత్రము. అన్నిటికిని సిద్ధికరమైనది.

శ్లో॥ మంజిష్ఠాకుంకుమంచైవ అజామోదాకుమారికా। చితాభస్మస్వరక్తంచ స్వరేతేనమారయేత్ । పుష్యేణవటికాంకృత్వా భక్షేపానేచదాపయేత్ । స్పృష్టేవారాజవశ్యంస్యాశ్చండమంత్రప్రభావతః॥

తా. మంజిష్ట, కుంకుమను, వాముము, కలబంద, శ్మశానభస్మము, తనరక్తము రేతస్సుతో నానించి యుండి పుష్యమీనక్షత్రమునందు వటికలుగాజేసి రాజునకు భక్ష్యపదార్థములందుగాని పానపదార్థములందుగాని యిప్పించవలెను. తర్వాత రాజును స్పృశించినమాత్రాన వశ్యుడగును. ఇది చండమంత్రముయొక్క ప్రభావము.

శ్లో॥ శ్వేతాపరాజితామూలం చంద్రగ్రహణఉద్ధృతం।
ప్రభూణాంభోజనేదేయం చండమంత్రాద్వశంకరం॥

తా. తెల్లపోఖింద వేరును చంద్రగ్రహణ సమయమున పెల్లగించి చూర్ణము చేసి ప్రభువులకు భోజనసమయమందు పుచ్చుకునేటట్టు చేయవలయును. ఇచ్చునప్పుడు చండమంత్రముతో నభిమంత్రించి యివ్వవలయును. రాజు వశంకరుం డగును.

శ్లో॥ ఉత్తరాయాంసమాదాయ ప్రాతరశ్వత్థబద్ధకం।
కరేబధ్వాతుసర్వత్ర రాజద్వారేజయావహం॥

తా. ఉత్తరానక్షత్రమందు ప్రాతఃకాలంబున రావిబదనికను దెచ్చి చేతకట్టుకొనగా రాజద్వారమందు జయము గలుగును.

శ్లో॥ ధాత్రీబద్ధంభరణ్యాంతు విశాఖామామ్రబద్ధకం।
పూర్వఫల్గునీనక్షత్రే గ్రాహ్యందాడింబబద్ధకం।
కరేబధ్వాభవేద్వశ్యో యదిరాజాపురందరః॥

తా. భరణీనక్షత్రమునాడు ఉశిరికబదనికను, విశాఖానక్షత్రమున మామిడిబదనికను, పుబ్బానక్షత్రమున దానిమ్మబదనికను దెచ్చి చేతికి కట్టుకొనగా ఇంద్రుండంతటి రాజైనను స్వాధీనుడగును.

శ్లో॥ ఆశ్లేషాయాంగృహీత్వాతు నాగకేసరబద్ధకం।
కరేబధ్వాభవేద్వశ్యో యోరాజాపృథివీపతిః॥

ఏతాః సర్వప్రయోగాంశ్చ చండమంత్రేణ యోజయేత్ । శతమష్టోత్తరం జప్త్వా తతస్సిద్ధో భవత్యలం ॥ ౧౬ ॥ మార్గశీర్షేతుపూర్ణాయాం శిఖమూలం సముద్ధరేత్ । మంత్రేణ దాపయేత్ స్త్రీణాం భోజనే స్త్రీవశంకరం । మంత్రేణ చండమంత్రేణ ॥ ౧౭ ॥ శ్వేతగుంజాభవం మంత్రే మూలం పంచ మలాన్వితం । భక్ష్యే పానే చ దాతవ్యం వశ్యే వామా వశంకరం ॥ ౧౮ ॥ ప్రాతస్స్వదంతం ప్రక్షాళ్య సప్తవారాభిమంత్రితం । యస్య నామ్నా పిబేత్తోయం సా వామా వశగా భవేత్ ॥ మంత్రః ॥ ఓం నమః క్షిప్రం కామినీం అముకీం మే వశమానయ హుంఫట్ స్వాహా ॥ ౨౦ ॥ అన్యోన్యం మేలయేల్లింగం యా నారీ వీక్షతేచిరం । హాకారాంతం జపేత్తావత్సా నారీ వశగా భవేత్ । నాగపుష్పం ప్రియంగుంచ తగరం పద్మకేసరం । వచా మాంసీం సమానీయ చూర్ణయేన్మంత్రవిత్తమః । స్వాంగం తు ధూపయేత్తేన భజంతే కామవత్స్త్రియః ॥ మంత్రః ॥ ఓం మూలి మూలి మహామూలి రక్ష రక్ష సర్వాసాం క్షేత్రయేభ్యోపరేభ్యస్స్వాహా ॥ ౨౧ ॥ జిహ్వామలం దంతమలం నాసాకర్ణమలం తథా । సురాపానే ప్రదాతవ్యం వశీకరణముద్భుతం ॥ ॥ మంత్రః ॥ ఓం నమః సర్వాయై నమః సర్వాస్యై చ అముకీం మే వశమానయ స్వాహా ॥ ౨౨ ॥ హాట్యాలకస్య మంత్రేణ పుష్పం సప్తాభిమంత్రితం । ఫలం హాసీయతే హైశ్యో సమ్యగ్వశ్యకరం పరం ॥ మంత్రః ॥ ఓం నమో హాచాట పథపథ హిటిహిటి ద్రావహి స్వాహా ॥ ౨౩ ॥ అపామార్గస్య మధ్యే తు చతురంగుళ కీలకం । సప్తాభిమంత్రితం గ్రాహ్యం క్షిపేద్వేశ్యా గృహే వశా ॥ మంత్రః ॥ ఓం ద్రాపిణీస్వాహా ఓం హామిలీస్వాహా ॥ ౨౪ ॥ ఉలూకనేత్రమాంసంచ చందనం చైవరోచనం । కుంకుమం మత్స్యతైలంచ దేహాభ్యంగాద్వశాః స్త్రియః ॥ మంత్రః ॥ ఓం హ్రీం హ్రీం ప్లం ప్లం ఫట్ నమః ॥ ౨౫ ॥ విధినా కృకలాసస్య పాదం సంగృహ్య దక్షిణం । వేష్టసిరతికా లేతు ముఖస్థం నాయికా వశాః । తస్యైవ వామనేత్రేణ మధుతైలేన చాంజయేత్ ।



యాం పశ్యతి సరోమత్తాం వామా సా తత్క్షణాద్వశా ॥ మంత్రః ॥ ఓం ఆనంద బ్రహ్మస్వాహా । ఓం హ్రీం క్లీం ప్లాం కాలికపాలీ స్వాహా ॥ ౨౬ ॥ తస్యైవ దక్షనేత్రంచ సౌవీరం మధునా సహ । అంజితాక్షస్య సా వశ్యా యా స్త్రీ రూపాతిగర్వితా ॥ మంత్రః ॥ ఓం పూజితాయ స్వాహా ॥ ౨౭ ॥ త్రిసంధ్యం తు జపేన్మంత్రం మన్మథస్య శతం శతం । సన్మంత్రాత్కామినీ మాసాః మోహయత్యేవ దర్శనాత్ ॥ మంత్రః ॥ ఓం నమః కామదేవాయ సహకల సహదశ సహాయమ సహలిమే వహ్నే ధునన జనం మమ దర్శనం ఉత్కంఠితం కురు కురు దక్ష దక్ష ధర కుసుమం బాణేన హనహన స్వాహా ॥ ౨౮ ॥ కామాక్రాంతేన చిత్తేన నామ్నా మంత్రం జపేన్నిశి । అవశ్యం కురుతే వశ్యం ప్రసన్నో విశ్వచేటకః ॥ మంత్రః ॥ ఓం మహావల్లీం వల్లీంకర వల్లీం కామపిశాచ అముకీం కామం గ్రాహయ స్వప్నేన మమ రూపేణ నఖైర్విదారయ ద్రావయ స్వేదేన బంధయ శ్రీఫట్ ॥ ౨౯ ॥ చండమంత్రేణ హోమేన వశ్యార్థే కారయేత్సుధీః । పూర్వమేవాయుతే జప్తే సిద్ధిస్స్యాద్వశ్యకారకః ॥ ౩౦ ॥ లవణం తిలసంయుక్తం క్షీరమధ్వాజ్యసంయుతం । సప్తాహాద్ధోమహీనోపి వశీ కుర్యాత్త్రిలోత్తమాం ॥ ౩౧ ॥ రాజికా లవణం క్షీరం మధ్వాజ్యైర్మిశ్రితం హుతం । సప్తాహే నవశం యాతి యా రామా రూపగర్వితా ॥ ౩౨ ॥ అష్టోత్తరశతం కాష్ఠమైరండం చతురంగుళం । లవణం కటుతైలంచ త్రిభిరేకత్రి హోమయేత్ । అష్టోత్తరశతం హుత్వా యన్నామ్నా సా వశా భవేత్ ॥ ౩౩ ॥ మహానింబస్య పుష్పాణి ఘృతేన సహ హోమయేత్ । సప్తరాత్రే వశం యాతి యదిరా నారీ మనోరమా ॥ మంత్రః ॥ ఓం హ్రీం రక్తచాముండే తురుతురు అముకీం మే వశమానయ స్వాహా ॥ ౩౪ ॥ గోముండత్రితయే ఘుల్లీం కృత్వా పశ్చాన్ప్రముండకే । పాత్రే శాలిం తు తల్లాజాం చూర్ణయేత్తద్బహిర్గతాః । పాత్రస్థం తు పృథక్చూర్ణం మూర్ధ్ని క్షిప్తే వశాః స్త్రియః । అంతర్గతేన చూర్ణేన క్షిప్తం వశ్యం న వర్తతే । సిద్ధయోగే హ్యయం ఖ్యాతో వినా మంత్రేణ

శశిటంకణపిప్పల్య స్సూరణంమదనంఫలం । మాతులుంగఫలైః పిష్టం లింగలేపస్త్రియోవశాః ॥ ౧౦ ॥ మల్లికోద్రవకర్పూర మధులేపేచయత్ఫలం । పక్వబిల్వఫలైర్ద్రావైః రర్ధసూతంచటంకణం । రక్తకుంకుమపుష్పంచ లింగలేపేచవశ్యకృత్ ॥ ౧౧ ॥ జాతీకుసుమపత్రాణి మంజిష్ఠా శ్వేతసర్షపాః । ఆలేపోధ్వజదండేతు రాత్రౌ స్త్రీద్రావవశ్యకృత్ ॥ ౧౨ ॥ శిలాకాసీసతారేణ కుంకుమక్షౌద్రలేపనాత్ । సౌభాగ్యగర్వితావామా సంగేభవతికింకరీ । పంచగంధంచతుస్సూతం నవటంకసమానయేత్ । కర్పూరంటంకణంసూత ముస్తత్తబీజపిప్పలీ । మల్లికాంచనపత్రస్య రసంక్షౌద్రంచపూరయేత్ । లింగలేపేకృతేవామా రాత్రౌభవతికింకరీ॥ మంత్రః॥ ఓంకందంలంస్నేహీంరసాధికాసవతు అముకీంరతికాలేదేవదూష్ణీంస్వాహా॥ ౧౩॥ సూతటంకణకర్పూర కనకంమూలిపత్రకం।ఘృతేనలింగలేపోయం కామినీదర్పనాశనః॥ ౧౪ ॥ఉపహోయపశోరక్తం గృహ్ణీయాదంతరిక్షతః । తచ్ఛుభ్రంచూర్ణితంస్థాప్యం పుష్పైరక్తాశ్వమారజే । తత్పుష్పం ధారయేద్ధస్తే తర్జన్యంగుష్ఠయోగతః । ఆవర్త్యస్వముఖం స్త్రీణాం దృష్టమాత్రేద్రవంతితాః । కృష్ణగర్దభలింగస్య శలాకాంమధ్యతఃక్షిపేత్ । తామానయిత్వావిశోధ్యాథ శలాకాంమధ్యత ఉద్ధరేత్ । తచ్ఛిద్రే నిక్షిపేత్సూతం కర్షమాత్రంతు రంజయేత్ । బహిర్విచిత్రయేల్లిప్తై ర్లాక్షాదింగుణాకాదిభిః । ఊర్ధ్వాగ్రం ధారయేద్ధస్తే కామినీనాంచసన్నిధౌ। కృతేత్వధోముఖేతస్మిన్ దృష్టమాత్రేద్రవంతితాః ॥ ౧౫ ॥ జంబీరమూలమధ్యేతు సూతంవృశ్చికకంటకం । క్షిప్త్వారుధ్వాస్త్రియైదద్యాద్ఘ్రాణమాత్రేద్రవత్యలం ॥ ౧౬ ॥ ఆహారేవామజంఘాతుటిట్టిభస్యతు పక్షిణః । తస్యధ్వనిక్షిపేద్భూర్జపత్రంక్లుప్తం కారలేఖితం । రక్తాశ్వమారపుష్పేవాముఖం తస్యనిరోధయేత్ । కర్ణోపరిస్థితంతచ్చ దృష్ట్వాస్త్రీద్రవతిధ్రువం ॥ ౧౭ ॥ జలేనలాంగలీకందం ఘృష్ట్వాహస్తం ప్రలేపయేత్ ॥ హస్తేస్త్రియః కర



స్పృష్టేద్రవత్యగ్నిఘృతంయథా । సర్వేషాంద్రావయోగానాం మంత్రరాజం శివోదితం। అష్టోత్తరశతంజప్త్వా తత్తద్యోగస్యసిద్ధయే॥ మంత్రః॥ ఓంనమోభగవతే ఉడ్డామరేశ్వరాయద్రావయద్రావయ స్త్రీణాంమదం పాతయపాతయస్వాహా ॥ ౧౮ ॥

ఇతి స్త్రీద్రావణం.

అథ పతివశ్యమాహ.

శ్లో॥ మాలతీపుష్పసంయుక్తం కటుతైలంసుపాచితం ।
ఏతల్లిప్తభగానారీ రతౌమోహయతేపతిః॥

తా. మాలతీపుష్పములను ఆవనూనెతో పచనముచేసి దానిని మర్మస్థానమునకు రాచుకొన్న స్త్రీ రతికాలమందు పతిని మోహింపజేయును.

శ్లో॥ ఖంజరీటస్యమాంసంచ మధునాసహపేషయేత్ ।
అనేనయోనిలేపేన పతిర్దాసోభవత్యలం ।
కర్పూరందేవదారుంచ సక్షౌద్రంపూర్వవత్ఫలం॥

తా. కాటుకపిట్టమాంసమును తేనెతోమర్దించి మర్మస్థానమున రాచుకున్న స్త్రీకి దానిభర్త దాసునివలెనగును. కర్పూరము, దేవదారురసము, తేనె, గల్పి రాచుకొనినను అదేఫలము.

శ్లో॥ సైంధవేనతిలాన్ భావ్య సప్తవారంపునఃపునః ।
తద్ఘృష్ట్వాలేపయేద్యోనిం పతిర్దాసోరతౌభవేత్ ।
సౌవర్చలంవచా సింధు మీనపిత్తంవసాఘృతం ।
సౌవీరంచసమంపిష్ట్వా యోనిలేపేపతిర్వశః ।
పంచాంగందాడిమంపిష్ట్వా శ్వేతసర్షపసంయుతం ।
యోనిలేపపతిర్దాసో సంకరోత్యపిచదుర్భగా ॥

మంత్రః.

ఓంకామమాలినిఠఃఠః ॥ ఉక్తయోగానాం సప్తాభిమంత్రితేసిద్ధిః॥

ఉభాభ్యాంవృషభంకృత్వా సూత్రేణాసాంచప్రోతయేత్ ।
ద్వారదేశేస్థితంతంతు యావత్ భర్తాతులంఘయేత్ ।
తథాతునిఖనేచ్చైవ పతిర్వశ్యోభవత్యలం ।
తద్గృహేకామదేవోసౌ అన్యత్రషండతాంవ్రజేత్ ॥

మంత్రః॥ ఓం హ్రాం నాథం తుచ్ఛం మంత్రయతీహాం।పంచనఖేఉచ్ఛం దంపనీహాం సామోహినీలద్రతిసాంసాం యోగినీకామినీయాలీబధ్నాను ఖేనసాంజలేనజామృయసం । రాంస్వాహా॥ అనేనమూత్రస్థానమృత్తికాగ్రాహ్యాసిద్ధయోగః॥

తా. భర్త మూత్రముబోసినచోటి తడిమట్టిని ఎడమచేతితో పట్టికొని తెచ్చి "ఓం... స్వాహా" అను మంత్రమును ౫ గోరులతో జపించుచు, రెండవచేతితో కుమ్మరవానిచక్రము మీఁదిమన్నును దెచ్చి యీ రెండు మన్నులున్ను కలిపి ఎద్దు విగ్రహమును జేసి ఒకదారము దానిముక్కునుగుట్టి ద్వారమందుంచి దారమును బారుగా వదలి వేయవలయును. ఆదారమును భర్తదాటి లోపలికిరాగానే ఆదారముతో ఆయెద్దునాలాగే పాతిపెట్టవలయును. అంతట పతివశ్యుడై లోబడును.

శ్లో॥ కార్పాసధూనితాపత్రం తత్రతచ్ఛేషమాహరేత్ ।
తంకార్పాసంస్వపుంశుక్రే భావయేత్తచ్చశుక్రకం ।
వివస్త్రకన్యకాహస్తా ద్వివరీతేనకర్తయేత్ ।
ధనుర్దర్భమయంకుర్యా త్సూత్రైశ్చత్రిగుణైర్గుణం ।
పత్యుఃపుంస్త్వంభవేత్తావ ద్యావదారోపితంధనుః ।
అవతీర్ణేగుణోషండో జాయతేచవశీభవేత్ ॥

తా. ప్రత్తినివిడిచిన కాయయొద్ద ఆకులనుదెచ్చి అందులోనిశేషించిన ప్రత్తినిదెచ్చి ఆప్రత్తిని తనపురుషుని శుక్రమందు భావనపరచి ఆశుక్రమును వస్త్రముగట్టుకొనని చిన్న ఆడపిల్లచేతను ఎడమచేతితో త్రిరింపజేయవలయును. తర్వాత దర్భలతో నొకవిల్లునుగట్టి ఆసూత్రములు మూడుపేటలువచ్చునట్లుగా దానికిగట్టి ఎక్కుపెట్టియుంచి



నంతవరకు పురుషునికి పుంస్త్వముండును. దానిఎక్కుదించినప్పుడు నపుంసకుడగును. వశుడగును.

శ్లో॥ దేవదారుసమంకుష్ఠం పాయయేద్వశ్యయేత్పతిం॥ మంత్రః॥ ఓం నమోభగవతేఉడ్డీశాయ ఓం దిగ్బంధాయస్వాహా॥ అనేనమంత్రేణ సప్తాభిమంత్రితంకృత్వాసిద్ధిః॥ పతిశుక్రంచకర్పూరం వటపత్రరసంతథా।రోచనంచపిబేద్యాస్త్రీ పతిమిచ్ఛతితత్క్షణాత్ ॥

తా. దేవదారువేరు, చెంగల్వకోష్టు పీనిని నూరి చూర్ణించి ఆచూర్ణమును పతిని పానముచేయించెనేని పతిని వశపర్చుకొనవచ్చును. ఈ మంత్రములో నేడుమార్లభిమంత్రించినంజాలును. భర్తయొక్క శుక్రమునున్ను కర్పూరమున్ను మఱ్ఱిఆకురసమునున్ను గోరోజనమునున్ను సమభాగాలునూరి పానయోగ్యముగాజేసి పానముచేయగా ఆస్త్రీతక్షణమందే కామమధికమై పతినిగోరిపోవును.

శ్లో॥ సనాళానితుపద్మాని క్షీరేణాజ్యేనపేషయేత్ ।
గుటికాంఛాయయాశుష్కాం నాభాయోన్యాప్రలేపయేత్ ।
దశవారప్రసూతాపి కన్యావజ్జాయతేభగం॥

తా. దీని తాత్పర్యము ఇదివఱకే వ్రాయబడియున్నది.

శ్లో॥ వేతసీమూలమాదాయ సప్తనాఖదిరంసమం ।
పేషయేచ్ఛీతతోయేన పీత్వాసంకోచయేద్భగం॥

తా. పీకు ప్రబ్బలివేరునుదెచ్చి చండ్రవేరుతో సమానముగా చన్నీళ్లతో నేడుసారులు మర్దించి దానిని పానముచేయగా భగము సంకోచించును.

శ్లో॥ కోకిలాక్షస్యబీజాని అజాక్షీరంచలాంగలీ ।
క్వాథయేల్లేపయేత్తేన యోనింప్రక్షాళయేత్పునః ।
జలేకార్పాసమూలంచ ఘృష్ట్వామృద్వగ్నినాపచేత్ ।
అనేనక్షాళనంకుర్యా ద్విస్త్రీణాంసంకోచయేద్భగం ।
వృద్ధానామపినారీణాం యోనిసంకోచగంభవేత్ ॥

౧౦౮ చొప్పున జపించి పిమ్మట గంటు భారంగిరసముతో ఆబొమ్మను ద్రిప్పి వంటినిండా పూయవలెను. అటుల చేయగా ఆజన్మమందే గాక యితరజన్మములందును వశమగును.

శ్లో॥ అష్టోత్తరశతంజప్త్వా సమూలకాండాం కృతాంజలింశిరసా।
ధారయతిసర్వలోక ప్రియోభవేన్నియతమేవ మంత్రివరః॥

తా. మంత్రియగువాడు ౧౦౮ సార్లు మంత్రమును జపించి అత్తిపత్తిచెట్టును వేరు కాడలతోగూడా శిరస్సునందు ధరింపగా సర్వలోకములకు నిశ్చయముగా ప్రియుండై యుండును.

శ్లో॥ తచ్ఛుతమఖవల్లీ లక్ష్మీపుష్పాణిధారయే దేవం।
సముద్రాభద్రక విష్ణుప్రియశ్చముసలీసమంత్రజాపేన ॥

తా. ప్రసిద్ధమైన యిల్లింద చెట్టుయొక్కయు, లక్ష్మీపంజి లేక గొల్లజిడ్డు చెట్టుయొక్కయు పుష్పములను దెచ్చి ౧౦౮ సార్లు జపించి శిరస్సున ధరింపవలయును. ఈలాగున నే అంతరదామర, తుంగముస్తె, విష్ణుక్రాంత, నేలతాడి, వీనిలో నొక్కొక్కటి నాలాగున నే జేయగా కార్యసిద్ధియగును.

శ్లో॥ మధుకందూర్వాం సహాంగచై వయథాధృతం।
శిరసాసాతద్ధై వైకం స్వర్గలోకకళ్యాణ నయనసమర్థకం।
కాకథామనుష్యలోకేషు ॥

తా. యష్టిమధుకను, గరిక, సహదేవి, వీనిని పూర్వమువలె ధరింపగా స్వర్గలోకమునందున్న సౌభాగ్యమునుగూడ నాకర్షించుటకు సమర్థుడగును. ఇక మనుజలోకములో నన్నమాటల నెన్న నేల?

శ్లో॥ దశరవివసురుద్రమనుమ్వష్టపాక్షి విశ్వద్రోగభాగే।
అంజల్యాదిక్రమశః సంయోజ్యాదశక మఖిలవశ్యకరం ॥

తా. ఈపైన చెప్పిన యోషధులు ౧౦, ౧౨, ౮, ౧౧, ౧౪, ౮, ౨ ఈ భాగముల ప్రకారము చేర్చి ప్రతిదానికిని ౧౦౮ సార్లు జపము చేసి సంయోగము చేసి చేయగా నన్నియు నఖిల వశ్యకరమగును. మునుగుదామర, ఇల్లింద, గొల్లజిడ్డు, పాచితీగ, తుంగముస్తలు, విష్ణుక్రాంతి, నేలతాడి, వీనిని భాగములుగ జేర్చి యుపయోగింపవలయును.

శ్లో॥ ప్రత్యేకంశతమష్టౌజప్త్వా సంయోజ్యదశకమపిష్ట్వా గుటికీకృత్య।



సహస్రాష్టం జప్త్వా గుటికయారచితా తిలకక్రియాసుర నారీ నర లోకరంజనాదికం ॥

తా. ఈపదివస్తువులను కలిపి నూరి గుటికగాజేసి ౧౦౦౮ సార్లు జపించి తిలకము పెట్టుకొనగా దేవతాస్త్రీలకును మనుజలోకమునకును రంజనము కలుగును.

శ్లో॥ కపిలాఘృతదీపికయా త త్తిచూర్ణగర్భయావర్త్యా।
కజ్జలముద్ధృత మివతత్కర్పూరయుతం సహస్రపరిజప్తం।
దినమనుదిననయనయుతం కుర్యాదఖిలలోక మవశ్యవశ్యకరం ॥

తా. పైన చెప్పినవస్తువులు ప్రత్యేక ప్రత్యేకముగా చూర్ణముజేసి విడివిడిగా వత్తులు జేసి కపిలదేనువుయొక్క నేతితో కాటుకనుపట్టించి అప్పుడీకాటుకలన్నియు నేకముజేసి పచ్చకర్పూరమునుగలిపి మంత్రమును సహస్రము జపముచేసి ప్రతిదినము నాకాటుకతో కన్నుల కలంకరింపగా సకలలోకవశ్యకరమైయుండును.

శ్లో॥ ఆత్మానంకుక్కుటంధ్యాత్వా స్వకీయాగ్నౌశక్తయో। సాధ్యాం శృంఖులయాకంఠే బధ్వాకర్ష మనువ్రజేత్। సహస్రమర్ధరాత్రేతు రాత్రిత్రయమతంత్రితః। తురీయకుక్కుటస్యాంతే సాధ్య నామస్వాకర్మ చ। జపేత్సంయోజ్యవశ్యాది కార్యేషుసకలేష్వపి ॥

శ్లో॥ యామారభ్యజపేదేనం వేపితంసామదాలసా।బిభ్రత్సైదార్ద్రవసనామదనాకులచేతనా।ఉత్ఫుల్లగుహ్యాజఘనా శిథిలాంశుకభూషణా। చలత్పాదపరిన్యాసా స్ఫురద్రోమాంచకంచుకా। కామానలోష్ణనిశ్వాసా శోభితాధరపల్లవా। నికీర్ణ కేశపాశాసా వేపితాఘూర్ణితేక్షణా। రచితాంజలిరాయాతి స్వయమస్యాలయంనిశి ॥

శ్లో॥ సాధ్యాఖ్యానవిదర్భితంమనుమిమం తాంబూలపత్రోదరే।
లేఖన్యాప్రతిలిఖ్యకర్మసహితం ప్రాణాన్ప్రతిష్ఠాప్య చ।
జప్త్వాష్టౌశతమర్కదుగ్ధజనితా ద్వీపేత్రిరాత్రాంతరే।
గుప్తందీపశిఖాగ్నినాస్వయమముం వశ్యోద్వశీచాశ్రయేత్।

శ్లో॥ భూర్జేమంత్రమముంవిలిఖ్యసకలం సాధ్యాహ్వయాసంపుటం।
ప్రాప్తప్రాణమథాష్టకోత్తరశతం జప్తంత్రిరాత్రంపునః।

క్షౌద్రతైలైరథాప్యుక్తేష్విదంపృథగపి ప్రక్షిప్యమంత్రంజపన్ ।
ఆకర్షత్యచిరాదభీష్టవనితాం నాగాదిలోకాదపి ॥

శ్లో॥ ఆలిఖ్యైవ సరావకే మనుమిమం తన్నామకర్మాన్వితం ।
రాత్రౌ రోచనయా ప్రణీతపవనం జప్త్వా చ సాష్టోశతం ।
తస్యానాభిముఖాంగజన్మ భవనం సంతాపయత్ఖాదిరే ।
వహ్నౌ చేత్తమనంగ వేగవివశా యోషా సమాయాతి చ ॥

శ్లో॥ నాభిమాత్రజలే స్థిత్వా సాధ్యనామవిదర్భితం ।
జపేత్సహస్రం త్రిదిన మిష్టామాకర్ష యేద్ధ్రువం ॥

తా. తా నెవరిని ఆకర్షణ చేయదలచియుండునో వారి పేరుతో సంపుటిజేసి నాభిలోతున నీటిలోనిలచి మూడుదినములవరకు ప్రతిదినము వేయిమారులచొప్పున జపము చేయగా మూడవదినమున నాకర్షణమగును.

శ్లో॥ ఉలూకకాకయోః పక్షౌ గృహీత్వా మంత్రవిత్తమః ।
మంత్రీణాలిఖ్య వై శరావే నిశాయాంచ సాధ్యాక్షరసంపుటితం ।
మంత్రంస్థాపితపవనం సహస్రజప్తం చతుష్పథే నిఖనేత్ ।
స్తంభనమేతదవశ్యం భవితా జగతాంచ నాత్రసందేహః ॥

తా. గుడ్లగూబ, కాకి, వీనిరెక్కలను గ్రహించి మంత్రవేత్తయైనవాడు ఒకమూకుడులో గోరోజనముతో సాధ్యనామాక్షరములు సంపుటిచేసి మంత్రమును పఠించుచు మంత్రమును వ్రాసి ప్రాణాయామములో సంకల్పమును జెప్పి సహస్రజపము కావించి యా మూకుడును రాత్రియందే నల్గుత్రోవలు కలసినచోట త్రవ్వి పాతిపెట్టవలయును. ఇది దివ్యమైన స్తంభనకర్మ. ఇందుకు సందేహము లేదు.

శ్లో॥ స్థాపితపవనం కృతప్రాణప్రతిష్ఠం కృత్వా ప్రతికృతిమథవా శ్మశానాంగారకే । శవవసనజాం సపదిసమ్యగధిష్ఠితపవనాం [illegible] విన్యాం సమంత్రలలాటాం ॥ వసనాధిష్ఠితపవనాం [illegible] జప్తాం ప్రతిష్ఠితప్రాణాం । బంధనం ప్రతిలీఢతిరం స్తంభనమతి తీక్ష్ణాం బునిక్షిప్తాం ॥

తా. ప్రాణాయామసహితముగా సంకల్పముచేసి తనకు హృదయగోచరమైన [illegible] తనయుద్ధమురక్షించుకోవలెనని తలచిన వానియొక్క ప్రతిమను ఎదుటనుంచుకొని



ప్రాణప్రతిష్ఠ చేసిగాని, లేదా శ్మశానములోని బొగ్గులో శవముమీదనుండి పారవేసిన వస్త్రముమీదను ప్రతిమను వ్రాసి వాని పేరును వ్రాసి లలాటస్థానమందు మంత్రమును వ్రాసి యుంచి ప్రాణప్రతిష్ఠజేసి మూలమంత్రమును వేయిమారులు జపించగా త్వరలో బంధనమగును. మనల కాగిన నీళ్లలోనుంచిన స్తంభనమగును.

శ్లో॥ లిఖితం మంత్రిచితామయకీలకం సహితకర్మసనామసమారుతం।
కృతజపం త్రిసహస్రకసంఖ్యయా పథిఖనేదపియానవివారణం॥

తా. స్మశానములోని నొకకొయ్యను గసికగా చెక్కి దానిమీద మంత్రమును కర్మనామసహితముగా వ్రాసి ప్రాణప్రతిష్ఠజేసి తనయెదుటనుంచుకొని 3000 మంత్రమును జపించి నాలుగుత్రోవలు కలసినచోట పాతిపెట్టగా తననిమిత్తమై యాకర్షింపబడినవారు ప్రయాణము చాయలేరు.

శ్లో॥ విహితనింబతరారిపునామయుతం మనుమిమం నిశయాకృతనామకం।
నవసహస్రజపాదిషుసాధితం పథిఖనేత్ స్వపసైన్యనిరోధనం॥

తా. ఒక వేపకొమ్మను చెక్కి శత్రుని పేరుతో గలిపి యీమంత్రమును పసుపుతో లిఖించి ప్రాణప్రతిష్ఠజేసి ౯000 జపము చేసినతరువాత శత్రుసైన్యము వచ్చెడి మార్గమునందు పాతిపెట్టగా సైన్యనిరోధము గల్గును.

మంత్రము.

ఓంనమో ఆదిపురుషాయ అముకం ఆకర్షణం కురుకురుస్వాహా॥ అష్టోత్తరశతజపేనసిద్ధిః.

శ్లో॥ (కామరత్నే) చతుర్థవర్ణమాకృష్య ద్వితీయవర్గసంస్థితం । కృత్వా త్రివిధహోహాంతం తదంతే హేద్వితీయకం। అంకారం శిరసంకృత్వా ప్రత్యక్షరప్రజాపనం । సహస్రార్ధన్యజాపేన ఫలంభవతి శాశ్వతం॥ మంత్రః॥ ఝూంఝూంఝూం హాంహాంహాం హేంహేం॥ మనుషాన్సురదేవాంశ్చ సయక్షరగరాక్షసాః । స్థావరాజంగమాశ్చైవ ఆకృష్టాం తేవరాంగనే॥

తా. కకారాది మకారాంత పంచవర్గములలో రెండవవర్గములోని నాల్గవయక్షరమును హో హా హో అనువానితో గలిపి మూడుపర్యాయములు ఉచ్చరించి వానితర్వాత హేహే అని రెండుపర్యాయములు బలిక అంకారమును శిరస్సుగానుంచి ప్రత్యక్షరమును

వా ఢీరక్తచాముండా మంత్రమును పదివేలు జపింపవలయును. పిమ్మట నదేతీరుగా ధ్యానింపవలయును.

శ్లో॥ అథవానిజమంత్రంతు గురువక్త్రాత్సమాగతం । పూర్వమేవాయుతంజప్త్వా తేనైవాకర్షణంభవేత్ । ధ్యాత్వాసాధ్యంచమలినామాత్మానం దేవతానిభం । ధ్యాయేత్సాధ్యగళేపాశం శిరోజ్వలితమంకుశం । త్రిసంధ్యంతుజపాదేవ దివానామేకవింశతి । ధ్యానే మంత్రేతథాయంత్రే త్రైలోక్యాకర్షణంభవేత్॥

తా. ఆలాగుగాకున్న గురుముఖతః ఉపదేశముపొందిన నిజమంత్రమును ముందుగా బదివేలుజపించగా దానిచేత నే ఆకర్షణమగును. తాను సాధింపదలచిన వానిని మలినముగాను తనను దేవతావిభునిగాను ధ్యానము చేయవలయును. సాధ్యప్రతిమయొక్క గళమునందు త్రాడును శిరస్సునం దంకుశమును గలుగునట్లు ధ్యానము చేయుచు ౨౧ దినము మూడువేళలను జపము చేయుటవలన ధ్యానమందుగాని మంత్రమందుగాని యంత్రమునందుగాని ముల్లోకముల నాకర్షించును. నిజమంత్రమనగా పుస్తకమునుజూచి చదువుకొన్నమంత్రము నే గురువువలన నుపదేశము బొందవలెను.

శ్లో॥ రక్తవస్త్రే లిఖేద్యంత్రం లాక్షయారక్తచందనైః । పూజ్యంతద్ధితరోర్మూలే నిఖనేద్ధరణీతలే । త్రిసప్తాహంసదాసించే త్పూతస్తత్తండులోదకైః । దూరాదాకర్షయేన్నారీం యదిసానిగళాన్వితా । పూర్వోక్తైరౌషధైర్యంత్రం రక్తవస్త్రేలిఖేత్సదా । వేష్టయేద్రక్తసూత్రేణ జపేద్ధ్యాయేచ్చపూర్వవత్ । తద్యంత్రంపూజయేన్మంత్రీ నిగళేస్వాంతరేతతః । బద్ధమాకర్షయేద్యంతు నిగళైః ప్రతిపీడితం॥

శ్లో॥ పూర్వోక్తైరౌషధైర్యంత్రం పూజయిత్వాతథాక్షిపేత్ ।
నాగవల్లిదళేయంత్ర జ్జపేద్ధ్యాయేచ్చపూర్వవత్ ।
త్రిసప్తాహేదినేప్రాప్తే సమ్యగాకర్షణంభవేత్॥

తా. పూర్వము చెప్పిన యౌషధుల చేత నే తమలపాకుమీదను యంత్రమును లిఖించి మునుపటివలెనే చెట్టుక్రిందనుంచి జపము ధ్యానము చేయువలయును. ౨౧ దినము గడువగానే లెస్సగా నాకర్షింపబడుచున్నది



శ్లో॥ పూర్వోక్తైరౌషధైర్యంత్రం పూజయేన్మంత్రసంయుతం ।
వేష్టయేత్పద్మసూత్రేణ నిక్షిపేత్కులశాంతరే ।
తత్రైవపూజయేన్నిత్యం మాసాదాకర్షణంభవేత్ ।
పూర్వవద్ధ్యానమాత్రేణ శంభుదేవేనభాషితం॥

తా. మునుపటియౌషధుల చేత నే యంత్రమునులిఖించి మంత్రసహితముగా బూజింపవలెను. పద్మనాళగతసూత్రముతో దానినిచుట్టి యొక కుండమధ్యను దాని నిక్షేపింపవలెను. దానియందే నిత్యమును బూజింపగా నొకమాసములో నాకర్షణమగును. ధ్యానమాత్రము చేత నాకర్షితరైవచ్చునని శంభుదేవుని చేత భాషింపబడినది.

శ్లో॥ జలౌకానీలసర్పంచ శోషయిత్వాహరేత్తితా ।
జంబీరకాష్ఠైస్తచ్చూర్ణం ధూపాదాకర్షణంభవేత్॥

తా. జలగ, నల్లతాచుపాము, వీనిని జంపి ఎండబెట్టి చూర్ణము చేసియుంచి నిమ్మపుల్లలనిప్పులతో ఆచూర్ణమును పొగవేయగా గోరినవారు ఆకర్షితులైవత్తురు.

శ్లో॥ సాధ్యాయావామపాదస్థాం మృత్తికామాహరేత్తితా । కృకలాసస్యరక్తేన ప్రతిమాంకారయేత్సుధీః । సాధ్యానామాక్షరంతస్యాస్తద్రక్తైర్విలిఖేద్హృది । మూత్రస్థానేచనిఖనే త్సదాతత్రైవమూత్రయేత్ । ఆకర్షయేత్తుతాంనారీం శతయోజనసంస్థితాం । చతుర్లక్షమితేజప్తే ఘుంఘుంతోనామచేటకః । యత్రపుష్పఫలాదీనాం కరోత్యాకర్షణంధ్రువం॥ మంత్రః॥ ఓం ఘుం ఘుం తా ఆకృష్టికర్త్రాసృష్టిపురీ అముకీంవరో హ్రీం హ్రీం॥

మంత్రః ॥ హ్రీం విలివిలి ఛిన్దిఛిన్ది హానహాన పచపచ శోషయ శోషయ సర్వవిద్యాధిపతయేనమః ॥ అనేనమంత్రేణస్నుహీకీలకమష్టోత్తరశతాభిమంత్రితం కృత్వా తథాప్రతిరోపయేత్ । యన్నామ్నాత మాకర్షయతి ॥

తా. కోలజెముడుకర్రనుదెచ్చి మేకుగాజెక్కి యీ విలివిలిమంత్రముతో ౧౦౮ సారు లభిమంత్రించి తలక్రిందుగా పాతినయెడల మొనట నెవరిపేరుతో జపము చేయుదురో వా రాకర్షింపబడుదురు.

శ్లో॥ మండూకస్య వసాం గ్రాహ్య కర్పూరే ణైవ సంయుతా ।
లేపమాత్రే శరీరాణా మగ్ని స్తంభః ప్రజాయతే ॥

తా. కప్ప మెదడును హారతి కర్పూరముతో గలిపి శరీరమునకు బూసికొనగా నగ్ని జ్వాల శరీరమునకంటదు.

శ్లో॥ కుమారీ కందమాదాయ కదలీ కందసంయుతం ।
లేపమాత్రే శరీరాణా మగ్ని స్తంభః ప్రజాయతే ॥

తా. కలబంద దుంప, అరటిదుంప, వీటిని మర్దించి దేహమంతటను బట్టింపగా నగ్ని స్తంభనము గలుగును.

శ్లో॥ పిప్పలీ మరిచంశుంఠీ చర్వయిత్వా పునఃపునః ।
దీప్తాంగారో నరైర్భుక్తో సవక్త్రం దహ్యతే క్వచిత్ ॥

తా. శొంఠి పిప్పలి మిర్యాలను మాటిమాటికి నేకసార్లు నమలి ఆనోటితో మండుచున్న అగ్నిని తిన్నప్పటికిని నోరుగాలదు.

శ్లో॥ ఆజ్యంశర్కరయాపీత్వా చర్వయిత్వాచ నాగరం ।
తప్తలోహం ముఖేక్షిప్తం వక్త్రంనో దహ్యతే క్వచిత్ ॥

తా. పంచదారతో మిశ్రమముచేసి నెయ్యిద్రాగి శొంఠి నమలియున్న నోరుతో కొలిమిలో నెఱ్ఱగాకాల్చిన యినుపగుండును నోటధరించినను నోరుకాలదు.

అథ మంత్రః.

ఓం నమో అగ్నిరూపాయ మమశరీరే స్తంభనం కురుకురుస్వాహా॥

అష్టోత్తర శతజపేనసిద్ధిః ॥

తా. "ఓం...స్వాహా" అనుమంత్రమును ౧౦౮ సార్లు జపించితే పైయోగములకు సిద్ధినిచ్చును.

---

అథ ఆసనస్తంభనం.

శ్లో॥ చర్మకారస్యకుండానాం మలంగ్రాహ్యంతథారజః ।
చటకీరుధిరంయుక్తం యస్యాగ్రే తద్వినిక్షిపేత్ ।
తస్యస్థానేభవేత్ స్తంభః సిద్ధియోగఉదాహృతః ।
యస్మైకస్మై నదాతవ్యం నాన్యథాశంకరోదితం ॥



తా. చర్మములతో పనిచేయు మాదిగవానియింటివద్దగాని ముచ్చెలకుట్టువాని యింటివద్దగాని ఆపనికై నిలవయుంచిన కుండలఅడుగున నంటినపాచినిన్ని దానిక్రింది ధూళినిన్ని దెచ్చి ఆడపిచ్చుక రక్తముతో గలిపి ఎవడు కూర్చునియుండగా వానిముందరయుంచుదుమో వా డాస్థానమునుండి కదలలేకయుండును. ఇదిసిద్ధయోగము. ఈ రహస్య మెవ్వనికిని జెప్పకుము. శంకరవాక్యము వృథా కాగూడదు.

శ్లో॥ శ్వేతగుంజా ఫలంక్షిప్తం నృకపాలేతు మృత్తికాం । బలిందత్వా
తుదుగ్ధస్య తస్యవృక్షో భవేద్యథా ॥ తస్యశాఖాలతా గ్రాహ్యా య
స్యాగ్రేతాం వినిక్షిపేత్ । తస్యస్థానే భవేత్స్తంభః సిద్ధియోగ
ఉదాహృతః ॥

తా. మనుజకపాలములో మన్నుపోసి ఆమన్నులో తెల్లగురిగింజ నుంచి దానికి ఆవు పాలతో బలియిచ్చి పెంచవలెను. అది చెట్టై పెరిగినతర్వాత దాని కొమ్మగాని తీగగాని రెండున్నుగాని ఎవనిముం దుంచుదుమో వానికి కూర్చున్నచోటనుండి లేవకుండా స్తంభనమగును. ఇది సిద్ధయోగము.

అథ మంత్రః.

ఓం నమో దిగంబరాయ అముకాసన స్తంభనం కురుకురుస్వాహా॥

అష్టోత్తర శతజపేనసిద్ధిః ॥

తా. "ఓం...స్వాహా" అనుమంత్రమును ౧౦౮ మారులు జపింపగా సిద్ధియగును.

---

అథ బుద్ధిస్తంభనం.

శ్లో॥ ఉలూకవిష్ఠాంగృహీత్వాతు ఛాయాశుష్కంతుకారయేత్ ।
తాంబూలే యస్యదాతవ్యం బుద్ధిస్తంభన ముత్తమం ॥

తా. ఆడగుడ్లగూబ రెట్టను దెచ్చి నీడను యెండించి ఆచూర్ణమును తాంబూలమునం దెవరికిచ్చునో వారికి బుద్ధి స్తంభనము గలుగును.

శ్లో॥ భృంగరాజరసైర్భావ్యం సిద్ధార్థం శ్వేతనామకం ।
ఏభిస్తుతిలకం దత్వా బుద్ధిస్తంభన ముత్తమం ॥

తా. గుంటకలగర రసములో ఆవలుసానవేసి నూరి తిలకముపెట్టించిన బుద్ధి స్తంభనము గలుగును.

గ్రాహయేత్ పాత్రేవిషంచైవసమన్వితం । భల్లాతతైలసంయుక్తం అహిఫేనంచసంయుతం । పరమూత్రంచసంయుక్తం ధుత్తూరీబీజచూర్ణకం। తాళంచైవరసంయుక్తం గంధకంచమనశ్శిలా। గంధకంచైవసంయుక్తం వటికాక్రియతేనరః। పంచటంకప్రమాణాని శస్త్రలేపంతుకారయేత్ । రణేదారుణశస్త్రౌఘం ఖండంఖండం ప్రజాయతే । శస్త్రందృష్ట్వాపలాయంతే యథా యుద్ధేషుకాతరాః । వృథాభవతి శస్త్రంచ నభయంవిద్యతేక్వచిత్ ॥

తా. విష్ణుక్రాంత బీజములను ఈక్రింది మంత్రముతో గ్రహించి ఆగింజలలోనుండి తైలమునుదీసి దానితో సమముగా నాభినిగలిపి నల్లజీడిగింజల తైలములతో నూరి నల్లమందును వేసి శత్రునియొక్క మూత్రముతో గలిపి ఉమ్మెత్తగింజలను చూర్ణముచేసి అదిన్ని తాళకము, పాదరసము, గని గంధకము, మణిశిల. చిలకరెక్కల గంధకము, ఇవి ఒక్కొకటంక మెత్తుకలిపి మాత్రలు చేసి శస్త్రమునకు బూయగా శత్రువుచేతి శస్త్రము ముక్కముక్కలగును. ఆశస్త్రమునుజూచి శత్రువు లందరును పారి పోవుదురు. ఎవటివాని శస్త్రము వ్యర్థమై పోవును. ఎందువలనను వీనికి భయములేదు. జయింప నిశ్చయించినవాడు తన శస్త్రమున కీరీతి లేపనము జేయవలయును.

మంత్రః.

ఓంనమో వికరాళరూపాయ మహాబలాయ పరాక్రమాయ అముకస్య భుజబలం బంధయబంధయదృష్టిం స్తంభయ స్తంభయ, పాతయపాతయమహీగేహుం ॥ అష్టోత్తరశతజపేనసిద్ధిః ॥

తా. "ఓం .. హుం" అనుమంత్రమును ౧౦౮ సారులు జపింపగా సిద్ధియగును.

అథ సేనాస్తంభనం.

శ్లో॥ మంత్రభావేణ గృహ్ణీయాచ్ఛ్వేతగుంజావిధానకం । నిఖనేచ్ఛ్మశానేవై పాషాణేతత్రదాపయేత్ । అష్టౌచయోగినీపూజ్యా రౌద్రీమాహేశ్వరీతథా। వారాహీనారసింహీచవైష్ణవీచకుమారికా। లక్ష్మీర్బ్రాహ్మీచసంపూజ్యా గణపతింవటుకంతథా। క్షేత్రపాలస్సదాపూజ్యః సేనాస్తంభోభవిష్యతి । పృథక్పృథగ్బలిందత్వా దశ



నామవిభాగతః । మాంసంమద్యం తథాపుష్పం ధూపందీపం బలిక్రియా । యస్మైకస్మై నదాతవ్యం నాన్యథా శంకరోదితం ॥

తా. ఈక్రింది మంత్రముతో తెల్లగురిగింజవేరును పెల్లగించి శ్మశానములో నొక్క గొయ్యి త్రవ్వి అందులో పాతిపెట్టి పైన మట్టిబోసి దానిమీద నొకరాయి బలువుపెట్టి అచ్చట ఎనమండ్రు యోగినీదేవతలను గణపతిని భృంగీశ్వరుని బలిప్రదానము చేయవలయును. ఎనమండ్రు యోగినులెవ్వరనగా-రౌద్రీ, మాహేశ్వరీ, వారాహి, నారసింహి, వైష్ణవి, కుమారికా, లక్ష్మీ, బ్రాహ్మీ, అను నీయోగినీలకు ప్రత్యేకము ఆవాహనాదులనుజేసి పిమ్మట విఘ్నేశ్వరునిన్ని భృంగీశ్వరునిన్ని బూజింపగా సైన్యము స్తంభించును. వేరువేరుగా ౧౦ మందికిన్ని ఎవరిపేరటిబలి వారికిచ్చి యొకచోటనే యునిచి మాంసము, కల్లు, పుష్పములు, ధూపము, దీపము, ఇచ్చి ఈలాగున బలిక్రియ చేయవలయును. ఈవిధి ఎవరికిని చెప్పవద్దు. సాక్షాత్తు శంకరుడు చెప్పినది వ్యర్థము కాదు.

మంత్రః.

ఓంనమః కాళరాత్రి త్రిశూలధారిణి మమ శత్రుసైన్య స్తంభనం కురుకురుస్వాహా ॥ అష్టోత్తరశతజపేనసిద్ధిః ॥

తా. "ఓం...స్వాహా" అనుమంత్రమును ౧౦౮ సారులు జపింపగా సిద్ధియగును.

అథ సేనాపలాయనం.

శ్లో॥ భౌమవారే గృహీత్వాతు కాకోలూకౌతుపక్షిణౌ । భూర్జపత్రే లిఖేన్మంత్రం తస్యనామసమన్వితం । గోరోచనేగళేబధ్వా కాకోలూకస్యపక్షిణః । సేనానీసన్ముఖం గచ్ఛేత్ నాన్యథాశంకరోదితం ॥ శబ్దమాత్రే సైన్యమధ్యే పలాయంతేతినిశ్చితం। రాజాప్రజాగజాదిశ్చ నాన్యథా శంకరోదితం॥

మంత్రః.

ఓం నమో భయంకరాయ ఖడ్గధారిణే మమ శత్రుసైన్యం పలాయనం కురుకురుస్వాహా ॥ అష్టోత్తరశతజపేనసిద్ధిః ॥

తా. మంగళవారమునాడు కాకిని గుడ్లగూబను గ్రహింపవలయును. "ఓం...స్వాహా" అనుమంత్రమును భుజపత్రమందు వ్రాయవలయును. శత్రునామమును మిళితము జేయవలయును. కాకికిని గూబకును గళమందు గోరోచనమును గట్టి సేనాధిపతి

జెక్కికొనిభర్తతో రమించిన స్త్రీ గర్భమునుధరింపదు. ఆవేరును విసర్జనజేసినేని గర్భమగలుగును.

శ్లో॥ దుత్తూరమూలచూర్ణంతు యోనిస్థంగర్భ స్తంభనం।
తండులీమూలచూర్ణేన దేయంతండులవారిణా।
ధూపితో యోనిరంధ్రేషు నింబకాష్ఠేనయుక్తితః।
ఋత్వంతే దీయతేతత్ర గర్భదుఃఖవివర్జితః॥

తా. ఉమ్మెత్తవేరు చూర్ణమును యోనియందుంచుకొని రమింపగా గర్భముకలుగదు. చిర్రివేళ్ళచూర్ణమును బియ్యపుకడుగుతో త్రాగి యోనిరంధ్రములందు వేపపుడకకాల్చి పొగవేయవలెను. ఇదియంతయు ఋతుస్నానదినమునందు జరుగవలయును. అట్టి స్త్రీకి గర్భమగునని యెడిదుఃఖము గలుగదు.

అథ మంత్రః.

ఓంగర్భం స్తంభయ స్తంభయస్వాహా॥ అష్టోత్తరశతజపేనసిద్ధిః॥

తా. "ఓం... స్వాహా అనుమంత్రమును ౧౦౮ సారులుజపింపగా సిద్ధియగును.

అథ శత్రూణాం ముఖ స్తంభనం.

శ్లో॥ (కామరత్నే) మేఘనాదస్యమూలంతు ముఖస్థంతారవేష్టితం।
పరవాదీభవేన్మూకో ధవాయాతిదిగంతరం।
శ్వేతగుంజోత్థితంమూలం ముఖస్థంపరతుండజిత్ ॥

మంత్రః.

ఓంహ్రీంరక్తచాముండె తురుతురుఅముకం మేవశమానయ స్వాహా ॥ అయంచాముండామంత్రః॥ అనేనఉక్తయోగసిద్ధిః॥

తా. చిర్రివేరును వెండిలోపొదిగి నోటబెట్టికొని వాదమునకు బోయెనేని ప్రతివాదియొక్కవాదము అణగి వాడుమూగయగును. లేదా దేశాంతరముపోవును. తెల్లగురివిందవేరును నోటనుంచుకొనిన పరవాది యోడిపోవును. "ఓం... స్వాహా" అను మంత్రమును ౧౦౮ సారులు జపింపగా నుక్తయోగము సిద్ధించును.

శ్లో॥ పుష్యార్కే మధువందాకం గృహీత్వా ప్రతిపేద్బుధః।
సభామధ్యేచసర్వేషాం ముఖ స్తంభః ప్రజాయతే ॥

తా. పుష్యమీనక్షత్ర ఆదివారమునాడు యిప్పబదనికనుగ్రహించి సభలోనికిపోయి సభమధ్యను పడవేయుగా సభలోనున్నవారికి నోరుకట్టును.



వా॥ అర్కపత్రేహరితాళరసేనయస్య నామాభిలిఖ్య ఉద్యానమధ్యే యీశానకోణేస్థాపయేత్ । తస్యముఖబంధన స్తంభనంభవతి । శిలాపటలే హరిద్రయాయస్యనామాభి లిఖ్యా ధోముఖీకృత్యస్థాపయేత్। శత్రూణాంముఖ స్తంభయతి। యేనకేనచి త్తిథౌలిఖిత్వా యస్యనామస్థాపయేత్ । తస్యముఖబంధనంకరోతి॥ మంత్రః॥ అముకస్యముఖం స్తంభయ స్తంభయ స్వాహేతి త్రికోణమధ్యేహరిద్రయా యస్యనామాభిలిఖ్యద్రుమవివరేస్థాపయేత్ । తేనశత్రుముఖం స్తంభయతి ॥

తా. తెల్లజిల్లేడాకుమీదను అర్ధళమును బల్చగా నరుగదీసి ఏశత్రునినామమునైనాలిఖించి ఉద్యానమధ్యంబున నీశానకోణమందు పూడ్చగా నట్టిశత్రువునకు ముఖబంధనమగును. శిలాఫలకమందు పసపుతో శత్రుని నామమును వ్రాసి అధోముఖముగా బాతిపెట్టినట్టయిన వానిముఖ స్తంభనమగును. ఎవడైనా ఏతిథియందైనా లిఖించి యెవనిపేరునపాతిపెట్టునో వానికిముఖబంధనమగును.

ఇందుకుమంత్రము॥ అముకస్యముఖం స్తంభయ స్తంభయస్వాహా.

అని యిందు అముకస్యఅనుచోట శత్రునినామము నుంచవలెను. ఇట్టిమండలమందు శత్రునిపేరువ్రాసి చెట్టుతొఱ్ఱలోపెట్టినవెంటనే ముఖస్తంభనమై సభయందుయుక్తిగామాటలాడలేక యూరకొనును. ఒకవేళమాట్లాడినను సర్వసమ్మతముకాదు. ఈప్రతిమవలె రాగివెండిబంగారులలో దేనితోనైనను రేకుచేయించి త్రికోణమధ్యమున వానిపేరువ్రాసి పైమంత్రమును ౧౦౮ సార్లు జపించి ధూపదీపనైవేద్యాదులిచ్చి ఉద్యానవనజెట్టిదానిందీసి చెట్టుతొఱ్ఱలోపెట్టవలయును.

అథ శస్త్ర స్తంభనం.

శ్లో॥ అంకుశీచజటాపాఠ విష్ణుక్రాంతాచపాటలీ। శ్వేతాపరాజితంపుంఖాదేవీచకాకజంఘికా । పుష్యర్క్షేణసముద్ధృత్య వక్త్రేశిరసి సంస్థితా.। ఏకైకంవారయేత్యేవ శస్త్రసంహారణేనృణామ్ । బద్ధంవావ్యాఘ్రభూపాలే సైవశత్రుభయంజయేత్ ॥

తా. అంకుశి, జటామాంసి, చిరుబొద్ది, విష్ణుకాంత, కలిగొట్టు, తెల్లపోమింద, పుంఖి, సహదేవి, వెలమసంధి, వీటివేళ్లను పుష్యమీనక్షత్రసమయమున దీసి నోటియందును శిరమునందును వుంచినట్టయితే శస్త్రస్తంభనమగును. మరియు పైవేరులలో దేనినైనా కట్టుకొనిన యెడల పెద్దపులి, రాజు, శత్రువు, వీరివలనగలుగు భయమునుబోగొట్టును.

వా॥ మృణ్మయశరావేసంలిఖ్య శ్మశానభస్మనాపూర్యశరావ సంపుటె కృత్వా శ్మశానేనిఖనేత్ । సద్యః స్తంభనంభవతి॥ గోరోచనాకుంకుమాభ్యాం యస్యనామసంలిఖ్యరక్తసూత్రేణ సంవేష్ట్యధారయేత్ సర్వేదుష్టాః స్తంభీభూయాభవంతినిశ్చితం॥

తా. మట్టిమూకుడునందు గోరోచనాలక్తకకుంకుమములరసముతో సాధ్యనామమునులిఖించి శ్మశానభస్మముచు దానినిండుగా బూరించి రెండవమూకుడును దానిపైనబోర్లించి శ్మశానమునందు పాతిపెట్టవలయును. అప్పుడే స్తంభనమగును. మఱియు గోరోచనాకుంకుమములతో సాధ్యనామమును భూర్జపత్రమునందు లిఖించి చుట్టి యెఱ్ఱదారమును దానిపైచుట్టి వంట ధరియించినట్టయిన సమస్తదుష్టులును స్తంభితులై పోవుచున్నారు. ఇదినిశ్చయము.

## అధ సర్వేషాం శత్రూణాంబుద్ధి స్తంభనం:

శ్లో॥ భృంగరాజోప్యపామార్గ స్సిద్ధార్థంసహదేవికా ।
తుల్యంతుల్యంవచా శ్వేతా ద్రవ్యమేషాంసమాహరేత్ ।
లోహపాత్రేవినిక్షిప్య ద్వదినాంతేసముద్ధరేత్ ।
తిలకై స్సర్వభూతానాం బుద్ధి స్తంభకరంభవేత్ ॥

తా. గుంటకలగర, ఉత్తరేణు, తెల్లావాలు, సహదేవి, ఇవిసమభాగములు సంపాదించి వస, తెల్లలొద్దుగ, వీనిరసముతో ద్రవ్యములను గలిపి ఇనుపపాత్రయందుంచి రెండుదినములయనతర్వాత తీసి తిలకము పెట్టుకొని యుండగా నెవటివారిబుద్ధి స్తంభించును.

## మంత్రః.

ఓంనమోభగవతే విశ్వామిత్రాయనమః సర్వముఖీభ్యాం విశ్వామిత్రాయ విశ్వామిత్రఆజ్ఞాపయతి । శక్త్యాఆగచ్ఛాగచ్ఛస్వాహా॥ ఉక్తయోగస్యాయంమంత్రః ॥ అనేనమంత్రేణనదీంప్రవిష్టః కృతాంజలి స్తర్పయేత్ । శత్రూణాంబుద్ధి స్తంభనంభవతి॥

తా. ఇదివరకు చెప్పినయోగమున కీమంత్రము పదివేలుజపించి పిమ్మట నదిలో ప్రవేశించి కృతాంజలియై విశ్వామిత్రంతర్పయామి అని తర్పణము చేయగా శత్రువులకుబుద్ధి స్తంభనమగును.



## అధ చోరాణాం గతి స్తంభనం.

మంత్రః॥ ఓంబ్రహ్మవేశినిశివే రక్షరక్షరర ॥ అనేనమంత్రేణస ప్తపాశాన్ గృహీత్వా త్రీణి కట్యాంబధ్వాఅపరాన్ ముష్టిభ్యాంధారయేత్। చోరాణాంగతి స్తంభోభవతి॥

తా. "ఓం...ర" అనుమంత్రముచేత నేడుత్రాళ్లనుగ్రహించి మూడుత్రాళ్లను నడుముకు కట్టుకొని మిగిలిననాలిగింటిని రెండుపిడికిలలతో పట్టుకొని జపింపగా చోరుల గతి స్తంభనమగును.

## అధ గర్భ స్తంభనం.

శ్లో॥ గ్రాహ్యాంకృష్ణచతుర్దశ్యాం ధుత్తూరస్యతుబ్రధ్నకం । కట్యాంబధ్వాక్రమేత్ కాంతాం నగర్భంధారయేత్క్వచిత్ । ముక్తేనలభతేగర్భం పురానాగార్జునోదితం।తన్మూలచూర్ణంయోని స్తం నగర్భంసంభవేత్ క్వచిత్ । సిద్ధార్థమూలంశిరసి బద్ధ్వాకాంతంరమేత్తుయా నగర్భంధారయేత్ । శాస్త్రీత్యక్త్వాచలభతే శాస్త్రీత్యక్త్వాచలభతేపునః।మార్జారస్యమలం అనామికయాగృహీత్వా రక్తేన భూర్జేలిఖిత్వా భూమౌనిఖాతయేత్ । గర్భం స్తంభయతి॥

తా. బహుళచతుర్దశినాడు నల్లవుమ్మెత్తవేరునుదీసి నడుమునకు కట్టుకొని కాంతతోరమించగా ఆస్త్రీగర్భముధరించదు. ఆవేరును తీసి రమించగా గర్భమగునని పూర్వమందు సిద్ధనాగార్జునుడుచెప్పెను. ఆనల్లఉమ్మెత్తవేరుచూర్ణము యోనియందుంచుకొని రమించినట్టయిన గర్భములభించదు. తెల్లఆవచెట్టువేరును శిరస్సునందుకట్టుకొని యేస్త్రీ తనకాంతునితో రమించునో దానికిగర్భమునిలువదు. అది తీసి రమించెనేని నిలుచును. మరియు పిల్లిమలమును పవిత్రపువ్రేలికొతీసి రక్తముతో భుజపత్రియందువ్రాసి భూ[illegible]యందు పాతివేయగా గర్భము స్తంభించును.

## అధ శుక్ర స్తంభనం.

శ్లో॥ ఇంద్రవారుణికా [illegible]లం పుష్యేనగ్న స్సముద్ధరేత్ । కటుత్రయైర్గవాంక్షీరై స్సంపిష్య గోళికీకృతం। ఛాయాశుష్కం స్థితంచ్చాస్యే వీర్య స్తంభకరంపరం ॥

తా. మాదిగవానియొక్క కుండలోదిగాని చాకలివాని కుండలోదిగాని పాచిని దెచ్చి చండాలస్త్రీయొక్క ఋతువస్త్రములో మూటగట్టి యెవనియొక్క యెదుట పడవేయునో వాడు అదివరకు కూర్చుండియున్నచో యిక లేవలేడు. ఇది సిద్ధము.

శ్లో॥ సితగుంజాఫలంవాప్యం నృపాత్రేవీతమృత్స్నహా । నిశికృష్ణచతుర్దశ్యాంత్రిదినంతత్రజాగరేత్ । నిత్యంసించేజ్జలేనైవ మంత్రంపూజాంచకారయేత్ । తస్యాశ్శిఖాలతాగ్రాహ్య శుభఋక్షేసుమంత్రితా । క్షిపేద్యస్యాసనేతాంతు స్తంభయత్యేవతంధ్రువం ॥ మంత్రః ॥ ఓంగురుభ్యోనమః । ఓంవజ్రరూపాయనమః । ఓంవజ్రకిరణశివే రక్షరక్షభవేద్గాధి అమృతం కురుకురుస్వాహా॥ అయం గుంజామాత్రః ॥

తా. తెల్లగురిగింజను నరకపాలమందు పచ్చమట్టిపోసి కృష్ణపక్షచతుర్దశినాటి రాత్రి పాతిపెట్టి ఆరోజు మొదలు మూడురోజులవరకు జాగరణముచేయుచు నిత్యమును నీటితో తడుపుచు "ఓం...స్వాహా" అనుమంత్రముచేతను బూజసలుపవలయును. అది చెట్టయి పెరిగినతర్వాత దాని శిఖగల లతను గ్రహించి శుభనక్షత్రమునందు దెచ్చి ఎవరు కూర్చున్నపీఠముమీద వేయుదురో వారు కూర్చున్నచోటినుండి లేవలేరు.

## వాక్స్తంభనం.

శ్లో॥ హారిద్రాకారితంపద్మం తాళపత్రేసుపూజితం । చత్వరేసాధ్యమంత్రాంకం ముఖస్తంభకరం రిపోః॥ మంత్రః॥ ఓంసహాచఖదశాయి అముకస్యముఖం స్తంభయస్వాహా ॥

తా. ఒకతాటియాకుమీదను పసుపుతో వ్రాయబడిన పద్మమును బాగుగా పూజించి శత్రువు నింటివాకిట ముంగిలియందు శత్రునామమును వ్రాసి పడవేయగా శత్రువునికి వాక్స్తంభనమగును. వీనియెదుట మాటలాడలేడు.

శ్లో॥ అకారశ్చపన్నగాకారః సాధ్యకర్ణేవిచింతితః । కరోతివచనస్తంభం చిత్రందేవగురోరపి॥ మంత్రః॥ ఓంమూకస్తునుకర్ణాయస్వాహా॥

తా. సర్పాకారమైన అకారము సాధ్యునియొక్క కర్ణమునందు ఉంటే చేయు[illegible] నదై చిత్రముగా దేవగురువునంతటివాని వాక్కులైనను స్తంభింపజేయును.



శ్లో॥ శతజప్తేనకీలేన ఖాదిరేణాస్యబంధనం । జాయతేవైరిణాం స్తంభో దుర్గాగ్రేకీలితంధ్రువం ॥ మంత్రః॥ ఓం సఖతి మూర్తిరుద్రాయ స్వాహా ॥

తా. చండ్రమేకును దెచ్చి "ఓం...స్వాహా" అనుమంత్రమును ౧౦౦ జపించి శత్రువులయొక్క కోట బురుజున పాతిపెట్టగా శత్రువులవాక్కులు స్తంభించును.

శ్లో॥ కుంకుమాల్లిఖితంపద్మం భూర్జేనామాంకితంరిపోః ।
వేష్టితంనీలసూత్రేణ సమ్యక్స్తంభకరంభవేత్ ॥

తా. కుంకుమతో భుజపత్రమందు శత్రునామమును పద్మాకృతిగా వ్రాసి నల్లని సూత్రముతో చుట్టియుంచగా శత్రువునికి వాక్స్తంభనము గలుగును.

ఇందుకు మంత్రము.

ఓం మహాధనేశాయస్వాహా ॥

శ్లో॥ లిఖిత్వాప్రేతవస్త్రేచ సాధ్యనామపుటీకృతం । వేష్టితం నీలసూత్రేణ శ్మశానేప్రోథితోభవేత్ ॥ మంత్రః॥ ఓం సహాశ్వేతాయ అముకస్యవాక్ స్తంభయ స్తంభయస్వాహా ॥

తా. ప్రేతవస్త్రమునందు సాధ్యునినామము సంపుటీచేసి నల్లని సూత్రముచేత చుట్టి శ్మశానమం దుంచవలెను. వాక్స్తంభనమగును.

శ్లో॥ యస్యాభిధానముచ్చార్య సప్తాహంజపతేరిపోః ।
మనోవాచోగతి స్తంభం చేటకఃకురుతేధ్రువం ॥

మంత్రః.

ఓం నమోహంశనే అముకస్యముఖంగతిం స్తంభయ జ్వాలాగఈభాగ్నిముత్కాధిక బంధబంధ స్తంభయ కురుకురుచమమేప్సితాని ఠః ఠః హుంఫట్ స్వాహా ॥

తా. ఏ శత్రువుపేరుజెప్పి "ఓం...స్వాహా" అనుమంత్రమును ఏడుదినములు జపించునో ఆశత్రువుయొక్క మనస్సును వాక్కును గతిని చేటకుడువచ్చి స్తంభింపజేయును.

శ్లో॥ హారిద్రయాలిఖేద్యంత్రం భూర్జపత్రేసమాహితః । వేష్టయేత్పీతసూత్రైశ్చ పీతపుష్పైశ్చపూజయేత్ । స్థాపయేచ్ఛిలయోర్మధ్యే వాక్స్తంభంజాయతేధ్రువం ॥

శ్లో॥ గాంధారీచైవకుంభీచ పుష్యార్కే చసముద్ధరేత్ ।
మూలంతండులతోయేన పిష్ట్వాపీత్వాదినత్రయం।
ప్రత్యేకంవాతయాత్యేవ శస్త్రసంఘంనరోనృణాం ॥

తా. పెద్దగుమ్మడివేరున్ను, కలిగొట్టివేరున్ను, పుష్యమీనక్షత్రఆదివారమునాడు పెల్లగించి బియ్యపుకడుగునీళ్లతో నూరి మూడుదినములు పానముచేయగా మనుష్యులు వేయుశస్త్రసంఘమును వారించును.

శ్లో॥ కేతకీమస్తకేనేత్ర తాలుమూలే ముఖేస్థితా । ఖర్జూరేచరణేహ్యాత్థే ఖడ్గస్తంభఃప్రజాయతే । ఏతానిత్రీణిమూలాని చూర్ణీకృత్య ఘృతైఃపిబేత్ । అహోరాత్రౌతతశ్శస్త్రై ర్యావజ్జీవంనబాధ్యతే॥

తా. మొగలివేరు శిరస్సునను నేత్రమునందును తాటిచెట్టువేరునోటియందును ఖర్జూరపుచెట్టువేరుకాలియందును కట్టుకొనిన ఎవటివానిఖడ్గము స్తంభనమగును, ఈమూడు వేళ్లను చూర్ణముచేసి నేతిలోకల్పి ఒకపగలు నొకరాత్రియు పానముచేయగా వానిశరీరమందు జీవమున్నంతవరకు శస్త్రముల చేత బాధపడడు.

శ్లో॥ శిరీషమూలంపుష్యార్కే గ్రాహయేత్పేవయోజనైః। అర్ధాహారేకృతేపశ్చా తజ్జలంచార్ధకంపిబేత్ । యావద్దినాని తత్పీతం తావచ్ఛస్త్రైర్నబాధ్యతే । తన్మూలేతు గళేబద్ధ్వా ఖడ్గైర్మేషో నచ్ఛిద్యతే॥

తా. దిరిసెనచెట్టువేరును పుష్యమీ ఆదివారమునాడు దెచ్చి నీటిలోపలచగా నూరియుంచి తానునగముభోజనము జేసినపిమ్మట సగముణున్ను పూర్తిగా భుజించినపిమ్మట మిగిలినది యావత్తును పానముచేయవలెను. ఎన్నిదినము లీలాగుచేయునో అన్నిదినములును ఖడ్గను ఏ నినరుకలేదు. వెయ్యేల ఈవేరును మేకమెడకుకట్టియుండగా నెన్నిఖడ్గములతో గొట్టినను దానిమెడ తెగిపడదు.

శ్లో॥ పుంసీమూలంచ పుష్యర్క్షే వరాటస్యోదరేక్షిపేత్ ।
తంవరాటంసమానీయ ఫలమధ్యే వినిక్షిపేత్ ।
తత్ఫలంముఖమధ్యస్థం శస్త్రస్తంభకరం పరం॥

తా. పుష్యమీనక్షత్రమునందు పురుషరత్నవేరును దెచ్చి గవ్వలోపలపెట్టి ఆ గవ్వను యొకపండులోపెట్టి ఆపండును నోటపెట్టుకొనగా శస్త్రములు స్తంభితములగును.

శ్లో॥ గ్రస్తేవరాసముద్ధృత్య శరపుంఖం సమంత్రకం ।



తా. సూర్యగ్రహణకాలమందు వెంపలివేరును మంత్రయుక్తముగా గ్రహించి ఎవడు నోటియందు మానియైధరించునో వాడుశత్రువుల ఖడ్గముల చేతనుబాధింపబడడు.

శ్లో॥ సమూలపత్రశాఖాంతు విష్ణుక్రాంతాం విచూర్ణయేత్।
తైలపక్వం తతఃకృత్వా తేనైవాంగాని మర్దయేత్ ।
ఖడ్గాదిసర్వశస్త్రాణాం భవేద్యుద్ధే నివారణం ॥

మంత్రః.

ఓంరురురురు చేతాళిస్వాహా.

తా. విష్ణుక్రాంతను సమూలముగా చూర్ణించి తైలపక్వముజేసి దానిని వంటినిండా మర్దించుకొనిన ఖడ్గములు మొదలగు సమస్తశస్త్రములు స్తంభించును.

శ్లో॥ కృకలాసస్య వామాంఘ్రిం హరితాళే నవేష్టయేత్।
తామ్రపత్రైఃపునర్వేష్ట్య ముఖస్థం సర్వశత్రుజిత్ ॥

మంత్రః

ఓంచాముండె భయచారిణి స్వాహా.

తా. తొండయొక్క యెడమకాలిని అర్దళముతో పూసి దానిని రాగిరేకులతో తిరిగిచుట్టి దానిని నోటబెట్టుకొనగా సమస్తశత్రువులను జయించును.

శ్లో॥ వజ్రహేమాభ్రకంతామ్రం కాంతంసూతంసమంసమం। సద్యోజంబీరజైర్ద్రావైర్దినం ఖల్వేతతఃపునః। ప్లక్షవృక్షస్య బీజాని కార్పాసాస్థీని రాజికా । వంధ్యాచజనయిత్రీచ పిష్ట్వా తన్మధ్యగం కురు ॥ పూర్వంయన్మర్దితంగోళం లఘునస్తపుటైఃపచేత్ । తతో గజపుటందద్యా న్ముఖంరుద్ధ్వా ధమేద్దృఢాత్ ।తద్గోలంధారయేద్వక్త్రే శస్త్రస్తంభకరోభవేత్ । హంతిరోగంజరాంమృత్యుం గుటికానురసుందరీ । సర్వేషాముక్తయోగానాం కుంభకర్ణంస్మరేద్యది । ఆయాంతంసన్ముఖంశత్రు సమూహం సన్నివారయేత్ ॥

మంత్రః ॥ ఓం అహోకుంభకర్ణ మహారాక్షసకే శీగర్భసంభూతపరసైన్య భంజనమహారుద్రోభగవాన్ రుద్రఆజ్ఞా ॥ అగ్నిం స్తంభయ ఠఃఠః ॥ ఏవం మంత్రద్వయం పూర్వమేవ ఆయుతజప్తే సిద్ధిః ॥

తా. వజ్రభస్మము, సువర్ణభస్మము, అభ్రకము, తామ్రభస్మము, కాంతిలోహము, పాదరసము-వీనిని సమభాగములుగ జేర్చి నిమ్మపండ్లరసముతో నొకదినము

శ్లో॥ మండూకపిత్తమాదాయ మేషస్యవసయాసహ । సజలైః కారప్రలేపే న వహ్నిస్తంభనముత్తమమ్॥ మంత్రః॥ ఓంనమోభగవతి చంద్రకాంతే శతవ్యాఘ్రి చర్మపరిణద్ధవసనేచ మాలయ స్వాహా ॥

తా. "ఓం...స్వాహా" అనుమంత్రమును బఠింపుచు కప్పచేదు దీసి మేకపోతు క్రొవ్వుతోఁగూడాకలిపి శెలగనునూరి వంటబూసికొనగా నగ్ని స్తంభించును.

శ్లో॥ ఉద్భ్రాంతపత్రనిర్మాల్య మేరండంపారిభద్రకం । మండూకవసయా సార్ధం పిష్ట్వామృద్వగ్నినాపచేత్ । తేనపాదవిలేపేన భ్రమేదంగాంపర్వతే ॥ యవకాండంసమాహృత్య మండూకవసయాసహ । గుటికాంకారయేత్తేన క్షిప్తేవహ్నౌతతోభ్రమేత్ ॥

మంత్రః.

ఓం నమోభగవతే చంద్రరూపాయ వికలాంత్వోహంతి తత్క్రమ స్తంభత్వన చంద్రరూపేణ అగ్నిపుత్రవరంకట్ఠః ఠః ॥ ఉక్తయోగత్రయాణామయం మంత్రః ॥

తా. ఉమ్మెత్తఆకు, శివనిర్మాల్యము, ఆముదపువేరు, బాడిదవేరు, వీనిని కప్పక్రొవ్వుతోఁకూడాకలిపినూరి సన్నని అగ్నిలో మృదువుగా వండి పాదములకురాచుకొని పర్వతమంతఅగ్నిలోనైనను సుఖముగా దిరుగవచ్చును. పాదములు కాలవు. యవగడ్డికాడను దెచ్చి కప్పక్రొవ్వుతోనూరి గుటికగాజేసి అగుటికను మండుచున్నఅగ్నిలోవేసి ఆయగ్నియందు అంతటాతిరుగవచ్చును. దహింపదు.

శ్లో॥ వామపాదం వామహస్తం కృకలాసస్యపూర్వవత్। సంగ్రాహ్య సిక్థకే శ్వేతే వహ్నిస్తంభోముఖేస్థితే । తస్యైవవామహస్తంచ పారదేనవిమర్దయేత్ । వేష్టయేన్నాగపత్రేణ వహ్నిస్తంభోముఖేస్థితే॥ మంత్రః॥ ఓం అమృతాయ ఈడపింగళేస్వాహా ॥ కృకలాసస్యయోగానామయం మంత్రః॥

తా.ఒకతొండను పట్టితెచ్చి దానియెడమకాలును ఎడమచేతినికోసి తెల్లని మైనములోపాదిగి దానిని నోటియందుంచుకొనగా నగ్ని స్తంభనము గలుగును. మరియు నాతొండయొక్క ఎడమచేతిని పాదరసముతోమర్దించి తమలపాకులోజుట్టి నోటబెట్టుకొన్నమాత్రమున నగ్ని స్తంభించును. తొండసంబంధమైన యీయోగమందైనా [illegible]మంత్రము నుపయోగపరచదగినది. ముందుగా పది వేలుజపించిన సిద్ధియగును.



శ్లో॥ భృంగరాట్కదళీకందం మండూకవసయాపచేత్ ।
మృద్వగ్నినాతతోలేపాత్పాదయోర్వహ్నిసంచరః॥

తా. గుంటకలగర, అరటిదుంప, వీనినినూరి మృద్వగ్నితో కప్పక్రొవ్వుకూడానందుగలిపి పచనముజేసి పాదములకుబూసికొని అగ్నిలోసంచరింపవచ్చును.

శ్లో॥ శ్వేతగుంజారసేనైవ సర్వాంగేలేపమాచరేత్ । అంగారరాశిమధ్యేతు భ్రామ్యమాణోనదహ్యతే ॥ మంత్రః॥ ఓం వజ్రకిరణే అమృతం కురుకురుస్వాహా ॥ ఉక్తయోగానామయం మంత్రః ॥

తా. తెల్లగురిగింజలరసమును వంటినిండాబూసికొని "ఓం...స్వాహా" అనుమంత్రమును బఠింపుచు నిప్పులరాశిలో సంచరించినను దహింపబడడు. ఈమంత్రమును పది వేలు జపింపగా సిద్ధియగును.

శ్లో॥ సప్తధాహిమతన్మంత్రం జపిత్వాయేనతాడితః ।
నహ్నిశ్శామ్యతిరౌద్రోపి దహ్యమానేగృహేసతి ॥

మంత్రః.

ఓంహిమాచలస్యోత్తరేభాగే మారీచోనామరాక్షసః ।
తస్యమూత్రపురీషాభ్యాం హుతాశం స్తంభయామిస్వాహా ॥

తా. గృహము అగ్నితోమండుచు రౌద్రముగానున్నప్పటికిని "ఓం...స్వాహా" అనుమంత్రమును నేడుమార్లుచ్చరించి నీటితోగొట్టినయెడల అగ్ని శాంతించును.

శ్లో॥ గోబాలంజలశూకంచ మండూకవసయాత్రిభిః ।
లిప్తేవస్త్రేధృతేవహ్ని ర్నదహేద్వస్త్రముద్భుతం ॥

తా. గోవాలమచెడునాచు (సాగనారమట్టలంత వెడల్పైన పొడగుగా పాచి పేరియుండి చేతికి మెత్తగానుండు నొకవిధమైనపాచి) న్ని నీటిలోమొలచిన నివరివడ్లముండ్లునున్న కప్పక్రొవ్వుతోఁగలిపి వస్త్రమునకు మూడుపూతలుపూసి అగ్నిలో వేసినను కాలదు. ఇది యొకఆశ్చర్యకరమైన క్రియయైయున్నది.

శ్లో॥ రసమేరండపత్రస్య శిరీషపత్రకస్యచ,
తుల్యంతుల్యంపచేచ్ఛీర్షం నరతైలేనకంబళం।
లిప్త్వాప్రజ్వాలితంధార్యం శిరస్థోగ్నిర్నదహ్యతే ॥

తా. పద్మకమనెడు వస్తువును దెచ్చి సూక్ష్మచూర్ణమును చేయించి దానిని వాపీ కూపతటాకములలో నెందుంచినను జలము స్తంభించును. అన్ని జల స్తంభనల కిదేమంత్రము.

శ్లో॥ అగస్త్యపుష్పనిర్యాసం మహిషీపయసాపిబేత్ । ఖాదేత్తన్నవనీతంచ జలాగ్నౌనావసీదతి ॥ మంత్రః॥ ఓం నమోభగవతేరుద్రాయ బల స్యవిద్రవకలహప్రియే కలహంసాధ్వని ఏహ్యేహిస్వాహా ॥

తా. అవిసెపువ్వులలో తేరినబంకను బఱ్ఱెపాలతో పానము చేసి ఆనవనీతమును గూడతినగా జలమందుగాని అగ్నియందుగాని దుఃఖపడడు.

శ్లో॥ త్రిలోహవేష్టితం హస్తం కృకలాసస్యదక్షిణం ।
సమంత్రం ధారయేద్వక్త్రే స్వేచ్ఛయాసంచరేజ్జలే ।
సముద్రేపి న సందేహో నరస్తోయైర్నబాధ్యతే ॥

మంత్రః.

ఓం అన్నయె ఉదస్వాహా ॥

తా. తొండయొక్క ముందువైపు రెండు కాళ్లలో కుడివైపు కాలును ఎండించి త్రిలోహవేష్టితము చేసి మంత్రయుక్తముగా నోటధరించి జలమందుగాని సముద్రమందుగాని సంచరింపవచ్చును. వాడు నీటిచేత బాధింపబడడు.

శ్లో॥ మూలంపుష్యేతుగుంజాయా కుసుంభరసపేషితమ్ ।
తేనైవరంజయేద్వస్త్రం తద్వస్త్రస్యాంగవేష్టితం ।
గంభీరజలమధ్యేతు యావదిచ్ఛతి తిష్ఠతి ।
జల స్తంభమిదంఖ్యాతం గుంజామంత్రేణసిద్ధ్యతి ॥

తా. పుష్యమీనక్షత్రమునందు గురిగింజవేరును కుసంబారసముతో నూరి దానితో బట్టకు రంగువేయవలెను. ఆవస్త్రమును తన శరీరమునకు జుట్టుకొని ఎంతలోతు నీటిలోనైనా యెంతకాలమునిలవవలెనని కోరితే అంతకాలమునిలవవచ్చును. ఇది ప్రసిద్ధమయిన జలస్తంభనము. దీనికి గుంజామంత్రమువలన సిద్ధియగును.

శ్లో॥ అలాబుఫలచూర్ణంతు పక్వం శ్లేష్మాంతజంఫలం ।
పిష్ట్వాతేనాజినం లిప్త్వా నలోహ్యాంగుళమాత్రకం ।
తచ్ఛుష్కంనిక్షిపేత్తోయే తటాకే వాసదేహ్రదే ।
తస్యోపరిస్థితోయోసౌ కదాచిన్ననిమజ్జతి ॥



తా. పండుసొరకాయ చూర్ణమునున్ను విరిగిమానుయొక్క పండినపండునున్ను నూరి దానితో నంగుళము దళసరిగా కృష్ణాజినమునడుగున మేదినెండించి దానితో నేకమైనచిమ్మట చెరువులోగాని మడుగులోగాని నదములోగాని యేనీళ్లలోనైనాసరే వేసి దానిమీద గూర్చుండగా మనుష్యుడు మునిగిపోడు.

శ్లో॥ శ్లేష్మాంతంలావుపిష్టేన కర్తవ్యంపాదుకాద్వయం ।
గోధాచర్మమయంబద్ధం కృత్వారూఢశ్చరేజ్జలే ॥

తా. విరిగిమానుతో పాదుకలు చేయించి సొరకాయ చూర్ణముతో నింపి ఎండించి దానికి ఉడుముచర్మముతో ఉంగటముమీది కప్పకుట్టించి దానిమీద నెక్కి నీళ్లలో సంచరింపవచ్చును.

శ్లో॥ శ్లేష్మాంతఫలచూర్ణంతు వాపీకూపతటాకకే ।
క్షిపేద్రాత్రౌ భవేద్బంధో ముక్త్యర్థే లవణంక్షిపేత్ ॥

తా. విరిగిపండు చూర్ణమును వాపీకూపతటాకములందు రాత్రివేళ వేయగా గట్టిగా ఘనీభవించును. ఆగడ్డగట్టిననీరు పలచబడుటకు ఉప్పువేయవలెను.

శ్లో॥ శ్లేష్మాంతఫలచూర్ణంతు లేప్యంశుష్కంతు మృద్ఘటే ।
ఘనమంగుళమాత్రంస్యా చ్ఛోషయేత్పూరయేజ్జలైః ।
క్షణార్ధేభిద్యతేకుంభో జలంబద్ధంతు తిష్ఠతి ॥

మంత్రః॥

ఓంనమోభగవతే రుద్రాయ జలం స్తంభయ స్తంభయ వః వః వః వః ఠః ఠః ఠః॥

తా. విరిగిమానిపండును చూర్ణము చేసి ఒకకుండలోరాచి ఎండించవలెను. ఇటులనే అంగుళము దళసరినిబట్టువరకు చేసి నీరుపోయగా క్షణమాత్రములో ఆకుండ బద్దలైపోవునుగాని నీరు ఘనీభవించి ఆలాగేయుండును. దీనికి "ఓం... ఠః" అనుమంత్రమును పదివేలుజపించియుండి క్రియాకాలమునం దభిమంత్రింపవలయును.

శ్లో॥ మకరస్యసృగాలస్య నకులస్య వసాయుతం । జలసర్పశిరోపేతమైణ తైలేన పాచయేత్ । తేనవస్యంకర్ణలేపం కృత్వాసం స్తంభయేజ్జలం ॥ మంత్రః ॥ ఓం నమోభగవతే రుద్రాయ వ్యాఘ్ర

రేశ్వరాయ దహదహ పచ పచ మారయ మారయ ఠఃఠః
స్వాహా॥

శ్లో॥ కృకలాసస్య రక్తేన మాంసేన వసయాథవా।
లేపయేత్సర్వశస్త్రాణి లేపనాన్మారయేద్రిపుం॥

మంత్రః॥ ఓం నమో భగవతే రుద్రాయఘాతయ ఘాతయ ఠఃఠః॥

శ్లో॥ పూజాపూర్వమఘోరస్య పంచలక్షమిదంజపేత్। బ్రహ్మచారీజిత
క్రోధః పశుసంబంధవర్జితః। కులాచారరతోవీరః సదాచారస్సు
దీక్షితః। దినాంతేన క్తభుక్ శుద్ధో భూమిశయ్యోజితేంద్రియః।
అంజలీన్తర్పయేత్సప్తజపేద్రుద్రాక్షమాలయా। పంచలక్షేకృతే
జాపే హోమంకుర్యాద్దశాంశతః॥ శివశక్తిసముద్భూతే షట్కోణే
మేఖలాన్వితే। హస్తమాత్రప్రమాణేన ఖనయేత్కుండముత్త
మం॥ మహాస్యమహికర్ణంచ చంద్రసూర్యాగ్నిలోచనం। సదం
ష్ట్రంతం మహాజిహ్వా మర్ధవక్త్రంవిచింతయేత్। ఘృతాక్తంహవి
రాదాయ మృగముఖ్యాద్యముద్రయా। భైరవాస్యేమహాకాద్రే
జుహుయాన్మంత్రసిద్ధయే। ఏవంసంతోష్యదేవేశంమంత్రంచైవాత్ర
కథ్యతే॥ మంత్రః॥ ఓం అఘోరే ఏహఅఘోరే హ్రీం ఘోర
ఘోర త్రిశ్చ సూర్యతుసర్వసర్వే ఫే రుద్రరూపే హ్రా నమస్తే॥

తా. పూజచేసి ముందుగా అఘోరమంత్రము ౫ లక్షలు జపింపవలయును. జపించుటకు విధులు-బ్రహ్మచారియై క్రోధమునుజయించి పశుపక్షిమృగాదులతో సంబంధమువదలి కులాచారరతుడై వీరుడై సదాచారముగలిగి గట్టి దీక్షపట్టి ప్రతిదినమును రాత్రులు భుజించుచు భూమినిశయనించుచు నింద్రియజయముగలిగి దినదినము ౭ పర్యాయములు జలాంజలులిచ్చి రుద్రాక్షమాలిక చేతను జపింపవలయును. ఐదులక్షల జపమైన తర్వాత నందులో పదియవభాగము నేతితోగలిసిన హావిస్సును అరుకోణములు, శివుడు, శక్తి, ఆవాహనచేయుటకు కోణములు పెద్దవిగాయుంచి దానిలో పల మేఖల అనగా మెట్లతాడువంటి అంచుంచి ఎటుజూచినను యజమానునిచేతెడు పొడుగు వెడల్పు లోతు గలిగియుండులాగున త్రవ్వి అందు "మహాస్య మహికర్ణంచ చంద్ర సూర్యాగ్నిలోచనం। సదంష్ట్రంతం మహాజిహ్వ మర్ధవక్త్రంవిచింతయే" యని ధ్యానించి పిమ్మట అగ్నిము



ఖాంతమందు ప్రధానాహుతులుగా నీఅఘోరమంత్రముతో ఆహుతులిచ్చుచు హోమము పూర్తిఅయిన తర్వాత పూర్ణాహుతి చేయవలెను. అప్పటికీ గుండము భయంకరమయిన నోరుగల్గి మహాకాద్రముగానుండును. అప్పుడు దానియందీమంత్రసిద్ధికొఱకు హోమము చేయవలయును. ఈప్రకారము దేవేశుని సంతోషింపజేయవలెను. ఇటుల హోమము చేసియుండవలెను.

శ్లో॥ ఏషావిద్యాఅఘోరాఖ్యా సర్వశాస్త్రేషుగోపితా। ప్రస్ఫురాపశ్చి
మామ్నాయే పంచప్రణవసంయుతా॥ ప్రస్ఫురాశంభుదేవేన మేరు
తంత్రేప్రకాశితా। పూజనాజ్జపనాద్ధోమా త్సర్వసిద్ధిమవాప్ను
యాత్। యథాసంప్రాప్యతేవైర స్తథేదానీంనిగద్యతే। విలేప్య
సర్షపాన్మంత్రీ బ్రహ్మపుష్పాణిహోమయేత్॥

తా. ఈవిద్యకు అఘోరవిద్య యనిపేరు. ఇది సర్వశాస్త్రములందును దాచబడినది. అథర్వణవేదమందును ప్రస్ఫుటమైయున్నది. భారతమందునుగలదు. దీనికి ప్రణవములైదు. దీనిని శంభుదేవుని మేరుతంత్రమునందు స్పష్టముగా జెప్పియున్నారు. దీనిని పూజించుట, జపముచేయుట, హోమముజేయుట, ఈ పనులవలన సమస్తసిద్ధులు గలుగును. వైరముగలుగురీతి యిప్పుడు చెప్పెదను. ఏలాగనగా? మంత్రవేత్తయగువాడు ఆవాలునూరి మోదుగపువ్వులకు బట్టించి వానితో హోమముచేయగా వైరముగలుగును.

శ్లో॥ అష్టోత్తరసహస్రంతు సంఖ్యాసర్వత్రసిద్ధిదా॥ బ్రాహ్మీసంతోషమా
యాతి బ్రహ్మాస్త్రంసాప్రయచ్ఛతి। కల్పాంతేక్రుద్ధకాలాగ్ని స
దృశంకుండమధ్యతః। ఉత్తిష్ఠత్యస్త్రమత్యుగ్రం దేవాసురభయం
కరం॥ గృహీత్వాపాణినాస్త్రంచ సర్వైశ్వర్యమవాప్నుయాత్॥

మంత్రః॥ ఓం అఘోరరూపే శ్రీబ్రాహ్మి అవతరఅవతర బ్రహ్మాస్త్రం
దేహిమే దేహిస్వాహా॥

తా. ఈ చెప్పబోవు అన్ని మంత్రములకు ౧౦౦౮ జపముతో సిద్ధిగలుగును. బ్రాహ్మీమంత్రమును అంత జపముచేయగా నామెసంతోషించి బ్రహ్మాస్త్రమునిచ్చును. హోమముచేయుచుండగా హోమగుండములోనుండి కల్పాంతాగ్నివలె భీకరమై పైకి బయలుదేరివచ్చును. అది మిక్కిలి భయంకరమును దేవాసురులకు భయమును గలుగజేయునదై యుండును. యజమానుడు భయమునొందక వచ్చిన రూపముగానే తనచేతితో దానినిగ్రహింపగా శాంతమై తనకు సర్వవిభవములనిచ్చుచు శత్రుసంహారము చేయును.

త్తమః। లభ తేననన్దిగోపాఖ్యం రథం ప్రాహీ ప్రసాదతః। శ్వేతాశ్వ కింకిణీజాల మండితం శ్వేత కేతనం। తమారుహ్యమహావీరో విచరే ద్భువనత్రయే॥ మంత్రః॥ స్వాహాహి దేహి మే దేహి అవతర అవతర లక్ష్మీ బ్రాహ్మీ పరర ఘోర అదేహి మేరథం। పూజాంవశ్యే అఘోరస్య అస్త్రాణాం సిద్ధిదాయినీం॥

తా. గుజ్జుపుర క్తముతో దేవదారుసమిధలుతడిపి ౧౮౦౦౦ ఆహుతులు వామహస్త ప్రయోగముగా సాధకుడు మంత్రాంతముగా హోమముచేయగా నందిగోపమనియెడు రథమును బ్రాహ్మీదేవి అనుగ్రహమువలనబొందును. ఆరథమునకు తెల్లనిగుఱ్ఱములు గజ్జెలు గలిగి తెల్లనిజెండా గలిగియుండును. దానినెక్కి మహావీరుడై ముల్లోకములందు తిరుగ గలడు. అఘోరమంత్రమును బూజించువిధమును అస్త్రములను సిద్ధినిచ్చుటకు! జెప్ప గలను, వినుడు.

శ్లో॥ శుద్ధేశుద్ధేగృహే కుర్యా ద్రక్షాపూర్వంశిశోదితం। అశ్వత్థంఖదిరోత్థంచ దేవదారువిభీతజం। ఔదుంబరోత్థంచించోత్థం వటోత్థంవృక్షసంభవం। కీలకంపూర్వమారభ్య రుద్రాంతంనిఖనేత్క్రమాత్॥

తా. శుభముహూర్తమందు సాధకునిఇంటికి తూర్పున రావి మేకు, ఆగ్నేయమున చంద్ర మేకు, దక్షిణమున దేవదారు మేకు, నైఋతి భాగమున నల్లజీడి మేకు, పడమర మేడి మేకు, వాయువ్యమున చింత మేకు, ఉత్తరమున మఱ్ఱిమేకు, ఈశాన్యమందు ఈచెప్పినవిగాక యేదైనా చెట్టు మేకు, (జువ్వి మేకని కొంతరిమతము.) ఈప్రకారము పాతిపెట్టవలెను.

శ్లో॥ సుకీల సద్ధస్తమాత్రాత్ బ్రహ్మాధనుమమంత్రితామ్। కృత్వైవం భస్మనాస్నాత్వారక్త కృష్ణాంబరశ్శుచిః। కేశజంవాథదర్భోత్థం ధార్యం యజ్ఞోపవీతకం। పంచముద్రాధరోభూత్వా మృగచర్మకృతాసనః। కరశుద్ధిం ప్రకుర్వంతి పంచభిః ప్రణవైః క్రమాత్। మృచ్ఛిరస్త్రాలుకావక్ర నేత్రైరేకైకశోగతః। పంచభిః ప్రణవైశ్చాస్త్రం స్వస్వనామాన్వితంన్యసేత్॥ ప్రణవపంచకం॥ ఓం హ్రీం శ్రీం ప్రీం ఐంప తేపంచప్రణవాః॥



తా. వెనుక చెప్పిన మేకులన్నియు యజమానునిచే తెడు పొడుగుండవలెను. ఇట్లు అష్టదిక్కులందు పాతి మధ్యను ధమరాకారమండలములో తానభిమంత్రించుకొని భస్మస్నానముచేసి ఎఱ్ఱని నల్లనిబట్టలను ధరించికొని శుచియై వెంట్రుకలతో చేసినట్టిగాని దర్భలతో చేసినట్టిగాని యజ్ఞోపవీతమునుధరించి పంచముద్రలనుధరించి లేడిచర్మమందు గూర్చుండి చేతులను శుద్ధిచేసుకొని పిమ్మట పంచప్రణవములచేతను క్రమముగా హృదయము, శిరస్సు, దవడలు, ముఖము, నేత్రములు, వీని నొక్కొక్కదానితో నొక్కొక్కటి స్పృశించవలెను. ఓం హ్రీం శ్రీం ప్రీం ఐం అనునవి పంచప్రణవము లనబడును.

శ్లో॥ రోచనామధుకర్పూరం కుంకుమం చందనంతథా।
ఏతైర్మండల మాలిఖ్య చతురస్రంసమంశుభం।
తన్మధ్యేష్టదళంపద్మం మధ్యపాత్రంచ కారయేత్।
సశక్తిపరమేశానం యంత్రేతత్క్రమఉచ్యతే॥

తా. గోరోజనము, తేనె, కర్పూరము, కుంకుమము, చందనము, వీనితో నైదు మండలములు సమ చతురశ్రముగా లిఖించి వానిమధ్యను అష్టదళపద్మమును లిఖించి మధ్య పాత్రమునుఉంచి తర్వాత శక్తిసహితుడయిన పరమేశ్వరుని పూజింపువిధి చెప్పుచున్నాను.

శ్లో॥ తద్యథా. పూర్వస్యాం ఓం అఘోరే ఐం బ్రాహ్మీ అవతరఅవతర నమః॥ ఆగ్నేయ్యాం ఓం అఘోరేహ్రీం కామేశ్వరి అవతర అవతర నమః॥ దక్షిణే ఓంఘోరఘోరకౌమారి అవతర అవతరనమః॥ నైఋత్యాం గం శ్రీం వైష్ణవి అవతర అవతరనమః॥ పశ్చిమస్యాం సర్వతః శ్వేతవారాహి అవతర అవతర నమః॥ వాయవ్యే సర్వే ఫేంద్రం ఇంద్రాణి అవతర అవతర నమః॥ ఉత్తరస్యాం రుద్రరూపె చాముండె అవతర అవతరనమః॥ ఈశాన్యే ఘోంనమస్తే మహాలక్ష్మీ అవతర అవతర నమః॥ మధ్యే మూలవిద్యయా దేవం పూజయేత్॥

మంత్రః॥ ఓం శ్రీం కతాదిగురుభ్యోనమః॥

తా. తూర్పు మొదలుకొని ఈశాన్యమువరకు సెనిమిదిదిక్కులందును నీలాగున పైనచెప్పినరీతిగా బూజించి మధ్యభాగమందు దేవునిని మూలమంత్రముతో బూజింపవలయును. ఇదే మూలమంత్రమై యున్నది.

తా. పూర్వోక్తకీలములం బట్టుకొనినవాడు గుఱ్ఱమెక్కియైనను కాలినడకతోనైనను వాయువేగముగా నడువగలడు, పిడుగుగాని మిడుతలుగాని మేఘములుగాని వడగండ్లుగాని వానిమీదపడక క్షయమును బొందును. ఈకీలములు పట్టుకొన్నవారు ఎంత దూరమునడచినను వారి కేబాధయు నుండదు. గమనముచేసినతర్వాత గత్యంతస్థానమందుండి యచటకూర్చుండి ఒకజామువరకు మంత్రమును జపింపవలయును. ఆజపముచేసిన చోట ఆకీలములను రాత్రివేళపాతి ఆనవాలుంచుకొని యింటికి తిరిగిరావలయును. ఉంచునప్పు డా కీలముల నభిమంత్రింప వలయును. ఆమరునాడుదయమున నచటికివచ్చి వానిని దీసికొని తనయింటికి బోయి వానిని జాగ్రతగా గాపాడవలయును. ఆకీలములున్నగ్రామమందుగాని పట్టణమందుగాని పిడుగులుపడవు. ఈప్రకార మెప్పుడెప్పుడు బాధకలిగినను చేయవలయును.

శ్లో॥ చంద్రసూర్యోపరాగేతు వామమూక (లూరు) సముద్భవాం ।
తరణీంగ్రాహయేచ్ఛుద్ధో రక్తా(క్తా) సూత్రేణవేష్టితం ।
ఖడ్గమష్టే(ధ్యే) తు సంస్థాప్య పునస్తం బంధయేద్దృఢం ।
వైరాసిస్పర్శమాత్రేణ త్రిధాస్త్రింఖండితంభవేత్ ॥

తా. సూర్య చంద్ర గ్రహణములయందు పుట్టమీద మొలచిన చిన్నగోరింట వేరును గ్రహించి ఎఱ్ఱనిదారముతో వేరు కనపడకుండా చుట్టి ఖడ్గమునకు మధ్యను పెట్టి తిరిగి ఎఱ్ఱదారముతో దృఢముగా బంధించ వలయును. వైరులఖడ్గమును స్పృశించిన తోడనే వారిఖడ్గము తుత్తునియలగును.

ఇతి శ్రీఇన్ద్రజాలవిద్యాసంగ్రహే
ప్రథమభాగే స్తంభనాధికారః సమాప్తః.

శ్రీఅమృతానందనాథ సద్గుర్వర్పణమస్తు.

శ్రీరస్తు.

శ్రీ అమృతానందనాథ సద్గురవేనమః.

# ఇన్ద్రజాలవిద్యాసంగ్రహము

## ప్రథమభాగే విద్వేషణాధికారః.

శ్లో॥ (దత్తాత్రేయతన్త్రే ఈశ్వరఉవాచ) విద్వేషోనరనారీణాం విద్వేషోరాజ
మంత్రిణోః । మహాకౌతుక విద్వేషం శృణుసిద్ధిం ప్రయత్నతః॥

తా. ఈశ్వరుడు చెప్పుచున్నాడు. స్త్రీపురుషులకును రాజమంత్రులకును విద్వేషముగలిగెడి కౌతుకము జెప్పెదవినుము. ఇది ప్రయత్నించి సిద్ధిని బొందవలెను.

శ్లో॥ ఏకహస్తేకాకపక్షముల్యూపక్షంకరేఽపరే । మంత్రయిత్వామిలత్యగ్రం కృష్ణసూత్రేణ బంధయేత్ । అంజలించజలేచైవ తర్పయేద్ధస్తపక్షకే । ఏవంసప్తదినంకుర్యా దష్టోత్తరశతంజపేత్ । గృహీత్వా గజకేశంచ గృహీత్వా సింహకేశకం । గృహీత్వామృత్తికాపాదం పుత్తళిం నిఖనేద్భువి । అగ్నిస్తస్యోపరిస్థాప్య మాలతీకుసుమంహునేత్ । విద్వేషంకురుతేతస్య నాన్యథాశంకరోదితం॥

తా. ఒకచేత కాకిరెక్కను రెండవచేత గుడ్లగూబరెక్కను దెచ్చి మంత్రించి రెండుకొనలను గల్పినీలిదారముతో గట్టి బిగించవలయును. దోసిలియందు పెట్టుకొని చేతనున్న రెక్కమీద తర్పణము చేయవలెను. ప్రతిదినము ౧౦౮ వంతున నేడుదినములు చేయవలెను. పిమ్మట ఏనుగు, సింహము, వీటిరోమములును కుమ్మరియింటిమట్టి దెచ్చి దానిలో వీటిని బెట్టి నరాకారముగ బొమ్మనుజేసి భూమియందు పాతి దానిమీదనగ్నిని స్థాపించి మాలతీపువ్వులతో హోమము చేయుగా కోరినయువురికును విద్వేషము కలుగగలదు. శంకరునివాక్యము వృథాకాదు.

తా. కాకియొక్కయు గుడ్లగూబయొక్కయు రెక్కలను ఏయిద్దరిస్నేహితుల యొక్కపేరుతో హోమము చేయుదురో వారిద్దరికి కురుపాండవులకువలె ప్రేమనశించి ద్వేషమువృద్ధియగును.

శ్లో॥ కాకోలూక ఖరాశ్వానాం చతుర్ణాం గ్రాహయేచ్ఛిరః ।
నిఖనేద్ద్వారదేశేతు తద్గృహే కలహస్సదా॥

తా. కాకి గుడ్లగూబలయొక్క శిరస్సులుగాని గాడిద గుఱ్ఱముల శిరస్సులుగాని ఎవరింటిద్వారప్రదేశమందు పాతిపెట్టబడునో వారియింటనెప్పుడును కలహమేకలుగును.

శ్లో॥ బ్రహ్మదండ్యాస్తు మూలాని కాకమస్తకమేవచ ।
జాతీపుష్పరసైర్భావ్యం సప్తరాత్రం తతఃపునః ।
విద్వేషకారకోధూపః శిఖిపింఛాహికంచుకం॥

తా. బ్రహ్మదండిచెట్టుయొక్క వేరున్ను కాకిశిరస్సున్ను జాజిపువ్వులరసముతో భావనచేసి ౭ రాత్రిళ్ళు అయినతర్వాత నెమిలిపింఛము, పాముకుబుసము, వీనితో ధూపము వేయగా విద్వేషముకలుగుచున్నది.

శ్లో॥ మూషమార్జారరోమాణి విప్రస్యక్షపణస్యచ ః
ఏషవిద్వేషకోధూపః పత్న్యుఃపితాపుత్రస్యచ॥

తా. ఎలుక, పిల్లి, వీనిరోమములున్ను బ్రాహ్మణునియొక్క బౌద్ధునియొక్క రోమములున్ను ధూపమువేయుగా భర్తకు భార్యకున్ను తండ్రికి కుమారునికిన్ని విద్వేషము కలుగును.

శ్లో॥ ఉలూకజిహ్వామాదాయ విదారీరసభావితా ।
సోదరాణాయా మయంధూపో భవేద్విద్వేషకారకః॥

తా. గుడ్లగూబ జిహ్వనుదెచ్చి నేలగుమ్మడిదుంపరసాన భావనచేసి ధూపము వేయగా స్నేహము గలిగియున్నసోదరులకు విద్వేషముకలుగును.

శ్లో॥ అథపుష్యేసోమవారేసూత్రేణా వేష్ట్యమంత్రయేత్ ।
భౌమవారేసముద్ధృత్య పాటయేత్త్వాం ద్విధాసమం ।
యస్యనామ్నాక్షిపేన్నద్యాం సాస్త్రీసత్యంపతింత్యజేత్॥

తా. సోమవారమునాడు బ్రహ్మదండివేరును దెచ్చి దాని నొకదారముచుట్టి మంత్రించి పాతిపెట్టి మంగళవారమునాడుదీసి నడిమికిరెండుగా దానినిచీల్చి నదీప్రవాహమందు ఏదంపతులపేరుజెప్పి పారవేతురో ఆదంపతులలో భార్య పతినివిడిచి లేచిపోవును.



శ్లో॥ కాకోలూకస్యపక్షాంస్తు మార్జారస్యనఖానిచ ।
పాదపాంసుతయోర్గ్రాహ్యం కటుతైలేనహోమయేత్ ।
ఏకవింశద్దినేతేషాం విద్వేషోజాయతేధ్రువం॥

తా. కాకిగుడ్లగూబలయొక్క రెక్కలనున్ను పిల్లిగోళ్లనున్ను ద్వేషముగలిగింప నిశ్చయించిన స్నేహితులయొక్క పాదముపెట్టినచోటి పరాగమునున్ను దెచ్చి ఆవనూనెతో హోమము చేయవలయును. ౨౧ దినములైనతరువాత వారలకు విద్వేషము నిశ్చయముగా గలుగును.

శ్లో॥ ఆర్ద్రాయాంవిప్రమార్జార మూషకక్షపణస్యచ ।
కేశరోమాణిసంగృహ్య సమ్యక్చూర్ణంప్రకల్పయేత్ ।
తల్లిప్తదర్పణందృష్ట్వా విద్విషంతిపరస్పరం॥

తా. ఆరుద్రానక్షత్రమునందు బ్రాహ్మణుడు పిల్లిఎలుకబౌద్ధయతి వీరలవెంట్రుకలనున్ను బొచ్చునున్ను తెచ్చి మెత్తనిచూర్ణముచేసి దానిని పూతపాకముగాజేసి, అద్దమున కొకవైపు కళాయిగా బూసినపక్షమునకు ఆఅద్దమును జూచినస్నేహితులు పరస్పరము నుద్వేషింతురు.

శ్లో॥ మహిషీఛాగయోర్మేదో ఘృతదీపస్యకజ్జలైః ।
అంజితాక్షి నరఃపశ్యేద్ద్విద్విషంతిపరస్పరం॥

తా. గేదె, ఆడమేక, వీటిమెదడును నేతిదీపమున బట్టినకాటుకతో మెదపి కన్నులకు గాటుక పెట్టికొనినమనుష్యుని జూచినట్టయిన స్నేహితులు పరస్పరము కలహించుదురు.

శ్లో॥ బ్రహ్మవృక్షస్యశుష్కస్య కాష్ఠమేకంసమాహరేత్ ।
తంఛింద్యాత్క్రకచేనైవ తచ్చూర్ణంచాంతరిక్షతః ।
గృహీత్వాతద్ద్వయోర్మధ్యే నిక్షిపేద్ద్వేషకృత్తతః॥

తా. మోదుగుచెట్టుయొక్క యెండినకొయ్యను దెచ్చి దానిని రంపముతో కోయునపుడు రాలెడు పొట్టును క్రిందపడకుండా పట్టుకొనితీసి జాగ్రతచేసి యుంచి ఏయిద్దరిమధ్యనైనా చల్లితే వారిద్దరికిని ద్వేషముకలిగించును.

శ్లో॥ చిహ్నమార్జారవారాహ రోమాణిమూషకస్యచ ।
అనేనధూపమాత్రేణ విద్విషంతిపరస్పరం॥

శుభమస్తు.

శ్రీఅమృతానందనాథ సద్గురవేనమః.

# ఇన్ద్రజాలవిద్యాసంగ్రహము.

ప్రథమభాగే ఉచ్చాటనాధికారః.

శ్లో॥ (దత్తాత్రేయతన్త్రే) (ఈశ్వరఉవాచ) యేనహృతంగృహంకన్యాం
ధనపుత్రంకళత్రకం। ఉచ్చాటనవధంకుర్యాద్దుష్టోదండోవిధీయతే॥

తా. ఈశ్వరుడు జెప్పుచున్నాడు. ఎవ్వనిచేతను గృహము, కన్య, ధనము, పుత్రుడు, కళత్రము యీ మొదలయినవి హరింపబడునో వానికి ఉచ్చాటనముగాని సంహారముగాని చేయవలయును. దుష్టునకు దండనము చేయవలసినదే యయియున్నది.

శ్లో॥ బ్రహ్మదండీచితాభస్మ శివలింగేప్రలేపయేత్ । సిద్ధార్థంచైవసం
యుక్తం శనివారేక్షిపేద్గృహే। ఉచ్చాటనంభవేత్తస్య జాయతే
మరణాంతికం । వినామంత్రేణసిద్ధిశ్చ సిద్ధయోగఉదాహృతః ॥

తా. బ్రహ్మదండివేరు చూర్ణమున్ను స్మశానభస్మమున్ను దెచ్చి శివలింగమునకు బూసి, తెల్లఆవాలు భస్మమున్ను గలిపి శనివారమునాడు ఎవడు కాపురమున్న యింటను నిక్షేపించునో వాని కుచ్చాటనమై మరణాంతమువరకు నాగృహవలలోనికి రాడు దీనికి మంత్రములేకుండానే సిద్ధిగలిగెడి సిద్ధయోగమని చెప్పబడును.

శ్లో॥ సిద్ధార్థంశివనిర్మాల్యం యద్గృహేనిఖనేన్నరః।
ఉచ్చాటనంభవేత్తస్య ఉద్ధృతేచపునస్సుఖీ ॥

తా. తెల్లఆవాలున్ను శివనిర్మాల్యమున్ను దెచ్చి యెవనియింట పాతిపెట్టబడునో ఆయింటివానికి ఉచ్చాటనముగలిగి ఎచ్చటికైనను బోవును. దానిని తీయగా మరల నిల్లుచేరి సుఖించును.

శ్లో॥ కాకపక్షేరవౌవారే యద్గృహేనిఖనేన్నరః ।
ఉచ్చాటనంభవేత్తస్య నాన్యథా శంకరోదితం॥



తా. ఆదివారమునాడు ఎవ్వనియింట కాకిరెక్క పాతిపెట్టబడునో ఆనరునికి ఉచ్చాటనము గలుగును. శంకరునివాక్యము వృధాగాపోదు.

శ్లో॥ ఉలూకవిష్ఠాంగృహీత్వాతు సిద్ధార్థసహసంయుతం।
యస్యాంగేనిక్షిపేచ్చూర్ణం సద్యఉచ్చాటనంపరం॥

తా. గుడ్లగూబరెట్టను దెచ్చి తెల్లావాలతో కలిపినూరి ఆచూర్ణమెవనిశరీరమం దుంచబడునో వానికి తత్కాలమందె ఉచ్చాటనముగలుగును.

శ్లో॥ ఉలూకపక్షేకుజేవారే యద్గృహేనిఖనేన్నరః ।
ఉచ్చాటనంభవేత్తస్య వినామంత్రేణసిధ్యతి॥

తా. గుడ్లగూబ రెండురెక్కలలోనుంచి రెండుయీకలను మంగళవారమునాడు తెచ్చి యెవ్వనియింట పాతిపెట్టునో వానికి మంత్రప్రమేయము లేకుండానే ఉచ్చాటనము కాగలదు.

శ్లో॥ గృహీత్వోదుంబరంకీలం మంత్రేణచతురంగుళం।
తంయస్యనిఖనేద్గేహే తదాస్యోచ్చాటనంభవేత్ ॥

తా. ఈక్రిందిమంత్రముతో నాలుగంగుళముల పొడవుగల మేడికొయ్యను పరిగ్రహించి ఎవ్వనియింట పాతిపెట్టుదురో వాని కాయింటినుండి యుచ్చాటనమగును.

శ్లో॥ కాకోలూకస్యపక్షంతు హుత్వాచాష్టాధికంశతం।
యన్నామ్నామంత్రయోగేన తదాస్యోచ్చాటనంభవేత్॥

తా. గుడ్లగూబయొక్కయు కాకియొక్కయు నీకలను ౧౦౮ సంపాదించి ఎవని పేరును సంపుటిజేసి ౧౦౮ ఆహుతులనిత్తురో వానికి శీఘ్రముగానే యుచ్చాటన జరుగును.

శ్లో॥ గృహీత్వానరకంకాళం నిఖనేచ్చతురంగుళం।
మంత్రయుక్తాగృహద్వారే సద్యఉచ్చాటనంభవేత్ ॥

తా. మనుజునిపురియను నాలుగంగుళములపొడవు గలదానిని దెచ్చి యీక్రింది మంత్రమును జపింపుచు ఎవనియొక్క గృహద్వారమునందు పాతిపెట్టుదురో వానికి తత్కాలమందే ఉచ్చాటనము గలుగును.

తా. చనిపోయినవానిశరీరముమీది నిర్మాల్యమునున్ను వస్త్రమునున్ను శ్మశాన నుండి కృష్ణపక్షాష్టమినాడుగాని చతుర్దశినాడుగాని తీసికొనివచ్చి యెవ్వనియింట నిక్షేపించునో వానికిశీఘ్రముగా నుచ్చాటనముగలుగును. దానినిఎత్తివేయగా శాంతిగలుగును.

శ్లో ॥ శ్వేతలాంగలికామూలం స్థాపయేద్యస్యవేశ్మని । నిఖన్యతు భవేత్తస్య సద్యఉచ్చాటనంధ్రువం । శిద్ధార్థంశివనిర్మాల్యం యద్గేహే నిఖనేద్బుధీః। ఉచ్చాటనంభవేత్తస్య ఉద్ధృతేతుపునస్సుఖీ ॥ యంత్రాణ్యత్రవిలేఖ్యాని ॥

తా. తెల్లదియైనచెన్నపెర్లగడ్డ (వేరు)ను ఎవ్వనియింట పాతిపెట్టబడునో వానికి శీఘ్రకాలములో నుచ్చాటనముజరుగును. మరియు తెల్లఆవాలున్ను శివనిర్మాల్యమున్ను ఎవనియింట పాతిపెట్టుదురో వానికి ఉచ్చాటనము గలుగును. పాతినవితీయగా సుఖముగా నింటికిజేరును. ఇట్టిప్రయోగములకు దగినయంత్రములు లిఖింపవలయును.

అథ ఉచ్చాటనప్రకారాంతరమాహ.

శ్లో ॥ ఉచ్చాటనవిధింవక్ష్యే యథోక్తంశ్రీమతోత్తరే ।
నింబపత్రే లిఖేన్నామ మహీంషాశ్వపురీషకైః ।
కాకపక్షలిఖన్యాచ లేఖనీయమనంతరం ॥

తా. శ్రీమతోత్తరమందు చెప్పినరీతి ఏలాగనగా? దున్నపోతుపేడ, మోటు గుఱ్ఱపులద్దెయు కలపి పలచేగాచేసి కాకిరెక్కలతో శత్రునామమును లిఖింపవలయును. తర్వాత

మంత్రస్తు.

ఓం కాకతుండి ధవళముఖిదేవి అముకముచ్చాటయ అముకముచ్చాటయ హుంఫట్ స్వాహా ॥

తా. ఈమంత్రమందు అముకం అన్నచోట శత్రునామమును జెప్పవలయు.

శ్లో ॥ ఏతన్మంత్రంమహాదేవి లిఖిత్వాపూర్వవస్తుభిః ।
నింబవృక్షస్థితంసర్వం కాకాలయంఖనేదథ ॥

తా. భైరవస్వామి తనభార్యతో చెప్పినదేమనగా- ఓమహాదేవి ! ఇదివరకుజెప్పినవస్తువులతో నీమంత్రమును లిఖించి వేపచెట్టుమీదనున్న కాకిగూడు నొక్కపుడకయయిన నిలవలేకుండా అంతాదెచ్చి ఆవేపచెట్టుక్రిందను పాతిపెట్టవలయును. తర్వాత.



శ్లో ॥ శ్మశానవహ్నిమానీయ దుత్తూరకాష్ఠదీపితం । వహ్నింకృత్వా మహాతైలై రథవాకటువస్తుభిః। పూర్వోక్తమనునాతస్య హోమమేద్విధిపూర్వకం। సంపూజ్యధవళముఖీం పంచోపచారయోగతః। తస్మాద్భస్మప్రక్షిపేచ్చ శత్రోర్చ్ఛమందిరోపరి। ఉచ్చాటనం భవేత్తస్య సపుత్రపశుబాంధవైః ॥

తా. శ్మశానమునుండి అగ్నినిదెచ్చి యుమ్మెత్తకాష్ఠములతో మండించి దానియందు మహాతైలముతోగాని (గారనూనె) అది లేనిపక్షమందు శొంఠిపిప్పలి మిర్యాలతోగాని పూర్వమందు జెప్పిన మంత్రముతో విధిపూర్వకముగా హోమము చేయించవలయును. పిమ్మట ధవళముఖీదేవిని పంచోపచారములతో బూజించి దానిలోని భస్మము తీసుకొనివచ్చి శత్రువునింటిమీదను చల్లవలయును. అందువలన శత్రువునకు పుత్రులు పశువులు బంధువులతో సహా ఉచ్చాటనము గల్గును.

శ్లో ॥ ధూమ్రవర్ణంమహాదేవీం త్రినేత్రాంశశిశేఖరాం ।
జటాజూటసమాయుక్తాం వ్యాఘ్రచర్మపరిచ్ఛదాం ॥ ౧ ॥
కృశాంగ్గీ మస్థిమాలాంచ కర్త్రృకాంచతథాంబుజం ।
కోటరాక్షీంభీమదంష్ట్రాం పాతాళసదృశోదరీం ॥ ౨ ॥

ఇతి ధ్యాత్వాపూజయేత్.

ఏషయోగవిధిఃఖ్యాతో వీరతంత్రేమహేశ్వరి ॥

తా. పిమ్మటను ఆధవళముఖీదేవిని పైరెండు శ్లోకములచే ధ్యానింపవలయును. ఆమెస్వరూప మెట్టిదనగా! ధూమ్రవర్ణము గలిగి మూడునేత్రములు గలదియు, చంద్రశేఖరురాలై జటలనుధరించి పులిచర్మమే వస్త్రముగా గలిగి కృశించినశరీరము గలిగి ఎముకల మాలికయు కత్తెరయు పద్మమును ధరించి చెట్టుతొఱ్ఱలంతి విశాలనేత్రములు, భయంకరమగు కోరలు పాతాళమువలె లోతుగనున్న యుదరము గలిగిన మహాదేవిని ధ్యానించవలయును. పిమ్మట పంచోపచార పూజ చేయతగ్గదని వీరతంత్ర మనెడుగ్రంథమునందు జెప్పియున్నది.

శ్లో ॥ (సిద్ధనాగార్జునకక్షపుటే) అథాతస్సంప్రవక్ష్యామి శత్రూణాం దుష్టచేతసాం। ఉచ్చాటఘాతవిస్ఫోట వ్యాధ్యున్మాదాదికారణం ।పశుసస్యార్థనాశంచ ప్రవక్ష్యామిసమాసతః । వేదశాస్త్రాగమాద్యేషు

ధూళి స్తస్యైవోచ్చాటనంభవేత్ । కాకస్యమస్తకంగ్రాహ్యం తిలతైలేనపాచయేత్ । తత్తైలాభ్యంగమాత్రేణ శత్రోరుచ్చాటనంభవేత్ ॥

మంత్రః.

ఓంనమోభగవతేరుద్రాయ జ్వాలాగ్నిసంఖ్యా దంష్ట్రాద్రావణాయ స్వాహా ॥ యోగద్వయస్యాయం మంత్రః ॥

తా. మధ్యాహ్నకాలమందు గాడిద పొర్లాడినభూమియందలిధూళిని ఉత్తరాభిముఖుడై యుత్తరపువైపు ధూళిని ఎడమచేతితో తెచ్చి ఎవని యింటిమీదను చల్లునో వానికి శీఘ్రముగా నుచ్చాటన మగును. కాకియొక్క తలను దెచ్చి నూవులనూనెలో వండి ఆనూనె నీమంత్రము నుచ్చరించుచు నభ్యంగనము చేసికొనెనేని తనశత్రువున కుచ్చాటనము గలుగును.

శ్లో ॥ అశ్వత్థకీలమశ్విన్యాం నిఖనేత్సప్తమంత్రితం ।
యస్యగేహేభవేత్సర్వం శీఘ్రముచ్చాటకారకం ॥
మంత్రః ॥ ఓంఖంగుఃఖః ఖాఖాదినీస్వాహా ॥

తా. రావికొమ్మతో జేసిన మేకును అశ్వనీ నక్షత్రమందు ఈమంత్రముతో నేడుసారు లభిమంత్రించి ఎవనియింట బడవేయబడునో వానికి శీఘ్రముగా నుచ్చాటనముగల్గును.

శ్లో ॥ కృత్తికాయాంసర్జకీలం నిఖనేత్సప్తమంత్రితం ।
యస్యగేహేచతంశత్రుం శీఘ్రముచ్చాటయేద్గృహాత్ ॥
మంత్రః ॥ ఓంనమోభగవతి ద్రుతద్రుతస్వాహా ॥

తా. కృత్తికా నక్షత్రమందు మద్దిమేకును 7 పరియాయము లభిమంత్రించి యెవ్వనియింట పాతిపెట్టబడునో ఆశత్రునకు శీఘ్రముగా నుచ్చాటనము సేయదగినది.

శ్లో ॥ నింబకీలకమార్ద్రాయాం నిఖనేత్సప్తమంత్రితం ।
యస్యగేహేచతంశత్రుం శీఘ్రముచ్చాటయేద్గృహాత్ ।
ఓంనమోభగవతి కామరూపిణిస్వాహా ॥

తా. ఆరుద్రా నక్షత్రమునందు వేపమేకును చెక్కి 7 సారు లభిమంత్రించి శత్రువునింట పాతిపెట్టగా ఆశత్రునకు శీఘ్రములో నుచ్చాటన జరుగును.



శ్లో ॥ శివాలయాద్భౌమవారే ఆదాయచతురిష్టికాం । ప్రత్యేకంప్రతికోణేతు నిఖనేచ్ఛత్రుమందిరే । నిఖనేత్తద్గృహద్వారి అధః పుష్పం సచందనం । సప్తరాత్రేణసందేహో మహదుచ్చాటనంభవేత్ ॥ మంత్రః ॥ ఓంనమోభగవతే ఉడ్డామరేశ్వరాయ వాయురూపాయ చునుచును ఠఃఠః ॥

తా. మంగళవారమునాడు శివాలయమునుండి నాలుగుయిటుకలను దెచ్చి శత్రువునింటికి నాలుగుమూలలను పాతిపెట్టి ద్వారమందడుగున పుష్పచందనములను బాతి 7 రాత్రిళ్లవరకు బూజించిన ఉచ్చాటన మగును.

శ్లో ॥ గుంజామూలంగృహద్వారే నిఖన్యోచ్చాటనంభవేత్ ।
అథవామూలనక్షత్రే న్యస్తం ఖదిరబద్ధకం ।
ధాత్రీఫలస్యచూర్ణంతుఅంకులీతైలభావితం ।
ఉచ్చాటితోభవేన్మూర్ధ్ని స్నానాద్గోక్షీరతస్సుఖీ ॥

తా. గురిగింజవేరును గృహద్వారమందు పాతిపెట్టెనేని ఉచ్చాటనము గలుగును అటుగాకున్న మూలనక్షత్రమునందు చండ్రమేకును శత్రుగృహద్వారమందు పాతినను శీఘ్రముగా నుచ్చాటనము గలుగును. ఇట్లు తనమందిరమున నెవ్వరో ఉచ్చాటన కీలమును పాతిరేమోయని సంశయించువాడు ఉశిరకాయలు చూర్ణముచేసి ఊడుగ తైలమందు భావనచేసిన దానిని శిరస్సునందుంచుకొని ఆవుపాలతో స్నానము చేయగా సుఖవంతుడగును.

శ్లో ॥ బ్రహ్మదండీచితాభస్మ బిడాలస్యాస్థివాహరేత్ । సమంసూకరమాంసంచకచ్ఛపస్యశిరస్తథా నృకపాలేవినిక్షిప్య నిఖనేచ్ఛత్రుమందిరే । సకుటుంబంసమూలంచ సత్యముచ్చాటయేత్ క్షణాత్ ॥

తా. బ్రహ్మదండివేరు స్మశానభస్మను పిల్లియెముకలు దెచ్చి కీనికిసమముగా పందిమాంసమునున్ను తాబేటి శిరస్సునున్న నరకపాలమందుంచి శత్రుమందిరమందు పాతిపెట్టవలెను. అంతట సకుటుంబముగా సమూలముగా ఉచ్చాటనము గలుగును.

శ్లో ॥ నరవారాహమాంసంచ గృధ్రస్యాస్థివిమంసమం । గోపాదంమహిషీపాదం నిఖనేచ్ఛత్రుమందిరే । కివా ఉలూకపక్షాణి మహానుచ్చాటనంభవేత్ । బ్రహ్మదండీచితాభస్మ చిత్రకంరుధిరంవిషం ।